శుక్రవారం 30-1-2026

'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 309

ఫైనల్లో బెంగళూరు
యూపీ వారియర్స్‌పై నెగ్గి 'టాపర్' హోదాలో నేరుగా టైటిల్ పోరుకు అర్హత - 15లో

వెండి @ రూ. 4 లక్షలు
రికార్డు స్థాయి పరుగు..
రూ.1.83 లక్షలకు పసిడి రేటు - 15లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

భారత్ కొత్త ఆశాకిరణం
ప్రపంచ వాణిజ్యంలో భారత్ ఇప్పుడొక కొత్త ఆశాకిరణంగా ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.
వివరాలు 6లో ▸


'వీధి కుక్కల'పై తీర్పు రిజర్వు
వీధికుక్కల కట్టడిపై గతంలో జారీ చేసిన ఆదేశాలను సవరించాలని దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది.
వివరాలు 6లో ▸


సమాజాన్ని వెనక్కు తీసుకెళ్తున్నామా?
యూజీసీ సమానత్వ నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. అవి పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నాయని తప్పుబట్టింది.
వివరాలు 6లో ▸

ఒకే దిశలో సాగుతున్నాం..
బీజేపీ పాలనను తరుచూ పొగుడుతున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ తమ పార్టీ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌తో భేటీ అయ్యారు.
వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

యూరియా అడిగితే పోలీసులతో కొట్టించారు
2 లో

టీడీపీ నేతలకు మాత్రమే యూరియా ఇస్తుండడాన్ని ప్రశ్నించిన రైతులపై ఆ పార్టీ నాయకులు దాడికి తెగబడ్డారు. విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా.. కేసు పెట్టి పోలీసులతోనూ కొట్టించారు.

బట్టలిప్పి.. ఫోన్ చెయ్యి
3 లో

రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వికృత చేష్టలను తెలియజేసే మరి కొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. 'బట్టలిప్పి నగ్నంగా మాట్లాడు' అంటూ మహిళా ఉద్యోగిని బెదిరించారు.

ముందస్తు సమాచారం ఇచ్చి రూ.20 కోట్లు పోగేశాడు
3 లో

హోంగార్డు నెట్టి శ్రీనివాసరావు అక్రమ ఆస్తులు అక్షరాలా రూ.20 కోట్లుగా ఏసీబీ అధికారులు నిగ్గుతేల్చారు. ఏసీబీ విభాగంలో పనిచేసిన సమయంలో.. సోదాల వివరాలను సంబంధిత వ్యక్తులకు ముందే ఆయన చేరవేసేవారు.

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్లు రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్	143 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	247 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	170 కిలో	స్కిన్ లెస్	281 కిలో

Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

కేంద్ర ఆర్థిక 'సర్వే' సాక్షిగా బద్ధలైన బాబు క్రెడిట్ చౌర్యం..

'రీ సర్వే' సూపర్

వైఎస్ జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన విధానాలు విప్లవాత్మకం

భూముల రీ సర్వే నుంచి ఆర్బీకేలు, 'ఈ-ఫార్మర్ మార్కెట్' లాంటి వినూత్న చర్యలు

- 2025-26 కేంద్ర ఆర్థిక సర్వేలో వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్ణయాలకు ప్రశంసలు
- భూముల రీ సర్వే ప్రాజెక్టు 2021లో ఏపీలో ప్రారంభం
- 6,901 గ్రామాల్లో రీ సర్వే పూర్తి
- 81 లక్షల కమతాలు తిరిగి సర్వే
- సుమారు 86,000 సరిహద్దు వివాదాలు పరిష్కారం.. దాదాపు 15 వేల మంది సర్వేయర్ల నియామకం
- రైతులకు పైసా ఖర్చు లేకుండా అత్యాధునిక టెక్నాలజీతో రీ సర్వే
- తొలిసారి డ్రోన్లు, రోవర్లు, విమానాల వినియోగం.. భూములకు జియో హద్దులు.. పట్టాదార్ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్‌లు
- ట్యాంపర్ ప్రూఫ్ డిజిటల్ టైటిళ్లు జారీ
- 2023-24లో మహిళల సారథ్యంలో ఏపీలో పెద్ద ఎత్తున పరిశ్రమల నమోదు

16 లో

Economic Survey 2025-26

Land and Resource Governance: Andhra Pradesh implemented the Andhra Pradesh Resurvey Project (2021)[29] using drones, Continuously Operating Reference Station (CORS), and GIS to issue tamper-proof digital land titles. 6,901 villages have been covered, with 81 lakh land parcels resurveyed and approximately 86,000 boundary disputes resolved.

వైఎస్ జగన్ హయాంలో నిర్వహించిన భూ రీ సర్వే ఫలితాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక సర్వే(2025-26)లో పేర్కొన్న భాగం

- సింగిల్ విండో విధానంతో సులభంగా పారిశ్రామిక అనుమతులు
- ఏపీలో ప్రపంచ స్థాయి బల్క్ డ్రగ్ పార్కుకు ప్రోత్సాహం
- పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించేలా 'ఈ-ఫార్మర్ మార్కెట్' విధానం
- కొనుగోలుదారులను రైతులకు పరిచయం చేసిన వైఎస్ జగన్ సర్కారు

అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో..

చెవిరెడ్డికి బెయిల్

శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడికి కూడా హైకోర్టు బెయిల్ మంజూరు

సాక్ష్యాలను తారుమారు చేస్తారన్న ఆరోపణలకు ఆధారాల్లేవు

వీరి పాత్రపై దర్యాప్తు దాదాపుగా పూర్తి

2 లో

మీడియాతో మాట్లాడుతున్న చెవిరెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు

ట్రయల్‌కు ముందు సుదీర్ఘ కాలం జైల్లో ఉంచడానికి వీల్లేదు

అలా ఉంచడం రాజ్యాంగ విరుద్ధం.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే

ఇదే కేసులో కొందరు సహ నిందితులు ఇప్పటికే బెయిల్ పొందారు

అందువల్ల ఈ ముగ్గురి బెయిల్ విషయంలో వివక్ష చూపలేం

ఈ కేసులో పలు అంశాలను ట్రయల్‌లో తేల్చాలి.. ఈ సమీప కాలంలో ట్రయల్ పూర్తయ్యే పరిస్థితి లేదు

అందువల్ల ఈ ముగ్గురికీ బెయిల్ మంజూరు చేస్తున్నామని స్పష్టీకరణ

ఎన్ని కేసులు పెట్టినా భయపడం
2 లో

- జగనన్న స్ఫూర్తితో ధైర్యంగా ఎదుర్కొంటాం
- వైఎస్ కుటుంబంలో 3 తరాల నేతలతో అనుబంధం
- చంద్రబాబు సొంత నియోజకవర్గానికి చెందిన వాడిని కాబట్టే నాపై కక్ష.. నాడు జైళ్లలో పెట్టి కొట్టించారు.. ఇప్పుడు 230 రోజులు జైల్లో పెట్టారు
- చంద్రబాబూ.. మీరు సంతృప్తి చెందే వరకు కేసులు పెడుతూనే ఉండండి: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి

గీతం భూ దోపిడీని అడ్డుకుంటాం

- చంద్రబాబు కుటుంబసభ్యులు రూ.వేలకోట్ల భూములు దోచుకుంటున్నారు.. ఈ విషయంపై జనసేన, బీజేపీ స్పందించాలి
- శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబు
- గీతం ఆక్రమిత భూముల పరిశీలనకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై ధర్నా

10లో

ఇప్పుడేం చెబుతావు

చంద్రబాబూ?

- వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యిలో కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా చెప్పింది
- సీబీఐ ఫైనల్ చార్జ్‌షీట్‌లో నిజాలు వెలుగులోకి వచ్చాయి
- చంద్రబాబు చేసిందంతా దుష్ప్రచారమేనని తేలిపోయింది
- వైఎస్ జగన్‌పైన, నాపైన చంద్రబాబు దుష్ప్రచారం చేశారు
- సీఎం చంద్రబాబు కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు
- కూటమి అసత్య ప్రచారంపై మళ్లీ న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం

10 లో

బాబు గుండు గీయించుకుని క్షమాపణ చెప్పాలి

- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్
- తిరుమల లడ్డూపై బాబుది, పవన్‌ది దుష్ప్రచారమని తేలిపోయింది
- ఏకంగా జంతు కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు ఆరోపణ
- అయోధ్యకు పంపిన లక్ష లడ్డూలు కల్తీ అన్న పవన్‌కళ్యాణ్
- చివరికి.. అసలు జంతు కొవ్వే లేదని సీబీఐ నివేదిక
- సీబీఐ తన నివేదికలో ఎక్కడా రాజకీయపరమైన నేరారోపణ చేయలేదు

10 లో

క్లుప్తంగా...

యూరియా అడిగితే పోలీసులతో కొట్టించారు

ఆత్మకూరు జడ్జి ఎదుట గోడు వెళ్లబోసుకున్న బాధిత రైతులు

అత్మకూరు: యూరియా అడిగితే ఇవ్వకుండా టీడీపీ నేతలకు మాత్రమే ఇస్తుండడాన్ని ప్రశ్నించినందుకు ఓ రైతుపై ఆ పార్టీ నేతలు దాడికి తెగబడ్డారు. మూడు రోజులుగా పంపిణీ చేస్తున్నా.. తమకు ఇవ్వడం లేదని ఆ రైతు అడగడమే నేరమన్నట్లుగా తీవ్రంగా కొట్టిందే కాక.. కేసు పెట్టి పోలీసులతోనూ కొట్టించారు. ఈ ఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం తెలుగు రాయపురంలో జరిగింది. తెలుగురాయపురం గ్రామానికి చెందిన రైతులు అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి, రాపూరు చినపెంచలరెడ్డి, ఏ వెంకటనరసారెడ్డి గ్రామంలోని సచివాలయం వద్దకు యూరియా కోసం మూడు రోజుల కిందట వెళ్లారు. అయితే అక్కడ టీడీపీకి చెందిన దేవరాయపల్లి ప్రతాప్ అనే వ్యక్తి తమ వారికి మాత్రమే యూరియా ఇప్పించుకుంటున్నాడు. దీనిని ప్రశ్నించిన ఆ ముగ్గురు రైతులపై ఆ టీడీపీ నాయకుడు కలువాయి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించాడు. ఎస్ఐ బాధిత రైతులను రోజూ రప్పిస్తూ రాత్రి వరకు స్టేషన్‌లో ఉంచుకుని పంపారు. గురువారం ఈవిషయమై రైతులు ప్రశ్నించడంతో లాఠీలతో కొట్టారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధను తట్టుకోలేక నేరుగా ఆత్మకూరు కోర్టుకు వచ్చి జడ్జికి తమకు జరిగిన అన్యాయంపై వివరించారు. దీంతో జడ్జి.. ముందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని న్యాయవాదిని పురమాయించి వైద్యశాలకు పంపారు. దీంతో ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ఆ ముగ్గురు రైతులు చికిత్స పొందుతున్నారు.

నేడు జల వివాదాల కమిటీ భేటీ

సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన ఢిల్లీలో తొలి సమావేశం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశం అజెండా ఖరారుకే పరిమితం కావచ్చునని అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలతో నిర్వహించిన సమావేశంలో కమిటీ ఏర్పాటు చేసి, సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన కేంద్ర జల్ శక్తి శాఖ ఈ నెల 2న కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఈ కమిటీ నేడు తొలిసారిగా సమావేశమవుతోంది. చర్చించాల్సిన అంశాలపై రెండు రాష్ట్రాల నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ ప్రతిపాదనలు తీసుకోనున్నారు. ఆ తర్వాత తదుపరి సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై అజెండాను ఖరారు చేయనున్నారు.

ఏఎన్‌యూ మహిళా అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు వేధింపులు

ఏఎన్‌యూ (పెదకాకాని): ఆచార్య నాగార్జున వర్సిటీ (ఏఎన్‌యూ)లో ఒక సెక్షన్ సూపరింటెండెంట్ తనను వేధిస్తున్నట్లు ఒక మహిళా అసిస్టెంట్ రిజిస్ట్రార్ వర్సిటీ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా న్యాయం జరగలేదని బాధితురాలు ఆవేదన చెందుతున్నారు. తన సెక్షన్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వ్యక్తి తనను పదేపదే వేధిస్తున్నాడని ఆమె గత ఏడాది అక్టోబరు 7వ తేదీన రిజిస్ట్రార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిందితుడు వర్సిటీ అధ్యాపకేతర సిబ్బంది సంఘ నేతగానేగాక టీడీపీ నాయకుడిగా కూడా చలామణి అవుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అతడిని దూర విద్య కేంద్రానికి బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. అధికార పార్టీని, ఉద్యోగసంఘాన్ని అడ్డుపెట్టుకుని అతడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో పలుమార్లు వివాదాలు తలెత్తాయి. ఎన్ని ఆరోపణలు వచ్చినా ఆ సూపరింటెండెంట్‌పై వస్తున్న ఫిర్యాదులను తొక్కిపెడుతున్నారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలోనే అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోలేదన్న చర్చలు సాగుతున్నాయి.

ఇదండీ సంగతి

లడ్డూలో కొవ్వు కలపలేదని రిపోర్ట్ వచ్చేసరికి ఇద్దరికీ నోట్లో మాట రావడం లేదు!

వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం డైరీ ఆవిష్కరణ

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం 2026 నూతన సంవత్సర డైరీలను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, వైఎస్సార్‌సీపీ పీఆర్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరయ్య, వైఎస్సార్‌సీపీ పీఆర్‌యూ నాయకులు ఫిరోజ్, కిరణ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.
– సాక్షి,అమరావతి

తెలంగాణలో వైఎస్సార్‌సీపీ కేడర్ ఆందోళన చెందవద్దు

వైఎస్ జగన్ పుట్టిన రోజున ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారన్న కారణంతో 11 మంది వైఎస్సార్‌సీపీ అభిమానులపై క్రిమినల్ కేసులు పెట్టారని బాధితులు వైఎస్ జగన్‌కు విన్నవించారు. తెలంగాణలో వైఎస్సార్‌సీపీ క్యాడర్ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పార్టీ కేడర్‌కు అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తామని ఈ సందర్భంగా వైఎస్ జగన్ వారికి భరోసా ఇచ్చారు.
– సాక్షి, అమరావతి

పొగాకు రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

పొగాకు రైతులకు మాజీ సీఎం వైఎస్ జగన్ భరోసా

వైఎస్ జగన్‌కు వినతి పత్రం అందిస్తున్న పొగాకు రైతులు

సాక్షి, అమరావతి/జంగారెడ్డిగూడెం: పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను గురువారం ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిశారు. కేంద్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు, సిగరెట్లపై విధించిన అధిక ఎక్సైజ్ డ్యూటీ, జీఎస్టీ పెంపు వల్ల పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. దీనివల్ల పొగాకుకు డిమాండ్ తగ్గి, ధరలు పడిపోతాయని, కొనుగోళ్లు తగ్గి, తమ జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పొగాకు రైతులు నిరసనలు చేపడుతూ, పన్నులు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు వైఎస్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. పొగాకు రైతులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభాన్ని, వారిలో నెలకొన్న ఆందోళనలను వైఎస్సార్‌సీపీ... కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మేలు జరిగేలా చూస్తుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఈ అంశాన్ని చర్చిస్తారని తెలిపారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు సత్రం వెంకటరావు, ఉపాధ్యక్షుడు అట్లూరి సతీష్, సెక్రటరీ సత్యనారాయణ, రైతు నాయకులు సత్తెనపల్లి వీర్రాజు, వైఎస్సార్‌సీపీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు జెట్టి గుర్నాథరావు తదితరులు ఉన్నారు.

అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో..

చెవిరెడ్డికి బెయిల్

శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడికి కూడా బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

సాక్షి, అమరావతి: అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వ్యాపారవేత్తలు సజ్జల శ్రీధర్ రెడ్డి, చెరుకూరి వెంకటేష్ నాయుడుకి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారన్న ఆరోపణలకు ఆధారాల్లేనందున ట్రయల్‌కు ముందు సుదీర్ఘ కాలం వీరిని జైల్లో ఉంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఇదే కేసులో కొందరు సహ నిందితులు ఇప్పటికే బెయిల్ పొందినందున ఈ ముగ్గురి విషయంలో వివక్ష చూపలేమంటూ బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో సజ్జల శ్రీధర్‌రెడ్డి 6వ నిందితునిగా, చెరుకూరు వెంకటేష్ నాయుడు 34వ నిందితునిగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి 38వ నిందితునిగా ఉన్నారు. శ్రీధర్‌రెడ్డి గత ఏడాది ఏప్రిల్ నుంచి, వెంకటేష్ నాయుడు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గత జూన్ నుంచి జైల్లో ఉన్నారు. వీరి బెయిల్ పిటిషన్లను విజయవాడ ఏసీబీ కోర్టు పలుమార్లు కొట్టేయడంతో వీరు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. వీరి బెయిల్ పిటిషన్‌లపై విచారణ జరిపి తీర్పు రిజర్వ్ చేసిన న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం తీర్పు వెలువరించారు. 'బెయిల్ మంజూరు చేయడానికి నిర్దిష్ట ఫార్ములా అంటూ ఏదీ ఉండదు. ఒక్కో కేసును బట్టి, అందులోని వాస్తవాల ఆధారంగా బెయిల్‌పై నిర్ణయం తీసుకుంటాం. ఆర్థిక నేరాల్లో బెయిల్ మంజూరు చేసేటప్పుడు నిందితులపై ఉన్న నేరారోపణలు, వారికి వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాలు, నిందితుడి పాత్ర, శిక్ష తీవ్రత, సాక్ష్యాలను తారుమారు చేస్తారా.. ట్రయల్‌కు అందుబాటులో ఉంటారా.. అన్న విషయాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది' అని ఆమె తన తీర్పులో పేర్కొన్నారు. ఈ ముగ్గురికి బెయిల్ మంజూరు చేయడానికి గల కారణాలను ఆమె తన తీర్పులో సవివరంగా పేర్కొన్నారు.

చెవిరెడ్డికి వ్యతిరేకంగా ఆధారాలేవీ?

38వ నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై ఇదే కేసులో నిందితునిగా ఉన్న వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం ఆర్థిక లావాదేవీలకు సంబంధించి నమోదైంది. సహ నిందితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ దశలో పరిగణనలోకి తీసుకోలేం. ఇతర బలమైన ఆధారాలు లేకుండా కేవలం సహ నిందితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారంగా చేసుకుని బెయిల్ ఇవ్వొద్దనడంపై నిర్ణయం తీసుకోలేం. ఆ సహ నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం వాస్తవికతను ట్రయల్‌లో తేల్చాల్సి ఉంటుంది. ఈ కేసులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాత్రపై దర్యాప్తు దాదాపుగా పూర్తయింది. అవసరమైన అన్ని డాక్యుమెంట్లను దర్యాప్తు సంస్థ సేకరించింది. తీవ్ర ఆర్థిక నేరమని ఆరోపణలు చేస్తున్న దర్యాప్తు సంస్థ.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే, సాక్ష్యాలను తారుమారు చేస్తారని, సాక్షులను ప్రభావితం చేస్తారని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలను చూపలేదు. ఇదే కేసులో ఇదే తరహా ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు సహ నిందితులు బెయిల్ పొందారు. అందువల్ల ఇక్కడ సమానత్వ సూత్రాన్ని అనుసరించాల్సి ఉంటుంది. నిందితుల పట్ల వివక్ష చూపడానికి వీల్లేదు. ఇదే సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వయస్సు, ఆరోగ్య పరిస్థితిని కూడా ఈ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈ కేసులో చెవిరెడ్డి పాత్ర పరిమితమైనదని, మిగిలిన వారితో పోలిస్తే తక్కువ తీవ్రత ఉంది. దర్యాప్తు ఓ దశకు చేరుకున్నందున అతన్ని ఇంకా జైల్లో ఉంచాల్సిన అవసరం లేదు.

జైలు నుంచి బయటకు వచ్చిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన జోగి రమేష్ తదితరులు

శ్రీధర్‌రెడ్డి పాత్ర కీలకమని నిరూపించలేదు

6వ నిందితునిగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి గత ఏడాది మే 24 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇప్పటికే 7 నెలలు గడిచిపోయాయి. దర్యాప్తు సంస్థ ఇప్పటికే ప్రాథమిక చార్జిషీట్ దాఖలు చేసింది. డిజిటల్ ఉపకరణాల ఫోరెన్సిక్ పరిశీలన, డాక్యుమెంటరీ ఆధారాల సేకరణ, శ్రీధర్‌రెడ్డి పాత్రపై దర్యాప్తు దాదాపుగా పూర్తయ్యాయి. దర్యాప్తు సంస్థ సేకరించిన ఆధారాలు ఎంత వరకు నిజం.. అవి కోర్టు ముందు నిలబడతాయా లేదా అన్న విషయాలను లోతుగా పరిశీలించేందుకు ఇది సరైన సమయం కాదు. కేసులో నిందితుడి ప్రమేయం ఎంత వరకు ఉందన్నదే కోర్టుకు ప్రాథమికంగా కావాలి‌ంది. ఎఫ్ఐఆర్, ప్రాథమిక ఆధారాలు శ్రీధర్‌రెడ్డి పాత్రపై అనుమానాలు కలిగిస్తున్నా, అతని పాత్ర అత్యంత కీలకమైనదని నిరూపించే బలమైన, తిరుగులేని ఆధారాలేవీ కనిపించడం లేదు. విచారణ పూర్తి కాక ముందే ఓ వ్యక్తిని సుదీర్ఘ కాలం పాటు జైల్లో ఉంచడం అతని వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అవుతుంది. నేర తీవ్రతను, నిందితుని వ్యక్తిగత స్వేచ్ఛను సమతుల్యం చేయాల్సిన బాధ్యత ఈ కోర్టుపై ఉంది. కస్టడీలో ఉంచి విచారించాల్సిన అవసరం లేనప్పుడు నిందితుడ్ని జైల్లో ఉంచాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. బెయిల్‌పై శ్రీధర్‌రెడ్డి బయటకు వస్తే సాక్ష్యాలను తారుమారు చేస్తారని దర్యాప్తు సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే ఈ ఆందోళనకు ఎలాంటి ఆధారాలను మాత్రం చూపలేదు. నిందితుడు చట్టం నుంచి పారిపోయే అవకాశం లేనప్పుడు, దర్యాప్తు దాదాపుగా పూర్తయిన సందర్భాల్లో బెయిల్ ఇవ్వడమే సముచితం.

సాక్షుల వాంగ్మూలాలతో ఎన్నాళ్లు జైల్లో ఉంచుతారు?

34వ నిందితునిగా ఉన్న వెంకటేష్ నాయుడు గత ఏడాది జూన్ 18 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇతనికి సంబంధించిన దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. దర్యాప్తు సంస్థ చార్జిషీట్ కూడా దాఖలు చేసింది. 414 మంది సాక్షులను దర్యాప్తు సంస్థ విచారించింది. ఈ కేసులో ఉన్న ఆధారాలు, నిందితుల సంఖ్య, ప్రస్తుత కేసు దశలను పరిగణనలోకి తీసుకుంటే, సమీప కాలంలో ట్రయల్ పూర్తయ్యే అవకాశం లేదు. రికార్డుల్లో ఉన్న ఆధారాలను చూస్తే, అతడికి ఆపాదించిన పాత్ర కేవలం అనుమానాల ఆధారంగా మాత్రమే ఉంది. దర్యాప్తు సంస్థ వెంకటేష్ నాయుడి నుంచి ప్రత్యక్షంగా ఎలాంటి నగదు స్వాధీనం చేసుకోలేదు. కుట్ర వ్యవహారాన్ని పర్యవేక్షించారనేందుకు ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేవు. ఇవన్నీ కూడా ట్రయల్‌లో తేల్చాల్సిన అంశాలు. ఇద్దరు సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే వెంకటేష్ నాయుడిపై కేసు నమోదు చేశారు. ఆ సాక్ష్యాల వాస్తవికత ఎంత అన్న విషయం ట్రయల్‌లోనే తెలుస్తుంది. వాటిని ఈ దశలో పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇప్పటికే ఈ కేసులో ఇదే తరహా ఆరోపణలు ఎదుర్కొన్న సహ నిందితులు బెయిల్ పొందారు. ట్రయల్ పూర్తి కాక ముందే నిందితుడిని ఎక్కువ కాలం జైల్లో ఉంచడం శిక్ష విధించడం కిందకే వస్తుంది. ఇది రాజ్యాంగ విరుద్ధం. అరెస్టయిన తర్వాత దర్యాప్తులో జోక్యం చేసుకున్నట్లు, సాక్షులను బెదిరించినట్లు, సాక్ష్యాలను తారుమారు చేసినట్లు అతనిపై ఎలాంటి ఆరోపణలు లేవు. దర్యాప్తు సంస్థ వ్యక్తం చేస్తున్న భయాందోళనలను కఠిన షరతుల ద్వారా తొలగిస్తాం. సమీప కాలంలో ట్రయల్ పూర్తయ్యే పరిస్థితి లేకపోవడాన్ని పరిగణనలోకి తీసుకుంటూ ఇతనికి బెయిల్ మంజూరు చేస్తున్నాం' అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. లక్ష రూపాయల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఈ ముగ్గురిని హైకోర్టు ఆదేశించింది. పాస్‌పోర్టులను కోర్టుకు అప్పగించాలని, కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని, దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రతి శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 లోపు దర్యాప్తు అధికారి ముందు హాజరు కావాలంది. కాగా, ఈ కేసులో మొదటి నిందితునిగా ఉన్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. 7వ నిందితునిగా ఉన్న ముప్పిడి అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సైతం కొట్టేసింది.

ఎన్ని కేసులు పెట్టినా భయపడం

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు సంతృప్తి పొందే వరకు ఎన్ని కేసులైనా పెట్టుకోవచ్చన్నారు. ఇంకా గట్టిగా తయారవుతామని, బెదిరే ప్రసక్తే లేదన్నారు. అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో గురువారం ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

2014-19 మధ్య 72 కేసులు

'నేను చంద్రబాబు సొంత ఊరి నుంచి రాజకీయాల్లో ఎదిగాను. నా ఎదుగుదల తట్టుకోలేక ఆయన నన్ను జైళ్లకు పంపుతూ ఉంటారు. 2014లో నేను చంద్రబాబు సొంత ఊరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచా. తను ముఖ్యమంత్రి అయ్యారు. అంతే నన్ను టార్గెట్ చేశారు. 2014–19 మధ్య నాపై 72 కేసులు పెట్టారు. మా చిత్తూరు జిల్లాలోని డిస్ట్రిక్ట్ జైలు మొదలు అన్ని సబ్ జైళ్లలో నెలలపాటు పెట్టించాడు. పక్కనే ఉన్న నెల్లూరు సెంట్రల్ జైలు, కడప సెంట్రల్ జైల్లో కూడా పెట్టించారు. అంతటితో వదిలారా అంటే అదీ లేదు. ఒక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అదే జైళ్లలో నన్ను కొట్టించారు. చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ నుంచి రాత్రి ఎనిమిది గంటలకు నా కళ్లకు గంతలు కట్టి నన్ను పోలీసు బస్సులో కింద కూర్చోబెట్టి చాలా అవమానకరంగా తమిళనాడులోని తిరువళ్లూరు వరకు తీసుకెళ్లారు. అక్కడ బాగా కొట్టారు. అక్కడి నుంచి మరుసటి రోజు ఉదయానికి నన్ను నెల్లూరు జిల్లా సమీపంలోని సత్యవేడు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ రోజు నేను సత్యవేడు పోలీసు స్టేషన్‌లో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే అదే రోజు సాయంత్రం నన్ను కోర్టుకు తీసుకెళుతున్నామని చెప్పి పోలీసు జీపులో ఎక్కించుకుని కేవీబీ పురం మండలంలోని ఒక మారుమూల పల్లె దగ్గర వదిలేసి వెళ్లిపోయారు. ఎందుకంటే ఆ పరిస్థితుల్లో నన్ను కోర్టు ముందు హాజరు పరిస్తే పోలీసులు కొట్టిన దెబ్బలు చూపిస్తానని కోర్టుకు తీసుకెళ్లకుండా మధ్యలో వదిలేసి వెళ్లిపోయారు. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యారు. కేసులు, అరెస్టులు ప్రారంభించారు. ఈ సారి ఏకంగా 8నెలలు అంటే 230 రోజుల పాటు జైల్లో పెట్టారు.

ఇక మా అమ్మ, నా భార్యపై కూడా కేసులు పెట్టండి

2024 ఎన్నికల్లో నా కొడుకు మోహిత్‌రెడ్డిని సొంత ఊరి నుంచి జగనన్న ఎమ్మెల్యేగా నిలబెట్టారు. అంతే.. నా కొడుకుపై 10 కేసులు పెట్టి వేధిస్తున్నారు. మా నాయకుడు జగనన్న నా రెండో కొడుకు హర్షిత్ రెడ్డిని విద్యార్థి నాయకుడిని చేశారు. అంతే.. ఇప్పుడు వాడిపైనా కూడా కేసులు పెట్టారు. చంద్రబాబు పుట్టిన ఊరిలో మేం పుట్టడం మా తప్పు ఎలా అవుతుంది? మా నాన్న ఎలాగూ లేరు. ఇంక మా ఇంట్లో మిగిలింది మా అమ్మ, నా భార్య. వాళ్లపైన కూడా కేసులు పెట్టేస్తే సకుటుంబంగా చంద్రబాబు బాధితులమవుతాం. నేను 1988 నుంచి మా నాయకుడు జగనన్న కుటుంబంలోని వైఎస్ రాజారెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఇలా ఒకే కుటుంబంలోని మూడు తరాల నాయకుల వద్ద ప్రియ శిష్యుడిగా కొనసాగాను. ఒక సైనికుడిగా ఉన్నా. వాళ్లు నాకు నేర్పింది, నేను నేర్చుకొన్నది, ఎన్ని కష్టాలు వచ్చినా, ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా మొండిగా నిలబడి ఎదుర్కోవడమే. ఎన్ని కేసులు పెట్టినా, అసత్యపు ప్రచారాలతో ఎంత అవమానించినా, ఎంత మంది ఒక్కటై దాడులు చేసినా తట్టుకుని నిలబడే స్థైర్యాన్ని మా లీడర్ జగనన్నను దగ్గరగా చూసి నేర్చుకున్నా. చంద్రబాబూ.. మీరు ఇష్టం వచ్చినన్ని కేసులు పెట్టుకోండి. మీరు కోరుకున్నన్ని రోజులు జైల్లో పెట్టుకోండి. ఎదుర్కొంటాం. ఇంకా గట్టిగా తయారవుతాం. భయపడేది లేదు. మా జగనన్న వల్లే మాకు ఇంత ధైర్యం' అని చెవిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులకు, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం, చంద్రగిరి నియోజకవర్గ నేతలు, ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

భారీగా తరలివచ్చిన అభిమానులు

చెవిరెడ్డి భాస్కరరెడ్డికి బెయిల్ మంజూరు చేయడంతో వైఎస్సార్‌సీపీ నేతలు, అభిమానులు భారీగా జైలు వద్దకు చేరుకున్నారు. ధర్మం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. చెవిరెడ్డి బయటకు రాగానే ఆలింగనం చేసుకున్నారు. మాజీ మంత్రులు జోగి రమేష్, వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర జైలు వద్ద చెవిరెడ్డిని కలుసుకున్నారు.

శ్రీశైలంలో కరివేన సత్రం ప్రహరీ కూల్చివేత

- ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగింపు
- స్థలం కేటాయింపుపై చేసిన విజ్ఞప్తిపై ఉత్తర్వులు రాకుండానే కాంపౌండ్ వాల్ ధ్వంసం
- పూర్వపు ఈఓ మౌఖిక ఆదేశాలతో నిర్మాణం
- అధికారుల తీరుపై మండిపడుతున్న భక్తులు

శ్రీశైలం: ఊరూపేరూ ఎవరికీ తెలియని ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా భూములు కట్టబెడుతున్న చంద్రబాబు ప్రభుత్వం శ్రీశైలం క్షేత్ర పరిధిలోని కరివేన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ప్రహరీని ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం కలకలం రేపుతోంది. ప్రభుత్వ దురాగతంపై భక్తులు మండిపడుతున్నారు. వివరాలివీ..రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్న సాకుతో అధికారులు శ్రీశైలంలోని కరివేన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ప్రహరీని గురువారం ఉదయం నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. నిజానికి ఈ స్థలం కేటాయింపునకు సంబంధించి తీర్మానం చేసిన ఫైల్ రాష్ట్ర దేవదాయ కమిషనర్ వద్ద ఉంది. అయితే అక్కడ నుంచి ఉత్తర్వులు రాకుండానే కాంపౌండ్ వాల్ కూల్చివేయడం గమనార్హం.

మరోవైపు.. భక్తులు సేదతీరేందుకు ప్రహరీని తొలగించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కరివేన సత్రానికి 43 సెంట్లు కేటాయించామని.. అయితే, పూర్వపు ఈఓ మౌఖిక ఆదేశాల మేరకు అదనంగా 55 సెంట్లు ఆక్రమించుకుని సత్రం నిర్వాహకులు కాంపౌండ్ వాల్ నిర్మించారన్నారు.

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారు..

ఈ విషయంపై కరివేన సత్రం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ స్పందిస్తూ.. సత్రం కాంపౌండ్ వాల్‌కు సంబంధించిన స్థలం కేటాయింపుపై కమిషనర్‌ను అభ్యర్థించామని.. ఇంతలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ప్రహరీని కూల్చివేశారని ఆరోపించారు. ఈ ఘటనపై సత్రం కార్యనిర్వాహక సభ్యులు రెండు రోజుల్లో శ్రీశైలం వచ్చి దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడుతో చర్చించనున్నట్లు తెలిపారు.

బ్రాహ్మణ ఆస్తుల జోలికొస్తే ఊరుకునేది లేదు..

బ్రాహ్మణ సంఘాల ఆస్తుల జోలికి వస్తే ఊరుకునేదిలేదు. చంద్రబాబు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం. శ్రీశైలంలో బ్రాహ్మణ సంఘం ఆస్తులను ధ్వంసం చేయడం సరికాదు. ఈ విషయంపై రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించాం. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూశాం.
– మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత

సత్రం ప్రహరీ కూలగొట్టడం దుర్మార్గం..

శ్రీశైలంలో సుమారు 130 ఏళ్ల చరిత్ర కలిగిన కరివేన బ్రాహ్మణ అన్నసత్రం శతాబ్ద కాలంగా భక్తులకు సేవలందిస్తోంది. ఈ సత్రానికి సంబంధించిన ప్రహరీని కూలగొట్టడం దుర్మార్గం. తొందరపాటు చర్యలతో సత్రాన్ని ధ్వంసం చేయటం యావత్ భక్తులను అవమానించడమే. దీనికి ఆలయ ఏసీ చంద్రశేఖరరెడ్డి పూర్తిగా బాధ్యత వహించాలి. దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలి.
– జింకా చక్రధర్, కరివెన సత్రం సభ్యుడు

'క్యాన్సర్'పై బాబు బిల్డప్!

- 2022లోనే దీనిని నోటిఫై జబ్బుల జాబితాలో చేర్చిన జగన్ సర్కారు
- కానీ, ఇప్పుడే నోటిఫై చేసేసినట్లు బాబు ఆర్భాటంగా ప్రకటన

సాక్షి, అమరావతి: పాలనలో అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఎవరో చేసిన పనులను తన ఘనతగా చిత్రీకరించుకుంటూ సీఎం చంద్రబాబు తన రికార్డును తనే బద్దలు కొట్టుకుంటున్నారు. ఈ పరంపరలో భాగంగా క్యాన్సర్‌ను నోటిఫై చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించిందంటూ గురువారం ఆయన ప్రకటించారు. నిజానికి.. క్యాన్సర్ వ్యాధి నివారణ, నియంత్రణ చర్యల్లో భాగంగా వైఎస్ జగన్ 2022 మే 16న క్యాన్సర్‌ను నోటిఫైడ్ జబ్బుల జాబితాలో చేర్చారు. అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చారు. అంతేకాక.. ప్రభుత్వ రంగంలోనూ క్యాన్సర్ వైద్యసేవలను బలోపేతం చేయడంతో పాటు, 50 కి.మీ దూరంలోనే ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలను అందుబాటులోకి తేవడం, ప్రారంభ దశలోనే వ్యాధి గుర్తించడం సహా ఇతర చర్యల్లో భాగంగా కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్‌కు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా.. గుంటూరు జీజీహెచ్‌లో అత్యాధునిక క్యాన్సర్ ఆస్పత్రిని అందుబాటులోకి తేవడంతో పాటు, కర్నూల్ స్టేట్ క్యాన్సర్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చారు. సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. సమగ్రంగా అధ్యయనం చేయడానికి క్యాన్సర్ అట్లాస్‌కు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వంలో నమోదయ్యే ప్రతి కేసు నమోదుకు వీలుగా జబ్బును నోటిఫైడ్ జబ్బుల జాబితాలోకి అప్పట్లోనే చేర్చారు. రాష్ట్ర వ్యాప్త సర్వేకు జగన్ ప్రభుత్వం రంగం సిద్ధం చేయగా ఇప్పుడా సర్వేను తన ఖాతాలో వేసుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం నానాపాట్లు పడుతోంది. సర్వేలో గుర్తించిన వివరాలతో అట్లాస్‌ను ప్రారంభించి, క్యాన్సర్‌ను నోటిఫైడ్ జబ్బుల జాబితాలో తమ ప్రభుత్వమే చేర్చినట్లు బిల్డప్ ఇచ్చుకుంటున్నారు.

క్లుప్తంగా...

కడప జెడ్పీటీసీ సభ్యుల బకాయిలను 6 వారాల్లో చెల్లించండి

జెడ్పీ సీఈవోకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: కడప జిల్లాకు చెందిన జెడ్పీటీసీ సభ్యులకు చెల్లించాల్సిన గౌరవ వేతనం, రవాణా భత్యం (టీఏ), కరువు భత్యం (డీఏ) వంటి బకాయిలను ఆరు వారాల్లోపు చెల్లించాలని హైకోర్టు గురువారం కడప జెడ్పీ సీఈవోను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో సభ్యునికి రూ.2.10 లక్షల మేర బకాయిలు రావాల్సి ఉన్నాయని, వీటిని చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ కడప జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల చెన్నయ్య, మరో 26 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం గురువారం మరోసారి విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ తరఫున ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ) స్పందిస్తూ, బకాయిలను వీలైనంత త్వరగా చెల్లిస్తామన్నారు. అలా చెబితే కాదని, ఎప్పటిలోపు చెల్లిస్తారో నిర్దిష్టంగా చెప్పాలని న్యాయమూర్తి తేల్చి చెప్పారు. ఎనిమిది వారాల్లో చెల్లిస్తామని ఏజీపీ చెప్పగా, పిటిషనర్ తరఫు న్యాయవాది కృష్ణ దీప్తి స్పందిస్తూ, ఆ సమయానికి ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, దీంతో బిల్లులు పెండింగ్‌లో పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు వారాల్లో చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. న్యాయమూర్తి, ఆరు వారాల్లో పిటిషనర్లకు అన్ని రకాల బకాయిలను చెల్లించాలని కడప జెడ్పీ సీఈవోను ఆదేశించారు.

వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్‌గా గుబ్బా చంద్రశేఖర్

సాక్షి,అమరావతి: పల్నాడు జిల్లా, నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన గుబ్బా చంద్రశేఖర్ వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసింది.

'ముందస్తు సమాచార'మిచ్చేసి రూ.20 కోట్లు పోగేశాడు

శ్రీనివాసరావు

విజయనగరం క్రైమ్/గుర్ల: విజయనగరం ఏసీబీ విభాగంలో 15 ఏళ్ల క్రితం హోంగార్డుగా విధుల్లో చేరిన నెట్టి శ్రీనివాసరావు అక్రమ ఆస్తులు అక్షరాలా రూ.20 కోట్లుగా ఏసీబీ అధికారులు నిగ్గుతేల్చారు. ఏసీబీ విభాగంలో పనిచేసిన సమయంలో ఏసీబీ దాడుల వివరాలను సంబంధిత వ్యక్తులకు ముందుగానే ఆయన చేరవేసేవాడు. దీనికోసం రూ.వేలు, రూ.లక్షల్లో తీసుకునేవాడు. ఆయనపై అనుమానం వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారులు ఏడాదిన్నర క్రితం ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ చేసి నిఘా పెట్టారు. ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడబెట్టినట్లు అందిన సమాచారం మేరకు విజయనగరం గోకపేటలో శ్రీనివాసరావు ఉంటున్న అపార్ట్‌మెంట్, బంధువుల ఇళ్లలో గురువారం సోదాలు చేసి డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాసరావును అరెస్టు చేసి విశాఖలోని ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

బట్టలిప్పి ఫోన్ చెయ్యి..

వీడియో కాల్‌లో కూటమి ఎమ్మెల్యే శ్రీధర్ బ్లాక్‌మెయిల్

- లేదంటే చచ్చిపోతానంటూ మహిళకు పదే పదే బెదిరింపులు, వేధింపులు
- అర్ధరాత్రి సమయంలో వాట్సాప్‌లో అసభ్యకర మెసేజ్‌లు
- అరవ ఆగడాలపై మరికొన్ని వీడియోలు వెలుగులోకి..

బాధిత మహిళతో వీడియో కాల్ మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్ (ఫైల్)

సాక్షి, అమరావతి: కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వికృత చేష్టలను తెలియజేసే మరికొన్ని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. వాటిలో ఆయన చేసిన అసభ్యకర మెసేజ్‌లు, ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్, లైంగిక వేధింపులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాత్రి వేళ కారు డ్రైవింగ్ చేస్తూ వెళ్తున్న శ్రీధర్ మహిళా ఉద్యోగినికి వీడియో కాల్ చేశారు. 'నువ్వు వద్దంటే చచ్చిపోతాను.. నువ్వు లేకుండా ఉండలేను' అంటూ ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేశారు. మరో వీడియోలో శ్రీధర్ అర్ధరాత్రి వరకు చేసిన వాట్సాప్ మెసేజ్‌లు బయటపడ్డాయి. ఆమె వద్దని ఎంతగా వారించినా ఆయన ఏ మాత్రమూ వినిపించుకోలేదు. వీడియో కాల్ చేసి ఆమెను 'నైటీ తీసెయ్' అంటూ బలవంతం చేశారు. బాధిత మహిళ ప్రతిఘటించినా.. ఎమ్మెల్యే వెనక్కి తగ్గలేదు. తాను అర్ధనగ్నంగా మారి వీడియో కాల్ చేయడమే కాకుండా.. మహిళను సైతం నగ్నంగా కనిపించాలంటూ బెదిరించారు. పత్రికల్లో రాయలేని అసభ్యకర సందేశాలను బాధితురాలికి అర్ధరాత్రి సమయంలో శ్రీధర్ పంపించినట్లు ఆ వీడియోలో ఉంది. కాగా, శ్రీధర్ తననే కాకుండా కనిపించిన ప్రతి మహిళనూ వక్రబుద్ధితోనే చూస్తాడని బాధిత మహిళ తెలిపారు. వివిధ విభాగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులను, సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే మహిళలను, స్నేహితులు, బంధువుల భార్యలను కూడా కామంతోనే చూసేవాడని.. వారి శరీరాకృతుల గురించి తన వద్ద అసభ్యంగా మాట్లాడేవాడని బాధితురాలు వివరించారు. వావి వరుసలు కూడా చూసేవాడు కాదని ఆమె వెల్లడించారు. ఎమ్మెల్యే శ్రీధర్ అరాచకాలను వివరిస్తూ నారావారిపల్లెలో సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె వాపోయారు.

వీడు కుక్కను చూసినా వదిలిపెట్టడు

ఎమ్మెల్యే శ్రీధర్‌పై జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర

రైల్వేకోడూరు అర్బన్: ''వీడు కుక్కను చూసినా వదిలిపెట్టడు అని నాకు అర్థమైంది' అంటూ రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌పై ఆ నియోజకవర్గ జనసేన నేత, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర వ్యాఖ్యానించిన వాయిస్ కాల్ గురువారం సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది. బాధితురాలితో మాట్లాడినట్టు ఉన్న ఆ కాల్‌లో ''మీరేదైనా మాట్లాడాలనుకున్నప్పుడు నాతో చెప్పండి. నేను మాట్లాడుతాను. శ్రీధర్‌కు చపలత్వం ఎక్కువ. రాంగ్‌ట్రాక్‌లో పోతున్నాడు. మనోడు ఇన్‌స్టాలో వచ్చిన మెసేజ్‌లకూ తప్పుగా స్పందించాడు. పిల్ల చేష్టలు. వాళ్ల పెద్దోళ్లకు కూడా నీ గురించి చెప్పా. మీవాడికి చపలత్వం ఎక్కువుంది జాగ్రత్త అని చెప్పా..'' అంటూ తాతంశెట్టి బాధితురాలికి సర్దిచెప్పారు. దీనికి బాధితురాలు దీటుగా బదులివ్వడంతో ''వీడు (శ్రీధర్) కుక్కను చూసినా వదిలి పెట్టడు అని నాకు అర్థమైంది'' అంటూ ఫోన్ పెట్టేశారు.

తాతంశెట్టి వ్యాఖ్యల ఆడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

నన్ను ఏ పార్టీ ప్రలోభపెట్టలేదు

రూ.25 కోట్లు నేను అడగలేదు

- నాపై ఆరోపణలకు ఆధారాలేవీ
- సెల్ఫీ వీడియో విడుదల చేసిన కూటమి ఎమ్మెల్యే బాధిత మహిళ

సాక్షి, అమరావతి/రైల్వేకోడూరు అర్బన్: నన్ను వైఎస్సార్‌సీపీ వాళ్లు ప్రలోభపెట్టి పంపి హనీట్రాప్ చేయించారని కూటమి నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు స్పష్టం చేశారు. తనను ఏ పార్టీ ప్రలోభ పెట్టలేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వైఎస్సార్‌సీపీకి సబంధం లేదని కుండబద్దలు కొట్టారు. ఈ మేరకు గురువారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆమె ఏమన్నారంటే.. ''నన్ను ఏ పార్టీ ప్రలోభపెట్టలేదు. హనీట్రాప్ ఆరోపణలు అవాస్తవం. నేను ఎమ్మెల్యే శ్రీధర్ చేతిలో మోసపోయిన బాధితురాలిని. త్వరలోనే విచారణలో అన్ని విషయాలు తేలతాయి. నాపై టీడీపీ కూటమి నేతలు ఇష్టానుసారం ఆరోపణలు చేస్తున్నారు. జనసేన నేత తాతంశెట్టి నాగేంద్ర 2012 నుంచి నా బయోడేటా తీసి, ఎవరెవరో అబ్బాయిల పేర్లు చెప్పి మాట్లాడుతున్నారు. వాళ్లు ఎవరు ఫ్రెండ్సా, అఫైర్సా, బాయ్‌ఫ్రెండ్సా అనేది ఆయన ఆధారాలతో స్పష్టత ఇవ్వాలి. కేవలం పేర్లు చెబితే ఊరుకునేది లేదు. నాకు ఎమ్మెల్యే శ్రీధర్ చేసిన అన్యాయంపై నేను ఆధారాలతో సహా మాట్లాడుతున్నాను. మీరూ నాపై చేసే ఆరోపణలకు ఆధారాలు చూపాలి. రూ.25 కోట్లు అడిగానని అంటున్నారు. 29 సెకండ్ల ఆడియో వినిపిస్తున్నారు. ఆ వాయిస్ నాది కాదు. ఒక వేళ నాదే అని మీరంటే, ఎవరితో మాట్లాడానో పూర్తి ఆడియో పెట్టాలి. తాతంశెట్టి నాగేంద్రతో నేను మాట్లాడిన ఆడియో పూర్తిగా పెట్టాను కదా. మీరూ అదే విధంగా చేయండి. ఆ ధైర్యం లేకపోతే ఇలాంటి చీప్ ట్రిక్స్ మానుకోండి. ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడితే బరితెగించింది అంటున్నారు. నెమ్మదిగా మాట్లాడితే ప్లాన్ ప్రకారం చేస్తున్నాననంటున్నారు. అన్నీ నాలుగు రోజుల్లో తేలుతాయి. నేను ఎలాంటి విచారణకైనా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాను.'' అంటూ బాధితురాలు వివరించారు.

బాధితురాలు మాట్లాడుతున్న వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

అత్యాచార బాధితురాలిపైనే కేసు నమోదు

కూటమి ఎమ్మెల్యే తనపై లైంగిక దాడి చేశాడని ఉద్యోగిని ఫిర్యాదు చేసినా స్పందనలేదు

- ఎమ్మెల్యే తల్లి ఫిర్యాదు చేస్తే వెంటనే బాధితురాలిపైనే కేసు నమోదు
- చంద్రబాబు సర్కారులో ఇదీన్యాయం

రైల్వేకోడూరు అర్బన్/ఓబులవారిపల్లె: చంద్రబాబు సర్కారులో బాధితులకు.. అందునా లైంగిక వేధింపులకు గురైన మహిళలకు న్యాయం జరగదనేందుకు మరో ఉదాహరణ ఇది. రైల్వేకోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనకు అన్యాయం చేశాడని ఒక ఉద్యోగిని ఎలుగెత్తి ఆక్రోశించినా పట్టించుకోని పోలీసులు.. తిరిగి ఆమెపైనే కేసు నమోదు చేశారు. మహిళా ఉద్యోగి తనను, తన కుమారుడు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వేధిస్తున్నట్లు ఎమ్మెల్యే తల్లి ప్రమీలమ్మ రైల్వేకోడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 7వ తేదీనే కేసు నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. అప్పటి నుంచి ఆ ఉద్యోగిని అందుబాటులో లేరని, కేసు విచారిస్తున్నామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే దుర్మార్గాన్ని వీడియోలతో సహా బయటపెట్టినా..

ఒక ఉద్యోగిని తనపై జరిగిన లైంగికదాడి, వేధింపులను వీడియోలతో మీడియా ముందు బట్టబయలు చేసినా రైల్వేకోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం సర్వత్రా విమర్శనీయంగా మారింది. తనను ఎమ్మెల్యే మోసగించారని, పలుమార్లు గర్భస్రావం చేయించారని తాను ఎస్పీకి ఫిర్యాదుచేస్తే.. ఫిర్యాదు స్వీకరించలేదని బాధితురాలు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నేతలు చెప్పడంతోనే ఎస్పీ తన ఫిర్యాదును తీసుకోలేదని పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 15వ తేదీన సంక్రాంతి పండుగ రోజు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు తనకు న్యాయం జరగకుండా చేస్తున్నారని సాక్ష్యాధారాలతో సహా మీడియా ముందుకు వచ్చినట్టు ఆమె ఆవేదనతో తెలిపారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌పై కేసు నమోదుచేయాలని మహిళాసంఘాల డిమాండ్

తనకు అన్యాయం జరిగిందని ఒక మహిళ ఆధారాలతో సహా బయటపెట్టినా పోలీసులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై కేసు ఎందుకు నమోదు చేయడంలేదని మహిళాసంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే తల్లి ఫిర్యాదు చేస్తే మాత్రం బాధితురాలిపైనే వెంటనే కేసు నమోదు చేయడం ఏమిటని నిలదీస్తున్నారు. పోలీసులు ఇలా వ్యవహరిస్తుంటే రాష్ట్రంలో మహిళలకు ఇక రక్షణ ఏముంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా డీజీపీ స్పందించి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కీచక ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను అరెస్ట్ చేయాలి

- బాధితురాలికి న్యాయం చేయాలి
- రైల్వేకోడూరు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొరముట్ల డిమాండ్
- పట్టణంలో మహిళల భారీ ర్యాలీ

రైల్వే కోడూరులో నిరసన తెలుపుతున్న నాయకులు, మహిళలు

రైల్వేకోడూరు అర్బన్: కూటమి ప్రభుత్వంలో మహిళలకు గౌరవం, భద్రత లేకుండా పోయిందని సాక్ష్యాలతో సహా ఓ మహిళ తనకు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మోసం చేశాడని చెబుతుంటే ఎమెల్యేను అరెస్ట్ చేసి విచారించకుండా తప్పించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వేకోడూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బాధితురాలికి న్యాయం చేసి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను అరెస్ట్ చేసి శిక్షించాలని తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. టోల్‌గేట్ వద్ద గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కొరముట్ల మాట్లాడుతూ..గత ఎన్నికల ప్రచారంలో సామాన్యుడు తప్పు చేసినా, పవన్‌కళ్యాణ్ తప్పుచేసినా ఒకేవిధంగా శిక్షించే చట్టాలను తెస్తామని మైకులముందు ఊగుతూ చెప్పిన మాటలు గుర్తుకు రాలేదా అని పవన్‌ను ప్రశ్నించారు. అసలు రాష్ట్ర హోం మంత్రి ఉన్నారా?లేరా? లేకపోతే కళ్ళకు గంతలు కట్టుకొని ఉన్నారా అని ప్రశ్నించారు. ఇటీవల సంక్రాంతికి నారావారిపల్లికి బాధితురాలు వెళ్లి సీఎం చంద్రబాబును కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించి, వినతిపత్రమిచ్చినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణం ఎమ్మెల్యే శ్రీధర్‌ను అరెస్ట్ చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పంతం నెగ్గించుకున్న టీడీపీ మద్యం సిండికేట్

- ఏఆర్ఈటీ రద్దు తర్వాతే కొత్త బార్లకు నోటిఫికేషన్
- సిండికేట్‌కు ఏటా రూ.500 కోట్ల లబ్ధి
- బిడ్లు దాఖలు చేయకుండా పక్కా డ్రామా
- చంద్రబాబు గత హయాంలోనూ ఇదే దందా
- అప్పట్లో రూ.5,200 కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండి

సాక్షి, అమరావతి: టీడీపీ మద్యం సిండికేట్ పంతం నెగ్గించుకుంది. బార్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను (ఏఆర్ఈటీ) రద్దు చేసిన తర్వాతే కొత్త బార్లకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని శాసించింది. సిండికేట్ చెప్పినట్లే చంద్రబాబు ప్రభుత్వం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏఆర్ఈటీ రద్దు చేసిన విషయం తెలిసిందే. దాంతో రాష్ట్రంలో మిగిలి ఉన్న 301 బార్లకు లైసెన్సులు ఇచ్చేందుకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 6 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రీడ్ విధానాల్లో ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించనుంది. జిల్లా కలెక్టర్లు ఫిబ్రవరి 8న లాటరీ విధానంలో బార్లకు లైసెన్సులు కేటాయిస్తారు. ఏఆర్ఈటీ రద్దు కోసం ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో టీడీపీ సిండికేట్ పక్కాగా కథ నడిపింది. రాష్ట్రంలో 840 బార్లకు లైసెన్సుల కేటాయింపు కోసం గత ఏడాది ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ టీడీపీ సిండికేట్ అన్ని బార్ల లైసెన్సుల కోసం ఉద్దేశ పూర్వకంగానే దరఖాస్తులు దాఖలు చేయలేదు. ఇతరులు దరఖాస్తు చేయకుండా అడ్డుకుంది. రెండు మూడు సార్లు నోటిఫికేషన్లు జారీ చేసినా సరే.. 840 బార్లలో కేవలం 499 బార్లకే దరఖాస్తులు దాఖలయ్యాయి. వాటిని సిండికేట్ ఏకపక్షంగా దక్కించుకుంది. మరో 301 బార్లను పెండింగులో ఉండేట్టు చేసింది. ఏఆర్ఈటీ రద్దు చేస్తే తప్ప.. ఆ బార్ల లైసెన్సులకు దరఖాస్తు చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాన్ని కృత్రిమంగా సృష్టించేందుకే ఈ డ్రామాను రక్తి కట్టించింది. అంతా స్క్రిప్ట్ ప్రకారం సాగిన ఈ డ్రామాలో అసలు ఘట్టానికి ఈ నెల మొదటి వారంలో తెర తీశారు. బార్లపై 15 శాతం ఏఆర్ఈటీని రద్దు చేస్తూ మంత్రి మండలి నిర్ణయించింది. ఆ వెంటనే ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో తమ పంతం నెగ్గడంతో పెండింగులో ఉన్న 301 బార్ల లైసెన్సుల ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. ఆ బార్ల లైసెన్సులను ఏకపక్షంగా దక్కించుకునేందుకు సన్నద్ధమవుతోంది.

రూ.2 వేల కోట్ల దోపిడీకి పచ్చజెండా

మద్యం సిండికేట్‌కు ప్రభుత్వం తలొగ్గడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడనుంది. ఎల్లో సిండికేట్ అడ్డగోలు లాభాలు సాధించేందుకు చంద్రబాబు సర్కారు మార్గం సుగమం చేసింది. బార్లకు సరఫరా చేసే మద్యంపై ప్రస్తుతమున్న 15 శాతం ఏఆర్ఈటీని ఈ నెల మొదటి వారంలో రద్దు చేసింది. దాంతో ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ.340 కోట్లు గండి పడుతుందని ప్రభుత్వమే అధికారికంగా వెల్లడించింది. కానీ వాస్తవానికి రూ.500 కోట్ల వరకు గండి పడుతుందని ఎక్సైజ్ శాఖ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఆ ప్రకారం రానున్న నాలుగేళ్లలో రూ.2 వేల కోట్ల మేర ప్రభుత్వం నష్టపోనుంది. అంటే.. టీడీపీ సిండికేట్ గల్లా పెట్టె మరో రూ.2 వేల కోట్లతో కళకళలాడనుంది.

అప్పట్లోనూ ప్రివిలేజ్ ఫీజు రద్దు దందా

2014–19లో కూడా అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇదే రీతిలో మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజును నిబంధనలకు విరుద్ధంగా రద్దుచేసి టీడీపీ మద్యం సిండికేట్ దోపిడీకి కొమ్ము కాసింది. ఆర్థిక శాఖ అనుమతిగానీ, కేబినెట్ ఆమోదంగానీ లేకుండానే 2015లో మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజును రద్దు చేస్తూ 216, 217 పేరుతో రెండు చీకటి జీఓలు జారీ చేసింది. తద్వారా 2015 నుంచి 2019 వరకు ఏడాదికి రూ.1,300 కోట్ల చొప్పున నాలుగేళ్లలో రూ.5,200 కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టింది. దీనిపై బాబు మీద కూడా కేసు నమోదైంది.

కలిసి ఉన్నత స్థాయికి ఎదుగుదాం!

ప్రపంచ వ్యాప్త వ్యాపారం ₹27,13,000,00,00,000
ఇరవై ఏడు లక్షల పదమూడు వేల కోట్ల రూపాయలు దాటింది (31.12.2025 నాటికి)

కెనరా బ్యాంక్ / केनरा बैंक / Canara Bank
A Government of India Undertaking
Together We Can

31 డిసెంబర్, 2025 నాడు ముగిసిన త్రైమాసికానికి/ తొమ్మిది నెలలకి (స్వతంత్ర / ఏకీకృత) ఆడిట్ చేయబడని (సమీక్షించబడిన) ఆర్థిక ఫలితాలు

- ప్రపంచవ్యాప్త వ్యాపారం ₹27,13,594 కోట్లు 13.23% వృద్ధి
- స్థూల అడ్వాన్సులు ₹11,92,326 కోట్లు 13.59% వృద్ధి
- ప్రపంచవ్యాప్త డిపాజిట్లు ₹15,21,268 కోట్లు 12.95% వృద్ధి
- ఆర్ ఎ ఎం క్రెడిట్ ₹7,04,041 కోట్లు 18.70% వృద్ధి
- రిటైల్ క్రెడిట్ ₹2,73,395 కోట్లు 21.37% వృద్ధి
- ఎంఎస్ఎంఈ ₹1,60,636 కోట్లు 13.74% వృద్ధి
- నిర్వహణ లాభం ₹9,119 కోట్లు 16.36% వృద్ధి
- నికర లాభం ₹5,155 కోట్లు 25.61% వృద్ధి
- ఆస్తులపై రాబడి 1.13% 09 బీపీఎస్ వృద్ధి
- పి సి ఆర్ 94.19% 393 బీపీఎస్ వృద్ధి
- సిఇటి-1 12.37% 60 బీపీఎస్ వృద్ధి
- ఖర్చు నుండి ఆదాయ నిష్పత్తి 46.86% 30 బీపీఎస్ క్షీణత
- స్థూల ఎన్‌పిఎ 2.08% 126 బీపీఎస్ క్షీణత
- నికర ఎన్ పి ఎ 0.45% 44 బీపీఎస్ క్షీణత
- స్లిప్పేజ్ నిష్పత్తి 0.64% 52 బీపీఎస్ క్షీణత
Y-o-Y

(₹ కోట్లలో)

క్ర. సం.	వివరాలు	స్వతంత్ర: ముగిసిన త్రైమాసికం 31.12.2025 (సమీక్షించబడిన)	స్వతంత్ర: ముగిసిన త్రైమాసికం 31.12.2024 (సమీక్షించబడిన)	స్వతంత్ర: ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2025 (సమీక్షించబడిన)	స్వతంత్ర: ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2024 (సమీక్షించబడిన)	స్వతంత్ర: ముగిసిన సంవత్సరం 31.03.2025 (ఆడిట్ చేయబడిన)	ఏకీకృత: ముగిసిన త్రైమాసికం 31.12.2025 (సమీక్షించబడిన)	ఏకీకృత: ముగిసిన త్రైమాసికం 31.12.2024 (సమీక్షించబడిన)	ఏకీకృత: ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2025 (సమీక్షించబడిన)	ఏకీకృత: ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2024 (సమీక్షించబడిన)	ఏకీకృత: ముగిసిన సంవత్సరం 31.03.2025 (ఆడిట్ చేయబడిన)
1.	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర)	39880.96	36113.77	116542.00	104855.07	142207.87	33089.36	37429.90	116544.61	112401.70	152657.89
2.	నికర లాభం / (నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల ముందు)	6705.11	5438.37	19141.10	16174.71	22626.67	6764.00	5567.71	19598.93	16679.98	23228.65
3.	పన్నుకు ముందు నికర లాభం / (నష్టం) (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	6705.11	5438.37	19141.10	16174.71	22626.67	6764.00	5567.71	17765.90	16679.98	23228.65
4.	పన్నుకు తరువాత నికర లాభం /(నష్టం) (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత)	5155.11	4104.20	14681.10	12024.01	17026.67	5253.67	4214.16	13298.65	12469.43	17539.62
5.	ఆ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)]	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి	వివరణ 2 చూడండి
6.	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13	1814.13
7.	రిజర్వ్స్ (రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా)					91636.14					97152.80
8.	సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్	13919.01	13919.01	13919.01	13919.01	13919.01	13919.01	13983.85	13919.01	13983.85	13983.85
9.	నికర విలువ	101472.54	86406.46	101472.54	86406.46	88241.41	105561.92	91831.53	105561.92	91831.53	93661.92
10.	పెయిడ్-అప్ డెట్ క్యాపిటల్ / అవుట్ స్టాండింగ్ డెట్	50423.00	53889.10	50423.00	53889.10	52989.10					
11.	మిగిలి ఉన్న రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-	-					
12.	డెట్ ఈక్విటీ రేషియో	0.52	0.53	0.52	0.53	0.59					
13.	ఒక్కో షేర్‌కి సంపాదన (ఒక్కొక్కటి రూ.2/-) (కొనసాగించబడుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కోసం)										
	1. బేసిక్	5.68	4.52	16.19	13.26	18.77	5.79	4.65	16.68	13.75	19.34
	2. డైల్యూటెడ్	5.68	4.52	16.19	13.26	18.77	5.79	4.65	14.66	13.75	19.34
14.	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వ్	-	-	-	-	-	-	-	-	-	-
15.	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వ్	-	-	-	-	-	-	-	-	-	-
16.	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు
17.	ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు	వర్తించదు

గమనిక:
1. 2015, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు కావలసిన వాటిని తెలియజేయుట) నియమావళులలోని నియమావళి 33 మరియు నియమావళి 52 కింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల తో త్రైమాసిక / తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరమైన నమూనా నుండి పై సమాచారం గ్రహించబడింది. త్రైమాసిక / తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల యొక్క సవివరమైన పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ ఛేంజ్ ల యొక్క వెబ్‌సైట్లలో (BSE: www.bseindia.com మరియు NSE: www.nseindia.com) మరియు బ్యాంక్ వెబ్ సైట్‌లో (www.canarabank.bank.in) లభించును.
2. మొత్తం సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయానికి సంబంధించిన సమాచారం ఇండ్ ఏఎస్ (Ind AS) ఇంకనూ బ్యాంకుకు వర్తించనందున ఇవ్వబడలేదు.

వివరణాత్మక ఆర్థిక ఫలితాల కోసం స్కాన్ చేయండి

స్థలం: బెంగళూరు
తేది : 29.01.2026

సునీల్ కుమార్ చుఘ్ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఎస్ కె మజుందార్ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
భవేంద్ర కుమార్ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
హర్దీప్ సింగ్ అహ్లువాలియా – ఎమ్‌డి & సిఈఓ (ఇన్‌ఛార్జ్) మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

1 బ్యాంక్ నంబరు 1800 1030 | www.canarabank.bank.in | నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్: https://cybercrime.gov.in | నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930

మీ దగ్గరి బంధువు యెడల మీ ధర్మమేమిటో దానిని పాటించండి. అవసరము కలిగియున్న వారికి, ప్రయాణికులకు మీరేమి చేయవలసి యున్నదో దానిని గమనించి చేయండి.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 30 జనవరి 2026

సర్వేలో ఆశావహ స్వరం

ప్రపంచవ్యాప్తంగా అలముకున్న అనిశ్చితికి తోడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న అదనపు సుంకాలు, పడిపోతున్న రూపాయి విలువ, ఉపాధి లేమి తదితరాలు హడలెత్తిస్తున్నాయి. ఇలాంటి స్థితిలో దేన్నయినా అంచనా వేయటమంటే కత్తి మీద సాము. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటుకు ఆర్థిక సర్వే సమర్పించారు. ముగియబోతున్న ఆర్థిక సంవత్సరంలో మన స్థితిగతులెలా ఉన్నాయో వివరించి, ఇకముందు రాగల సవాళ్లేమిటో... వాటిని అధిగమించటానికి ప్రభుత్వానికున్న ఆలోచనేమిటో స్థూలంగా వివరించటం ఆర్థిక సర్వేల లక్ష్యం. నిజానికి ఆర్థిక సర్వేకు ముందురోజు పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో సంస్కరణలు మరింత వేగవంతం కాబోతున్నాయని సూచనప్రాయంగా చెప్పారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మన జీడీపీ 6.8–7.2 శాతం మధ్య ఉండొచ్చని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ప్రపంచ దేశాలన్నిటా ఆర్థికంగా మందగమనం కొనసాగుతున్నా మన దేశం 'వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ'గా కొనసాగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ఇలా ఆశించటానికి కారణం ఉంది. వృద్ధి రేటు బలంగా ఉండటం, మునుపెన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం సామాన్యమైన విషయం కాదు. ఇటువంటి ఆర్థిక వ్యవస్థను ఆర్థిక నిపుణులు 'గోల్డీలాక్స్ ఎకానమీ' అంటారు. దేశం ఏదైనా, పాలకులు ఎంతగానో కోరుకునే సమతౌల్య స్థితి ఇది. స్వేచ్ఛగా ప్రాథమ్యాలను ఎంచుకోవటానికీ, దూకుడుగా ముందుకు పోయేందుకూ అనువైన బడ్జెట్‌ను రూపొందించుకొనేందుకు ఇది వీలు కల్పిస్తుంది. కానీ ఒడుదొడుకులు ఉన్నాయని ఆర్థిక సర్వే గమనిస్తే అర్థమవుతుంది. 2025–26 సంవత్సరానికి గణాంకాల మంత్రిత్వ శాఖ లోగడ అంచనా వేసిన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.4 శాతం కాగా, అది అంతకన్నా తక్కువే ఉంటుందని సర్వే చెబుతోంది. పన్ను వసూళ్లలో 11 శాతం వృద్ధి ఉండొచ్చని నిరుడు అంచనా వేస్తే అది 8 శాతం మించలేదు. నిరుడంతా విదేశీ మదుపుదారులు 1,900 కోట్ల డాలర్లమేర వెనక్కి తీసుకోగా, ఈ జనవరిలోనే 400 కోట్ల డాలర్ల ఈక్విటీలు విక్రయించారు. సంస్కరణలు మొదలయ్యాక ఇలా జరగటం ఇదే ప్రథమం. అయితే విదేశీ మారక నిల్వల్లో మనం ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో ఉన్నామని సర్వే వివరిస్తోంది. ఈ నిల్వలు 701.4 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని చెబుతోంది. అలాగే ప్రవాస భారతీయుల ద్వారా వచ్చే విదేశీ మారక ద్రవ్యం కూడా భారీగా పెరిగింది. ముగుస్తున్న సంవత్సరంలో ఇది 135.4 బిలియన్ డాలర్లు.

దేశ ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యలకు మూలం ప్రపంచ స్థితిగతుల్లో ఉంది తప్ప అది అంతర్గతమైంది కాదని సర్వే ప్రకటించింది. అయితే తయారీ రంగ పరిశ్రమలు విస్తరించి, ప్రజల కొనుగోలు శక్తి పెరిగేలా చూడటం మన బాధ్యతే. కృత్రిమ మేధ(ఏఐ)తో ఉద్యోగాలు పోతాయన్న భయాలు అవాస్తవమనీ, పైపెచ్చు తగిన మార్పులు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనీ సర్వే అంటున్నది. డిజిటల్ ప్లాట్‌ఫాంల ద్వారా, యాప్‌ల ద్వారా దేశంలో శరవేగంతో విస్తరిస్తున్న 'గిగ్ ఎకానమీ'పై ఈ సర్వే దృష్టి సారించటం ప్రశంసనీయం. 2021లో ఈ రంగంలో 77 లక్షల మంది ఉండగా, వారి సంఖ్య ప్రస్తుతం కోటీ 20 లక్షలు. కానీ దాదాపు 40 శాతం మంది నెలకు రూ. 15,000 కన్నా తక్కువే సంపాదిస్తున్నారని చెబుతూ... గంటకు నిర్ణీత మొత్తం ఇచ్చేలా, లేక నిర్దేశించిన లక్ష్యానికి ఫలానా మొత్తం అనే విధంగా ఉంటే మెరుగైన ఆర్జన సాధ్యమవుతుందని సర్వే భావించింది. వారి పని పరిస్థితులు మెరుగయ్యేలా చూస్తామని వాగ్దానం చేస్తోంది.

అయితే సామాజిక రంగంలో ప్రభుత్వ వ్యయాన్ని మరింత పెంచితే తప్ప, ఉగ్రరూపం దాలుస్తున్న ఉపాధి లేమిని సరిచేస్తే తప్ప వాస్తవ అభివృద్ధి సాధ్యపడదు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వ వ్యయం చాలా తక్కువుంది. ఆ రంగాలపై శ్రద్ధ పెట్టనంతకాలం నాసిరకం చదువులు, అనారోగ్యం, పౌష్టికాహార లోపం వంటి సమస్యలు పీడిస్తూనే ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదేమిటో రెండు రోజుల్లో రాబోయే బడ్జెట్ తేటతెల్లం చేస్తుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.ద్వాదశి ప.9.55 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** ఆరుద్ర రా.3.00 వరకు, తదుపరి పునర్వసు, **వర్జ్యం:** ప.12.22 నుండి 1.52 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.52 నుండి 9.37 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.19 వరకు, **అమృత ఘడియలు:** సా.5.41 నుండి 7.30 వరకు.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.50
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

స్వామిద్రోహుల లడ్డూ మోసం

అభిప్రాయం

భూమన కరుణాకరరెడ్డి

చంద్రబాబు దైవభక్తి ఒక నాటకం
జనక్షేమం ఒక బూటకం
అధికారం అన్నదే కీలకం
సంపాదనే ఆయనకు మూలకం
చంద్రబాబు ఒక స్వార్థ కీటకం
హైందవ ద్రోహ రూపకం

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కానేకాదు. తిరుమల లడ్డూ ప్రసాదంలో చంద్రబాబు ఆరోపించినట్టు జంతువుల కొవ్వు కలవనే లేదని సీబీఐ నేతృత్వంలోని 'సిట్' నిర్ధారించిన తర్వాత, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది హిందువుల మనసుల్లో కలిగిన అభిప్రాయం. హిందువులు తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. స్వామి వారి ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో కళ్లకద్దుకుని స్వీకరిస్తారు.

అలాంటి ప్రసాదాన్ని చంద్రబాబు ఆరోపణల తర్వాత, స్వీకరించాలంటే ఏదో అనుమానం. మనమెంతగానో ఇష్టపడే, పూజించే స్వామి వారి ప్రసాదమేనా? లేక పంది, ఆవు, చేపల కొవ్వుతో తయారు చేసిందా? అని హిందువుల మనసులు ఆవేదనతో గింజుకున్నాయంటే అనుమానం లేదు. అందుకే చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని 2024 సెప్టెంబర్ 18న తీవ్ర వివాదాస్పద ఆరోపణలు చేసిన తర్వాత, హిందువులంతా మనసులో పరమ శివుడు గరళాన్ని దిగమింగినట్టు క్షోభను అనుభవిస్తూ వచ్చారు.

బయటపడిన నీచత్వం

సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నియామకమైన సీబీఐ నేతృత్వంలోని 'సిట్' ఎట్టకేలకు నివేదికను న్యాయస్థానంలో సమర్పించింది. అందులోని అంశాలు కోట్లాది మంది హృదయభారాన్ని దించే సమాచారం. లడ్డూ ప్రసాదంలో ఎలాంటి కొవ్వు పదార్థాలూ లేవని 'సిట్' నిర్ధారించింది. ఈ నివేదిక తిరుమల శ్రీవారి ప్రతిష్ఠను పెంచేలా ఉంది. ఇదే సందర్భంలో చంద్రబాబు నీచత్వాన్ని బయట పెట్టిందని చెప్పక తప్పదు. రాజకీయ ప్రత్యర్థుల్ని నేరుగా ఎదుర్కోలేక, ముఖ్యంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని దెబ్బ కొట్టేందుకు హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అస్త్రంగా వాడుకోవడం దిగ్భ్రమ కలిగించింది.

> తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని 2024 సెప్టెంబర్ 18న చంద్రబాబు వివాదాస్పద ఆరోపణల తర్వాత, హిందువులంతా మనసులో క్షోభను అనుభవించారు. ప్రసాదంలో ఎలాంటి కొవ్వు పదార్థాలూ లేవని 'సిట్' నిర్ధారించడం భక్తుల హృదయ భారాన్ని దించే సమాచారం.

అన్నం పెట్టినోళ్లకు సున్నం పెట్టడంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని చెప్పడానికి ఆయన రాజకీయ ప్రస్థానంలో అనేక ఉదంతాలున్నాయి. అయితే శ్రీవేంకటేశ్వరస్వామికి కూడా ద్రోహం తలపెట్టేంత దుర్మార్గం ఆయనలో ఉందని కలలో కూడా ఊహించలేదు. కనీసం 'సిట్' నివేదిక వెలువడిన తర్వాతైనా ఆయనలో కాసింతైనా పశ్చాత్తాపం కలుగుతుందని సమాజం భావించింది. అలాంటిది లేకపోగా, తమ ప్రసార మాధ్యమాలు, అధికార బలంతో ఎలా పైచేయి సాధించాలని దేవుడితో రాజకీయ క్రీడ ఆడటానికే చంద్రబాబు నిర్ణయించుకున్నట్టు కనిపిస్తోంది.

చంద్రబాబు చేలో మేస్తే, తాను గట్టున ఎలా మేస్తానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరూపించుకుంటున్నారు. తనను తాను 'సనాతని'గా ప్రచారం చేసుకుంటున్న పవన్ కల్యాణ్, దేవునికి అన్యాయం జరిగితే, బాధ్యతాయుతమైన అధికారంలో ఉన్న నాయకుడిగా రక్షణ కవచంగా ఉండాల్సింది. కానీ లడ్డూ ప్రసాదంలో పంది కొవ్వు, ఆవు కొవ్వు, చేప కొవ్వు కలిసిందనే చంద్రబాబు ఆరోపణలు నిజమన్నట్టు దుష్ప్రచారం చేసిన ఘనతను పవన్ దక్కించుకున్నారు.

చంద్రబాబు అండ్ కోకు జగన్‌పై దుష్ప్రచారం చేయడం కొత్తేమీ కాదు. అయితే దాన్ని జనం నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో చిట్టచివరి అస్త్రంగా లడ్డూ ప్రసాదమనే అస్త్రాన్ని ప్రయోగించారు. దేవుని భుజాల పైనుంచి జగన్‌ను రాజకీయంగా కాల్చాలనే ప్రయత్నం బూమరాంగ్ అయ్యింది.

స్వామివారి పుణ్యమా అని...

లడ్డూ ప్రసాదంలో కల్తీపై నిక్కచ్చిగా విచారణ జరిపించాలని వైసీపీ నాయకుడు, టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఒకవేళ సుప్రీంకోర్టు తన పర్యవేక్షణలో సీబీఐ నేతృత్వంలో విచారణ చేయాలని ఆదేశించకపోయివుంటే, స్వామి వారి ప్రతిష్ఠను దిగజార్చాలనే కుట్ర నెరవేరేదేమో! కానీ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి చంద్రబాబు, ఆయన తాబేదారులైన పాలకుల కుట్రల్ని గుర్తించి, సీబీఐతో విచారణ చేపట్టేలా చేయించారు. అందుకే సీబీఐ విచారణ జరిపి, చంద్రబాబు, ఆయన అనుచరులు ఆరోపణలు చేస్తున్నట్టు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది.

ఇదే చంద్రబాబు నియమించిన 'సిట్' విచారణ జరిపి ఉంటే, తన రాజకీయ స్వార్థానికి, ఆరోపణలే నిజమని నమ్మించేందుకు

నివేదిక ఇప్పించేవారు. అలాగే వైవీ సుబ్బారెడ్డిని, నన్ను, ధర్మారెడ్డిని జైలుకు కూడా పంపి ఉండేవారు. సీబీఐ విచారణతో బాబు ఆటలు సాగలేదు. బాబు కోరుకున్నట్టుగా రాజకీయ లబ్ధి చేకూరకపోగా, యావత్ హిందూ సమాజం ఆయనను అసహ్యించుకుంటోంది.

శిశుపాలుడే సిగ్గుపడేలా, కంసుడే చెవులు మూసుకునేలా, సమస్త రాక్షసులూ నోళ్లు వెళ్లబెట్టేలా... చంద్రబాబు తన మాటలతో, చేష్టలతో, వంతపాడే ప్రసార మాధ్యమాలతో లడ్డూలో వాడే నెయ్యిపై నిందారోపణలు చేయడాన్ని సమాజం గుర్తించింది. ఒక రాజకీయ నాయకుడికి, అతని దుశ్చర్యల్ని జనం పసిగట్టడం కంటే మరో శిక్ష అవసరం లేదు. పురాణ కాలంలో దేవతలు యజ్ఞాలు చేస్తుంటే, రాక్షసులు అందులో మద్యమాంసాలు కలిపేవారని కథలు కథలుగా విన్నాం. రాక్షసుల కంటే నీచస్థాయికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగజారారనేందుకు తిరుమల లడ్డూ ప్రసాదంలో వారు చేసిన నానాయాగీని చూడాల్సి ఉంటుంది.

దమ్ముంటే మొదటి నుంచీ వద్దాం!

టీటీడీ లడ్డూ ప్రసాదంలో కల్తీ ఆరోపణలపై విచారించిన 'సిట్'... రాజకీయపరమైన అవినీతి లేదని స్పష్టంగా పేర్కొంది. అధికారులు, సాంకేతిక నిపుణులు, డెయిరీ సంస్థల అధిపతులు కుమ్మక్కై పామాయిల్‌ను నెయ్యిగా భ్రమింపచేశారనేది 'సిట్' నివేదిక సారాంశం. 'సిట్' నివేదిక వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడి నాలుక మడత పడింది. కల్తీ జరిగింది కదా అని కొత్త పల్లవి ఎత్తుకుంటున్నారు.

నిజంగా చంద్రబాబుకు దమ్ము, ధైర్యం, భక్తి ఉంటే 2009 నుంచి 2019 వరకు టీటీడీలో నెయ్యి సరఫరాపై విచారణ చేయించాలి. ఇవాళ సీబీఐ నివేదికలో భోలేబాబా మార్గంగా వైష్ణవి, ఏఆర్ డెయిరీలకు నెయ్యి సరఫరా అయినట్టు ఉంది. అలాగే ప్రీమియం డెయిరీకి కూడా! ఈ ప్రీమియర్, ఆల్ఫా డెయిరీలే 2013 సంవత్సరం నుంచి 90 శాతానికి పైగా నెయ్యిని సరఫరా చేశాయి. ఇందుకు సంబంధించి మా దగ్గర స్పష్టమైన ఆధారాలున్నాయి. ప్రీమియర్ డెయిరీ కూడా ఇవాళ భోలేబాబా దగ్గరి నుంచే నెయ్యి సరఫరా చేసినట్టు సీబీఐ తన నివేదికలో స్పష్టం చేసింది.

టెండర్ నిబంధనల్ని మా హయాంలో సరళతరం చేయడం వల్ల కల్తీ జరిగినట్టు చంద్రబాబు ఆరోపిస్తున్నారు. నిబంధనల్ని సరళతరం చేయాలని అనుకోవడం వెనుక కేంద్ర ప్రభుత్వ ఆలోచనే కారణం. కొత్తగా వచ్చిన స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించింది. అందుకే కొత్త కంపెనీలకు కూడా నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించాలని 2021లో టీటీడీ నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం. అయితే పాల ఉత్పత్తులు తగిన మోతాదులో లేకపోతే వెన్న కొనుగోలు చేయొచ్చనే నిబంధన నేటికీ ఉంది. ఆ తర్వాత నిబంధనను కఠినతరం చేసింది నా హయాంలోనే! ఈ మొత్తం వ్యవహారంలో రాజకీయ నాయకులపై సీబీఐ నేరారోపణ చేయలేదు. ఆ నేరంలో భాగస్వాములుగా టీటీడీ చైర్మన్లుగా పని చేసిన మమ్మల్ని ఎక్కడా సీబీఐ చెప్పలేదు.

నెయ్యి ప్రామాణికతల్ని మెరుగుపరచడానికి రూ.5.50 కోట్లతో మిషనరీల ఏర్పాటుకు టెండర్లను పిలిచింది మా హయాంలోనే! ఆ మొత్తాన్ని అందించడానికి దాత వచ్చింది కూడా మా హయాంలోనే. ఆ తర్వాత మా ప్రభుత్వం దిగిపోయింది. మీ హయాంలో చేసిందేమీ లేదు. పైగా మాపై నిందారోపణలు. ఇవాళ నిందితులుగా 'సిట్' పేర్కొన్న జీఎం సుబ్రమణ్యం 2016 నుంచి 18 వరకు ప్రొక్యూర్మెంట్ జీఎంగా కొనసాగారు. అది కూడా చంద్రబాబు టైమ్‌లోనే! మరో నిందితుడు జగదీష్ కూడా 2018–21 వరకు అంటే చంద్రబాబు గారి సమయంలోనే ప్రొక్యూర్మెంట్ జీఎంగా నియమితులయ్యారు. అలాగే విజయభాస్కర్ రెడ్డి, సురేంద్ర అనే సాంకేతిక నిపుణులు 2013 నుంచి ఇప్పటి వరకూ కొనసాగుతున్నారు. ఇవాళ వారిని నిందితులుగా సీబీఐ తేల్చింది. దీనికి మా నాయకుడైన వైఎస్ జగన్‌కు ఏంటి సంబంధం బాబు?

సరైన పాప పరిహారం

యజ్ఞం చేస్తున్న వ్యక్తి జగన్. అందులో రక్తం పోసే వ్యక్తులు చంద్రబాబు, పవన్ కల్యాణ్. అయోధ్యకు పంపిన లక్ష లడ్డూల్లో చేప కొవ్వు, ఆవు కొవ్వు కలిసిందని పవనానంద స్వామి (పవన్ కల్యాణ్) ఆరోపించారు. అయోధ్యకు పంపిన లడ్డూ ప్రసాదాలకు నెయ్యి సరఫరా చేసిన టీటీడీ సభ్యుడు సౌరబ్ బోరా... నేటికీ బోర్డు సభ్యుడే! కల్తీ జరిగిందని కాషాయ వస్త్రాలు ధరించి, బహిరంగ సభలో పవన్ నిస్సిగ్గుగా మాట్లాడారు. శ్రీవారి ఆలయం అపవిత్రం అయ్యిందని విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయం మెట్లు కడిగారు. ఇప్పుడు పవన్ నోటి ద్వారా వాస్తవం ఏంటో బయటికి రావాలి.

కల్తీ జరిగిందనే కారణంతో నాలుగు ట్యాంకర్ల నెయ్యిని వెనక్కి పంపామని ఈవో శ్యామలారావు చెప్పారు. అవే ట్యాంకర్లు తిరిగి తిరుమలకు ఇదే చంద్రబాబు హయాంలో వెళ్లాయనీ, ప్రసాదంలో వినియోగించారనీ 'సిట్' తన నివేదికలో స్పష్టం చేసింది. జంతువుల కొవ్వు కలిపారని, పట్టుకున్నామని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేసిన ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యిని లడ్డూ ప్రసాదంలో వాడారని కోర్టుకు సీబీఐ సమర్పించిన నివేదికలో పేర్కొంది. కల్తీ ఎవరి హయాంలో జరిగిందో ఇప్పుడు చెప్పు బాబు?

> చంద్రబాబు అండ్ కోకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేయడం కొత్తేమీ కాదు. అయితే దాన్ని జనం నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో చిట్టచివరి అస్త్రంగా లడ్డూ ప్రసాద కల్తీని ప్రయోగించారు. కానీ దేవుని భుజాల మీదుగా జగన్‌ను రాజకీయంగా కాల్చాలనే ప్రయత్నం బూమరాంగ్ అయ్యింది.

అలాగే లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని, శ్రీవారి ఆలయ అర్చకులతో చంద్రబాబు సంప్రోక్షణ చేయించారు. తిరుమలలో నాలుగు అర్చక కుటుంబాలున్నాయి. స్వాములూ... మీరు మేల్కొవాలి. చంద్రబాబు నీచ కార్యక్రమాలకు తలొగ్గకండి. ఇప్పటికైనా హిందువులంతా వాస్తవాలు తెలుసుకుని, చంద్రబాబు శ్రీవారి ఆలయం కేంద్రంగా ఆడే రాజకీయ వికృత క్రీడను తిప్పి కొట్టాలి. పదవి పొందడానికి పాతాళం కన్నా కిందికి దిగజారి మాట్లాడే పాశవిక ప్రవృత్తి చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కే చెల్లు. పాప పరిహారానికి అమరావతి నుంచి తిరుమల ఆలయం వరకూ రోడ్లన్నీ పవన్ కడగాలి. చంద్రబాబు గుండు కొట్టించుకొని, కోట్లాదిమంది భక్తులకు క్షమాపణ చెప్పాలి.

ఓ విష్ణు పరమాత్మా! రాజకీయ స్వార్థానికి మిమ్మల్ని వాడుకున్న పాలకుల మధ్య బతుకుతున్నందుకు సిగ్గుపడుతున్నాం. అధికారమనే పొర కళ్లకు కప్పి, అంధత్వంతో పాలిస్తున్న వారికి బుద్ధి చెప్పడానికే 'సిట్' నివేదిక రూపంలో మా ముందుకొచ్చావు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదనే సత్యాన్ని చెప్పి, కోట్లాది మంది హిందువుల మనసుల్ని తేలికపరిచావు. ఏది పుణ్యం, ఏది పాపం, ఏది నరకం, ఏది స్వర్గం, ఏది సత్యం, ఏదసత్యం తెలుసుకోలేని దురవస్థలో కూటమి పాలకులున్నారు. ఏడుకొండలవాడా వెంకటరమణా... మీరు తలచుకోబట్టే లడ్డూ ప్రసాదంపై ఏడాదిగా ప్రచారమవుతున్నవన్నీ అబద్ధాలే అని తేలిపోయింది.

వ్యాసకర్త టీటీడీ పాలక మండలి మాజీ చైర్మన్

సోషల్ టాక్

నమ్మొద్దు



విజయం ఒక మోసపూరిత స్నేహితుడు. మీరెప్పటికీ తప్పు చేయరని మీరు గుడ్డిగా నమ్మేలా చేస్తుంది. అందుకు భిన్నంగా, వైఫల్యం... కఠినాత్ముడైన నిజాయతీ గల గురువు. నా బ్లాక్ బస్టర్‌ల కంటే నా ఫ్లాప్‌ల నుండే నేను ఎక్కువగా నేర్చుకున్నాను.
– ప్రియదర్శన్, చలనచిత్ర దర్శకుడు

ప్రతిఫలం

యువతపై ఊరికే పర్యావరణ బాధ్యతలను మోపటం కాకుండా, వారికి తగిన ప్రతిఫలంతో మరింత ప్రేరణనివ్వాలి. ప్రకృతి సంరక్షణ కోసం యువత తన ప్రతిభను, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మనమే లబ్ధితో కూడిన ప్రోత్సాహం అందించాలి.
– ప్రకాష్ జవదేకర్, పులుల సంరక్షణ అథారిటీ చైర్‌పర్సన్

మార్పు

నా భార్యను కోల్పోయిన తర్వాత, ఆ మనోవేదనను తట్టుకోవటానికి మార్నింగ్ వాక్‌ను ఒక అలవాటుగా చేసుకున్నాను. నడక నుండి ఏకపాత్రాభినయం. అక్కడి నుంచి నాటక రచన. దుఃఖాన్ని తగ్గించుకోవటానికి 'మార్పు' ఒక ఉత్తమమైన మార్గం.
– సతీష్ అలేకర్, రంగస్థల రచయిత

అకాడమీ

అడవి నా మొదటి అకాడమీ. జీవనోపాధికి వెదురు విల్లును ఉపయోగించటం నాకు కచ్చితత్వాన్ని నేర్పింది. మీరు కనుక కష్టతరమైన, అత్యంత ప్రాథమిక పరికరాలలో నైపుణ్యం సాధించగలిగితే, ఆధునిక ఉపకరణాలు మీ శరీరానికి పొడిగింపులా అనిపిస్తాయి.
– లింబా రామ్, ఆర్చర్ – కోచ్

ఒత్తిళ్లు

విద్యార్థులుగా ఉన్నప్పుడు వందకు వంద శాతం మార్కులు సాధించటం తప్ప మనకే చింతా ఉండదు. పెరిగి పెద్దయ్యాక మనపై కుటుంబ బాధ్యతలు, చేసే పని బాధ్యతలు ఒకేసారి మీద పడతాయి. ఒక అథ్లెట్ ఈ రెండు ఒత్తిళ్ల మధ్య తన కలను కోల్పోకుండా ఉండాలి.
– రంజిత్ మాహేశ్వరి, ట్రిపుల్ జంపర్

యవ్వనం

నువ్వు తెలివైనవాడివే అయితే పని గురించి మాత్రమే ఆలోచిస్తావు. కానీ, నీ యవ్వనం నీ చేత ఉల్లాసవంతమైన పనులన్నీ చేయించటానికి ఎప్పుడూ తయారుగా ఉంటుంది. దానిని గనుక జయించావా... త్వరలోనే నువ్వు అనుకున్నది సాధిస్తావు.
– క్రిస్టియన్ బేల్, బ్రిటిష్ నటుడు

దేశ ప్రగతికి గాంధీ మార్గం

ప్రపంచ పోరాటాలకు అహింస, సత్యాగ్రహాలను కానుకగా ఇచ్చినవాడిగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారు. పోరుబందర్, రాజ్ కోట్ సంస్థానాల దివాన్ కరంచంద్ గాంధీ పుత్రుడైన మోహన్ దాస్, సంప్రదాయ హిందూ కుటుంబంలో పెరిగినప్పటికీ స్వేచ్ఛాకాంక్షతో స్వాతంత్ర్య పోరాటంలో అడుగుపెట్టారు. లండన్‌లో బారిస్టర్ చదివి, దక్షిణ ఆఫ్రికాలో ఎదురైన అవమానాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు. గాంధీ జాతీయ కాంగ్రెస్ సారథ్యం స్వీకరించిన తర్వాత సత్యం, అహింసలను తిరుగులేని ఆయుధాలుగా మలిచారు. విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి పిలుపులతో భారతీయులను ఏకం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని గాంధీజీ నుండి వేరుచేసి చూడలేం.


మహాత్మాగాంధీ

అయితే దేశ విభజన విషయంలో గాంధీపై నేడు కొన్ని వర్గాలు అనుచిత విమర్శలు చేస్తున్నాయి. అయితే, ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయం వెనుక లోతైన రాజకీయ, సామాజిక కారణాలు ఉన్నాయి. ఒకవేళ దేశ విభజన జరగకపోతే, జనాభా లెక్కల ప్రకారం అఖండ భారత్‌లో పరిపాలనాపరమైన చిక్కులు ఎదురయ్యేవి. 1947లో విభజన జరగకుంటే వేర్పాటువాదంతో దేశం ఈపాటికి అట్టుడికిపోతుండేది. వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని వదిలేసి దేశ విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన గాంధీని విమర్శించడం ఎంతవరకు సమంజసం?

ఇక దేశ విభజనకు తన 'ద్విజాతి' సిద్ధాంతంతో మూల కారకుడైన ముహమ్మద్ అలీ జిన్నా విషయానికి వస్తే... ఆయనకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుతో ఒక చారిత్రక సంబంధం ఉంది. 1942లో గుంటూరు జిల్లాకు చెందిన 14 మంది స్వాతంత్ర్య సమరయోధులకు విధించిన జీవిత ఖైదు శిక్షను జిన్నా బొంబాయి హైకోర్టు ద్వారా రద్దు చేయించి విముక్తి కల్పించారు. దీనికి కృతజ్ఞతగా గుంటూరులోని ప్రముఖులు కొండా వెంకటప్పయ్య, కాశీనాథుని నాగేశ్వరరావు వంటి వారు విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ చారిత్రక బంధానికి గుర్తుగా 1945లో గుంటూరు నడిబొడ్డున నిర్మించిన 'జిన్నా టవర్' నేటికీ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.

అహింసనే పరమావధిగా నమ్మిన గాంధీ 1948 జనవరి 30న హత్యకు గురికావడం తీరని విషాదం. ప్రతి భారతీయుడూ గాంధీని ప్రేమించి, గౌరవించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి లభిస్తుంది. ప్రపంచ దేశాధినేతలు భారత్ వచ్చినప్పుడు గాంధీ సమాధిని సందర్శించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం. సంకుచిత భావాలను వీడి, గాంధీ చూపిన శాంతి మార్గంలో పయనించడమే అసలైన భారతీయం.

– మామిడి నారాయణ । సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రిసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ (నేడు మహాత్మాగాంధీ వర్ధంతి)

ప్రమాదకర పరిస్థితుల్లో గిగ్!

డేటా పాయింట్

ప్రతి రోజూ భారత రోడ్ల మీద జరిగే ప్రమాదాల కారణంగా 9 మంది బైక్ రైడర్స్ చనిపోతున్నారు. ఇందులో డెలివరీ వర్కర్లు మరింత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నారు. దేశంలోని గిగ్ వర్కర్లలో సగం మంది చిల్లర వర్తకం, రవాణాల్లోనే ఉండటం గమనార్హం.

2020-21	2029-30	2025లో	2034
నాటికి ఇండియాలో గిగ్ వర్కర్లు	వరకు పెరగనున్న సంఖ్య (నీతి ఆయోగ్ అంచనా)	ప్రపంచ గిగ్ ఆర్థిక వ్యవస్థ విలువ	నాటికి దీని విలువ (అంచనా)
77 లక్షలు	2.35 కోట్లు	582 బిలియన్ డాలర్లు	2.17 ట్రిలియన్ డాలర్లు

ఆధ్యాత్మిక సంతోషం

జ్యోతిర్మయం

'ఒక మనిషి హృదయం పూర్తిగా సంతోషంతో నిండిపోవడం అన్నది ఆ క్షణానికి అతడు స్వర్గాన్ని దక్కించుకోవడం కంటె కూడా మిన్నయైనట్టిది. అందువలన సంతోషమే మనిషి సాధించగలిగిన అన్ని సుఖాల కంటె చాలా గొప్పది. సంతోషమనే గుణం మనసులో నిత్యమైనదిగా ప్రతిష్ఠించుకున్న మనిషికి లోకంలో మరి సాధించవలసినదంటూ ఏదీ మిగిలి ఉండదు!' – అని వ్యాస భగవానుడు రచించిన మహాభారతం, శాంతిపర్వం ఒక సందర్భంలో పేర్కొంది.

అయితే ఇందులో ఉద్దేశించిన 'సంతోషం' అనే మాటకు నిజమైన అర్థాన్ని, ఒకసారి వారిరువురి మధ్య జరిగిన సంభాషణలో ధర్మరాజు, అర్జునుడితో విశదం చేసి చెప్పాడు. ఆ విశదీకరణ ప్రకారం – ప్రాచీనమైన విషయాలను గురించి, ప్రాచీనుల కథలను గురించిన ఉత్తమమైన సంగతులను వినియున్న విజ్ఞులు నిష్కామ కర్మాచరణ గొప్పదని చెప్పారు. వాస్తవంలో ఆ నిష్కామ కర్మాచరణ వలన దక్కే సంతోషమే నిజమైన సంతోషం. అన్ని సుఖాలను మించిన స్వర్గ సమానమైన ఆధ్యాత్మిక సుఖాన్ని ఆ సంతోషం అందిస్తుంది. అట్టి సంతోషాన్ని మించినది మనిషికి మరొకటి లేదు.

ఎవరైతే క్రోధాన్ని, ఈర్ష్యను జయించగలుగుతారో వారి హృదయంలో మాత్రమే వైరాగ్యంతో నిండినదైన ఆధ్యాత్మిక సంతోషం, పరమ సుఖంగా స్థిరమై ఉంటుంది. అట్టివారికి మాత్రమే ఉత్తమ సిద్ధిని ఆ సంతోషం కలగజేస్తుంది!– అన్న భావాన్ని ఆంధ్ర మహాభారతం, శాంతిపర్వంలో తిక్కన సంక్షిప్తీకరించి ఇలా చెప్పాడు.

సంతోషంబున నేగతి / శాంతాత్మున కొదవు దాని సద్గతిగా వే / దాంత విదులు గొనియాడుదు; / రింత నిజము; దీని నీవు నెఱుగు మనింద్యా! 'శాంతాన్ని ఎప్పుడూ ప్రధాన భావంగా మనసులో నింపుకున్నవాడు, ఆ భావం నుండి ఉత్పన్నమయ్యే సంతోషం కారణంగా ఏ గతినైతే సంపాదించుకుంటాడో, ఆ గతినే సద్గతి అని వేదాంత విదులైన పెద్దలు శ్లాఘిస్తారు కాబట్టి అది నిజమని గ్రహించాలి!' అని పై పద్యం భావం.

– భట్టు వెంకటరావు

విశాఖ భూములు కొల్లగొట్టేస్తున్నారు

అభివృద్ధి పేరుతో అయినవారికి దోచిపెడుతున్న చంద్రబాబు ప్రభుత్వం

మధురవాడలో ఎకరం 99 పైసలకు ఇస్తున్న భూమి ఇదే..

- విలువైన భూములు ఎకరం 99 పైసలకే ఊరూ పేరూ లేని కంపెనీలకు ధారాదత్తం
- లోకేశ్ తోడల్లుడి 'గీతం' వర్సిటీకి వేల కోట్ల భూ పందేరం
- ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్న విశ్రాంత ఐఏఎస్‌లు, మేధావులు, విశాఖవాసులు
- అయినప్పటికీ అహంకారంతో భూపందేరం ఆపని కూటమి ప్రభుత్వం
- 99 పైసలకు ఎకరం కాదు.. మొత్తం భూమే ఇచ్చేస్తానన్న లోకేశ్
- 2014-19లోనూ రికార్డుల ట్యాంపరింగ్‌తో భూ కుంభకోణాలు
- ఇప్పుడేమో నచ్చిన కంపెనీలకు అడ్డగోలుగా భూ కేటాయింపులు
- నమ్మి ఓట్లేస్తే విలువైన భూములు అన్యాక్రాంతం చేస్తున్నారని విశాఖ వాసుల ఆందోళన

సాక్షి, విశాఖపట్నం : చంద్రబాబు అండ్ కో భూ దాహానికి విశాల విశాఖ బక్కచిక్కిపోతోంది. ఆర్థిక రాజధానిని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్తామని బీరాలు పలికే చంద్రబాబు... భూ దోపిడీతో విశాఖ పరువుని బంగాళాఖాతంలో కలిపేస్తున్నారు. ఊరూ పేరూ లేని కంపెనీలకు విలువైన స్థలాలను ధారాదత్తం చేసేస్తున్నారు. అడ్డగోలుగా.. అధికారం అండతో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన తమ కుటుంబ సభ్యులకు అధికారికంగా బదలాయించేస్తున్నారు. ఓటేసిన విశాఖ వాసులను మాత్రం వెన్నుపోటు పొడిచేశారు.

సుప్రీం తీర్పులకు విరుద్ధంగా.. 'గీతం'కు భూ పందేరం

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.5 వేల కోట్ల విలువ చేసే 54.79 ఎకరాల ప్రభుత్వ భూములను లోకేశ్ తోడల్లుడు, విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు చెందిన గీతం వర్సిటీకి ధారాదత్తం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఇలా చేయడం నిబంధనలకు పూర్తి విరుద్ధమని 2011 జనవరి 28న జగపాల్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు కేటాయించకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం అన్ని రాష్ట్రాలనూ ఆదేశించింది. అదేవిధంగా 2012 సెప్టెంబర్ 14న జారీ చేసిన జీవో నం .571 ప్రకారం, బోర్డ్ ఆఫ్ రెవెన్యూ స్టాండింగ్ ఆర్డర్స్ (బీఎస్‌వో) – 24 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చెయ్యకూడదు. వీటన్నింటినీ తుంగలో తొక్కి.. గీతం కోసం ప్రభుత్వం సాగిలపడుతోంది.

అభివృద్ధి పేరుతో అయినవారికి కేటాయింపులు.!

విశాఖ భూముల్ని కొల్లగొట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం.. నచ్చినట్లుగా వ్యవహరిస్తోంది. కోట్ల రూపాయిలు విలువైన భూముల్ని ఎకరం 99 పైసలకు కట్టబెట్టడంపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతేడాది ఫిబ్రవరి 25న రిజిస్టర్ అయిన ఉర్సా క్లస్టర్ అనే సంస్థకు అదే ఏడాది ఏప్రిల్‌లో 59.86 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. టీసీఎస్, కాగ్నిజెంట్.. ఇలా నచ్చిన కంపెనీలకు విశాఖలోని విలువైన భూములను ఎకరా 99 పైసలు చొప్పున ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమైపోయారు. అవసరమైతే మొత్తం భూమే ఇచ్చేస్తామని మంత్రి లోకేశ్ అంటున్నారు. ఈ భూ దోపిడీపై పలు వర్గాల నుంచి వచ్చిన విమర్శలతో ప్రస్తుతానికి వెనక్కి తగ్గిన కూటమి ప్రభుత్వం.. మరికొన్ని కంపెనీలకు ఇదే తరహాలో భూములు ఇచ్చేందుకు తెరవెనుక మంత్రాంగం నడుపుతోందనే ఆరోపణలున్నాయి. బీచ్ ఒడ్డున ఉన్న కోట్ల రూపాయల విలువైన భూములను లులూ సంస్థకు కారుచౌకగా కట్టబెట్టేసింది. ఇలా విశాఖలోని భూములన్నింటినీ కొల్లగొట్టేందుకు ప్రభుత్వం స్కెచ్ వేస్తోంది.

2014 - 19 మళ్లీ రిపీట్.!

2014లో అధికారంలోకి వచ్చినప్పుడు భూ కుంభకోణపర్వం మొదలుపెట్టిన చంద్రబాబు ప్రభుత్వం.. ఇప్పుడు పార్ట్ – 2ను కొనసాగిస్తోంది. అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలంతా కలిపి.. ఒక మాఫియాలా తయారయ్యారు. అవకాశం ఉన్న చోట రికార్డులను తారుమారు చేయడం, సాధ్యం కాకపోతే కబ్జా చేయడం, ఇంకోచోట ల్యాండ్ పూలింగ్ పేరిట దారుణాలకు దిగడం ఇలా అనేక రూపాల్లో ఈ భూబాగోతాలు సాగిపోయాయి. లక్షల ఎకరాల్లో భూ రికార్డులు ట్యాంపరింగ్‌కు గురయ్యాయని అధికారులు ప్రకటించినప్పుడు.. హుద్‌హుద్ సమయంలో భూ రికార్డులు తడిచిపోయాయనే అబద్ధాల్ని వల్లెవేశారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.వేల కోట్లు విలువ చేసే భూముల్ని టీడీపీ భూ బకాసురుల ఆక్రమణల చెర నుంచి విడిపించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చింది. ఇప్పుడు మరోసారి కూటమిగా అధికారంలోకి వచ్చి విశాఖ మొత్తాన్ని హోల్‌సేల్‌గా అమ్మేయాలన్నదే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలు భూ కేటాయింపులు చేసేస్తోంది. రూపాయికి ఏమొస్తుందో తెలీదు కానీ.. వైజాగ్‌లో మాత్రం ఎకరం భూమి అప్పనంగా వచ్చేస్తోందనేది ప్రస్తుతం రాష్ట్రమంతటా హాట్‌టాపిక్‌గా మారిపోయింది.

రాజకీయ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ప్రైవేట్ సంస్థలకు కేటాయిస్తుండడం చట్టాన్ని ఉల్లంఘించడమే. గీతం వర్సిటీ ఆక్రమించేసిన 54 ఎకరాలను ఏ ప్రాతిపదికన వారికిచ్చేస్తున్నారు..? విశాఖలో ఇటీవల జరుగుతున్న భూ కేటాయింపులు సుప్రీంకోర్టు తీర్పునకు పూర్తి విరుద్ధం. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం, మంత్రులు, అధికారులపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ – 1988 కింద చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాను.

– ఈఏఎస్ శర్మ,
విశ్రాంత కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి

కేటాయింపుల వెనుక క్విడ్ ప్రోకో



విశాఖ భూములను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దీని వెనుక క్విడ్ ప్రోకో నడిచిందనే అనుమానాలున్నాయి. ఎకరం 99 పైసలకు ఇస్తున్నట్లుగా చేసుకున్న ఒప్పందాలన్నింటినీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలి. ప్రజల ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టే హక్కు ప్రభుత్వానికి లేదు. ఈ భూపందేరాలతో విశాఖ ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు.

– సీహెచ్ నర్సింగరావు,
సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

క్లుప్తంగా...

శాలిహుండం యాత్రలో తొక్కిసలాట

గార: శ్రీకాకుళం జిల్లా గార మండలం శాలిహుండం సంతాన వేణుగోపాలుని యాత్రలో గురువారం తొక్కిసలాట జరిగింది. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తర్వాత స్వామికి క్షీరాభిషేకం నిర్వహించారు. గురువారం చక్రతీర్థ స్నానాలు జరిగాయి. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. కొండమీద గుడి నుంచి కింద వరకు ఉన్న 300 మెట్లు భక్తులతో నిండిపోవడంతో ఒక్కసారిగా తోపులాట చోటుచేసుకుంది. ఆరుగురు వృద్ధులు కిందపడిపోగా, ఒక వృద్ధురాలికి ఊపిరి ఆడకపోవడంతో వెంటనే సీపీఆర్ చేశారు. మూడేళ్ల చిన్నారి అస్వస్థతకు గురవడంతో ప్రాథమిక చికిత్స అందించారు. భక్తుల తాకిడికి భయపడి యాత్ర బస్సులు కూడా ఉదయం పదిన్నర తర్వాత ఆపేశారు. దాదాపు రెండు లక్షల మంది రాగా, ఒక్క మరుగుదొడ్డి కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. భక్తుల తాకిడికి రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

తిరుమలలో యథేచ్ఛగా ఫొటోషూట్లు

తిరుమల: శ్రీవారి ఆలయం ఎదుట ఫొటోషూట్లు, రీల్స్ చేయడం పూర్తిగా నిషిద్ధమని టీటీడీ స్పష్టంగా ప్రకటించినప్పటికీ, కొంతమంది భక్తులు నిబంధనలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుమలకు వచ్చే భక్తులకు మైక్ ద్వారా పదేపదే హెచ్చరికలు జారీచేస్తున్నా, అవి కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో.. బుధవారం శ్రీవారి ఆలయం ఎదుట ఓ కొత్త జంట ఫొటోషూట్ చేయడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆలయ పరిసరాల్లో పవిత్రత, క్రమశిక్షణ పాటించాల్సి ఉండగా.. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం, పైగా భద్రతా సిబ్బంది ఇలాంటి విషయాల్లో స్పందించకపోవడంపై భక్తుల్లో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. తిరుమలలో ఇప్పటికే వేలాది సీసీటీవీ కెమెరాలు, పటిష్ట భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ, ఇలాంటి ఉల్లంఘనలు జరగడం భద్రతా లోపాలపై సందేహాలను పెంచుతోంది. ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా టీటీడీ కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల అమలుపై మరింత పర్యవేక్షణ అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

సీఐ దుర్భాషలాడటంతో మహిళ ఆత్మహత్యాయత్నం

పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఘటన

చికిత్స పొందుతున్న బాధితురాలు

దాచేపల్లి: పల్నాడు జిల్లా దాచేపల్లి సీఐ పొన్నూరి భాస్కర్ తీరుతో మనస్తాపానికి గురైన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దాచేపల్లి మండలం భట్రుపాలేనికి చెందిన బాధితురాలు షేక్ రిజ్వానా తెలిపిన వివరాల మేరకు..కొద్ది రోజుల క్రితం తన కుటుంబ సభ్యుల వ్యవహారంపై బాధితురాలు దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఆమెను సీఐ భాస్కర్ పట్టించుకోకపోవడంతో ఆమె జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో సీఐ ఆమెను పోలీస్‌స్టేషన్‌కి పిలిపించి తీవ్రంగా దుర్భాషలాడాడు. మనస్తాపం చెందిన ఆమె స్టేషన్‌లో తన వెంట తెచ్చుకున్న పురుగుమందు తాగడానికి యత్నించింది. దీన్ని గమనించిన పోలీసులు డబ్బాను పక్కకు నెట్టారు. దీంతో పురుగుమందు ఆమె శరీరంపై పడింది. అనుమానంతో పోలీసులు ఆమెను 108 వాహనంలో దాచేపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పలు పరీక్షలు చేసి బాధితురాలికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు. అనంతరం బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి సీఐ భాస్కర్‌తో మాట్లాడించారు. 'కూడు, నీళ్లు లేకుండా 20 రోజుల నుంచి స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాను.వాళ్ల కాళ్లు..వీళ్ల కాళ్లు పట్టుకుని చార్జీకి డబ్బులు అడుక్కుని స్టేషన్‌కు వస్తున్నా కనికరం లేకుండా సీఐ మాట్లాడారు' అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

కళాకారులకు న్యాయం చేయాలి

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కళాకారులు

కొరిటెపాడు(గుంటూరు): రాష్ట్రంలోని కళాకారులకు న్యాయం చేయాలని కోరుతూ అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, వైఎస్సార్ కడప జిల్లాలకు చెందిన కళాకారులు గురువారం గుంటూరు బ్రాడీపేటలోని ఏపీ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన చేశారు. బ్యాంక్ ద్వారా గ్రామాల్లో కళాజాత కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.1.25 కోట్ల కాంట్రాక్టు ఒక్కరికే ఇవ్వడంతో తామంతా నష్టపోతున్నామని వాపోయారు. అధికారులు మార్టూరు మండలం, మార్టూరు గ్రామానికి చెందిన రమణయ్య అనే వ్యక్తికే 1,902 ప్రోగ్రాంలు ఇవ్వడం బాధాకరమన్నారు. ఉన్న ప్రోగ్రాంలను ప్రాంతాల వారీగా విడగొట్టి ఆయా ప్రాంతాల కళాకారులకు ఇవ్వాలని కోరారు. అనంతరం బ్యాంక్ ఏజీఎం పోలూరి వీరారెడ్డికి వినతిపత్రం అందించారు. వచ్చే సీజన్‌లో ప్రోగ్రాంలు అన్నీ ప్రాంతాల వారీగా కేటాయించేలా చర్యలు తీసుకుంటామని వీరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వై.వెంకటేశ్వరరావు(అనకాపల్లి), సతీష్‌కుమార్(విశాఖపట్నం), జై రాజు(విజయనగరం), కృష్ణవేణి(శ్రీకాకుళం) పాల్గొన్నారు.

స్కూల్‌కు బయలుదేరి.. అనంతలోకాలకు..

టిప్పర్ ఢీకొనడంతో ఆటో నుంచి తుళ్లిపడి చిన్నారి మృతి

లక్ష్య ఐశ్వర్య (ఫైల్)

కాకినాడ రూరల్: ఆడుతూ పాడుతూ చక్కగా ముస్తాబై స్కూల్‌కు బయలుదేరిన ఓ చిన్నారిని టిప్పర్ రూపంలో మృత్యువు కబళించింది. పాఠశాలకు చేరకముందే అనంతలోకాలకు తీసుకుపోయింది. కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చిన ఈ ఘటన కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం జంక్షన్ సమీపంలో జరిగింది. ఇదే ప్రమాదంలో మరో పది మంది విద్యార్థినులు గాయాలపాలయ్యారు. సర్పవరం పోలీసుల కథనం ప్రకారం... కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి తదితర గ్రామాల విద్యార్థినులు పి.వెంకటాపురం వద్ద ఉన్న కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నారు. వీరిని కాకినాడ కొండయ్యపాలేనికి చెందిన వినుకొండ నాగ శ్రీధర్ రోజూ తన ఆటోలో తీసుకెళ్లి, తీసుకొస్తుంటాడు. రోజూ మాదిరిగానే 11 మంది విద్యార్థినులు గురువారం ఉదయం శ్రీధర్ ఆటోలో పాఠశాలకు బయలుదేరారు. ఉదయం 8.05 గంటలకు పిఠాపురం రోడ్డులో రాయుడుపాలెం జంక్షన్ దాటి కొద్ది దూరం వెళ్లేసరికి వెనుక వేగంగా వస్తున్న టిప్పర్ ఆ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో ఒక్కసారిగా భారీ కుదుపునకు గురవడంతో రమణయ్యపేట ఇంద్ర కాలనీకి చెందిన 4వ తరగతి విద్యార్థిని కంచపు లక్ష్య ఐశ్వర్య (10) తుళ్లి రోడ్డుపై పడిపోయింది. తలకు బలమైన గాయమవడంతో ముక్కు నుంచి రక్తస్రావమైంది. మిగిలిన పది మందీ గాయపడ్డారు. వారిని స్థానికుల సహాయంతో వెంటనే సమీపంలోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే లక్ష్య ఐశ్వర్య మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మిగిలిన విద్యార్థినులను ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాస్పత్రి (జీజీహెచ్)కి తరలించారు. ప్రమాద స్థలాన్ని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందుమాధవ్ సందర్శించారు. మెడికవర్ ఆస్పత్రికి వెళ్లి, ఐశ్వర్య మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి తండ్రి వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు సర్పవరం ఎస్‌ఐ లలితాదేవి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ ఆగకుండా వెళ్లిపోవడంతో సీసీ ఫుటేజీ ఆధారంగా గుర్తించి, సర్పవరం పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

హైకోర్టు ఇమ్మంది.. ప్రభుత్వం పొమ్మంటోంది!

- డీఎస్సీ-2025లో మెరిట్ విద్యార్థులకు అన్యాయం
- హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు
- తమకు మెరిట్ ఉన్నా ఎస్జీటీ పోస్టులు ఇవ్వడంపై అభ్యంతరం



సాక్షి, అమరావతి: డీఎస్సీ–2025లో మెరిట్ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని హైకోర్టు సీరియస్‌గా తీసుకుంది. ప్రతిభావంతులకు అన్యాయం జరిగితే సహించబోమని ఇటీవల హెచ్చరించడంతోపాటు, వారికి రెండు నెలల్లోగా అర్హత సాధించిన పోస్టుల్లో ఉన్నతమైన పోస్టు ఇవ్వాల్సిందేనని ఆదేశించింది. ఇందుకు చంద్రబాబు సర్కారు ససేమిరా అంటోంది. ఇప్పటికే నియామకాలు పూర్తి చేశామని, ఇవ్వడం కుదరదని చెప్పింది. పైపెచ్చు హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు విద్యా శాఖ సిద్ధమవుతోంది. చేసిన తప్పుల నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వం పాట్లు పడుతోందేగానీ, హైకోర్టు ఆదేశాల ప్రకారం మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేసేందుకు మాత్రం అంగీకరించడం లేదు. డీఎస్సీ–2025 అభ్యర్థుల జీవితాలతో ఆది నుంచి ఆడుకున్న ప్రభుత్వం.. గతంలో ఎన్నడూ లేని విధంగా దరఖాస్తు సమయంలోనే తొలి ప్రాధాన్య పోస్టు ఏదో అభ్యర్థులను ఎంచుకోమంది. అభ్యర్థులు తొలి ప్రాధాన్యంగా ఏ పోస్టు ఎంచుకుంటే అదే పోస్టు వస్తుందని ప్రకటించింది. ఈ విధానం గతంలో ఎప్పుడూ లేదు. కౌన్సెలింగ్ సమయంలో మాత్రమే పోస్టుల ప్రాధాన్యం అడిగేవారు. దాని ద్వారా అభ్యర్థులు తాము మెరిట్ సాధించిన వాటిలో ఉన్నత పోస్టును పొందే అవకాశం ఉండేది. ఈసారి దరఖాస్తు సమయంలోనే అడగడంతో వందలాది అభ్యర్థులు ఉన్నత పోస్టులను కోల్పోయారు. డీఎస్సీ–2025 ఫలితాలు ప్రకటించాక దాదాపు 2 వేల మంది అభ్యర్థులు ఎస్జీటీ తొలి ప్రాధాన్యంగా ఎంపిక చేసుకున్నా స్కూల్ అసిస్టెంట్, పోస్టు గ్రాడ్యుయేట్ పోస్టులు కూడా సాధించారు. అయితే వారికి తొలి ప్రాధాన్యమైన ఎస్జీటీ పోస్టు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. అంతకంటే మంచి పోస్టులైన స్కూల్ అసిస్టెంట్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు అర్హత సాధించినప్పటికీ, ప్రభుత్వం వారికి ఆ పోస్టులు ఇవ్వలేదు. దీంతో 54 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తాము ఎంతో కష్టపడి సాధించుకున్న ఉన్నతమైన పోస్టును కోల్పోతున్నామని, గతంలో కౌన్సెలింగ్ దశలో అభ్యర్థులకే పోస్టు ప్రాధాన్యం ఎంచుకునే వెసులుబాటు ఉండేదని, తమకు న్యాయం చేయాలని హైకోర్టును కోరారు. దీంతో ఉన్నత ఉద్యోగం అభ్యర్థి హక్కుగా హైకోర్టు పేర్కొంది. ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు పొందిన వారికి ప్రాధాన్యత ఎంపిక విధానంలో కాకుండా ఉన్నత అర్హత గల ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది.

హైకోర్టు తీర్పు బేఖాతర్

హైకోర్టు తీర్పును ప్రభుత్వం పట్టించుకోకుండా ఆగస్టు 11న ఫలితాలను, 21న మెరిట్ లిస్టును ప్రకటించడంతోపాటు ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేసింది. అక్కడా ప్రభుత్వానికి చుక్కెదురైంది. అయినప్పటికీ ప్రభుత్వం హడావుడిగా గతేడాది సెప్టెంబర్‌లో పోస్టింగులు సైతం పూర్తి చేసింది. దీనిపై హైకోర్టు సెప్టెంబర్ 12న మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ మెరిట్ విద్యార్థులకు పోస్టులు ఇవ్వాల్సిందేనని మరోసారి ఆదేశించింది. కానీ దీన్ని కూడా ప్రభుత్వం లెక్కలోకి తీసుకోకుండా సెప్టెంబర్ 15న సెలక్షన్ లిస్టును విడుదల చేసి, ప్రభుత్వం మళ్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. హైకోర్టు బెంచ్ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసి, మెరిట్‌కే ప్రాధాన్యమివ్వాలని ఆదేశించింది. డిసెంబర్ 29న తుది తీర్పునిస్తూ మెరిట్‌కే ప్రాధాన్యమివ్వాలని ఆదేశించింది. ఇప్పటికే పోస్టింగ్స్ పూర్తయ్యాయని ప్రభుత్వ న్యాయవాది చెప్పడంతో హైకోర్టు మండిపడింది. న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులను పట్టించుకోకుండా ఎలా పోస్టులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కోర్టును ఆశ్రయించిన 54 మంది మెరిట్ అభ్యర్థులతోపాటు ఆర్థిక కారణాలతో హైకోర్టుకు వెళ్లలేని వారికీ న్యాయం దొరుకుతుందని అంతా భావించారు. కానీ ఇప్పటికీ ప్రభుత్వం హైకోర్టు తీర్పును పాటించకుండా మరోసారి అప్పీల్‌కు వెళ్లే యోచన చేస్తుండడం గమనార్హం. న్యాయస్థానాన్ని సైతం లెక్క చేయని ప్రభుత్వ తీరుపై అభ్యర్థులు, యువజన సంఘాలు మండిపడుతున్నాయి.

కల్యాణం.. కమనీయం

రామతీర్థంలో వైభవంగా సీతారాముల తిరుకల్యాణం

నెల్లిమర్ల రూరల్: పవిత్ర భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని రామతీర్థం సీతారామస్వామి వారి దేవస్థానంలో స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. వేకువజామున స్వామికి ప్రాతఃకాలార్చన పూజలనంతరం యాగశాలలో విశేష హోమాలను జరిపించారు. సాయంత్రం 7 గంటలకు పట్టు వస్త్రాలు, స్వర్ణాభరణాలతో సీతారామచంద్రస్వామిని అలంకరించి హంస, అశ్వ, గరుడ వాహనాలపై ఆశీనులు చేశారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ రామతీర్థం తిరు వీధుల్లో స్వామివారిని ఊరేగించి మూడు వాహనాల సేవను జరిపించారు. ఈ ఘట్టంలో సీతమ్మ తల్లి, శ్రీరామచంద్రుడి విగ్రహాలు ఎదురుపడినప్పుడు అర్చకులు స్వామివారి కల్యాణ విశిష్టతను, స్వామివారి గుణగణాలను భక్తులకు చాటి చెప్పారు. అనంతరం విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కల్యాణ మండపంలో ఆశీనులు చేసి కల్యాణ వేడుకను ప్రారంభించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సీతమ్మ వారి శిరస్సుపైన జీలకర్ర బెల్లం పెట్టించి సీతారాముల తిరుకల్యాణాన్ని జరిపించారు. తలంబ్రాల కార్యక్రమాన్ని వేడుకగా జరిపించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

నాగేశ్వరస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

మోపిదేవి: కృష్ణా జిల్లా మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామివార్లను ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ దంపతులు, ఎన్ఆర్ఐ, తానా మాజీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ గురువారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ చేసిన జస్టిస్ రామకృష్ణప్రసాద్ స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

14 మంది రెవెన్యూ అధికారులకు నోటీసులు

సైదాపురం: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సైదాపురం తహశీల్దార్ కార్యాలయంలో 2015 నుంచి 2022 వరకు పనిచేసిన 14మంది రెవెన్యూ అధికారులకు వివిధ కారణాల చేత నోటీసులు జారీ చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమంగా ప్రభుత్వ, ప్రైవేట్ భూములకు మ్యూటేషన్ చేశారనే ఆరోపణలు రావడంతో ఏడుగురు తహశీల్దార్లు, ఇద్దరు డీటీలు, ఏఎస్‌వో ఒక్కరు, సర్వేయర్‌తో పాటు ముగ్గురు వీఆర్వోలకు ఈ నోటీసులు జారీ చేశారు. పది రోజుల్లో వీరు సరైన వివరణ ఇవ్వకపోతే సమగ్ర విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామంటు నోటీసుల్లో పేర్కొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

సాక్షి, అమలాపురం: కళ్యాణోత్సవాల్లో భాగంగా కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన వైభవంగా మొదలై అపూర్వ ఘట్టంగా నిలిచింది. రథంలో సతీసమేతంగా ఆశీనులైన స్వామివారు.. తన ఇంటి ఆడపడుచు గుర్రాలక్కకు చీర, సారె పెట్టేందుకు ఊరేగింపుగా వెళ్లారు. రథానికి అరటి గెలలు, గుమ్మడి కాయలు కట్టించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ రాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహద్దర్, ముఖ్య అతిథిగా రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ రథయాత్రను ప్రారంభించారు. అర్చకులు, వేద పండితులు గుర్రాలక్క అమ్మవారికి చీర, సారె సమర్పించారు. అంతకు ముందు బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

ప్రాణాలైనా అర్పిస్తాం.. భూములు ఇవ్వలేం

డిపో నిర్మాణానికి వ్యతిరేకంగా రైతుల భారీ నిరసన

తహసీల్దారు కార్యాలయం ముట్టడి, ధర్నా

కొయ్యలగూడెం: 'ప్రాణాలైనా అర్పిస్తాం.. పుడమి తల్లిని వదులుకోం' అంటూ పోలవరం, గోపాలపురం నియోజకవర్గాలకు చెందిన రైతులు గళమెత్తారు. నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెం మండలం బోడిగూడెం, మంగపతిదేవిపేట, బర్కెట్ నగర్, రేగులగుంట, ఊట్లగూడెం, త్రినాధపురం గ్రామాల రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలు ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో కదం తొక్కారు. మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. నేవీ ఆయుధ డిపో ఏర్పాటును తక్షణమే నిలిపివేయాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సర్వే పేరుతో మళ్లీ భూముల్లోకి వస్తే ఆత్మార్పణ చేసుకుంటామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి అందించారు. బలవంతంగా భూసేకరణ చేయబోమని, గ్రామ సభ నిర్వహించిన తర్వాతే రైతుల సమ్మతితో ముందుకు వెళతామని తహసీల్దార్ ఎన్.నాగరాజు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రైతులు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలి

- మోదీ వికసిత్ భారత్ కార్పొరేట్లకే
- ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్



సభలో మాట్లాడుతున్న అఖిల భారత కిసాన్ మహాసభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): దేశంలో పెరుగుతున్న వ్యవసాయ సంక్షోభం నుంచి బయటపడేందుకు రైతులు మరో ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని అఖిల భారత కిసాన్‌సభ (ఏఐకేఎస్) ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ పిలుపునిచ్చారు. ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా గురువారం గుంటూరులో వికసిత్ భారత్–2047 అనే అంశంపై ఆయన మట్లాడారు. ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ నినాదం కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడుతుందని చెప్పారు. కేంద్రం పేదలు, రైతులు, కౌలురైతులు, కార్మికులు, మహిళలు, వివిధ సామాజిక తరగతుల వారికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఉపాధిహామీ అమలు చట్టాన్ని సమూలంగా మార్చటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం భారం మోపి కేంద్రం క్రమంగా తన బాధ్యతల నుంచి తప్పుకుంటోందన్నారు. విద్యుత్‌రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకు అప్పగించే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేయడం వల్ల కార్మికులకు ఉద్యోగభద్రత కొరవడిందని చెప్పారు.

12న దేశవ్యాప్త సమ్మె

మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా కార్మికసంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వివిధ తరగతుల ప్రజలు పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర–2047 అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడితే వ్యవసాయాన్ని విస్మరిస్తే స్వర్ణాంధ్ర సాధ్యం కాదని చెప్పారు. వెలిగొండ, వరికపూడిశెల, గుంటూరు చానల్ వంటి ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపర్చాలని సూచించారు. ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆర్.శారదాజయలక్ష్మి మాట్లాడుతూ యువత వ్యవసాయానికి దూరం అవుతోందని చెప్పారు. రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు వి.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎన్.వేణుగోపాలరావు, ఆర్.వీరరాఘవయ్య తదితరులు ప్రసంగించారు. అంతకుముందు వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను శారదాజయలక్ష్మి, విజూ కృష్ణన్ ప్రారంభించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు

- టీడీపీ ఎంపీటీసీని నరసరావుపేటలో కిడ్నాప్ చేశారంటూ ఫిర్యాదు
- వైఎస్సార్‌సీపీ నంద్యాల విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడిపై అక్రమ కేసు నమోదు
- తనను కిడ్నాప్ చేయలేదంటూ మీడియా ముందుకు వచ్చిన ఎంపీటీసీ కృపాకర్
- ఆరోగ్య సమస్య కారణంగా కుమారుడి వద్దకు వెళ్లానని వెల్లడి



నరసరావుపేట టౌన్: 'నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు.. ఆరోగ్య సమస్య ఉండటంతో ఇంటికి తీసుకెళ్లమని కోరగా, నా కుమారుడు దిలీప్ వచ్చి తీసుకువెళ్లాడు. నన్ను ఎవరూ బలవంతంగా తీసుకువెళ్లలేదు' అని టీడీపీ ఎంపీటీసీ కృపాకర్ తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల టీడీపీ ఎంపీటీసీ కృపాకర్‌ను వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు సురేష్ యాదవ్ కిడ్నాప్ చేశాడంటూ మంగళవారం నరసరావుపేట వన్‌టౌన్ పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ కృపాకర్ బుధవారం రాత్రి వన్‌టౌన్ స్టేషన్‌కు వచ్చి మీడియాతో మాట్లాడాడు. తమ మండలంలో ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టగా ఈ నెల 31న ఎన్నిక జరగనుందన్నారు. అయితే తాను, మరో ఎంపీటీసీ ఎం.పెద్దన్న కలిసి నరసరావుపేటకు వచ్చామన్నారు. ఆరోగ్య సమస్య ఉండడంతో తన కుమారుడి వద్దకు వెళ్లినట్లు పేర్కొన్నారు. విషయం తెలియక పెద్దన్న ఫిర్యాదు చేశాడన్నారు.

భారత్ కొత్త ఆశాకిరణంగా ఎదుగుతోంది

- ఈయూ ట్రేడ్ డీల్‌తో యువత, రైతులు, తయారీదారులకు కొత్త అవకాశాలు
- నాణ్యతపై దృష్టి పెట్టాలని పరిశ్రమ వర్గాలకు ప్రధాని మోదీ పిలుపు
- బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ పార్లమెంట్ ఆవరణలో మోదీ ప్రసంగం



సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచ వాణిజ్యంలో భారత్ ఇప్పుడొక కొత్త ఆశాకిరణంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల ఆరంభం సందర్భంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణంలో ప్రసంగించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ బుధవారం చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకున్న మరుసటి రోజే బడ్జెట్ సమావేశాలు ఆరంభమవడంతో ప్రధాని మోదీ ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ''ఆశయాల భారత్ ఇది. అత్యంత కీలకమైన ఐరోపా కూటమితో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంతో భారతీయ భారతీయ తయారీదారులకు సువర్ణావకాశం దక్కింది. 27 ఈయూ దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేద్దాం. ఇకనైనా సంస్థలు ఐరోపా విపణిలోకి విస్తృతంగా విస్తరించేలా, ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవాలి. మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవాలి'' అని మోదీ పిలుపునిచ్చారు. ''సమాజంలో అట్టడుగు, చిట్టచివరి వ్యక్తికి సైతం ప్రభుత్వ ప్రయోజనాలు దక్కేలా ఎన్‌డీఏ సర్కార్ కృషిచేస్తుందని విమర్శకులు సైతం ప్రశంసల జల్లు కురిపిస్తారు. ఈ సంస్కృతిని ఇలాగే కొనసాగిస్తాం. భవిష్యత్ తరాలకు సంస్కరణల ఫలాలను అందిస్తాం. భారత ప్రజాస్వామ్యం, భారత జనాభాయే ఇప్పుడు ప్రపంచానికి గొప్ప అవకాశాలు, వనరులుగా కన్పిస్తున్నాయి. ఈ ప్రజాస్వామ్య దేవాలయంలో భారతదేశం తన శక్తిసామర్థ్యాలు, ప్రజాస్వామ్యం పట్ల తన అంకితభావాన్ని, ప్రజాస్వామ్యయుతంగా తీసుకునే నిర్ణయాలను భారత్ గౌరవిస్తుందనే సందేశాలను గట్టిగా విన్పించే అవకాశం మనకు దక్కింది. ఈ సందేశాలను ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆమోదిస్తున్నాయి, శ్లాఘిస్తున్నాయి. నేటి సమాజం అవరోధాలు సృష్టించేందుకుకాదు సమస్యల పరిష్కారం కోసమే ఉంది. విధ్వంసాలు కాదు తీర్మానాలు కావాలి. భారత్ ఇటీవలే దీర్ఘకాలిక సమస్యల వలయం నుంచి బయటపడి దీర్ఘకాలిక భవిష్యత్ ఆశయాల సాధన దిశలో వడివడిగా అడుగులేస్తోంది. ఇదే తరుణంలో 21వ శతాబ్దపు తొలి పావుభాగం ముగింపునకు, తర్వాత పావుభాగం ఆరంభానికి తాజా బడ్జెట్ ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఈ ఏడాది మనకెంతో సానుకూలంగా ఉంది. ప్రపంచానికి భారత్ ఒక కొత్త ఆశాకిరణంగా వెలుగొందుతోంది. ఇప్పుడు ప్రపంచంలో మనమే ప్రధాన ఆకర్షణ'' అని మోదీ వ్యాఖ్యానించారు. ఈ త్రైమాసిక తొలినాళ్లలోనే కుదిరిన ఎఫ్‌టీఏ ఒప్పందం.. మన భారతీయ యువత బంగారు భవితకు కొత్త చివుళ్లు తొడిగిస్తోంది. కొత్త బాసట బాటలో నడిపిస్తోంది. ఆశయాల భారత్, ఆశావహ యువత, ఆత్మనిర్భర్ భారత్ కోసమే ఈ ఒప్పందం కుదుర్చుకున్నాం''అని మోదీ అన్నారు.

మనీతోపాటు మనసుల్ని గెల్చుకుందాం..

''మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పేరొందిన ఈ ఒప్పందం ద్వారా మనం సరకులను ఈయూ మార్కె ట్లోకి ముంచెత్తేలా చేద్దాం. తయారీదారులకు ఆత్మ సంతృప్తి ఎంత అవసరమో సరకుల నాణ్యత అనేది కూడా అంతే ఆవశ్యకం. నాణ్యమై న వస్తూత్పత్తులను అందించడం ద్వారా మంచి లాభాలను గడించండి. నాణ్యమైన ఉత్ప త్తుల ఎగుమతితో యూరప్ దేశవాసుల మన సులనూ గెల్చుకోవచ్చు. దీంతో దశాబ్దాలపాటు మంచి పేరు అలాగే నిల్చి ఉంటుంది. వాణిజ్యబంధమూ బలపడుతుంది. ఇక్కడి బ్రాండ్‌లను అక్కడ పరిచయం చేయడంతోపాటు భారతీయత అనే బ్రాండ్‌నూ సుస్థిరంచేయండి. తద్వారా భారత్‌కు మరింత ప్రతిష్టను తీసుకురండి'' అని తయారీదారులకు మోదీ సూచించారు.

సమాజాన్ని వెనక్కు తీసుకెళ్తున్నామా?

- యూజీసీ సమానత్వ నిబంధనలపై సుప్రీం
- అవి సమాజాన్ని విభజించే ప్రమాదముంది
- పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నాయి: ధర్మాసనం
- వాటి అమలుపై స్టే, నిపుణుల కమిటీకి నివేదించాలని ఆదేశం

న్యూఢిల్లీ: విద్యాలయ ప్రాంగణాల్లో కులాధారిత వివక్షను నిరోధించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నూతనంగా రూపొందించిన సమానత్వ నిబంధనలు లోపభూయిష్టంగా ఉన్నాయంటూ సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. వాటి అమలుపై స్టే విధించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ధర్మాసనం గురువారం ఈ మేరకు నిర్ణయం వెలువరించింది. ''కుల వివక్ష లేని, కులరహిత సమాజ సాధన కోసం స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని దశాబ్దాల్లో మనం చేసిందేమిటి? ఈ విషయంలో సమాజాన్ని వెనక్కు తీసుకెళ్తున్నామా అన్న భావన కలుగుతోంది'' అంటూ ఆవేదన వెలిబుచ్చింది. యూజీసీ సమానత్వ నిబంధనల్లో, వాటిలో వాడిన భాషలో చెప్పలేనంత అస్పష్టత ఉందంటూ ధర్మాసనం ఆక్షేపించింది. అంతేగాక, ''ఈ దశలోనే మేం గనక కల్పించుకోకపోతే ఈ నిబంధనలు దారుణ పరిణామాలకు దారితీసేలా ఉన్నాయి. అంతిమంగా సమాజంపై ప్రమాదకర ప్రభావం చూపడమే గాక దాన్ని విభజించేలా ఉన్నాయి'' అంటూ దుయ్యబట్టింది. ఈ నిబంధనలపై నిపుణుల కమిటీ లోతుగా అధ్యయనం చేసి సరైన మార్పుచేర్పులు సూచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీజేఐ అభిప్రాయపడ్డారు. లేదంటే కొందరు వాటిని దుర్వినియోగం చేసే ఆస్కారం చాలా ఉందని స్పష్టం చేశారు. ''ప్రఖ్యాత న్యాయ కోవిదులు, సామాజిక స్థితిగతులపై సమగ్ర అవగాహన ఉన్న నిపుణులు... ఇలా ఇద్దరు లేదా ముగ్గురితో కమిటీ ఏర్పాటు కావాలి. సమాజం ఎలా ప్రగతి సాధించాలి, అందుకోసం విద్యా సంస్థల్లో ఏర్పరచే నిబంధనల వల్ల విద్యాభ్యాసం పూర్తయి సమాజంలోకి వెళ్లాక విద్యార్థులు ఎలా ప్రవర్తిస్తారు వంటి అంశాలన్నింటినీ వారు లోతుగా అధ్యయనం చేయాలి'' అని సీజేఐ సూచించారు. తదుపరి విచారణను మార్చి 19కి వాయిదా వేశారు. సమానత్వ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఆలోగా స్పందిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, యూజీసీని ఆదేశించారు.

ఎటువైపు వెళ్తున్నాం?

రోహిత్ వేముల కేసులో సుప్రీంకోర్టు ఆదేశానుసారం 2012 నాటి నిబంధనల స్థానంలో కొత్తగా సమానత్వ నిబంధనలను జనవరి 13న యూజీసీ అమల్లోకి తేవడం తెలిసిందే. వాటిప్రకారం ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ కమిటీల ఏర్పాటును తప్పనిసరి చేశారు. ఎస్సీ, ఎస్టీతో పాటు ఓబీసీ, దివ్యాంగులు, మహిళలకు వాటిలో స్థానం కల్పించాలని పేర్కొన్నారు. అయితే నూతన నిబంధనల్లో కుల నిర్వచనాన్ని ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు కూడా విస్తరించడం, జనరల్ కేటగిరీ తదితరాలను విస్మరించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. యూజీసీ నూతన సమానత్వ నిబంధనల ఆమోదనీయతను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖల య్యాయి. వివక్ష అనే పదాన్ని కులానికి తావివ్వని రీతిలో నిర్వచించాల్సిందిగా యూజీసీని ఆదేశించాలని కోరాయి. వాటిపై విచారణ సందర్భంగా సీజేఐ ధర్మాసనం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుత సామాజిక స్థితిగతులు తదితరాలపై పలు కీలక ప్రశ్నలు కూడా లేవనెత్తింది. వివక్షను రూపుమాపేందుకు విద్యా సంస్థల్లో విద్యార్థులకు కులాలవారీగా ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్న నిబంధనను సీజేఐ తీవ్రంగా తప్పుబట్టారు. ''దేవుడా! కులాంతర వివాహాలే జరుగుతున్న ఈ రోజుల్లో ఇవేం చర్యలు? దయచేసి ఇలాంటి పనులకు దిగకండి. విద్యాలయ హాస్టళ్లలో ఇంతకాలంగా కులాలకు అతీతంగా అంతా కలిసే ఉంటున్నారు. వారి మధ్య కొత్తగా ఇలాంటి విభజనలు తీసుకురావద్దు'' అని సూచించారు. ప్రాంతీయ వివక్ష విషయంలో నూతన నిబంధనల్లో ఎలాంటి చర్యలున్నాయంటూ ఆయన నిలదీశారు. ''ఉదాహరణకు ఒక దక్షిణాది విద్యార్థి ఉత్తర భారత దేశంలోని విద్యా సంస్థలో చదువుతున్నాడు. అతని కులం వంటివి తెలియకపోయినా కేవలం ప్రాంతం ఆధారంగా వివక్ష, అవమానం ఎదుర్కొన్నా డనుకుందాం. ఇలాంటి వాటికి నూతన నిబంధనల్లో పరిష్కారం ఏముంది?'' అని ప్రశ్నించారు. అసలు వివక్ష అనే పదానికి పాత నిబంధనల్లో ఇప్పటికే విస్తృతమైన నిర్వచనం ఉండగా మళ్లీ కొత్త నిర్వచనం తేవాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ తప్పుబట్టారు.

ర్యాగింగ్ ఊసే లేదేం?

జనరల్ కేటగిరీకి చెందిన నూతన విద్యార్థి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ చేతుల్లో ర్యాగింగ్‌కు గురైతే దానిపై నూతన నిబంధనల్లో ఎలాంటి చర్యలూ లేవని విచారణ సందర్భంగా పిటిషనర్ల తరపు న్యాయవాది ఒకరు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విస్మయం వెలిబుచ్చారు. విద్యాలయాల్లో ప్రధాన సమస్య అయిన ర్యాగింగ్ గురించి ఈ నిబంధనల్లో ప్రస్తావనే లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. దాని గురించి అస్సలే పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ''విద్యాలయాల్లో ర్యాగింగ్ చాలావరకు జూనియర్, సీనియర్ తేడాల ఆధారంగానే జరుగుతూ ఉంటుంది. ఇంతటి ప్రధాన సమస్యను విస్మరించడం ఏమిటి? విద్యాల యాల్లో వివక్ష అంటే కేవలం కులాధారితంగా మాత్రమే ఉంటుందనే దురభిప్రాయానికి రావడం ఏ మేరకు సబబు?'' అంటూ నిలదీశారు. భారత ఐక్యత అనే భావన విద్యాలయాల్లో సర్వత్రా ప్రతిఫలించాలని జస్టిస్ బాగ్చీ అభిప్రా యపడ్డారు. విద్యాలయాల్లో స్వేచ్ఛాయుత, సమానత్వ వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. జనరల్ కేటగిరీకి చెందిన వారిపై జరిగే కులాధారిత వివక్షను నిబంధనల్లో విస్మరించారని పిటిషనర్ తరపు న్యాయవాది విష్ణుశంకర్ జైన్ ఆక్షేపించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలే ఇలాంటి వివక్షను ఎదుర్కొంటాయనే దురభిప్రాయం కలిగేందుకు ఆస్కారం కల్పించారన్నారు.

ఉగ్రవాద సంస్థగా రివల్యూషనరీ గార్డ్

ఈయూ ప్రకటన

బ్రసెల్స్: ఇరాన్ సైనిక దళం రెవల్యూషనరీ గార్డ్‌ను ఉగ్రవాద సంస్థగా యూరోపియన్ యూనియన్ ప్రకటించింది. ఇటీవలి కాలంలో ఇరాన్‌వ్యాప్తంగా ప్రజలు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనలను అది ఉక్కుపాదంతో అణచేసినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈయూ విదేశాంగ విధాన సారథి కాజా కలస్ గురువారం వెల్లడించారు. ''సొంత ప్రజలనే వేలాదిగా చంపుకునే ఏ సంస్థ అయినా స్వీయ వినాశనం వైపు సాగుతున్నట్టే లెక్క. రెవల్యూషనరీ గార్డ్ హేయమైన చర్య దాన్ని అల్‌కాయిదా, హమాస్, దాయెష్ (ఐసిస్) వంటి ఉగ్రవాద సంస్థల సరసన నిలబెట్టింది'' అంటూ ఆయన దుయ్యబట్టారు. ఈయూ దేశాల విదేశాంగ మంత్రులంతా ఈ నిర్ణయానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారని వెల్లడించారు.

'వీధి కుక్కల అంశం'పై సుప్రీం తీర్పు రిజర్వు

జాతీయరహదారుల పక్కన గోశాలలను ఏర్పాటు చేయాలంటూ సూచన

న్యూఢిల్లీ: వీధికుక్కల కట్టడిపై గతంలో జారీ చేసిన ఆదేశాలను సవరించాలంటూ దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. ఈ అంశంపై గురువారం వాదనలు ముగించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాల ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. హైవేలపైకి వచ్చే వీధి పశువుల కోసం, రోడ్ల నిర్మాణ కాంట్రాక్టు కంపెనీలను సామాజిక బాధ్యతగా గోశాలలను ఏర్పాటు చేయాలని కోరాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ)కి సూచించింది. జాతీయ రహదారులపైకి వచ్చే వీధి పశువుల విషయంలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించాలని కోరింది. జాతీయ రహదారులపైకి పశువులు ప్రవేశించే ప్రమాదమున్న ప్రాంతాలు దేశవ్యాప్తంగా 1,300కుపైగా ఉన్నాయని ఎన్‌హెచ్ఏఐ లాయర్ తెలిపారు. చాలా వరకు రాష్ట్రాలు పశువుల సంచారం కట్టడికి చర్యలు తీసుకున్నాయన్న ఆయన..ఈ విషయంలో మహారాష్ట్రం, జార్ఖండ్, రాజస్తాన్‌లు వెనుకబడ్డాయన్నారు. వీధి కుక్కల పునరావాసం, స్టెరిలైజేషన్‌కు సంబంధించిన గతేడాది నవంబర్ 7వ తేదీన జారీ చేసిన ఆదేశాలను అమలు చేయకపోవడంపై పంజాబ్, రాజస్తాన్, యూపీ, తమిళనాడు ప్రభుత్వాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పంజాబ్ ప్రభుత్వం రోజుకు కేవలం వంద శునకాలకు మాత్రమే స్టెరిలైజేషన్ చేసినట్లు తెలపగా, వీధికుక్కలను పట్టుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 45 వ్యాన్లు ఉన్నాయంటూ రాజస్తాన్ ప్రభుత్వం తెలపడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేస్తూ.. గడ్డి వాములో సూదిని వెదికినట్టు ఉందంటూ వ్యాఖ్యానించింది. వీధి కుక్కల సమస్యను ఇప్పుడు నియంత్రించకుంటే ఏటికేడు మరింత పెరుగుతూనే ఉంటుందని పేర్కొంది. నవంబర్ 7వ ఉత్తర్వుల తర్వాత జంతువుల షెల్టర్లు, స్టెరిలైజేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామంటూ పలు ఎన్జీవోలు, ప్రైవేట్ సంస్థల నుంచి 250కి పైగా దరఖాస్తులు అందాయని ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా(ఏడబ్ల్యూబీఐ)ప్రతినిధి చెప్పారు. వీటిని ఆమోదించడమా లేదా తిరస్కరించడమా వెంటనే తేల్చేయాలని ధర్మాసనం ఆదేశించింది.

ఒక కమెండో కన్నీటి గాథ!

రాక్షస భర్త కిరాతకానికి బలైపోయిన రక్షకురాలు

కాజల్ చౌదరి

'కాల్ రికార్డ్ చెయ్.. నీ చెల్లెలిని చంపేస్తున్నా!'.. ఫోన్ అవతలి నుంచి వినిపించిన ఆ మాట ఓ హెచ్చరిక కాదు, ఒక కిరాతక ప్రకటన. ఢిల్లీ పోలీస్ స్వాత్ (ఎస్‌డబ్ల్యూఏటీ) కమెండోగా విధులు నిర్వహిస్తున్న నాలుగు నెలల గర్భిణి కాజల్ చౌదరి (27), తన భర్త అంకుర్ చేతిలో అత్యంత క్రూరంగా హత్యకు గురైన ఉదంతం దేశ రాజధానిని ఉలిక్కిపడేలా చేసింది.

ఆ నిమిషం.. ఆ క్రూరత్వం

జనవరి 22వ తేదీ. కాజల్ సోదరుడైన పోలీసు కానిస్టేబుల్ నిఖిల్ ఫోన్‌కు మొదట అంకుర్ నుంచి ఒక కాల్ వచ్చింది. 'నీ చెల్లెలికి నచ్చజెప్పు'.. అంటూ అంకుర్ ఫోన్ పెట్టేశాడు. కంగారుపడిన నిఖిల్ వెంటనే తన సోదరి కాజల్‌కు ఫోన్ చేశాడు. అవతల కాజల్ ఫోన్ ఎత్తి, ఇంట్లో జరుగుతున్న వేధింపుల గురించి సోదరుడికి వివరిస్తూ కన్నీరు పెట్టుకుంది. తన గురించి నిఖిల్‌కు అన్నీ చెబుతోందని ఆవేశంతో ఊగిపోయిన అంకుర్, కాజల్ మాట్లాడుతుండగానే.. ఆమె చేతిలో ఉన్న ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నాడు. ఆపై నిఖిల్‌తో అన్న మాటలు వింటే రక్తం గడ్డ కడుతుంది. 'ఈ కాల్ రికార్డ్ చెయ్, రేపు పోలీసులకి సాక్ష్యంగా పనికొస్తుంది. నీ చెల్లెలిని చంపేస్తున్నా. పోలీసులు నన్ను ఏమీ చేయలేరు!'.. ఆ మాటలు వింటుండగానే ఫోన్ లైన్లో ఉండగానే కాజల్ ఆర్తనాదాలు వినిపించాయి.. ఆపై నిశ్శబ్దం. ఐదు నిమిషాల తర్వాత మళ్ళీ ఫోన్ చేసి, 'చచ్చిపోయింది, హాస్పిటల్‌కు రండి'.. అని నిర్లక్ష్యంగా చెప్పాడు ఆ కిరాతకుడు.

గర్భవతిగా ఉన్నా కష్టాలే..

కాజల్ సామాన్యురాలు కాదు.. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌లో ప్రాణాలకు తెగించి పనిచేసే కమెండో. కానీ, ఇంట్లో మాత్రం వరకట్న వేధింపుల మధ్య నలిగిపోయింది. 2023లో పెళ్లయినప్పటి నుంచి బుల్లెట్ బైక్, బంగారం ఇచ్చినా కారు ఇవ్వలేదని అంకుర్ కుటుంబం వేధించేది. కాజల్ వద్ద నుంచి రూ.5 లక్షలు తీసుకున్నట్లు సమాచారం. గర్భంతో ఉండి డ్యూటీ నుంచి వచ్చినా.. వంట చేయడం, గిన్నెలు కడగడం వంటి పనులన్నీ కాజల్‌తోనే చేయించేవారు. ఐదు నెలల క్రితమే అంకుర్ ఆమెపై చేయి చేసుకున్నా, పిల్లాడి మీద ఒట్టు వేసి మళ్లీ చేయనని నమ్మించి ప్రాణాలు తీశాడు.

డంబెల్‌తో దాడి.. 5 రోజుల పోరాటం

జనవరి 22న గొడవ ముదిరినప్పుడు, అంకుర్ తొలుత కాజల్ తలను తలుపు ఫ్రేమ్‌కు బాది, ఆపై బరువైన జిమ్ డంబెల్‌తో ఆమె తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను బతికించుకోవడానికి కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులు తిరిగారు. చివరకు ఘజియాబాద్‌లోని ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి జనవరి 27న ఆమె కన్నుమూసింది. నిందితుడు అంకుర్ రక్షణ మంత్రిత్వ శాఖలో క్లర్క్. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మొదట 'హత్యాయత్నం'గా నమోదైన కేసును ఇప్పుడు హత్య కేసుగా మార్చారు. వీరి ఏడాదిన్నర కొడుకు ఇప్పుడు అమ్మమ్మ తాతయ్యల దగ్గర ఉన్నాడు. ఆ చిన్నారికి తన తల్లి లేదన్న విషయం కూడా తెలియదు. సమాజానికి రక్షణ కల్పించే ఒక కమెండో, గృహ హింసకు బలై ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థలోని లోపాలు, సమాజంలో వేళ్లూనుకున్న వరకట్న పైశాచికత్వాన్ని మరోసారి ఎత్తిచూపింది.

– న్యూఢిల్లీ

కొడుకు కోసం 'నరసింహావతారం'!

చిరుతపులిని చంపి బిడ్డను కాపాడుకున్న రైతు

వెరవాల్(గుజరాత్): గిర్ అడవుల అంచున.. మృత్యువు పంజా విసిరితే, ఒక సామాన్య రైతు పరాక్రమం ముందు ఆ క్రూర మృగం చిత్తయింది. కన్నకొడుకును రక్షించుకోవడానికి ఆ తండ్రి చేసిన పోరాటం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఇది కేవలం ఒక వార్త కాదు.. చావు ముంగిట నిలబడి గెలిచిన ఒక యోధుడి గాథ!

అర్ధరాత్రి.. మృత్యువు పంజా

గిర్ సోమనాథ్ జిల్లాలోని గాంగ్డా గ్రామం. 60 ఏళ్ల రైతు బాబు వాజా తన ఇంటి వరండాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. చుట్టూ చిమ్మచీకటి.. నిశ్శబ్దాన్ని చీలుస్తూ ఒక్కసారిగా పొలాల్లో నుంచి ఒక చిరుతపులి ఆకలిగొన్న రాక్షసిలా బాబు మీదకు దూకింది. బాబు చేతిని పట్టుకుని ఈడ్చుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా.. ఆయన పెట్టిన కేకలు విని కొడుకు శార్దూల్ పరుగున వచ్చాడు.

కొడుకుపై దాడి.. తండ్రి విశ్వరూపం

తండ్రిని వదిలేసిన ఆ క్రూర మృగం.. సాయం కోసం వచ్చిన కొడుకు మీదకు లంఘించింది. కొడుకుపై దాడి చేస్తున్న చిరుతను చూసి ఆ తండ్రిలో రక్తం ఉడికిపోయింది. వయసు భారమైనా, ఆపదలో ఉన్న కొడుకును చూసి ఆయనలో దాగి ఉన్న వీరుడు మేల్కొన్నాడు. పక్కనే ఉన్న కొడవలి, ఈటె అందుకున్నాడు. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ చిరుతపై విరుచుకుపడ్డాడు. కొన్ని నిమిషాల పాటు సాగిన ఆ ప్రాణాంతక పోరాటంలో.. బాబు వాజా పంజాకు పంజా విసిరి ఆ చిరుతను అక్కడికక్కడే హతమార్చాడు!

నాన్న ప్రేమకు సెల్యూట్

చిరుత దాడిలో బాబు వాజా, అతని కొడుకు శార్దూల్ తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారు ఉనా పట్టణంలోని ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. ఆత్మరక్షణ కోసం చిరుతను చంపినప్పటికీ, వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద అటవీ శాఖ అధికారులు బాబు వాజాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాణం తీయడం నేరమే కావచ్చు.. కానీ ప్రాణం పోయే స్థితిలో ఒక తండ్రి చూపిన తెగువకు సోషల్ మీడియాలో నెటిజన్లు సెల్యూట్ చేస్తున్నారు.

స్టార్మర్ | జిన్‌పింగ్

బహుళధ్రువ ప్రపంచం కోసం పాటుపడదాం

బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు పిలుపునిచ్చిన జిన్‌పింగ్

బీజింగ్/లండన్: వైషమ్యాలను మరచి స్నేహగీతం ఆలపించేందుకు చైనాకు విచ్చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు. బహుళ ధృవ ప్రపంచం కోసం సమష్టిగా పాటుప డదామని స్టార్మర్‌కు జిన్‌పింగ్ పిలుపు నిచ్చారు. ఎనిమిదేళ్ల తర్వాత బ్రిటన్ ప్రధాని ఒకరు చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. గురువారం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో ఇరునేతలు సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడారు. ''అన్ని దేశాలు కట్టుబాటు చూపినప్పుడే అంతర్జాతీయ చట్టాలు అత్యంత ప్రభావవంతంగా అమలవు తాయి. ప్రధా నమైన దేశాలు ఈ కట్టుబాటు విషయంలో ముందుండి ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా ఉండాలి. ఆ దేశాలే కట్టుతప్పితే ఇక ప్రపంచంలో ఆటవిక పాలనే రాజ్యమేలుతుంది'' అని పరోక్షంగా ట్రంప్ వైఖరిని జిన్‌పింగ్ తూర్పారబట్టారు. ''చైనా ఏ స్థాయిలో ఎదిగినా సరే ప్రపంచంలోని ఏ దేశానికి ప్రమాదకరంగా పరిణమించబోదు'' అని జిన్‌పింగ్ స్పష్టం చేశారు.

కుదిరిన కీలక ఒప్పందాలు

బ్రిటన్ పౌరులు గరిష్టంగా 30 రోజులపాటు వరకు చైనాలో వీసారహిత బిజినెస్/పర్యాటక ప్రయాణాలు చేసేందుకు చైనా అంగీకారం తెలిపింది. వ్యవస్థీకృత నేరాలు, అక్రమ వలసల కట్టడికి ఇరుదేశాలు అంతర్జాతీయ సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. వలసదారులను బ్రిటన్‌లోకి వచ్చేందుకు స్మగ్లర్లు ఉపయోగిస్తున్న చైనా తయారీ చిన్న పడవల విడిభాగాలు వాళ్లకు దక్కకుండా చేయాలని చైనాను బ్రిటన్ కోరింది. ఇరుదేశాల మధ్య కొత్త సరిహద్దు భద్రతా ఒప్పందం కుదుర్చుకోవాలని నేతలు నిర్ణయించుకున్నారు. ద్వైపాక్షి సేవా ఒప్పందం, యూకే–చైనా సంయుక్త ఆర్థిక, వాణిజ్య కమిషన్‌ను బలోపేతం చేయడం, నర్సింగ్, థెరపీ, వ్యక్తిగత సంరక్షణ, క్రీడా రంగాల్లో పరస్పర సహకారం, సాంకేతిక, వృత్తివిద్యా, శిక్షణ రంగాల్లో సహకారం, ఫుడ్ సేఫ్టీ, స్వదేశీ వ్యవసాయ, వాణిజ్య, జాతీయ ప్రయోజ నాలు దెబ్బతినకుండా వ్యాపారం చేయడం వంటి అంశాల్లో ఒప్పందాలు కుదుర్చు కున్నారు. యూకే ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా ఇకపై చైనాలో మరో ఐదేళ్లలోపు దాదాపు రూ.1.37 లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టనుంది.

అందరం ఒకే దిశలో సాగుతున్నాం

రాహుల్, ఖర్గేలతో భేటీ తర్వాత శశిథరూర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: సొంత పార్టీపై విమర్శనాత్మక వ్యాఖ్యానాలు చేస్తూ, బీజేపీ పాలనను పరోక్షంగా పొగుడు తూ తరచూ వార్తల్లో నిలుస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ గురువారం పార్లమెంట్ హౌస్‌లోని పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలతో భేటీ అయ్యారు. దాదాపు గంటా 45 నిమిషాలపాటు ముగ్గురు నేతలు చర్చించుకున్నారు. ''లోక్‌సభలో విపక్ష నేత రాహుల్, పార్టీ చీఫ్ ఖర్గేలతో సానుకూల వాతావ రణంలో చర్చలు జరిగాయి. అంతా బాగుంది. అందరం ఒకే వైఖరితో పార్టీ పురోగతి కోసం ముందడుగు వేస్తున్నాం'' అని భేటీ తర్వాత శశిథూర్ వ్యాఖ్యానించారు. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలున్న నేపథ్యంలో సీఎం అభ్యర్థిగా నిలబడుతున్నారా? అని థరూర్‌ను మీడియా ప్రశ్నించగా ''ఏ పదవికీ అభ్యర్థిగా ఉండదల్చు కోలేదు. ఇప్పటికే నేను పార్లమెంట్ సభ్యుడిని. కేరళలో తిరువనంతపురం ఓటర్ల మనసుల్ని గెల్చుకున్నా. వాళ్ల ప్రయోజనాలను పార్లమెంట్ వేదికగా కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. ప్రస్తుతానికి ఇదొక్కటే నా కర్తవ్యం'' అని అన్నారు.

చితి వద్ద అజిత్ భార్య సునేత్ర, సోదరి సుప్రియ

అశ్రునయనాలతో అజిత్‌కు వీడ్కోలు

బారామతిలో అంత్యక్రియలు • పాల్గొన్న అమిత్ షా తదితరులు

బారామతి: విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత అజిత్ పవార్ (66) అంత్యక్రియలు గురువారం మహారాష్ట్రలోని బారామతిలో ముగిశాయి. కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో పాటు ఎన్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అశ్రునయనాలతో తమ అభిమాన నేతకు కడసారి వీడ్కోలు పలికారు. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ బాధాతప్త హృదయాలతో నినదించారు. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ కాలేజీ మైదానంలో అజిత్ అంత్యక్రియలు పూర్తి ప్రభుత్వ లాంఛనాల నడుమ పూర్తయ్యాయి. అమిత్ షా, నితిన్ గడ్కరీ, నితిన్ నబీన్, ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు గురువారం ఉదయమే అజిత్ భౌతిక కాయాన్ని బారామతిలోని అహల్యాదేవీ ఆస్పత్రి నుంచి పుణెకు 100 కి.మీ. సమీపంలోని ఆయన స్వగ్రామం కాటేవాడి తీసుకెళ్లారు. గ్రామస్తులు, అభిమానుల సందర్శన అనంతరం ఊరేగింపుగా బారామతి తరలించారు. తర్వాత అజిత్ చితికి కుమారులు పార్థ్, జయ్ నిప్పంటించారు. అజిత్ చిన్నాన్న, రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్, సోదరుడు శ్రీనివాస్ పవార్, సోదరీమణులు తదితరులు విషణ్న వదనంతో అంత్యక్రియలను తిలకించారు. శోకసంద్రంలో మునిగిన అజిత్ భార్య సునేత్రా పవార్‌ను ఆమె వదిన, శరద్ పవార్ కూతురు సుప్రియా సులే ఓదార్చారు. అంతకుముందు శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే కాటేవాడిలో అజిత్ భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం అజిత్ ప్రయాణించిన విమానం బారామతి విమానాశ్రయానికి అతి సమీపంలో కుప్పకూలి ఆయనతో పాటు ఇద్దరు పైలట్లు, భద్రతాధికారి, ఫ్లైట్ అటెండెంట్ కూడా మృత్యువాత పడటం తెలిసిందే. పైలట్ సుమీత్ కపూర్, కో పైలట్ శాంభవీ పాఠక్ అంత్యక్రియలు ఢిల్లీలో, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీ అంత్యక్రియలు ముంబైలో గురువారం ముగిశాయి. భద్రతాధికారి విదీప్ జాదవ్ అంత్యక్రియలు సతారా జిల్లాలోని ఆయన స్వగ్రామంలో బుధవారం అర్ధరాత్రే పూర్తయ్యాయి.

తాను మంజూరు చేసిన అంబులెన్సులోనే...

ముంబై: బారామతి. అజిత్ పవార్‌కు రాజకీయ కర్మభూమిగా నిలిచిన పట్టణం. అందుకే దానికి ఆయన హృదయంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానముండేది. బారామతి మున్సిపాలిటీ కాలం చెల్లిన అంబులెన్సే వాడుతున్న విషయం ఆర్నెల్ల క్రితం అజిత్ దృష్టికి వచ్చింది. దాంతో వెంటనే అధికారులను పురమాయించి కొత్త అంబులెన్సు మంజూరయ్యేలా చూశారు. ఆయన భౌతికకాయానికి గురువారం అదే అంబులెన్సులో అంతిమయాత్ర జరిగింది. ఆ సందర్భంగా అంబులెన్సు డ్రైవర్ నజీమ్ కాజీ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ''కొత్త అంబులెన్సు తాళాలను ఆయన (అజిత్) స్వయంగా నా చేతికిచ్చారు. అందులోనే సార్ భౌతికకాయాన్ని తరలించాల్సి వచ్చింది'' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

అజిత్ చితికి నిప్పంటిస్తున్న కుమారులు

సాక్షి
గుంటూరు
శుక్రవారం । 30 । జనవరి । 2026

సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 545.10 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 511 క్యూసెక్కులు మాత్రమే వచ్చి చేరుతోంది.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3000, గరిష్ట ధర రూ.3900, మోడల్ ధర రూ.3500 వరకు పలికింది.

భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి

మాచర్ల: రామా టాకీస్‌లైన్‌లోని గీతా గురూజీ మందిరంలో భక్తులకు భగవద్గీత బోధనను నిర్వహించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్ణాహుతి నిర్వహించారు.

పచ్చ మార్క్ పోస్టింగులు

గుంటూరు ఎడ్యుకేషన్: మండల విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయడంలో టీడీపీ సర్కారు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి పాఠశాలలకు శాపంగా మారింది. రెగ్యులర్ ఎంఈవో పోస్టుల్లో సీనియార్టీ ప్రాతిపదికన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ)పై నియమించాల్సి ఉండగా, విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను నియమించడంతో విద్యాబోధన కుంటుపడుతోంది. ఎంఈవోలపై పని భారాన్ని తగ్గిస్తూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి మండలానికి కొత్తగా ఎంఈవో–2 పోస్టును మంజూరు చేశారు. ఈ విధంగా ఎంఈవోల విధులను విభజించి, బండెడు చాకిరీ నుంచి వారికి ఉపశమనం కలిగించారు.

రాజకీయ సిఫార్సులతో....

గుంటూరు జోన్ పరిధిలోని ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని 147 మండలాల్లో ఎంఈవో–1, 2 పోస్టుల్లో పని చేస్తున్న వారు ఎవరి బాధ్యతలు వారు నిర్వరిస్తున్నారు. అయితే ఉద్యోగ విరమణతో ఖాళీగా మారిన ఎంఈవో పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయకపోవడంతో ఆయా ఖాళీల్లో హైస్కూల్ హెచ్‌ఎంలను ఎఫ్ఏసీలుగా నియమించడం ఏళ్ల తరబడి కొనసాగుతోంది. అయితే ఇందుకు విరుద్ధంగా పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఎంఈవో–1లుగా నియమించడంతో విద్యాబోధన కుంటుపడుతోంది. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన సమయంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఎంఈవోలుగా వేర్వేరు మండలాలకు వెళ్లిపోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను ఎంఈవో–1లుగా నియమించడంతో ఆయా పాఠశాలల్లో సంబంధిత సబ్జెక్టులు బోధించేందుకు ఉపాధ్యాయులు కరువయ్యారు. రాజకీయ సిఫార్సులతో గుంటూరులోని విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయం ద్వారా కొనసాగుతున్న ఈ వ్యవహారం ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టదాయకంగా మారింది. గుంటూరు జోన్ పరిధిలోని 147 ఎంఈవో–1 పోస్టుల్లో రెగ్యులర్ ఎంఈవోలు 30 మంది ఉండగా, మిగిలిన వారిలో హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎంఈవో పోస్టుల్లో ఉపాధ్యాయులు

- హైస్కూళ్లలో కుంటుపడుతున్న విద్యాబోధన
- హెచ్‌ఎంలు నిర్వర్తించాల్సిన విధులు స్కూల్ అసిస్టెంట్లకు అప్పగింత
- ఎంఈవో–1 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్లు, ఎంఈవో–2 పోస్టుల్లో హెచ్‌ఎంలు
- టెన్త్ పరీక్షల వేళ సబ్జెక్టు టీచర్లు లేక హైస్కూళ్లలో ఇబ్బందులు
- గుంటూరు జోన్ పరిధిలో విద్యాశాఖాధికారుల ఇష్టారాజ్యం
- గత ప్రభుత్వంలో ఎంఈఓ–2 పోస్టులతో సాఫీగా నడిపిన అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

గుంటూరులోని ఆర్జేడీ కార్యాలయం

పాఠశాలల వైపు కన్నెత్తి చూడని ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి వివిధ మండలాలకు ఎంఈవో–1లుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు తమ మాతృ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదు. వేతన బిల్లుల డ్రాయింగ్‌తో పాటు పాఠశాలల పర్యవేక్షణ విధులను నిర్వర్తిస్తున్న ఎంఈవోలు వారంలో రెండు, మూడు రోజులు తమ సొంత పాఠశాలలకు వెళ్లి, కనీసం టెన్త్ విద్యార్థులకైనా విద్యాబోధన చేసేందుకు అవకాశమున్నా, విద్యార్థులను గాలికొదిలేశారనే ఆరోపణలు ఉన్నాయి.

సీనియార్టీకి పాతర

గెజిటెడ్‌గా ఉన్న ఎంఈవో పోస్టుల్లో నిబంధనల ప్రకారం అదే కేడర్‌కు చెందిన హెచ్‌ఎంలను నియమించాల్సి ఉండగా, టీడీపీ సర్కారు పాలనలో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఎంఈవో–1, 2 పోస్టుల భర్తీలో సీనియార్టీకి పాతర వేశారు. ఎంఈవో–1 పోస్టుల్లో ప్రభుత్వ, ఎంఈవో–2 పోస్టుల్లో జెడ్పీ యాజమాన్యంలోని హెచ్‌ఎంలు కొనసాగుతున్నారు. అయితే టీడీపీ సర్కారు పాలనలో సీనియార్టీకి పాతర వేసి హెచ్‌ఎంల కంటే జూనియర్లు అయిన స్కూల్ అసిస్టెంట్లను ఎంఈవో–1లుగా నియమించిన కారణంగా తమ కన్నా తక్కువ కేడర్‌లో ఉన్న వారితో కలసి విధులను సమానంగా పంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయుల జీత, భత్యాల బిల్లుల డ్రాయింగ్ అధికారులుగా ఉన్న ఎంఈవో–1లు పాఠశాలల పర్యవేక్షణ సైతం వారి చేతుల్లో ఉంది. దీంతో గెజిటెడ్ అధికారులుగా ఉన్న హెచ్‌ఎంల పరిస్థితి దయనీయంగా ఉంది. ఎంఈవోలతో సమాన కేడర్ కలిగిన హెచ్‌ఎంలను ఎంఈవోలుగా నియమించాల్సిన పరిస్థితులకు భిన్నంగా స్కూల్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించడంతో విద్యాబోధన కుంటుపడింది.

పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు

హైస్కూళ్లలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను ఎంఈఓలుగా నియమించడంతో విద్యాబోధన కుంటుపడుతోంది. ఎంఈవో–2 పోస్టుల్లో సీనియర్ హెచ్‌ఎంలు ఉండటం, వారి కంటే జూనియర్లు అయిన స్కూల్ అసిస్టెంట్లను ఎంఈవో–1 పోస్టుల్లో నియమించడం వల్ల గందరగోళం నెలకొంది. హెచ్‌ఎం కేడర్‌లో ఉన్న వారినే ఎంఈవో పోస్టుల్లో నియమించాలి.

– కె.బసవ లింగారావు, ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వ యాజమాన్యంలోని హెచ్‌ఎంలనే నియమించాలి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులనే ఎంఈవో–1 పోస్టుల్లో నియమించాలి. గెజిటెడ్ అధికారులుగా నిర్వర్తించాల్సిన విధులను స్కూల్ అసిస్టెంట్లకు అప్పగించడం సరికాదు. ప్రభుత్వ హైస్కూళ్ల హెచ్‌ఎంలను ఎంఈవోలుగా నియమించి, స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా ఉద్యోగోన్నతులు కల్పించాలి.

– కె.మాల్యాద్రిరెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

పాఠాలు చెప్పాల్సిన గురువులు ఎంఈవోలుగా మారి....

- గుంటూరులోని శ్రీ పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను తుళ్లూరు, అమరావతి, అచ్చంపేట మండలాల్లో ఎంఈవోలుగా నియమించారు.
- ప్రకాశం జిల్లా పర్చూరుకు చెందిన హిందీ ఉపాధ్యాయుడిని పెదనందిపాడు ఎంఈవోగా నియమించారు. సంబంధిత పాఠశాలలో హిందీ సబ్జెక్టు బోధిస్తున్న ఏకైక ఉపాధ్యాయుడిని ఎంఈవోగా పంపడంతో విద్యార్థులకు హిందీ సబ్జెక్టులో బోధన జరగడం లేదు.

- చేబ్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు కారంపూడి, పొన్నూరు ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించడంతో సదరు పాఠశాలలోనూ విద్యాబోధనకు ఆటంకం ఏర్పడింది.
- వినుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ప్రకాశం జిల్లా కంభం, దర్శి మండలాలకు.. బాపట్ల జిల్లా కావూరు నుంచి నగరం మండలానికి సైన్స్ ఉపాధ్యాయుడు, విజయపురి సౌత్ నుంచి మాచర్లకు మరొక స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ఎంఈవో–1లుగా వెళ్లారు.

న్యూస్‌రీల్

భీష్మ ఏకాదశి లక్ష తులసి దళార్చన

సత్తెనపల్లి: స్థానిక వడ్డవల్లి రామాలయం, వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 21వ వార్షిక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా మాతృమూర్తులు, లక్ష్మీ నారాయణ సమాజం వారిచే విష్ణు సహస్రనామ పారాయణంతోపాటు లక్ష తులసి దళార్చన నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శుక్రవారం విశేష నవ కలశ స్నపన (అభిషేకం) జరుగుతుందని, భక్తులు అభిషేక ద్రవ్యాలు సమర్పించుకోవచ్చని తెలిపారు.

కొండ గురునాథస్వామి తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన

నూజండ్ల: కొండ గురునాథస్వామి తిరునాళ్ల ఏర్పాట్లను రూరల్ సీఐ బి.బ్రహ్మయ్య గురువారం పరిశీలించారు. ఫిబ్రవరి 1వ తేదీన రవ్వవరం గ్రామ సమీపంలో కొండ గురునాథ స్వామి తిరునాళ్ల జరగనుంది. దీనికి పల్నాడు జిల్లాతోపాటు ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారు. గత ఏడాది మూడు ప్రభలు ఏర్పాటు చేయగా.. ఈ ఏడాది ఎనిమిదికి పైగా ప్రభలు నిర్మిస్తున్నారు. వేములు, కమ్మవారిపాలెం, గాంధీనగర్, శేషవారిపాలెం తదితర గ్రామాల నుంచి ప్రభలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ పెద్దలు తెలిపారు. తిరునాళ్ల ముందు రోజు మెట్ల పూజలో మహిళలు పొంగళ్లు పొంగించుకుంటారు. సోమవారం ఎడ్ల పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రభల నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షలు విరాళం

నరసరావుపేట రూరల్: ఇస్సపాలెంలోని మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి నరసరావుపేటకు చెందిన అందుకూరి శేషాచలపతి, మేనక మీనాక్షి దంపతులు, వారి కుమార్తె ప్రీతి మానస, కుమారుడు భార్గవ రామశాస్త్రిలు రూ.3 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యాలయంలో గురువారం ఈవో నలబోతు మాధవీదేవిని కలిసి ఈ విరాళం అందించారు.

1, 2 తేదీలలో టైప్‌రైటింగ్ పరీక్షలు

రేపల్లె: ఏపీ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలలోని 36 కేంద్రాలలో ఫిబ్రవరి 1, 2 తేదీలలో టైపు రైటింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ టైప్‌రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సీవీ మోహనరావు చెప్పారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా ఆరువేల మంది వరకు హాజరవుతున్నట్లు చెప్పారు. రేపల్లె కేంద్రంలో ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్న పరీక్షలకు 45 మంది హాజరవుతున్నారని తెలిపారు. ఇంగ్లిష్, తెలుగు, హిందీ భాషలలో లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను, అదనంగా ఇంగ్లిష్ జూనియర్ గ్రేడ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా షార్ట్ హ్యాండ్ పరీక్షలు ఈ నెల 30, 31 తేదీలలో ఏడు కేంద్రాలలో నిర్వహించనున్నట్లు వివరించారు.

నేటి నిరసన ర్యాలీ వాయిదా

ఫిబ్రవరి 6వ తేదీన నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయం

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): అంజుమన్ భూముల పరిరక్షణే ధ్యేయంగా శుక్రవారం నిర్వహించ తలపెట్టిన భారీ నిరసన ర్యాలీని వాయిదా వేసినట్టు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, పార్టీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా తెలిపారు. తిరిగి ఈ ర్యాలీని ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం గుంటూరు నగరంపాలెంలోని ఈద్గా వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తామని గురువారం వెల్లడించారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మతపరమైన భూములను ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేయటం సరికాదని అంబటి రాంబాబు అన్నారు. 30వ తేదీన చంద్రబాబు కార్యక్రమం ఉండడంతో నిరసన ర్యాలీని వాయిదా వేసినట్లు తెలిపారు. షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ అంజుమన్ భూములను కాపాడుకునే దిశగా ఎంతటి పోరాటానికి వెనుకాడబోమన్నారు. అంజుమన్ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మైనారిటీపై ఉందన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ గులాం రసూల్, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పఠాన్ సైదాఖాన్, తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ లియాఖత్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందేటి రాజేష్, పార్టీ నేతలు షరీపుద్దీన్, ఇర్మియా, సలీం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: బాల్య వివాహాలు ఆరోగ్యకరమైన సమాజానికి మంచివి కాదని, వాటిని ప్రోత్సహించవద్దని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో క్రాఫ్ రూపొందించిన బాల్య వివాహాల విముక్తి రథాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విముక్తి రథం జిల్లాలోని అన్ని మండలాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం కల్పించడంలో ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి అధికారులకు సహకరించి, అవసరమైతే 1098, 112 టోల్ ఫ్రీ నంబర్‌లకు, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ నెంబరు 100కు సమాచారం తెలియజేయవచ్చని చెప్పారు.

జీఎస్టీ వసూళ్లు సమర్థంగా నిర్వహించాలి

జిల్లాలో జీఎస్టీ వసూలు సమర్థంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం వాణిజ్య పన్నుల శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జీఎస్టీ సమర్థంగా వసూలు చేసేందుకు ప్రతినెలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ శాఖలలో పనుల టెండర్లలో జీఎస్టీలో నమోదైన సంస్థలు మాత్రమే పాల్గొనేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు నిర్వహించిన సంస్థలకు బిల్లులు మంజూరు సమయంలో జీఎస్టీ చెల్లింపులను పరిశీలించాలన్నారు.

బాల్య వివాహ విముక్తి రథాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

- అనంతరం వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు డివిజన్ జాయింట్ కమిషనర్ బి.గీతామాధురి జిల్లాలో జీఎస్టీకి సంబంధించి వివిధ శాఖలు అందించాల్సిన సమాచారం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

'స్పర్శ' లెప్రసీ పోస్టర్ ఆవిష్కరణ

'స్పర్శ' లెప్రసీ అవగాహన శిబిరం పోస్టర్‌ను గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ 'వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం' అనే ఇతివృత్తంతో శుక్రవారం నుంచి ఫిబ్రవరి 13 వరకు 'స్పర్శ' లెప్రసీ అవగాహన కార్యక్రమాలు జిల్లాలో నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం సక్రమంగా నిర్వహించాలన్నారు.

ప్రభలపై అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే చర్యలు

నరసరావుపేట టౌన్: ప్రభలపై అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో మధులత హెచ్చరించారు. ప్రభల నిర్వాహకులతో గురువారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న మహాశివరాత్రిని పురస్కరించుకొని కోటప్పకొండ వద్ద ప్రభలు ఏర్పాటు చేసే నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పోలీస్, రెవెన్యూ శాఖల ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రతి ప్రభ దగ్గర అగ్నిమాపక శాఖ నివారణ పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని నిర్దేశించిన సమయంలో కోటప్పకొండ వద్దకు చేరుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో మధులత

అమ్మ ఆరోగ్యానికి అండ

ఒకే మంచంపై ఇరువురు బాలింతలు, ముగ్గురు గర్భిణులు... గుంటూరు జీజీహెచ్ గైనకాలజీ వైద్య విభాగంలో తరచుగా కనిపించే దృశ్యాలు ఇవి. ఇలా పదేళ్లకుపైగా పడుతున్న కష్టాలకు నేటితో తెరపడనుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న చొరవతో మాతృమూర్తులకు ఇన్నాళ్లకు వైద్యపరంగా మరింత భరోసా లభించింది. ఎట్టకేలకు ఎంసీహెచ్ వార్డు అందుబాటులోకి రానుంది.

నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో జింకానా అధ్యక్షుడు డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి (ఫైల్)

- గర్భిణులు, బాలింతలకు తీరనున్న వైద్య కష్టాలు
- గుంటూరు జీజీహెచ్‌లో నేడు ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభం
- జింకానా విరాళం రూ.100 కోట్లతో నిర్మాణం
- 'సాక్షి' వరుస కథనాలతో ఎట్టకేలకు అందుబాటులోకి..
- 2015, 2018లో భవనానికి చంద్రబాబు శంకుస్థాపన
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పునాదులకే పరిమితం
- మాజీ సీఎం వైఎస్ జగన్ చొరవతో 2019లో పనులు
- కరోనా కారణంగా మధ్యలో నిలిచిన నిర్మాణం
- 2022లో మాజీ మంత్రి విడదల రజిని చొరవతో పునఃప్రారంభం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే సెల్లార్, నాలుగంతస్తులు పూర్తి



ఎంసీహెచ్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి విడదల రజిని (ఫైల్)

గుంటూరు మెడికల్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా గుంటూరు వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థులు విరాళంగా ఇచ్చిన రూ. 100 కోట్లతో మాత, శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్ల విలువైన వైద్య పరికరాలు ఎంసీహెచ్‌కు అందజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శుక్రవారం ఎంసీహెచ్ బ్లాక్‌ను ప్రారంభించనున్నారు. ఎంసీహెచ్ వార్డు నిర్మాణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 2014లోనే రూ. 20 కోట్లు ఇచ్చి నాటి టీడీపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మ్యాచింగ్ గ్రాంటుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించాలి. కానీ పట్టించుకోలేదు జింకానా సభ్యులు సుమారు రూ. 30 కోట్ల విరాళానికి ముందుకొచ్చారు. చంద్రబాబు సీఎం హోదాలో 2015 అక్టోబర్ 2న, 2018 డిసెంబర్ 19న ఎంసీహెచ్ వార్డు పనులు ప్రారంభిస్తున్నట్లు శంకుస్థాపనలతో సరిపుచ్చారు. భవన నిర్మాణం కోసం తవ్విన గోతుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి క్రిమికీటకాలు చేరి ఆసుపత్రిలో ఉండే రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గర్భిణులు, బాలింతల కష్టాలపై 'సాక్షి' పత్రికలో వరుసగా కథనాలు ప్రచురితం అయ్యాయి.

సీఎం హోదాలో వైఎస్ జగన్ చొరవ

నాటి జింకానా అధ్యక్షుడు, అమెరికాకు చెందిన సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి 2019 జూలై నెలలో గుంటూరు వచ్చారు. అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసి పనులు ప్రారంభించాలని కోరారు. ఆయన తక్షణమే స్పందించి నాటి ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి జవహర్‌రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. పనులు 2019 ఆగస్టులో ప్రారంభమయ్యాయి. జవహర్‌రెడ్డి స్వయంగా పనుల పురోగతిని పరిశీలించారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణాలు పూర్తయ్యాక కరోనా కారణంగా పనులు నిలిచిపోయాయి. కరోనా తగ్గాక మాజీ మంత్రి విడదల రజిని చొరవతో 2022 అక్టోబరులో పనులు పునఃప్రారంభం అయ్యాయి. కేవలం 14 నెలల వ్యవధిలో నాలుగు అంతస్తుల భవన నిర్మాణం జరిగింది. ఏపీఎంఎస్ఐడీ సంస్థకు కమీషన్ ఇచ్చే పని లేకుండా జింకానా సభ్యులకు మరో అంతస్తు నిర్మించుకునే వెసులుబాటు కల్పించారు. సీఎస్ఆర్ నిధులు రూ. 67 లక్షలతో గైనిక్ వార్డును ఆధునీకరింపజేశారు. పూర్వ విద్యార్థులంతా కలిసి రూ. 100 కోట్ల విరాళాలివ్వడంతో ఎంసీహెచ్ వార్డు నిర్మించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్ల వైద్య పరికరాలు మంజూరు చేసింది. నిర్మాణానికి రూ.22 కోట్లు అధికంగా విరాళాలు ఇచ్చిన డాక్టర్ ఉమా గవిని భర్త డాక్టర్ కానూరి రామచంద్రరావు బ్లాక్‌గా ఎంసీహెచ్‌కు నామకరణం చేశారు. భవనంలో గైనకాలజీలో 300, పిల్లల వైద్య విభాగానికి 200, ఎన్ఐసీయూ విభాగానికి 40 పడకలు, ఎస్ఐసీయూకు 30 పడకలు, పీఐసీయూ విభాగానికి 27 పడకలు కేటాయించారు. అత్యాధునిక మాడ్యూలర్ ఆపరేషన్ థియేటర్లు తొమ్మిది ఉన్నాయి. 300 మంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మించారు.

నాలుగంతస్తులు పూర్తయిన జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ భవనం (ఫైల్)

మిర్చి యార్డు సమాచారం (గురువారం ధరలు)

వచ్చిన బస్తాలు	93,040
అమ్మకాలు	90,143
నిల్వ	20,457

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–23,000
నంబరు-5	13,500–22,000
341	14,000–25,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–21,000
నంబరు-5	13,500–21,500
341	13,000–22,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 20,000
బాడిగ-355	14,000 – 23,000
దేవనూరు డీలక్స్	14,500 – 25,500
ఆర్మూర్	12,000 – 17,000
తాలుకాయలు	8,000 – 11,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,500–19,500
బాడిగ – 355	13,500–22,000
తాలు	8,000 – 10,200

–కొరిటెపాడు (గుంటూరు)

దేవుడిని అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలా?

- చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు వేంకటేశ్వరస్వామికి క్షమాపణలు చెప్పాలి
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

మాట్లాడుతున్న అంబటి రాంబాబు

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : కలియుగ దేవుడు వేంకటేశ్వరస్వామి లడ్డూ విషయంలో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ చేసిన రాజకీయాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. రాజకీయాల కోసం వేంకటేశ్వరస్వామిని వాడుకోవటం ధర్మం కాదన్నారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత పవిత్రమైన లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని ఆరోపణలు చేశారని, ఆఖరికి సుప్రీం కోర్టు నియమించిన సిట్, లడ్డూలో ఎటువంటి కొవ్వు కలవలేదని తేల్చిచెప్పిందన్నారు. పవిత్రమైన ఆలయంలో.. చంద్రబాబు అపవిత్రమైన రాజకీయాలు చేయటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వ్యవహరించిన తీరుపై ఆత్మ పరిశీలన చేసుకొని వేంకటేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ గుంటూరు నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా, పలు అనుంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలుకు 35 కేంద్రాలు

నరసరావుపేట: జిల్లాలో కందుల కొనుగోలుకు 35 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ సంజయ సింహ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డీసీఎంఎస్, సహకార సంఘాల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 32 డీసీఎంఎస్ కేంద్రాలు, మూడు సహకార సంఘాలు ద్వారా ఏర్పాటు చేశామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగచేయకుండా కందులు కొనుగోలు చేయాలని సూచించారు.

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొనసాగుతుంది

డీఆర్‌ఓ షేక్ ఖాజావలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఓ షేక్ ఖాజావలి

గుంటూరు వెస్ట్: జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి షేక్ ఖాజావలి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ మినీ సమావేశమందిరంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో డీఆర్వో మాట్లాడుతుతూ ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్‌లో భాగంగా ఓటర్ల జాబితాలోని డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్‌ను నెలరోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకొని వివరాలను అందించాలని రాజకీయపార్టీల ప్రతినిధులకు సూచించారు. ఓటరు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఈఆర్వోలు, ఎఈఆర్వోలకు తెలిపారు. సమావేశంలో ఈఆర్వోలు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓటులేసు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఏ ఈ ఆర్ వోలు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం సుకేష్

- గ్రూప్-2లో మెరిసిన తంగెళ్లమూడి కుర్రోడు
- తొలి ప్రయత్నంలోనే డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం
- తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు
- కానిస్టేబుల్ ట్రైనింగ్‌లో ఉండగా డీటీ ఉద్యోగ శుభవార్త

గ్రూపు-2 ఉద్యోగం సాధించిన సుకేష్



కానిస్టేబుల్ ట్రైనింగ్‌లో...

పెదకాకాని: తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. రెక్కాడితేనే డొక్కాడని కుటుంబం. తోడబుట్టిన వాడు పెయింటర్. ఉన్నత ఆశయం, పట్టుదల, నిరంతర కృషితో 43 రోజుల కిందట కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ట్రైనింగ్‌లో ఉండగానే ఈనెల 28న ప్రకటించిన గ్రూపు–2 ఫలితాల్లో ఉత్తీర్ణత డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం సాధించాడు. పెదకాకాని మండలం తంగెళ్లమూడికి చెందిన బద్దెపూడి సుకేష్. గ్రామంలోనే మొట్టమొదట గ్రూపు–2 ఉద్యోగం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించాడు.

రెండు నెలల వ్యవధిలో రెండు ఉద్యోగాలు..

మండలంలోని తంగెళ్లమూడి గ్రామానికి చెందిన బద్దెపూడి మోషే, సునీత దంపతులకు ఇద్దరు సంతానం. మోషే వ్యవసాయ కూలీ పనులు చేస్తుండగా తల్లి సునీత స్థానిక నర్సరీలో కూలి పనులకు వెళుతుంది. వారిలో పెద్దవాడు పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. రెండవ సంతానం సుకేష్ బీఎస్సీ పూర్తి చేసి కాకినాడలో మూడేళ్ల పాటు పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకున్నాడు. 2025 డిసెంబరు 16వ తేదీన కానిస్టేబుల్‌గా అపాయింట్‌మెంట్ తీసుకుని 21వ తేదీన ట్రైనింగ్ నిమిత్తం తిరుపతి వెళ్లాడు. ఈనెల 28వ తేదీన విడుదలైన గ్రూపు–2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం వరించింది. తంగెళ్ళమూడి గ్రామంలోనే మొట్ట మొదటిసారిగా సుకేష్ గ్రూపు 2 ఉద్యోగం రావడంతో కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు ఆనందంలో ఉన్నారు. ఈ సందర్భంగా సుకేష్ మాట్లాడుతూ ఈ విజయం తన తల్లిదండ్రులు, అన్నయ్య, మామయ్యలకు అంకితమన్నారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

సామాజిక స్పృహతో దంత వైద్యసేవలు అందించాలి

- ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అశోక్ దోబ్లే
- సిబార్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు
- విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, మెడల్స్ ప్రదానం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అశోక్ దోబ్లే, డీన్ డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్, డాక్టర్ పి. రేవతి తదితరులు

పెదకాకాని: క్రమశిక్షణ అధునాతన విద్యాబోధనలతో ఉత్తమ దంత వైద్యులను తీర్చి దిద్దుతున్న సిబార్ దంత వైద్య, వైద్యం ప్రశంసనీయమని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అశోక్ దోబ్లే అన్నారు. గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడులోని సిబార్ దంత వైద్య కళాశాలలో గురువారం సిల్వర్‌జూబ్లీ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నేషనల్ డెంటల్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి డాక్టర్ అశోక్ దోబ్లే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిబార్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ డాక్టర్ ముక్కామల అప్పారావు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా భారత దంత వైద్య మండలి మెంబర్ డాక్టర్ పి.రేవతి, ఇంటర్నేషనల్ ప్యాకల్టీ డాక్టర్ మురళీధర్ ముప్పెరపు పాల్గొన్నారు.

■ అశోక్ దోబ్లే మాట్లాడుతూ విద్యార్థులు అదృష్టవశాత్తూ ఇంతటి కళాశాలలో విద్య నేర్చుకోవటం ఒక మంచి అవకాశం అన్నారు. సమాజంలో ఉత్తమ దంత వైద్యులుగా ఎదుగుతూ సామాజిక స్పృహ కలిగి ఎంతో కొంత సేవాభావంతో వైద్య సేవలు అందించాలన్నారు.

■ కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట తక్కెళ్ళపాడు గ్రామంలో ఈ కళాశాలను నెలకొల్పి దిగ్విజయంగా నడిపించుటకు దోహదపడిన తక్కెళ్ళపాడు గ్రామ పెద్దలకు, ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

■ కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి. కృష్ణమోహన్, ప్రిన్సిపల్ డాక్టర్ రమణారెడ్డి గత 25 సంవత్సరాల్లో సిబార్ దంత వైద్య కళాశాల ఎదిగిన విధానం, సాధించిన ఘనతలపై నివేదిక సమర్పించారు.

■ డాక్టర్ ముక్కామల అప్పారావు మాట్లాడుతూ సిబార్ మనుగడకు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు.

■ సిబార్ 25 ఏళ్ళుగా సాధించిన విజయాలతో కూడిన సావనీర్‌ను విడుదల చేశారు. విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు డాక్టర్ లింగమనేని సుబ్బారావు, డాక్టర్ సునీల్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరిగా సిబార్ దంత వైద్య విద్యార్థులు ఫ్యాషన్ షోలు, సంగీతం, నృత్యాలతో అలరించారు.

మూడో రోజుకు చేరిన సహకార ఉద్యోగుల నిరసన

మూడో రోజుకు సహకార ఉద్యోగుల నిరసన

మాట్లాడుతున్న ముప్పా వెంకటేశ్వరరావు

పాల్గొన్న ఎన్టీఆర్, అనంతపురం జిల్లాల పీఏసీఎస్ ఉద్యోగులు

కొరిటెపాడు(గుంటూరు): దీర్ఘకాలికంగా పేరుకుపోయిన వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కృష్ణా లానగర్‌లోని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం వంట, వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, అనంతపురం జిల్లాలకు చెందిన పీఏసీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక నాయకుడు ముప్పా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీ వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించకపోతే 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక నాయకులు తోట వెంకట్రామయ్య, బి.రఘురాం, సత్యానారాయణ, ఎస్.ఖాజా మొయుద్దీన్, హరికృష్ణ, ఆంజనేయులు, పద్మనాభరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్, అనంతపురం జిల్లాల పీఏసీఎస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల విజేత వేటపాలెం

పిడుగురాళ్ల: మాచవరం మండలంలోని మోర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి 70వ తిరునాళ్లను పురస్కరించుకొని గురువారం రెండు పళ్ల విభాగం ఎడ్ల బలప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ ఎడ్ల బలప్రదర్శనలో బాపట్ల జిల్లా చందూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శివశాంభవి, శివకృష్ణ చౌదరికి చెందిన ఎడ్లు 3800 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి రూ. 25 వేలను గెలుచుకున్నాయి. మోర్జంపాడుకు చెందిన తోగట వీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మొదటి బహుమతి అందించారు. మాచవరం మండలం మల్లవోలు గ్రామానికి చెందిన గంటా రమ్యానాయుడుకు చెందిన ఎడ్లు 3593 అడుగులు లాగగా.. చిలకలూరిపేట మండలం కావూరి లింగంగుట్ల గ్రామానికి చెందిన మౌలా త్రివేణి నాయుడుకి చెందిన ఎద్దు 3305 అడుగులు దూరం లాగాయి. ఈ రెండింటికి కలిపి ద్వితీయ బహుమతిని కేటాయించారు. వీరికి రూ. 20 వేల నగదును నీలం శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి వెంకట నర్సయ్య, కొరముట్ల వెంకట నర్సయ్య, కొలికెట్ల శ్రీనివాసరావులు అందించారు. అలాగే చిలకలూరిపేట మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన గుత్తా వెంకాయమ్మలకు చెందిన ఎడ్ల జత 3000 అడుగుల దూరం లాగి మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.4-56, ప్లాట్ నెం.59, 2వ అంతస్తు, విద్యుత్ నగర్, అనంతపురము.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. కె. సత్యరాజ్, తండ్రి: కె. వెంకటేశ్వర్లు, నివాసం: డి.నెం. 4-8-173, కొరిటెపాడు, అమరావతి రోడ్డు, గుంటూరు-522007. 2. కె. మేరీ కుమారి, భర్త: కె. వెంకటేశ్వర్లు, నివాసం: డి.నెం. 4-8-173, కొరిటెపాడు, అమరావతి రోడ్డు, గుంటూరు-522007. 3. కె. [illegible] సిద్ధార్థ్, తండ్రి: కె. రామప్రసాద్, నివాసం: ఫ్లాట్ నెం. 203, [illegible] అపార్ట్‌మెంట్స్, [illegible] కాలనీ, [illegible] రోడ్డు, నెల్లూరు-524001. 4. కె. రామప్రసాద్, తండ్రి: కె. వెంకటేశ్వర్లు, నివాసం: ఫ్లాట్ నెం. 203, [illegible] అపార్ట్‌మెంట్స్, [illegible] కాలనీ, [illegible] రోడ్డు, నెల్లూరు-524001.

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో [illegible]

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: ANANZTF1607280004. Loan Amount:1,00,00,000/-

[illegible] తేది.09-11-2022 [illegible] తేది 30.11.2022 [illegible] 400710 [illegible] హెచ్.నెం.4-56, షాప్ నెం.59, 2వ అంతస్తు, విద్యుత్ నగర్, అనంతపురము జిల్లా [illegible]

[illegible] 13(2) క్రింద తేది.23-02-2023న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న రూ. 1,63,59,189/- [illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible] తేది. 29-12-2023న [illegible] తేది. 20-01-2026న [illegible]

[illegible] 30 రోజుల [illegible]

[illegible] సెక్షన్ 13(8) క్రింద [illegible]

నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలో [illegible]

ఈ ఉద్దేశిత అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్), 2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు.

[illegible]

కె. సత్యరాజ్ గారికి చెందిన ఆస్తుల వివరాలు

గుంటూరు సబ్ రిజిస్ట్రార్ నందు సైన్ డాక్యుమెంట్ నెం. 8469/2016

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, [illegible] ... మొత్తం విస్తీర్ణం 1245 చదరపు గజాలు లేదా 1040.94 చదరపు మీటర్లు మాత్రమే.

తేది: 29-01-2026 ప్రదేశం: అనంతపూర్

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఏఆర్ విధులే అత్యంత కీలకం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం నిర్వర్తించే విధులు అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని హాల్‌లో జిల్లా ఏఆర్ వార్షిక మొబిలైజేషన్ (శిక్షణ) నిర్వహించారు. అనంతరం పోలీస్ కవాతు మైదానంలో పరేడ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వీవీఐపీ, వీఐపీల నివాసాలు, ముఖ్య ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వీవీఐపీ, వీఐపీల వద్ద వ్యక్తిగత భద్రత విధులు నిర్వర్తించే వారి ప్రవర్తన శైలి, విధుల్లో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. పర్యటనల వేళల్లో భద్రతా తనిఖీలపై అప్రమత్తత అవసరమని అన్నారు. క్రమశిక్షణతోపాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా ఏఎస్పీ (ఏఆర్) హనుమంతు మాట్లాడుతూ రెండు వారాలపాటు శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్థాయిలో శాంతి, భద్రతల పరిరక్షణ మరింత పటిష్టంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి, సురేష్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి..

సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఏఎస్పీ (ఎల్/ఓ) ఏటీవీ.రవికుమార్ అన్నారు. సీఎం పర్యటన దృష్ట్యా గురువారం పోలీస్ కవాతు మైదానంలో బందోబస్తు సిబ్బందికి జిల్లా ఏఎస్పీ బ్రీఫింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ వీవీఐపీ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వీవీఐపీ మార్గాల్లోకి ఇతర వాహనాలు ప్రవేశించకుండా చూడాలని చెప్పారు. పోలీస్ అధికార, సిబ్బంది అనుసరించాల్సిన బందోబస్త్‌పై వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే బీడీ బృందంతో తనిఖీలు చేయించాలని సూచించారు. తూర్పు డీఎస్పీ అజీజ్ మాట్లాడుతూ వీవీఐపీల రాకపోకల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. కొత్తపేట పీఎస్ సీఐ వీరయ్య, ఎస్ఐ డి.రమేష్ పాల్గొన్నారు.

చేబ్రోలులో నకిలీ పోలీసు అరెస్ట్

విద్యార్థిని వద్ద బంగారు గొలుసు కాజేసిన నిందితుడు

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ పి.వీరనారాయణ

చేబ్రోలు: విద్యార్థినిని బెదిరించి బంగారు గొలుసును అపహరించుకుపోయిన నకిలీ పోలీసును చేబ్రోలు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పి. వీరనారాయణ గురువారం కేసు వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతున్న కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన యువకుడు ఈ నెల 21వ తేదీన తన స్నేహితురాలితో కలిసి పొన్నూరులోని ఆంజనేయస్వామి దేవస్థానానికి వెళ్లారు. అనంతరం వడ్లమూడి గ్రామ సమీపంలోని చెరుకు రసం షాపు వద్ద ఆగి మాట్లాడుతున్న సమయంలో పోలీసునని చెప్పి ఓ వ్యక్తి బెదిరించాడు. సీఐ వద్దకు తీసుకువెళ్లాలని చెప్పటంతో వారు భయపడ్డారు. వడ్లమూడి అడ్డరోడ్డు నుంచి శలపాడు వెళ్లే దారిలోకి తీసుకువెళ్లి కేసును మాఫీ చేయాలంటే రూ.రెండు లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేవు అని చెప్పటంతో విద్యార్థిని మెడలో ఉన్న బంగారు గొలుసు తీసుకొని మాయమయ్యాడు. నకిలీ పోలీసు అని గుర్తించి మరునాడు వారు చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ద్విచక్ర వాహనం నెంబరు ఆధారంగా నిందితుడిని పెదనందిపాడు ప్రాంతానికి చెందిన షేక్ రసూల్ బాషాగా గుర్తించారు. పోలీసులు అదుపులోకి తీసుకుని సుమారు రూ.రెండు లక్షల విలువ చేసే బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. జులాయిగా తిరుగుతున్న రసూల్ బాషాపై ప్రకాశం జిల్లాలో కూడా కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

ముగిసిన అంతర కళాశాలల చదరంగం పోటీలు

విజేతలకు బహుమతులు పంపిణీ

బహుమతులు పంపిణీ చేస్తున్న అతిథులు

తాడికొండ: మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగుతున్న ఏఎన్‌యు అంతర కళాశాలల చదరంగం పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎన్‌యు యోగా కో–ఆర్డినేటర్ డాక్టర్ డి. సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు చదరంగం దోహదం చేస్తుందన్నారు. అనంతరం చలపతి విద్యా సంస్థల కార్యదర్శి వై సుజిత్‌తో కలిసి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

■ పురుషుల జట్టు ప్రథమ స్థానంలో ఆర్‌వీఆర్ ఇంజినీరింగ్, ద్వితీయ స్థానంలో బాపట్ల ఇంజినీరింగ్, తృతీయ స్థానంలో జేకేసీ కళాశాల, నాలుగవ స్థానంలో చలపతి ఫార్మసీ జట్లు నిలిచాయి.

■ మహిళల విభాగంలో ప్రథమ లాం చలపతి ఫార్మసీ, ద్వితీయ స్థానంలో ఆర్‌వీఆర్, 3,4 స్థానాల్లో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్లు నిలిచాయి. విజేతలను పలువురు అభినందించారు.

కార్యక్రమంలో గుంటూరు ధనలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్. వెంకటరావు, చలపతి ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

LAND FOR SALE

■ 60 అ॥ రోడ్డును ఆనుకుని 4 ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌నుండి 12 కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1 కి.మీ. 4 ఎకరాలు. రూ. 5 కోట్లు ✆ 83175 28192

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

వధువు కావలెను

■ రజక కన్వర్ట్ క్రిస్టియన్, బి.టెక్ సాఫ్ట్‌వేర్ జాబ్, 25సం., 5'.5", వరుడికి రజక కన్వర్ట్ క్రిస్టియన్ అమ్మాయి కావలెను. సంప్ర. 86394 58719

WANTED

■ వాచ్‌మెన్ కావలెను. గుంటూరులోని కమర్షియల్ కాంప్లెక్స్ నందు పని చేయుటకు 40సం॥లలోపు భార్య భర్తలు కావలెను. గృహ వసతి కలదు. ✆ 9849983681

■ గుంటూరులో గల నర్సింగ్ కాలేజి నందు పని చేయుటకు ఆటో, కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8122461164

■ తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ.డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383

■ తెనాలి రేపల్లె గుంటూరులో పని చేయుటకు ఆయాలు నర్సులు కేర్ టేకర్స్ (M/F) కావలెను. జీతం: 18000/-. సం॥ 799123705, 7893145549

■ గుంటూరు నారాకోడూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్, అనుభవం కలిగిన పేషంట్ కేర్ టేకర్స్‌కావలెను.9542018425, 0863-2222237

■ గుంటూరు స్తంబాలగరువు ప్రఖ్యాత సింధూరి దివ్యాంగుల సంస్థ నందు పనిచేయుటకు 40సం॥ లోపు పనిమనిషి కావలెను. సంప్ర॥ 9666589589

■ గుంటూరు సిటిలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036781885

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ, వ:18–28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164

■ ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్, గుంటూరు నందు పనిచేయుటకు ఇంటర్ విద్యార్హతతో వివాహిత స్త్రీలకు మార్కెటింగ్ మరియు ఆఫీసు జాబు చేయుటకు పోస్టులు కలవు ✆ 90309 93895, 86396 89939

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

గుంటూరు 7075167663 7075167541

గమనిక

క్లుప్తంగా

ఒకటిన లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని శ్రీగోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ 24వ వార్షిక కల్యాణ మహోత్సవాన్ని ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు శ్రీలక్ష్మీతిరుపతమ్మ దేవస్థానం పాలకవర్గం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం సుప్రభాత సేవ అనంతరం ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. అష్టోత్తర, సహస్ర నామాలతో అర్చన నిర్వహించనున్నారు. లక్ష్మీగణపతి హోమం, కుంకుమార్చన, శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు తీర్థ,ప్రసాదాలు, అన్నదానం నిర్వహిస్తామన్నారు.

జాతీయ జెండా తోరణాలు మార్పు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని కార్పొరేషన్ కార్యాలయం ముందు మాసిన తోరణాలతో గణతంత్ర దినోత్సవం నిర్వహించారంటూ 'మాసిన తోరణాలతో వేడుకలు' పేరిట వార్త ప్రచురితం కావడంతో గమనించిన కార్పొరేషన్ అధికారులు కింది స్థాయి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేడుకల అనంతరం గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఉన్న స్తంభానికి, ఇతర ప్రాంతంలో ఉన్న పాత తోరణాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణంలోని కళ్ళం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి పి. మస్తాన్‌రావు, జి. సుబ్బారెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఉచిత ట్యూషన్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు అన్వర్, శ్రీనివాసరావు, వెంకట్రామయ్య, విశ్వనాథ్ శ్రీనివాస్, రజని నాయక్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నేత మృతి



దుగ్గిరాల: కులవివక్షకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలి రేట్ల పెంపు కోసం జరిగిన పోరాటాల్లో బోడపాటి నాగేంద్రం(85) చురుగ్గా పాల్గొన్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె..ఉమామహేశ్వర రావు అన్నారు. గురువారం దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో నాగేంద్రం మృతదేహాన్ని నేతలు సందర్శించి, నివాళులు అర్పించారు. నాగేంద్రం అనారోగ్య కారణాల వల్ల గురువారం ఇంట్లోనే మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్నారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు, నటరాజు, రవి, చిరంజీవి, యోహోను, రాఘవేంద్రరావు, పాల్గొన్నారు.

త్వరలో వీధి పోట్ల సమస్య పరిష్కారానికి చర్యలు

తాడికొండ: సీఆర్డీఏ అధికారులు చొరవతో రైతుల వీధిపోట్ల సమస్యకు పరిష్కారం లభించనుందని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ల్యాండ్ పూలింగ్(ఎల్‌పీఎస్) కింద రిటర్నబుల్ రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లను ఈ–లాటరీ విధానం ద్వారా కేటాయించారు. వాస్తు, వీధి పోట్ల సమస్యలున్న కారణంగా కొందరు రైతులు పలు పర్యాయాలు ఈ ప్లాట్లకు బదులు వేరే చోట కేటాయించాలని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అథారిటీ సమావేశంలో చర్చించిన అనంతరం ఇలాంటి ప్లాట్లను పరిశీలించి మార్గదర్శకాలు రూపొందించారు. మొత్తంగా ఇలాంటివి 112 ప్లాట్లు ఉన్నాయని, మూడో పక్షానికి రిజిస్ట్రేషన్ కాని, మ్యుటేషన్ జరగని ప్లాట్లను మాత్రమే రద్దు చేసి ప్రత్యామ్నాయంగా కేటాయించేందుకు కమిషనర్‌కు అధికారాలు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

బడుల్లో గుక్కెడు నీటికీ కటకటే

- పాఠశాలల్లో పనిచేయని వాటర్ ప్లాంట్లు
- కనీసం పట్టించుకోని చంద్రబాబు సర్కార్
- పాలకులు, అధికారుల తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు శుద్ధ జలం అందక అవస్థలు పడుతున్నారు. గత వైఎస్సార్‌సీపీ సర్కార్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యార్థులకు రక్షిత తాగునీటిని అందించాలనే లక్ష్యంతో సుజలం పథకంలో భాగంగా ప్రతి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు కల్పించారు. చంద్రబాబు సర్కార్ వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు ప్రారంభమైంది. ఫలితంగా విద్యార్థులకు రక్షిత నీరు కరువయ్యింది.

మంగళగిరి జీఆర్ స్కూల్‌లో ఏడాదిగా నిరుపయోగంగా వాటర్ ప్లాంట్



మంగళగిరి ఓల్డ్ బ్యాంక్ కాలనీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పనిచేయని వాటర్ ప్లాంట్

కేకే హైస్కూల్‌లో పనిచేయని వాటర్ ప్లాంట్

మంగళగిరి టౌన్: ఇప్పటికే చాలా ప్లాంట్లు చిన్నపాటి మరమ్మతులకు గురికాగా, వాటిని చేయించలేక చంద్రబాబు ప్రభుత్వం వాటిని నిరుపయోగంగా మార్చివేసింది. చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విద్యార్థులకు శుద్ధజలం అందక తంటాలు పడుతున్నారు. ఇంటి వద్ద నుంచి వాటర్ బాటిల్ తీసుకువెళుతున్నా అవి సాయంత్రం వరకు సరిపోగా దాహార్తితోనే పాఠాలు వింటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నిమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాడు ఎంతో కళకళ

మంగళగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు మూలకు చేరాయి. మండల పరిధిలో 63 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, నాడు – నేడు కింద 52 ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించారు. ఇందులో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్లను విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసింది. 52 పాఠశాలల్లో కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసిన ప్లాంట్లు దాదాపుగా నేడు మూలకు చేరాయి. ప్లాంట్లకు మరమ్మతులు చేయించాల్సి ఉన్నా టెక్నీషియన్లు అందుబాటులో ఉండడం లేదని పలు పాఠశాలల ఉపాధ్యాయులు చెబుతున్నారు. శుద్ధజలం లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానోపాధ్యాయులకు వచ్చే గ్రాంట్స్‌తో ఈ సమస్యను పరిష్కరించవచ్చని, కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. చాలామంది విద్యార్థులు ఇళ్ల నుంచి బాటిల్స్‌లో నీటిని తెచ్చుకుంటున్నారు. మరికొంత మంది పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్‌క్యాన్‌ల్లో ఉన్న నీటిని వినియోగించుకుంటున్నారు.

వినియోగంలోకి తెస్తాం

నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఓ ప్లాంట్లను వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. మరమ్మతులకు గురైన వాటిని పునరుద్ధరిస్తున్నాం. స్కూల్ మేనేజ్‌మెంట్ గ్రాంట్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆ గ్రాంట్‌ను వినియోగించుకుని పాఠశాలలోని కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలి. ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదికలు పంపాం.

– బాబు, మండల విద్యాశాఖ అధికారి

శిలాఫలకం తొలగించిన వారిపై చర్యలకు డిమాండ్



శిలాఫలకం (ఫైల్)

దుగ్గిరాల: డీఆర్‌బీసీ వంతెన శిలాఫలకాన్ని కొన్ని రోజుల క్రితం తొలగించారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దాని ప్రకారం... రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తన ఎంపీ నిధులతో మురుగునీటి కాలువపై సింగిల్ లైన్ బ్రిడ్జి నిర్మింపజేశారన్నారు. ఇటీవల కొన్ని నెలల క్రితం దానిని ప్రారంభోత్సవం చేశారని గుర్తు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకం తొలగించారన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కొత్త శిలాఫలకం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత ప్రభుత్వ అధికారులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి మంటలు చెలరేగి దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని బేతపూడి దాసుల కాలనీ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... క్రోసూరుకు చెందిన ఎ. ఏసుబాబు ఉదయం యడ్లపాడు మండలం కొండవీడు ఎస్సీకాలనీ నుంచి స్వగ్రామానికి బైకుపై వెళుతున్నారు. బేతపూడి గ్రామం దాసుల కాలనీ సమీపంలోకి రాగానే ఇంజిన్ వేడెక్కి మంటలు చెలరేగాయి. ఏసుబాబు బైకు నుంచి దూకేశాడు. వాహనం పూర్తిగా కాలిపోయింది. బైకును ఈ నెల 8వ తేదీన సత్తెనపల్లిలోని ఓ షోరూంలో కొన్నట్లు తెలిపారు. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

• నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దుగ్గిరాల: కొత్త లైన్ల ఏర్పాటు నిమిత్తం పలు గ్రామాలలో శుక్రవారం . ఉదయం 9 –సాయంత్రం 4 గంటల వరకు కంఠంరాజుకొండూరు, మంచికలపూడి, తుమ్మపూడి, చిలువూరు గ్రామాలకు విద్యుత్ ఉండదని అధికారులు పేర్కొన్నారు.

NOTICE

IN THE COURT OF THE IV ADDL. DIST.JUDGE:: GUNTUR

M.V.O.P. No. 270 / 2022

Between:
Banka Pavan Kumar ...Petitioner
And
Chinna Baji Shaik & Others. ...Respondents

To,
R-3:Donthu Annapurna.W/o.Venu,D.No. 5-500/36A, 2nd Lane, Anjaneya Colony, Mangalagiri Post & Mandal,Guntur Dist. (Owner of APSRTC Hire Bus bearing No. AP07 TG 5747 as per policy)

పై పేర్కొన్న [illegible] ఈ కేసు ప్రకటన ద్వారా [illegible] తేది.04-02-2026 [illegible] ఉ.గం.10-30ని.లకు [illegible] తెలుసుకొనగలరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా తేది:04-02-2026

పెండెం బాబు రావు, మేలం రవి, న్యాయవాదులు [illegible] గుంటూరు. సెల్: 7981010910

ఘనంగా పరిశుద్ధ దేవదూత మహోత్సవం

వేడుకలకు హాజరైన దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు

దుగ్గిరాల: పరిశుద్ధ దేవదూత మహోత్సవం పెదపాలెంలో ఘనంగా నిర్వహించారు. గురువారం దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామంలో ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం చర్చిలో రెవరెండ్ మంద అంతోని రాజు, విచారణ గురువుల ఆధ్వర్యంలో దివ్య బలిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంగళగిరి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. ఆయనను గ్రామ నాయకులు. కార్యకర్తలు సాదరంగా చర్చిలోనికి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవ దేవుడు ఎల్లప్పుడు కాపాడాలని కోరారు. విచారణ గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, భక్తులను ఆశీర్వదించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం మేరిమాత తేరుని గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చిలకా తిమోతి, బుల్లా మరియ దాసు, సురేష్ బాబు, జార్జి సంఘ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

రేవేంద్రపాడు పాఠశాలలో బహుమతుల ప్రదానం

దుగ్గిరాల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు

దుగ్గిరాల: ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. హెచ్‌ఎం కృష్ణారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి ముసునూరి సాంబశివరావు 6 నుంచి 10వ వరకు తరగతులలో ఉత్తమ మార్కులు సాధించిన తొలి నలుగురు విద్యార్థులకు బహుమతులు అందించారని పేర్కొన్నారు. వీరికి వరుసగా రూ.6 వేలు, రూ. ఐదు వేలు, రూ. 4 వేలు, రూ. మూడు వేలు చొప్పున అందించారన్నారు. వీటితోపాటు క్రీడా సామగ్రి నిమిత్తం రూ.ఐదు వేలను ముసునూరి తులసమ్మ, భూషయ్య మెమోరియల్ ఎండోమెంట్ ఫండ్ నుంచి ఇచ్చారని తెలిపారు.

దుగ్గిరాల బాలికల పాఠశాల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులకు సీసీఎల్ యాజమాన్యం పతకాలు, పెన్నులు బహూకరించారు. హెచ్‌ఎం ఎస్.శోభాదేవి సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కోర్టు తీర్పులను ప్రభుత్వం అమలు చేయాలి

నినాదాలు చేస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అనుకూలంగా న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చాయని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అన్నారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని నాయకులు తుపాకుల నాగేశ్వర రావు, ఏనుగుల సాంబశివరావు, షేక్ సుభాని, సూర్యప్రకాష్‌లతో కలసి సందర్శించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 422 రోజులుగా కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం దీక్షలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం, పిచ్చయ్య, మల్లె శివకుమారి, శారమ్మ, నాగమల్లేశ్వరి, ఇమాంబి తదితరులు పాల్గొన్నారు. దీక్షలో లక్ష్మమ్మ, సువర్ణకుమారి, రిబ్కా, శారద, కాశమ్మ కూర్చున్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న ఎంపీపీ తాళ్ళ భాగ్యలక్ష్మి

తాడికొండ: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని తాడికొండ ఎంపీపీ తాళ్ళ భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం తాడికొండ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు విభాగాల మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీడీవో కె. సమతా వాణి మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ ధనలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం డీటీ నిర్మలా కుమారి, పలువురు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి

మంగళగిరి టౌన్: మంగళగిరి రూరల్ పరిధిలోని మద్యం దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని మంగళగిరి రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. మంగళగిరి రూరల్ వైన్‌షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ యజమానులకు గురువారం రాత్రి స్టేషన్ ఆవరణలో పలు సూచనలు చేశారు. ఎస్‌ఐ మాట్లాడుతూ... రాత్రి 10 గంటలకు తప్పనిసరిగా మద్యం విక్రయ కేంద్రాలను మూసివేయాలన్నారు. పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అసౌకర్యం కలిగించకూడదని పేర్కొన్నారు.

విద్యార్థులకు అవగాహన

దుగ్గిరాల: నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టరు రేఖా నరేష్ బాబు కార్యక్రమ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. గ్రామ సర్వే అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత, సుస్థిర వ్యవసాయం, మహిళా సాధికారతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ఈఓ జి.శ్రీకాంత్, ఎంపీడీఓ శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపల్ పాముల రెడ్డి, కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, గ్రామ పెద్దలు జి.అనిల్, జి.సత్యం, జి.హరిబాబు, శ్రీపతి కిషోర్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు కీలకం

దుగ్గిరాల: మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ప్రధాన సమస్యగా ఉంటుందని, రైతులు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఇన్‌చార్జి ఏడీ ఆర్. విజయ బాబు అన్నారు. గురువారం దుగ్గిరాల మండలం పెనుమూలి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో రైతులతో సమావేశం అయ్యారు. అనంతరం వారి సమస్యలను విన్నారు. ఏడీ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో గులాబీ రంగు కాండం తొలుచు పురుగు యొక్క యాజమాన్య పద్ధతులు వివరించి, దాని జీవితచక్రం వంటి అంశాలను తెలియజేశారు. ఎకరాకి నాలుగు లింగాకర్షక బుట్టలు ఉంచి పురుగు ఉద్ధృతిని అంచనా వేయాలని అన్నారు. కార్యక్రమంలో వీఏఏలు సాయి కృష్ణ, మంజుల, రాఘవ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

తాడికొండ: రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణానికి భూములిచ్చిన ఉండవల్లి గ్రామానికి చెందిన 16 మంది రైతులకు గురువారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ– లాటరీ విధానం ద్వారా 21 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 13 నివాస ప్లాట్లు కాగా, 8 వాణిజ్య ప్లాట్లు. కార్యక్రమానికి హాజరైన రైతుల సమక్షంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసిన అనంతరం ప్రత్యక్ష లాటరీ ప్రక్రియ చేపట్టారు. రైతులకు అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. సీఆర్డీఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు మాట్లాడుతూ రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏజీ చిన్నికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో శుభ్రత పనులు

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేటలోని ముస్లిం శ్మశాన వాటికలో గురువారం పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ శ్మశాన వాటికలో పిచ్చిమొక్కలు పెరిగి ఇబ్బందిగా ఉందని తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు శుభ్రం చేశామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు షేక్ దుబాయ్ మస్తాన్, షేక్ నాగుల్ మీరావలి, షేక్ చాంద్ బాషా, షేక్ బబ్లు, బాషా తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్: డి.నెం.14-19-77, 1వ అంతస్తు, ఎక్సిస్ బ్యాంక్ పైన ,సూర్యదేవర టవర్స్, ఆర్.ఆర్.రోడ్, చీరాల, పిన్‌కోడ్-523155, (ఎ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడెడి. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు చీరాల నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) యజ్ఞానంద నాగ ప్రసాద్ నాసిక, తండ్రి : నాగేశ్వరరావు, ఫ్లాట్.నెం.301, పార్క్ హైట్స్, పాత టోల్ గేట్, శ్రీ మహాలక్ష్మి అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి (పోస్ట్ & మండలం), గుంటూరు జిల్లా, పిన్:522501.
2) మాచర్ల అరుణ, భర్త : యజ్ఞానంద నాగ ప్రసాద్ నాసిక, ఫ్లాట్.నెం.301, పార్క్ హైట్స్, పాత టోల్ గేట్, శ్రీ మహాలక్ష్మి అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి (పోస్ట్ & మండలం), గుంటూరు జిల్లా, పిన్:522501.
3) మాచర్ల గోవింద మాంబ, భర్త : నాసిక నాగేశ్వరరావు, శివాలయం గుడి దగ్గర, నీలకంఠాపురం గ్రామం, వేటపాలెం (మండలం & పోస్ట్), ప్రకాశం జిల్లా, పిన్:523165.
4) షేక్ నూరుల్ హసన్, తండ్రి : ఖాదర్ వలి, డి.నెం.15, తుపానుపేట, వేటపాలెం (మండలం & పోస్ట్), ప్రకాశం జిల్లా, పిన్:523187.
లోను అగ్రిమెంట్ నెం. CHIRLTF2404270008

NPA తేది	08-07-2025
డిమాండ్ నోటీసు తేది	13-01-2026
బకాయి మొత్తం	రూ.34,92,063/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల తొంభై రెండు వేల అరవై మూడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ.45,00,000/-

CHIRLTF2404270008 - షెడ్యూలు ఆస్తి చీరాల సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం.6341/2024 ప్రకారం యజ్ఞానంద నాగప్రసాద్ నాసిక, తండ్రి: నాగేశ్వరరావు పేరుతో కలదు.

ఐటం నెం.1 (దస్తావేజు నెం. 8660/2023): పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల సబ్ రిజిస్ట్రేషన్, వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయితీ, కొత్తపేట గ్రామం, సర్వే నెం.648/1 నందలి ఎ.0-63 సెంట్లు, సర్వే నెం.648/2 నందలి ఎ.0-27 సెంట్లు, సర్వే నెం.647/1 నందలి ఎ.1-96 సెంట్లు, సర్వే నెం.647/3 నందలి ఎ.1-72 సెంట్లు మొత్తం ఎ.4-58 సెంట్లు అందులోని 527.5 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.37లోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సజ్జా ఉషారాణి మరియు ఇతరుల యొక్క స్థలం-60అ॥లు, దక్షిణం: ఈ రోజు అమలుదారులు, దావాదారునికి విక్రయించిన ఆస్తి-79అ॥లు, పడమర: అమలుదారులు రాకపోకల కొరకు వదిలిన 30అ॥ల వెడల్పు గల మార్గము-60అ॥లు, ఉత్తరం: అమలుదారులు, దావాదారునికి విక్రయించిన ఆస్తి-79.03అ॥లు.
ఈ హద్దుల మధ్య 527.5 చ॥గ॥ల లేదా 440.99 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం ఉమ్మడి మార్గమునకు హక్కుతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో కలదు.

ఐటం నెం.2 (దస్తావేజు నెం. 8661/2023): పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల సబ్ రిజిస్ట్రేషన్, వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయితీ, కొత్తపేట గ్రామం, సర్వే నెం.648/1 నందలి ఎ.0-63 సెంట్లు, సర్వే నెం.648/2 నందలి ఎ.0-27 సెంట్లు, సర్వే నెం.647/1 నందలి ఎ.1-96 సెంట్లు, సర్వే నెం.647/3 నందలి ఎ.1-72 సెంట్లు మొత్తం ఎ.4-58 సెంట్లు అందులోని 526.1 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.39లోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సజ్జా ఉషారాణి మరియు ఇతరుల యొక్క స్థలం-60అ॥లు, దక్షిణం: దావాదారుల యొక్క మిగిలిన స్థలం-78.10 అ॥లు, పడమర: అమలుదారులు రాకపోకల కొరకు వదిలిన 30అ॥ల వెడల్పు గల మార్గము-60అ॥లు, ఉత్తరం: అమలుదారులు, దావాదారునికి విక్రయించిన ఆస్తి-79 అ॥లు.
ఈ హద్దుల మధ్య 526.1 చ॥గ॥లు లేదా 439.81 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం ఉమ్మడి మార్గమునకు హక్కుతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో కలదు.

ఐటం నెం.3 (దస్తావేజు నెం. 8662/2023): పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల సబ్ రిజిస్ట్రేషన్, వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయితీ, కొత్తపేట గ్రామం, సర్వే నెం.648/1 నందలి ఎ.0-63 సెంట్లు, సర్వే నెం.648/2 నందలి ఎ.0-27 సెంట్లు, సర్వే నెం.647/1 నందలి ఎ.1-96 సెంట్లు, సర్వే నెం.647/3 నందలి ఎ.1-72 సెంట్లు మొత్తం ఎ.4-58 సెంట్లు అందులోని 450 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.36లోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సజ్జా ఉషారాణి మరియు ఇతరుల యొక్క స్థలం-54అ॥లు, దక్షిణం: ఈ రోజు అమలుదారులు, దావాదారునికి విక్రయించిన ఆస్తి-79.03 అ॥లు, పడమర: అమలుదారులు రాకపోకల కొరకు వదిలిన 30అ॥ల వెడల్పు గల మార్గము-60అ॥లు, ఉత్తరం: [illegible]
ఈ హద్దుల మధ్య 450 చ॥గ॥ల లేదా [illegible] చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం ఉమ్మడి మార్గమునకు హక్కుతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో కలదు.

ఐటం నెం.4 (దస్తావేజు నెం. 8663/2023): [illegible]
ఈ హద్దుల మధ్య [illegible] చ॥గ॥ల లేదా [illegible] చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం ఉమ్మడి మార్గమునకు హక్కుతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో కలదు.

[illegible]

ప్రదేశం: చీరాల సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రాజుగూడెం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారం మేరకు డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో గుండ్రాజుగూడెం సమీప అటవీ ప్రాంతంలో పోలీసులకు – మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. అయితే ఈ ఘటనను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు.

నకిలీ మద్యం కేసులో ముగ్గురికి బెయిల్

విజయవాడ లీగల్: నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి జనార్దనరావు, అద్దేపల్లి జగన్‌మోహనరావు, బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి లెనిన్‌బాబు గురువారం ఉత్తర్వులిచ్చారు. అద్దేపల్లి సోదరులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఇద్దరు పూచీకత్తులు సమర్పించాలని, బాలాజీకి రూ.25 వేల చొప్పున ఇద్దరు పూచీకత్తులు సమర్పించాలని అందులో పేర్కొన్నారు. పాస్‌పోర్టులను కోర్టులో అప్పగించాలని, కోర్టు అనుమతి లేకుండా ఎవరూ దేశం విడిచి వెళ్ల కూడదని, విచారణకు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఈ కేసులో ఏ–14 తలారి రంగయ్య బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఫిబ్రవరి 5కి వాయిదా వేశారు. జినేష్, శిబుల బెయిల్ పిటిషన్లపై విచారణను ఫిబ్రవరి 4కి వాయిదా వేశారు.

గీతం భూ దోపిడీని అడ్డుకుంటాం

చంద్రబాబు కుటుంబసభ్యులు రూ.వేలకోట్ల భూములు దోచుకుంటున్నారు

- మా హయాంలో రూ.5 వేలకోట్ల ప్రభుత్వ భూమిని కాపాడి హెచ్చరిక బోర్డులు పెట్టాం
- ఈ వ్యవహారంపై పవన్‌కళ్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదు
- గీతం భూదోపిడీపై జనసేన, బీజేపీ స్పందించాలి
- శాసనమండలిలో విపక్షనేత బొత్స, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ కన్నబాబు
- గీతం ఆక్రమిత భూముల పరిశీలనకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై ధర్నా

గీతం యూనివర్శిటీ ఆక్రమణ భూములు పరిశీలనకు వెళుతున్న శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, కన్నబాబు తదితరులు

సాక్షి, విశాఖపట్నం: విశాఖలో రూ.5 వేల కోట్ల విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వభూమిని స్థానిక టీడీపీ ఎంపీ, లోకేశ్ తోడల్లుడు భరత్‌కి చెందిన గీతం విద్యాసంస్థకు రెగ్యులరైజేషన్ చేసే ప్రయత్నాలను తక్షణం విరమించుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో అజెండాగా చేర్చి ఆ భూమిని క్రమబద్ధీకరించడానికి జరుగుతున్న కుట్రను అడ్డుకుంటామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు ఆధ్వర్యంలో బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, కుంబా రవిబాబు, సమన్వయకర్తలు మజ్జి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్, కరణం ధర్మశ్రీ, దేవన్‌రెడ్డి, మొల్లి అప్పారావు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, మాజీమంత్రి బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల, చింతలపూడి, నేతలు గురువారం గీతం ఆక్రమణలో ఉన్న భూములను పరిశీలించేందుకు వెళ్లారు. వీరు ఆ స్థలంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ భూముల బదలాయింపు అంశాన్ని అజెండా నుంచి తీసేస్తే తప్ప శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం జరగనివ్వబోమని, తమ కార్పొరేటర్లు అడ్డుకుంటారని హెచ్చరించారు. చంద్రబాబు కుటుంబ భూదోపిడీపై పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎంపీ భరత్ భూదోపిడీపై పార్లమెంట్‌లో సైతం గళం వినిపిస్తామని చెప్పారు. ఈ భూ దోపిడీని నిరసిస్తూ శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రజాసంఘాలు, మేధావులు, ఉద్యమకారులతో కలిసి తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అయినా ప్రభుత్వం ముందుకెళితే తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆ భూముల్ని వెనక్కి తీసుకుంటామని స్పష్టం చేశారు.

భూదోపిడీ ఆగేదాకా ఉద్యమం

గీతం యూనివర్సిటీ ఆక్రమణలో ఉన్న భూమిని వారికే ధారాదత్తం చేసే విధంగా జీవీఎంసీ కౌన్సిల్ ఎజెండాలో పెట్టడాన్ని మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ అడ్డగోలు భూదోపిడీ ఆగేదాకా ఉద్యమిస్తూనే ఉంటాం.

– కె.కె.రాజు, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు

అజెండా నుంచి తీసేసేదాకా కౌన్సిల్ సమావేశం జరగనివ్వం

ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి విశాఖలో విలువైన భూములను పెట్టుబడుల పేరుతో సూట్‌కేస్ కంపెనీలకు ధారాదత్తం చేయడమే పనిగా పెట్టుకున్న చంద్రబాబు ఇప్పుడు నేరుగా తన కుటుంబానికే చెందిన గీతం యూనివర్సిటీకి కట్టబెట్టడానికి సిద్ధమైపోయాడు. దీన్ని శుక్రవారం జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మా కార్పొరేటర్లు అడ్డుకుంటారు. ఈ భూ బదలాయింపు అంశాన్ని అజెండా నుంచి తీసేస్తే తప్ప కౌన్సిల్ సమావేశాన్ని జరగనివ్వం. గతంలో చంద్రబాబు ఈ యూనివర్సిటీకి రూ.15 లక్షలకే ఇచ్చిన 71 ఎకరాల భూమి విలువ ఇప్పుడు రూ.7 వేల కోట్లు ఉంటుంది.

– గుడివాడ అమర్నాథ్, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు

చట్టాలంటే చంద్రబాబుకి గౌరవం లేదా?

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విశాఖలో వేలకోట్ల రూపాయల విలువైన భూములను బినామీలకు ధారాదత్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో గీతం చెరనుంచి రూ.5 వేలకోట్ల విలువైన 54.79 ఎకరాల భూములను కాపాడి, ఇది ప్రభుత్వానికి చెందిన భూమి అని, దీని ఆక్రమణదారులు శిక్షార్హులవుతారని హెచ్చరిక బోర్డులు పెట్టాం. ఇప్పుడు ఆ భూమిని చంద్రబాబు తన కొడుకు తోడల్లుడికి బహుమానంగా ఇచ్చేస్తున్నాడు. చట్టాలను కాపాడాల్సిన చంద్రబాబే చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో నిర్మించిన ప్రభుత్వ భవనాలను వైఎస్ జగన్ సొంత ఆస్తులే అన్నట్టు విషం చిమ్మిన ఎల్లో మీడియా, హడావుడి చేసిన పవన్‌కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు? ఈ భూకబ్జాను పవన్ సమర్థిస్తున్నారా? కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి మరీ భూదోపిడీకి వత్తాసు పలుకుతున్న ఈ ప్రభుత్వంపై పోరాడతాం. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేవరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆపదు. గీతం భూదోపిడీపై బీజేపీ కూడా స్పందించాలి.

– బొత్స సత్యనారాయణ, శాసనమండలిలో విపక్షనేత

గతంలో గీతం కబ్జా నుంచి కాపాడాం

పేద విద్యార్థుల నుంచి రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తున్న గీతం యూనివర్సిటీకి ఇప్పుడు రూ.5 వేల కోట్ల విలువైన 54.79 ఎకరాలను అప్పనంగా కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయి. ఈ భూమిని గీతం యూనివర్సిటీ కబ్జా నుంచి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కాపాడాం. చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి. మా హెచ్చరికలను పెడచెవిన పెట్టి ప్రభుత్వం ముందుకెళితే వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రంగంలోకి దిగుతారు.

– కురసాల కన్నబాబు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్

బాబు గుండు గీయించుకుని క్షమాపణ చెప్పాలి

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తిరుమల పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సీబీఐ తేల్చిచెప్పడంతో తిరుమల, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసిన చంద్రబాబు.. గుండు చేయించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామికి క్షమాపణలు చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి డిమాండ్ చేశారు. సీబీఐ నివేదికతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చేసిందంతా దుష్ప్రచారమేనని తేలిపోయిందన్నారు. తిరుపతిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టను దెబ్బతీయడానికి చంద్రబాబు.. తిరుమల లడ్డూలో అసలు నెయ్యి వాడలేదని, యానిమల్ ఫ్యాట్ వాడినట్లు ఆరోపించారని ఆయన గుర్తు చేశారు. అయితే, దీనికి భిన్నంగా నాటి టీటీడీ ఈఓ శ్యామలరావు నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ కలిసిందని చెప్పారని.. కానీ, చంద్రబాబు మాట్లాడిన తర్వాత శ్యామలరావు అధికార పార్టీ బెదిరింపులకు భయపడి నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కలిసినట్లుందని చెప్పారన్నారు. కరుణాకర్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..

రాజకీయ నేరం లేదన్న సీబీఐ సిట్..

సీబీఐ ఏర్పాటు చేసిన 'సిట్' తన నివేదికలో ఎక్కడా రాజకీయపరమైన నేరం జరిగిందని ప్రస్తావించలేదు. దీంతో పూర్తి వాస్తవం శ్రీవారి భక్తులకు అర్థమైంది. అధికారులు, సాంకేతిక నిపుణులు, డెయిరీ అధిపతులు కుమ్మక్కై నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ కలిపినట్లు సీబీఐ నివేదిక ఇచ్చింది. అయితే, ఇప్పుడు చంద్రబాబు మళ్లీ నాలుక మడతబెట్టి కల్తీ జరిగింది కదా అని మాట్లాడుతున్నాడు. అసలు ఈ లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు ఏర్పాటు చేసిన సిట్ వద్దని, సీబీఐతో విచారణ జరిపించాలని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. కోర్టు చంద్రబాబు వ్యాఖ్యలను ఆక్షేపించి మీరు మాట్లాడింది తప్పు కదా అని హెచ్చరించి సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించింది. అదే చంద్రబాబు నియమించిన 'సిట్' విచారణ జరిపి ఉంటే తిరుమలలో మద్యం సీసాలు దొరికిన ఘటనలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త, దానిని వీడియో తీసిన 'సాక్షి' ప్రతినిధిపై దారుణమైన కేసులు బనాయించినట్లుగానే బనాయించే వారు.

2014-19 మధ్య నెయ్యి సరఫరాపై సీబీఐ విచారణకు సిద్ధమా?

టీడీపీ, జనసేన, రాష్ట్ర కేబినెట్ మొత్తానికి స్పష్టీకరించదల్చుకున్నది ఒక్కటే.. మీకు ధైర్యం ఉంటే, మీకు స్వామి వారి మీద భక్తి ఉంటే.. 2014–19 వరకు లడ్డూ ప్రసాదంపై విచారణ చేయమని సీబీఐని ఆదేశించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. సీబీఐ నివేదికలో మాల్ గంగా, ఏఆర్, ప్రీమియర్, వైష్ణవి డెయిరీలకు బోలేబాబా నుంచి కల్తీ నెయ్యి అందిందని చెప్పారు. 2013 నుంచి ప్రీమియర్ డెయిరీ, ఆల్ఫా డెయిరీ 90 శాతానికి పైగా నెయ్యిని సరఫరా చేశాయి. దీని మీద మా దగ్గర స్పష్టమైన ఆధారాలున్నాయి. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. ప్రీమియర్ డెయిరీ కూడా బోలేబాబా నుంచే నెయ్యి సరఫరా చేసిందని స్పష్టంగా సీబీఐ పేర్కొంది. ఇదే ప్రీమియర్ డెయిరీ 2013 నుంచి టీటీడీకి నెయ్యి సరఫరా చేసింది. దీనిపై సీబీఐతో విచారణ చేయించే దమ్ము ఉందా?

అధికారులు, డెయిరీల లాలూచీ వల్లే..

ఇక మా హయాంలో టెండరు నిబంధనలను సరళం చేశాం కాబట్టి ఈ రకమైన కల్తీ జరిగిందని చంద్రబాబు చెబుతున్నాడు. దీనికి కారణం.. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాలని 2021లో కేంద్ర ప్రభుత్వ సూచనలతో కొత్త కంపెనీలకు అవకాశమివ్వాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మొత్తం వ్యవహారంలో కోర్టుకి సీబీఐ ఇచ్చిన నివేదికలో ఎక్కడా రాజకీయపరమైన నేరారోపణ చేయలేదు. నాతోపాటు వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలకు ఇందులో ప్రమేయముందని కూడా ఎక్కడా సీబీఐ చెప్పలేదు. కేవలం అధికారులు, డెయిరీ యాజమాన్యాలు లాలూచీ పడడం ద్వారా ఈ నేరం జరిగిందని మాత్రమే చెప్పింది. పైగా.. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చెప్పినట్లుగా జంతు కొవ్వు, ఆవు కొవ్వు, పందికొవ్వు, చేప కొవ్వు వాడారన్న పదం ఒక్కచోట కూడా లేకపోగా.. యానిమల్ ఫ్యాట్ వాడలేదని సీబీఐ స్పష్టంగా చెప్పింది. మరోవైపు.. వైఎస్ జగన్ హయాంలో స్వామి వారికి మేలు చేయాలన్న తపనతోనే ఎన్‌డీడీబీ చైర్మన్‌ను పిలిపించి టీటీడీతో ఒప్పందం చేసుకున్నారు. అలాగే, అప్పటి వరకు అందుబాటులో లేని.. బీటా సైట్స్ టెరాలసిస్ టెస్ట్‌ను వైఎస్ జగన్ ఆదేశాలతో ఎన్‌డీడీబీ వాళ్ల సహకారంతో ఏర్పాటు చేశాం.

బాబు హయాంలోని వారే దోషులన్న సీబీఐ..

ఇవాళ సీబీఐ దోషులుగా తేల్చిన సాంకేతిక నిపుణుల విభాగం జీఎం సుబ్రమణ్యం 2016–18 వరకు చంద్రబాబు హయాంలో ప్రొక్యూర్‌మెంట్ జీఎంగా ఉన్నాడు. మరో నిందితుడు జగదీష్ కూడా చంద్రబాబు హయాంలోనే జీఎంగా నియమితులయ్యాడు. విజయభాస్కర్‌రెడ్డి, సురేంద్ర అనే టెక్నికల్ నిపుణులు కూడా 2013 నుంచి ఇప్పటి వరకూ ఉన్నారు. వాళ్లే దోషులని సీబీఐ తేల్చింది. ఈ కేసుకు వైఎస్ జగన్‌కు ఏం సంబంధం ఉంది చంద్రబాబూ?

అమరావతిలో రోడ్లన్నీ కడగాలి..

పవన్‌కళ్యాణ్ అయితే అయోధ్యకు పంపించిన లక్ష లడ్డూల్లో చేప, ఆవు కొవ్వు కలిసిందని ప్రవచించారు. అప్పట్లో వాటి తయారీకి నెయ్యిని ఇప్పుడు బీఆర్ నాయుడు నేతృత్వంలోని టీటీడీ బోర్డు సభ్యుడైన సౌరభ్ బోరానే సరఫరా చేశారు. దీనికీ స్పష్టమైన ఆధారాలున్నాయి. కాషాయ వస్త్రాలు ధరించి పవన్ శ్రీవారి ఆలయం అపవిత్రమైపోయిందంటూ విజయవాడ దుర్గ గుడి మెట్లు కడిగాడు. తిరుపతిలో వింతవింతగా మాట్లాడాడు. సిట్ రిపోర్టు తర్వాత ఆయన ఎందుకు మౌనం వహించాడు? తిరుమల, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసిన చంద్రబాబు.. గుండు చేయించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామికి క్షమాపణలు చెప్పాలి.. పాప పరిహారానికి అమరావతి నుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం వరకు రోడ్లన్నీ కడుక్కుంటూ రావాలి.

ఇప్పుడేం చెబుతావు చంద్రబాబూ..?

శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యిలో కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టంగా చెప్పింది

వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ సీఎం చంద్రబాబు చేసినదంతా దుష్ప్రచారమేనని సీబీఐ ఫైనల్ చార్జిషీట్‌తో తేటతెల్లమైందని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో ఏ జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టం చేసిందని తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, మాజీ సీఎం వైఎస్ జగన్, తనపై చేసిన దుష్ప్రచారానికి చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సుబ్బారెడ్డి గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై నింద మోపేందుకే చంద్రబాబు, కూటమి పూనుకుందని, అందులో భాగంగానే కల్తీ నెయ్యి అంటూ అసత్య ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేసి, ప్రపంచంలోని కోట్లాది మంది భక్తుల మనోబావాలు దెబ్బతీశారన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకునేందుకే సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్‌పై తమకు నమ్మకం లేదని, స్వతంత్ర ఏజెన్సీ ద్వారా విచారణ చేపట్టాలంటూ సుప్రీం కోర్టును కోరామన్నారు. తనతోపాటు బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి, మరో ఇద్దరు హిందూవాదులు సైతం సుప్రీంను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఎటువంటి నివేదిక రాకమునుపే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వారు కోట్లాది భక్తుల మనోబావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని సాక్షాత్తు సుప్రీం కోర్టే చంద్రబాబుకు, కూటమి నేతలకు గడ్డి పెట్టిందని గుర్తు చేశారు. అయినా వారికి బుద్ధి రాలేదని దుయ్యబట్టారు.

మళ్లీ న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం

మాజీ సీఎం వైఎస్ జగన్‌పైన, తనపైన కూటమి ప్రభుత్వం అనేక నిందలు వేసిందని సుబ్బారెడ్డి అన్నారు. తాము అవినీతికి పాల్పడ్డామని, లక్షల లడ్డూలు తయారు చేసేందుకు కొన్న నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఇలా ఇష్టానుసారంగా ప్రచారం చేశారని, దీనిపైన కూడా త్వరలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు. నాకు సంబంధం లేని వ్యక్తులు నాకు పీఏలుగా ఉన్నారంటూ కూడా తప్పుడు ప్రచారం చేశారని, దీనిపైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపారు.

ఆ ట్యాంకర్లలోని నెయ్యిలో కల్తీ జరగలేదు

'2024 జూలైలో సప్లై చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందా? కల్తీ అయిన నెయ్యిని లడ్డూ ప్రసాదం, స్వామి వారి ఇతర ప్రసాదాల్లో వినియోగించారా' అనే రెండు అంశాలపై ఆ రోజు సిట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూలైలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వినియోగించిన నాలుగు ట్యాంకర్ల నెయ్యిలో జంతు కొవ్వు అనేది లేనే లేదని సీబీఐ స్పష్టంగా తెలిపిందన్నారు. ఇంత క్లియర్‌గా ఇప్పుడు సీబీఐ కోర్టుకు ఛార్జ్‌షీట్ సమర్పించింది... లడ్డూలో అసలు కల్తీ నెయ్యి అనేది వాడలేదని, మరి ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు. ఇది కోట్లాది భక్తుల మనోబావాలకు సంబంధించిన విషయమన్నారు. ఏదైనా కుట్రలో భాగంగా గత ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసేందుకు అలా మాట్లాడారా? లేక కల్తీ నెయ్యిని చంద్రబాబు ప్రభుత్వంలో మళ్లీ వాడారా అనేది స్పష్టత రావాల్సి ఉందని అన్నారు. ఇప్పటికైనా వారు తప్పు తెలుసుకుని కోట్లాది ప్రజలకు క్షమాపణలు చెబుతారా లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. వాళ్లను స్వామివారే చూసుకుంటారన్నారు. స్వామి వారి వద్ద అపచారం జరిగినా అది ఊరకనే పోదని వాళ్లే అన్నారని గుర్తు చేశారు.

సీబీఐ సిట్ చార్జిషీట్ కూటమికి చెంపపెట్టు

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన యాగీ అంతా వైఎస్ జగన్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లడం కోసం చేసిన తప్పుడు ప్రచారమేనని సీబీఐ సిట్ చార్జిషీట్ ద్వారా ప్రపంచం మొత్తానికి తెలిసిపోయింది. చార్జిషీట్ కూటమి సర్కారుకు చెంపపెట్టు. కోట్లాది హిందువులు ఆరాధించే తిరుమల శ్రీనివాసుడి మీదనే రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నిందలు మోపారు. వారి పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. ఇంకా సిగ్గు లేకుండా ఫ్లెక్సీల రాజకీయం చేపట్టిన కూటమి పెద్దలకు ప్రజలే బుద్ధి చెబుతారు. హిందువులకు, దేవుడికి ద్రోహం చేస్తున్న చంద్రబాబు, పవన్ రాజీనామా చేయాలి. కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళపై లైంగికదాడి చేసి మోసగించడం దారుణం.

– ఆర్కే రోజా, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత

జగన్ ప్రభుత్వంపై అదేపనిగా నిందలు

పాలనలో విఫలమైన చంద్రబాబు కూటమి సర్కారు.. వైఎస్ జగన్ నేతృత్వంలోని గత ప్రభుత్వంపై అదేపనిగా నిందలు మోపుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సీబీఐ సిట్ తేల్చినా అదేపనిగా దుష్ప్రచారం చేస్తోంది. దేవుడిని రాజకీయాల్లోకి లాగి భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతోంది. నిస్సిగ్గుగా ఫ్లెక్సీలతో విషప్రచారం చేస్తోంది. ఎల్లో మీడియా కెమికల్ నెయ్యి అంటూ అసత్య కథనాలు వండి వారుస్తోంది. కోట్లాది మంది భక్తుల మనోబావాలతో చంద్రబాబు, పవన్ ఆడుకుంటున్నారు. కూటమి సర్కారు కుట్రలను పటాపంచలు చేసి సరైన సమయంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

– గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే

చంద్రబాబు, పవన్ క్షమాపణ చెప్పాలి

తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందంటూ వైఎస్ జగన్‌పై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కుట్రలను సీబీఐ సిట్ చార్జిషీట్ భగ్నం చేసింది. నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని తేల్చింది. రాజకీయ దురుద్దేశంతో దుష్ప్రచారం చేసి తిరుమల శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. సనాతన ధర్మం పేరిట అబద్ధాన్ని నిజం చేయడానికి డ్రామాలాడిన పవన్‌కళ్యాణ్ ఇప్పుడు ఎలా, ఏ ప్రాయశ్చిత్తం చేసుకుంటారో చెప్పాలి. సిగ్గులేని చంద్రబాబు, పవన్ ఇంకా వైఎస్సార్‌సీపీపై ఫ్లెక్సీలతో విషప్రచారం చేస్తూనే ఉన్నారు. ఈ ప్రభుత్వానికి పతనం తప్పదు.

– చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు

బాబూ.. దేవుడి పేరుతో రాజకీయాలా?

చంద్రబాబూ నీదీ ఓ బతుకేనా? దేవుడి పేరుతో రాజకీయం చేస్తావా? కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి దివ్య ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్ధపు, నీచ ప్రచారం చేస్తావా? కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తావా? నీదంతా దుష్ప్రచారమేనని సీబీఐ సిట్ తేల్చింది. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో. లేకుంటే నీకు పతనం తప్పదు. బయటకొచ్చి ప్రజలను క్షమాపణ అడుగు. ఈ పాపంలో భాగస్తులైన బాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ పాపాలు పండే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. జంతుప్రవృత్తి ఉన్నందునే చంద్రబాబు దివ్య ప్రసాదంపై అవాకులు, చెవాకులు పేలారు. వైఎస్సార్‌సీపీని రాజకీయంగా ఎదుర్కోలేకే చంద్రబాబు, కూటమి నేతలు దుష్ట రాజకీయాలకు తెరతీశారు. ఇవి ఎంతో కాలం సాగవు.

– నందమూరి లక్ష్మీపార్వతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఫ్లెక్సీల విష ప్రచారంపై న్యాయపోరాటం



తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ సిట్ చార్జిషీట్‌తో రాజకీయ కుట్రలు భగ్నం కావడంతో కూటమి ప్రభుత్వం ఫ్లెక్సీల పేరుతో విష ప్రచారానికి తెర లేపింది. నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సీబీఐ సిట్ తేల్చడంతో సీఎం చంద్రబాబు కొత్త కుట్రలు మొదలెట్టారు. కెమికల్ నెయ్యి అంటూ ఎల్లో మీడియా కట్టుకథలు అల్లుతోంది. దేవుణ్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ భక్తుల మనోభావాలతో కూటమి సర్కారు చెలగాటమాడుతోంది. ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్‌ని ఎదుర్కోలేక, ఆయన వ్యక్తిత్వ హననంతోపాటు, వైఎస్సార్‌సీపీని అప్రతిష్ట పాల్జేసే దురుద్దేశంతోనే చంద్రబాబు నీచ రాజకీయాలకు ఒడిగట్టారు. విష ప్రచారంపై న్యాయ పోరాటం చేస్తాం.

– మలసాని మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు

భక్తులకు బాబు క్షమాపణ చెప్పాలి

- మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ డిమాండ్
- రాజకీయాల కోసం లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేశారు
- రాష్ట్రంలో బీజేపీ ఎందుకు మాట్లాడదు?

సాక్షి, అమరావతి: సీబీఐ నివేదిక నేపథ్యంలో తిరుమల శ్రీవారి భక్తులకు సీఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలని.. చేసిన తప్పునకు ఆయన ప్రాయశ్చిత్తం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ, సామాజిక అంశాల విశ్లేషకులు ప్రొ. నాగేశ్వర్ డిమాండ్ చేశారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని భక్తులకు ఆయనే స్వయంగా చెప్పాలనన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రాశస్త్యంపై దుష్ప్రచారం చేశారని.. ఆ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని ఆయన ఏ ప్రాతిపదికన చెప్పారని గురువారం మీడియాతో మాట్లాడుతూ నాగేశ్వర్ ప్రశ్నించారు. కనీసం విచారణకు ఆదేశించకుండా, ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకుండా, దర్యాప్తు మొదలుకాకముందే లడ్డూ ప్రసాదం కోసం వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఆయనెలా చెప్పారని నిలదీశారు. దీనిపై విష ప్రచారం చెయ్యాలన్న చంద్రబాబు ఉద్దేశం బయటపడిందని చెప్పారు. రాజకీయాల కోసం తిరుమల ఆలయం పవిత్రతను, దేవుణ్ణి వాడుకోవాలని బాబు చూశారని నాగేశ్వర్ ఆరోపించారు. ఇలా కోట్లాది మంది భక్తుల మనోభావాలు సీఎం చంద్రబాబు దెబ్బతీశారని.. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా ముఖ్యమంత్రిని ప్రశ్నించిందని ఆయన గుర్తుచేశారు. ఇక దేవుడి కోసం రాజకీయం చేసే బీజేపీ ఏపీలో మాత్రం ఎందుకు మాట్లాడదని.. జంతు కొవ్వు కలవకపోయినా కలిసినట్లు ఎలా చెప్పారని ఆ పార్టీ బాబును నిలదీయాలని కోరారు.

నిర్ధారణకు ముందే నిరాధార ఆరోపణలు తగవు



ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది ఆరాధించే తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందంటూ నిరాధార ఆరోపణలు తీవ్రంగా కలిచివేశాయి. దేవుడితో ముడిపడి ఉండే అంశాల విషయంలో జాగ్రత్తగా మాట్లాడాల్సి ఉంటుంది. అలాంటిది ఎలాంటి శాస్త్రీయ నిర్ధారణ లేకుండా, జంతువుల కొవ్వు కలిసిందంటూ గాలివాటం మాటలతో అలజడి రేపారు. ఇలాంటి నిరాధార ప్రచారాలతో ఏం సాధిద్దామనుకున్నారు? ఇకనైనా, ఆరోపణలు వస్తే నిజ నిర్ధారణ జరిపి నివేదికలు వచ్చేంత వరకు ఎలాంటి ప్రకటనలు చేయొద్దు. ఈ ఘటనను గుణపాఠంగా చేసుకుని నేతలు మారాలి. ఇదే విషయాన్ని మా నాన్నగారు సౌందరరాజన్ నాడే తేల్చి చెప్పారు. ఇప్పుడు అదే జరిగింది. ఇక ప్రసాదాలకు వాడే వస్తువుల కొనుగోలు విధానాన్ని ఇకనైనా మార్చండి. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకు వీలు కల్పించే విధానాల నుంచి దేవాలయ వ్యవస్థకు విముక్తి రావాలి. అన్ని వర్ణాలు దేవుడి శరీరంలో భాగంగా భావించే మేము, ఆయా వర్గాలకు దైవం ముందు సమ ప్రాధాన్యం వచ్చేలా చేస్తుంటే, వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా రాజకీయ నాయకులు వ్యవహరిస్తుండటం సరికాదు.

– రంగరాజన్, చిలుకూరు దేవాలయ అర్చకులు

దేవుడిని అడ్డుపెట్టుకుని చేసే రాజకీయాలు మానుకోండి

ఓ ఆరోపణ వచ్చినప్పుడు నిజ నిర్ధారణ జరగకుండా దాన్ని ఖాయం చేస్తూ ప్రచారం చేయడం ఎప్పుడూ విపత్తుకే కారణమవుతుంది. దేవాలయాలు లాంటి సున్నిత అంశాలు, కోట్ల మంది భక్తుల మనోభావాలతో జత కలిసిన అంశాల్లో ఈ వ్యవహారం మరింత అనర్థానికి హేతువు అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులు కొలిచే తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందంటూ రాజకీయ నేతలు తప్పుడు ప్రచారం చేసి, కోట్ల మంది మనోభావాలను దెబ్బ తీశారు. రవ్వంత స్వామి ప్రసాదం లభిస్తే చాలు అని తపించే కోట్ల మంది తీవ్ర మనోవేదనకు గురయ్యేలా చేశారు. అసలు పవిత్ర లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వే కలవలేదని స్వయంగా సీబీఐ ఆధ్వర్యంలో శాస్త్రీయ పరీక్ష తేల్చింది. మరి ఇంతకాలం భక్తుల మానసిక ఆవేదనను ఎలా పూడుస్తారు? ఇకనైనా దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం నేతలు మానుకోవాలి. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని మారాల్సి ఉంది. తిరుమల పవిత్ర కొండను రాజకీయ జోక్యం నుంచి విముక్తి కల్పించి పీఠాధిపతులకో, ఆధ్యాత్మికవేత్తలకో, ప్రవచనకర్తలకో అప్పగించి... భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

– బాచంపల్లి సంతోష్‌కుమారశాస్త్రి, శృంగేరి ఆస్థాన పౌరాణికులు

What is placenta? Mention its role during pregnancy?

HOW DO ORGANISMS REPRODUCE ?

Reproduction is the biological process by which living organisms produce new individuals of their own kind, ensuring continuity of life on Earth. It occurs in two main ways: asexual reproduction and sexual reproduction. In asexual reproduction, a single parent produces offspring without the involvement of gametes, as seen in organisms like bacteria (binary fission), yeast (budding), and plants (vegetative propagation). This method is fast and produces genetically identical offspring.

Sexual reproduction involves two parents and the fusion of male and female gametes to form a zygote, which develops into a new organism. This process introduces genetic variation, helping species adapt and survive in changing environments. In humans, reproduction involves well-defined reproductive organs, hormonal control, fertilization, and development of the embryo.

Plants reproduce both sexually through flowers, pollination, and fertilization, and asexually through roots, stems, and leaves. Reproduction thus plays a vital role in growth of population, maintenance of species, and evolution of life.

LONG ANSWERS — 8 MARKS

1. How do you observe bread mould at your school?

Aim:
To observe bread mould or Rhizopus

Materials required:
Bread slice, microscope, slide, magnifying glass, water, toothpick

Procedure:
:: Wet a slice of bread, and keep it in a cool, moist and dark place.
:: Observe the surface of the slice with a magnifying glass. Record your observations for a week.
:: By using toothpick scrape the material developed on the bread slice and put it on a slide containing a drop of water on it.
:: Observe it under a microscope

Observation
:: A layer of white mass is seen on the slice. It is a mould called Rhizopus.
:: Area of white mass with black colour balls increases on subsequent days.

Result
:: The thread like structures that developed on the bread are the Hyphae of the bread mould.
:: The ball like structures are called sporangium which contains spores

2. How can you observe yeast cells budding in your laboratory?

Aim:
To observe yeast cells budding in laboratory

Materials required:
Yeast granules, sugar solution, Cotton, test tubes

Procedure:
:: Dissolve about 10 gm of sugar in 100 mL of water.
:: Take 20 mL of this solution in a test tube and add a pinch of yeast granules to it.
:: Put a cotton plug on the mouth of the test tube and keep it in a warm place.
:: After 1 or 2 hours, put a small drop of yeast culture from the test tube on a slide and cover it with a coverslip.
:: Observe the slide under a microscope.

Observation:
:: We see yeast reproducing by forming buds

Result: Yeast reproduces by budding asexually

3. Write the differences between Pollination and Fertilization

Pollination	Fertilization
Transfer of pollen grains from anther to stigma	Fusion of male and female gametes
Occurs on the stigma	Occurs inside the ovule
Physical process	Biological and genetic process
Happens before fertilization	Happens after pollination
Leads to pollen tube formation	Leads to zygote formation
Does not involve fusion of nuclei	Involves fusion of nuclei
Helps bring male gametes near egg	Produces embryo
Does not directly form seed	Directly leads to seed formation

4. Distinguish the role of Gamete and Zygote in sexual reproduction.

Gamete	Zygote
A sex cell that participates in fertilization	A fertilized cell formed after fusion of gametes
Formed by meiosis in reproductive organs	Formed by fusion of male and female gametes
Haploid (n)	Diploid (2n)
Carries genetic material to combine during fertilization	Develops into embryo and new organism
Sperm and ovum	Fertilized egg
Contains half the genetic information	Contains complete genetic information
Does not undergo mitosis	Undergoes mitotic divisions
Involved in reproduction stage	First stage of new individual

SHORT ANSWERS — 4 MARKS

1. Describe sexually transmitted diseases and mention the ways to prevent them.?

1. Disease that gets spread from person to person through sexual means are called sexually transmitted diseases.
2. These include bacterial infections such as gonorrhea and syphilis, and viral infections such as warts and HIV-AIDS.
3. Below are the ways to prevent sexually transmitted diseases
   :: Use of condoms or other physical barriers.
   :: Avoiding sexual contacts with unknown partners.
   :: Avoid sharing towels or underclothing.
   :: Get a vaccination for hepatitis B.

2. What is placenta? Mention its role during pregnancy?

Placenta is a disc which is embedded in the uterine wall. It contains villi on the embryo's side of the tissue.

On the mother's side are blood spaces, which surround the villi. This provides a large surface area for glucose and oxygen to pass from the mother to the embryo.

The embryo gets nutrition from the mother's blood with the help of placenta.

The developing embryo will also generate waste substances which can be removed by transferring them into the mother's blood through the placenta

3. Write Modes of Asexual Reproduction in animals with example?

Mode of Reproduction	Process	Examples
Binary Fission	Parent splits into two identical daughter cells.	Amoeba, Paramecium.
Budding	Small buds grow and detach from the parent body.	Hydra, Yeast.
Fragmentation	Body breaks into fragments, each growing into an organism.	Spirogyra, Planaria.
Spore Formation	Spores are produced in sporangia and dispersed.	Rhizopus, Ferns.
Vegetative Propagation	New plants grow from vegetative parts.	Potato, Mint.

4. A gynaecologist visited your school for a session, what doubts will you express about puberty?

1. Why do boys and girls grow at different rates during puberty?
2. What changes in the body are normal during puberty?
3. Why do mood swings happen, and how can we manage them?
4. When does menstruation usually start, and what is normal or not?
5. Why do we get pimples or oily skin during puberty?
6. How can we maintain good hygiene and health during puberty?

5. Write slogans against female foeticide.

1. "Save the girl child, save the future."
2. "A girl is a blessing, not a burden."

Continued on next page..

3. "Let every girl be born, let every girl shine."
4. "Stop female foeticide - let her live."
5. "Educate to respect, not to reject girls."
6. "Give her life, give her rights."

6. Write slogans for HIV / AIDS awareness.

1. "Know the facts, stop the fear."
2. "Get tested, stay protected."
3. "Awareness is the best prevention."
4. "Use protection, save your life."
5. "HIV doesn't spread by touch - spread love, not stigma."
6. "Early testing, early care, healthy life."

7. Draw a diagram of a flower and label the parts?



8. Draw the reproductive system of a human male with a labeled part.



9. Draw the reproductive system of a female with a labeled part.



10. Give suggestions to your friends regarding reproductive health awareness?

1. Keep your body clean and maintain good hygiene
2. Eat healthy food and stay active.
3. Learn the facts from teachers, doctors, or trusted adults.
4. Understand that puberty changes are normal for everyone.
5. Avoid unsafe habits and stay away from harmful substances.
6. Speak up if you feel unsafe and share your doubts with a trusted adult.

11. Suppose there is no duplication of DNA before cell division. What will be the consequences?

1. Cells will have incomplete DNA.
2. Genetic information will be missing.
3. Cells may stop working properly.
4. Growth and repair of the body will be affected.

12. Suppose Meiosis doesn't take place during sexual reproduction. What may be the consequences?

1. Gametes (sperm and egg) will have full sets of chromosomes.
2. Offspring will get double the DNA, causing abnormal numbers of chromosomes.
3. This can lead to genetic disorders or non-viable embryos.
4. Sexual reproduction will fail to produce healthy offspring.

13. Reproduction provides the stability of a population. Justify.

1. Reproduction keeps the population number steady.
2. It helps the species survive over time.
3. Offspring inherit traits from parents, keeping species features.
4. It allows variations, helping the population adapt to changes.

14. Conclude the advantages of sexual reproduction over asexual reproduction.

Sexual reproduction is advantageous because:

1. It produces genetic variation, making offspring different from parents.
2. It helps species adapt better to changing environments.
3. It reduces the chances of diseases being inherited.
4. It supports evolution, allowing new traits to develop over generations

VERY SHORT ANSWERS 2 MARKS

1. Give examples in which Binary fission and Multiple fission takes place.

1. Binary fission occurs in Amoeba and Paramecium.
2. Multiple fission occurs in Plasmodium (malarial parasite).

2. Describe any four asexual modes of reproduction.

1. Binary fission: Parent cell divides into two equal cells. (Amoeba, Bacteria)
2. Budding: A small bud grows on the parent and separates. (Yeast, Hydra)
3. Spore formation: Spores are produced and grow into new organisms. (Rhizopus)
4. Fragmentation: Parent breaks into pieces; each piece forms a new organism. (Spirogyra)

3. Describe the four parts in a flower.

1. Sepals - Green leaf-like parts that protect the flower bud before it opens.
2. Petals - Usually colorful parts that attract insects and animals for pollination.
3. Stamens (Male part) - Consists of anther and filament; produces pollen grains (male gametes).
4. Carpel/Pistil (Female part) - Consists of stigma, style, and ovary; contains ovules (female gametes) where seeds develop.

4. What are the changes observed at the time of puberty in girls?

1. Breasts develop and body becomes curvy.
2. Hair grows under arms and in the pubic area.
3. Menstruation (periods) begins.
4. Skin may become oily and pimples may appear.

5. What are the changes observed at the time of puberty in boys?

1. Voice becomes deeper.
2. Hair grows on the face, underarms, and in the pubic area.
3. Shoulders become broader and body becomes muscular.
4. Testes and penis grow, and sperm production begins.

6. Give examples for unisexual and bisexual flowers.

1. Unisexual flowers - Produce either male or female parts. Example: Papaya, Cucumber.
2. Bisexual flowers - Have both male and female parts. Example: Hibiscus, Mustard.

P. Neelakantaiah
ZPHS Karakambadi,
Tirupati Dist.

Daily Quiz

1. The gestation period in human beings is
A) 180 days B) 31 days
C) 280 days D) 21 days

2. Endosperm forms due to fertilization of
A) male gamete + synergids
B) male gamete + antipodal cells
C) male gamete + second nucleus
D) male gamete + female gamete

3. Male honey bees are
A) Haploid
B) Diploid
C) Triploid
D) Polyploid

4. When the phone, __, I __ a shower.
A) rang / was taking
B) rings / am taking
C) rang / took
D) was ringing/ took

5. If I ___ you, I ___ that job.
A) was / would take
B) were / would take
C) am / will take
D) were / will take

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

● న్యూస్‌మేకర్

బ్రిటిష్ అకాడెమీకి బూంగ్

మంచి సినిమాల నిర్మాణంలో ఈశాన్య రాష్ట్రాల మహిళా దర్శకులు ప్రతిభ చూపుతూనే ఉన్నారు. అస్సామీ దర్శకురాలు రిమా దాస్ 'విలేజ్ రాక్‌స్టార్స్'తో గుర్తింపు పొందగా ఇప్పుడు 'బూంగ్' సినిమాతో మణిపూర్ దర్శకురాలు లక్ష్మీప్రియా దేవి 2026 బ్రిటిష్ అకాడెమీ అవార్డ్స్ బరిలో ఎంట్రీ సాధించారు. ఈశాన్య రాష్ట్రాల బాలల భావోద్వేగాలు 'బూంగ్'లో ఆకట్టుకున్నాయి. దర్శకురాలి గురించి, చిత్రం గురించి విశేషాలు....

సినిమా రంగంలో ప్రతిభ బాలీవుడ్‌లోనో దక్షిణాదిలోనో ఉందనే ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెడుతూ ఈశాన్య రాష్ట్రాల మహిళా దర్శకులు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు. వారి వరుసన లక్ష్మీప్రియా దేవి చేరారు. తన తొలి చిత్రం 'బూంగ్' ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ కథ విని ఫర్హాన్ అఖ్తర్ వంటి దిగ్గజాలు నిర్మాతగా మారారంటే ఈ సినిమా కథ ఎంతగా ఆకట్టుకునేలా ఉందో ఊహించవచ్చు. ఈశాన్య రాష్ట్రాల కథలు లోకానికి తెలియాలనే దృష్టితోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని అనుకోవచ్చు. 'బూంగ్' 2024 టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో 'డిస్కవరీ' విభాగంలో ప్రదర్శితమై మొదటగా వార్తల్లో నిలిచింది. ఇప్పుడు 2026 BAFTA (బ్రిటిష్ అకాడెమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డ్స్ పోటీలో నామినేషన్ దక్కించుకుని మరింత ఘనత సాధించింది. ఉత్తమ బాలల–కుటుంబ చిత్రాల కేటగిరీలో బూంగ్ ఎంపికైంది. వచ్చే నెల ప్రకటించనున్న అవార్డుల్లో 'బూంగ్' గెలిస్తే లక్ష్మీప్రియ దేవి వల్ల ఈశాన్య రాష్ట్రాల సినిమాకు మరింత గుర్తింపు వస్తుంది.

ఏమిటి ఈ 'బూంగ్'?

2024లో మణిపురి భాషలో లక్ష్మీప్రియాదేవి తెరకెక్కించిన చిత్రం 'బూంగ్'. ఇది బూంగ్ అనే స్కూల్ పిల్లాడి కథ. ఆ పిల్లవాడు తప్పిపోయిన తన తండ్రి జాయ్‌కుమార్‌ని, తన తల్లి మందాకినిని తిరిగి కలపడం కోసం తన స్వస్థలం నుండి మయన్మార్ సరిహద్దు సమీపంలోని మోరే వరకు ప్రయాణించడమే ఇందులోని కథ. బూంగ్ తండ్రి బతికే ఉన్నాడా, అతనికి ఏమైంది, ఈ ప్రయాణంలో బూంగ్‌కు ఎదురైన అనుభవాలేమిటనేది లక్ష్మీప్రియ దేవి ఆసక్తికరంగా, గుండె చలించేలా చిత్రించారు. ఇది ఒక రకంగా లక్ష్మీప్రియదేవికి బాగా తెలిసిన కథ. తన బాల్యంలో చుట్టూ ఉన్న పరిస్థితులే బూంగ్ కథకు అంకురార్పణ చేశాయని అంటారు లక్ష్మీప్రియదేవి. ఈ చిత్రం తన మణిపూర్ జ్ఞాపకాలలోని తీపి చేదు సమ్మేళనంలాంటిది అంటారు. పరాయివారి పట్ల ద్వేషం, మతవిద్వేషం, వేర్పాటువాదం వంటి అనేక సమస్యలను 'బూంగ్' కథలో స్పృశించారు. ఇందులోని మెయిటీ బాలుడి పాత్రను కుకి–జో వర్గానికి చెందిన గుగున్ కిప్జెన్ పోషించాడు.

మణిపూర్ అల్లర్లకు వారం ముందు...

2023లో మణిపూర్‌లో అల్లర్లు జరిగేందుకు సరిగ్గా వారం ముందు లక్ష్మీప్రియ ఈ చిత్రాన్ని పూర్తి చేశారు. ఆ విషయం తలుచుకుంటే ఇప్పటికీ తన ఒళ్లు జలదరిస్తుందంటారామె. ఆ సమయంలో స్థానికంగా కొంత ఘర్షణ వాతావరణం ఉందని, అయితే అది ఈ స్థాయిలోకి మారుతుందని తాను ఊహించలేదని వివరిస్తున్నారామె. 'బూంగ్' సినిమా మోరే పట్టణానికి సంబంధించిన చివరి డాక్యుమెంటేషన్. తమ సినిమాలో చూపిన ప్రదేశాలు, ప్రజలు మళ్లీ ఎప్పటికీ మునుపటిలా ఉండరని ఆమె ఆవేదన చెందుతున్నారు. తమ సిబ్బంది బస చేసిన ప్రదేశాలూ, అక్కడి వారు నివసించిన ఇళ్లూ అన్నీ ధ్వంసమయ్యాయని ఆ రోజుల్ని గుర్తుచేసుకుంటున్నారు.

బాలీవుడ్ చిత్రాలకు ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా...

మణిపూర్‌లో పుట్టి పెరిగిన లక్ష్మీప్రియ మాస్ కమ్యూనికేషన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఫర్హాన్ అక్తర్ తీసిన 'లక్ష్య' (2004), రాజ్‌కుమార్ హిరానీ తీసిన 'పికె' (2014) చిత్రాలకు ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. అయితే దర్శకత్వంపై ఎప్పుడూ ఆలోచన చేయలేదు. కేవలం కథలు రాయాలనేదే ఆమె ఆలోచన. ఈ క్రమంలో 'బూంగ్' స్క్రిప్ట్ సిద్ధం చేశారు. దాన్ని రితేష్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ దగ్గరికి తీసుకువెళ్లగా వాళ్లు ఆ సినిమా చేద్దాం అన్నారు. అలా ఈ సినిమా పట్టాలెక్కింది.

పెద్ద తరం చిన్నపోవద్దు!



2050 నాటికి ప్రతి ఐదుగురు భారతీయులలో ఒకరు వృద్ధులుగా ఉంటారని గణాంకాలు చెబుతున్నాయి. కానీ గణాంకాల కంటే భయంకరమైనది వారు ఎదుర్కొంటున్న భావోద్వేగ నిర్లక్ష్యం. పిల్లలే సర్వస్వమనుకొని, వారికోసమే తమ జీవితాన్ని గడిపిన వారికి నేడు ఒంటరితనం శాపంలా మారుతోంది. ఎంతలా అంటే జీవితంపై ఆసక్తి పోయేంతలా. మానసిక కేంద్రాలకు వెళ్లేంతలా, తమకు గౌరవం, విలాసాలు కాదు కావల్సింది... ఒక ప్రేమపూర్వకమైన చిన్న పలకరింపు మాత్రమే అని వేడుకునేంతలా...

2040

2040 నాటికి ఒంటరిగా నివసించే వృద్ధ దంపతులు, ఒంటరి వృద్ధుల సంఖ్య బాగా పెరగనుందని గణాంకాలు చెబుతున్నాయి. ఉత్తర భారతదేశం కంటే దక్షిణ భారతదేశం వేగంగా వృద్ధాప్యంలోకి అడుగుపెడుతోంది.

2046

2046 నాటికి వృద్ధాప్య సంరక్షణ కేంద్రాలు తప్పనిసరి అవసరంగా మారబోతున్నాయి.

20%

ప్రస్తుతం భారతదేశంలో 60 ఏళ్లు పైబడిన వారు దాదాపు 10 శాతం ఉండగా, 2040-46 నాటికి ఇది 20 శాతానికి చేరుకుంటుందని అంచనా. అంటే ప్రతి ఐదుగురిలో ఇద్దరు వృద్ధులు వుంటారు.

70%

భారతదేశంలో కుటుంబ సభ్యులు లేకుండా ఒంటరిగా ఉంటున్న వృద్ధుల సంఖ్య 80 నుండి 90 లక్షల వరకు వుంటుందని గణాంకాల అంచనా. వీరిలో 70 శాతం ఒంటరి వృద్ధులు మహిళలే.

70%

సుమారుగా 75 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై లేదా పిల్లలపై ఆధారపడుతున్నారు. 25 నుండి 50 శాతం వృద్ధ జంటలు పిల్లలు లేకుండా కేవలం ఇద్దరు మాత్రమే నివసిస్తున్నారు. 70శాతం మందికి ఎటువంటి పెన్షనూ లేదు.



10

ఢిల్లీ ఎయిమ్స్‌లోని మానసిక వైద్య నిపుణుల ప్రకారం వృద్ధులలో 70 శాతం మంది నిద్రలేమి, ఒత్తిడి, మానసిక అనారోగ్యం, ఆందోళనతో బాధపడుతున్నారు. వృద్ధాప్యంలో చాలామంది తమ మనసులోని బాధను, ఒంటరి తనాన్ని మాటల్లో చెప్పలేరు. అందుకే అది ఇతర శారీరక సమస్యల రూపంలో బయటపడుతుంది. ఒంటరిగా ఉండే వృద్ధులలో డిప్రెషన్ వచ్చే అవకాశం కుటుంబంతో ఉండే వారికంటే 10 రెట్లు ఎక్కువగా ఉంటుంది. 70 శాతం అనే ఈ గణాంక సంఖ్య కేవలం ఒక అంకె కాదు, అది భారతదేశం ఎదుర్కోబోయే ఒక భారీ నిశ్శబ్ద మహమ్మారికి సంకేతం.

1.4

భారత్‌లో డిమెన్షియా (మతి మరుపు) బాధితుల సంఖ్య ప్రతి 20 ఏండ్లకు రెట్టింపు అవుతుందని అంచనా. ప్రస్తుతం 2023-24 అంచనాల ప్రకారం సుమారు 88 లక్షల మంది 60 ఏళ్ల పైబడినవారు డిమెన్షియాతో బాధపడుతున్నారు. 2050 నాటికి ఈ సంఖ్య 1.4 కోట్లకు చేరుకుంటుందని అంచనా.

40%

ఐఎల్ఎస్ సెంటర్ ఫర్ మెంటల్ హెల్త్ లా అండ్ పాలసీ డైరెక్టర్, డాక్టర్ సౌమిత్ర పాఠరే ప్రకారం భారతదేశంలో వృద్ధుల ఆత్మహత్యలు 2019 లో 11,013 ఉండగా 2022 నాటికి ఆ సంఖ్య 15,339 కి పెరిగింది. అంటే ఆత్మహత్యల రేటు దాదాపుగా 40 శాతం పెరిగింది. భారతదేశంలో సగటున 42 మంది వృద్ధులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు.

14%

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం 60ఏళ్లు పైబడిన వారిలో 14 శాతం మంది ఏదో ఒక మానసిక రుగ్మతతో సతమతమవుతున్నారు.

1,37,653

ది జర్నల్స్ ఆఫ్ జెరంటాలజీ సిరీస్ బి అనే పత్రికలో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం సామాజిక ఒంటరితనం వృద్ధులలో మానసిక సామర్థ్యం తగ్గడాన్ని వేగవంతం చేస్తుంది. ఈ అధ్యయనం ప్రకారం 14 ఏళ్ల కాలంలో 1,37,653 మానసిక పరీక్షలను విశ్లేషించింది.

● ఫ్యాషన్

బ్రొకేడ్ బ్రైట్‌గా...

సాధారణంగా మన దగ్గర వివాహ వేడుకలలో వివిధరకాల పట్టుచీరలతో పాటు బ్రొకేడ్ కూడా తప్పక ఉంటుంది. ముఖ్యంగా లెహంగాలు, మెరిసే షేర్వానీలు, చీరలు, సల్వార్ కమీజ్‌లు బ్రైట్‌గా వెలిగిపోతుంటాయి. అంటే, స్త్రీ–పురుషుల ఇద్దరి సంప్రదాయ, ఇండో–వెస్టన్ డ్రెస్‌ల జాబితాలో బ్రొకేడ్ తప్పక ఉంటుంది. అంతేకాదు, గృహాలంకరణలోనూ ప్రధానంగా వెలిగిపోతుంటుంది బ్రొకేడ్ ఫ్యాబ్రిక్. బాలీవుడ్ టు టాలీవుడ్ తారలు మాత్రమే కాదు, సెలిబ్రిటీలు ప్రత్యేక సందర్భాలలోనూ, ఫ్యాషన్ వేదికలపైన మోడల్స్ బ్రొకేడ్‌ను ధరించి అంతే స్పెషల్‌గా ఆకట్టుకుంటుంటారు.

సాధారణంగా మన దగ్గర వివాహ వేడుకలలో వివిధరకాల పట్టుచీరలతో పాటు బ్రొకేడ్ కూడా తప్పక ఉంటుంది. ముఖ్యంగా లెహంగాలు, మెరిసే షేర్వానీలు, చీరలు, సల్వార్ కమీజ్‌లు బ్రైట్‌గా వెలిగిపోతుంటాయి. అంటే, స్త్రీ–పురుషుల ఇద్దరి సంప్రదాయ, ఇండో–వెస్టన్ డ్రెస్‌ల జాబితాలో బ్రొకేడ్ తప్పక ఉంటుంది. అంతేకాదు, గృహాలంకరణలోనూ ప్రధానంగా మెరిసిపోతుంటుంది బ్రొకేడ్ ఫ్యాబ్రిక్. బాలీవుడ్ టు టాలీవుడ్ తారలు మాత్రమే కాదు, సెలిబ్రిటీలు ప్రత్యేక సందర్భాలలోనూ, ఫ్యాషన్ వేదికలపైన మోడల్స్ బ్రొకేడ్‌ను ధరించి అంతే స్పెషల్‌గా ఆకట్టుకుంటుంటారు.

మన దేశ 77వ గణతంత్ర దినోత్సవ కవాతులో ముఖ్య అతిథిగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఇండో-యూరోపియన్ ఫ్యూజన్ డ్రెస్ ధరించి పాల్గొన్నారు. మెరూన్, గోల్డ్ కలర్ బెనారసీ సిల్క్ బ్రొకేడ్ బంధ్‌గల ఓవర్ కోట్ ధరించి, అందరినీ ఆకట్టుకున్నారు. ఇండియన్ సంప్రదాయ బెనారసీ పట్టుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందనేదే ఇందుకు నిదర్శనం. ఆధునికతను నింపుకుంటూ అందరిలోనూ హుందాగా వెలిగిపోతున్న బెనారసి బ్రొకేడ్ గురించి...

బంగారం లాంటి ప్రతిభ

క్రీసుపూర్వం చైనాలో పుట్టిన బ్రొకేడ్ సిల్క్ దారుల గుండా ప్రయాణించి భారతదేశం చేరింది. ఇటాలియన్ బ్రొకాటో నుండి పేరు వచ్చిన ఈ ఫ్యాబ్రిక్ ఆ తర్వాత యూరప్‌కూ వ్యాపించి రాజరికపు, ఉన్నత స్థాయి వర్గాల ఫ్యాషన్‌లో చేరింది. మన దేశంలో మొఘలుల కాలంలో వారణాసిలో బ్రొకేడ్ విస్తృత ప్రజాదరణ పొందింది. బెనారసి శైలులు వాటి అద్భుతమైన పనితనానికి ఈ ప్రాంతం బ్రొకేడ్ రూపకల్పనకు ప్రసిద్ధి చెందింది. మన బెనారస్ బ్రొకేడ్ పట్టులో బంగారం, వెండి జరీ దారాలను ఉపయోగించి, అత్యంత నేర్పుగా నేస్తారు. క్లాత్‌ను తిరగేసి చూసినప్పుడు నేత పనిలోని డిజైన్ ఎంత క్లిష్టమైనదో తెలిసిపోతుంటుంది. దీనివల్ల ఈ ఫ్యాబ్రిక్ ఖరీదు కూడా ఎక్కువే. అందుకే సంపన్నులకే ఈ ఫ్యాబ్రిక్ అందుబాటులో ఉండేది. తర్వాత రకరకాల మార్పులు జరిగి, అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా పాలిస్టర్, కాటన్ కాంబినేషన్లతో మిషన్లపైన బ్రొకేడ్ రెప్లికాలు వచ్చాయి. అయినప్పటికీ దాని హుందాతనం ఏ మాత్రం తగ్గలేదు. సంప్రదాయ రాజవస్త్రాల జాబితాలో ఖరీదైన బ్రొకేడ్ ఇప్పుడు నవ వధువుల లెహంగా, చీర, అధికారిక సమావేశాల డ్రెస్సుల ఫ్యాషన్‌లో ప్రత్యేకంగా వెలిగిపోతుంది.

సాంస్కృతిక వారధి

డిజైనర్ రాజేష్ ప్రతాప్‌సింగ్ డిజైన్ చేసిన బెనారసీ బ్రొకేడ్ లాంగ్ జాకెట్ ఇది. మెరూన్ బేస్‌పై రిచ్ మెటాలిక్ గోల్డ్ బ్రొకేడ్, క్లిష్టమైన జరీ వర్క్‌తో చేసినది. డిజైన్‌లో భారతీయ పూల నమూనాలు కనిపిస్తున్నాయి. జాకెట్‌ను ఆఫ్–వైట్ ప్యాంటుతో జత చేశారు. దీంతో సూట్ మరింత ఆకర్షణీయంగా మారింది. ఆభరణాలు, ఇతర అలంకారాలకు చాలా తక్కువ స్థానం కల్పించారు. చిన్న బంగారు స్టడ్ చెవిపోగులు, గోధుమరంగు హీల్స్‌తో లుక్ పూర్తి అయ్యింది. సందర్భానికి సరిగ్గా సరిపోయే దుస్తులను ఎంచుకున్నందుకు సోషల్‌మీడియాలో ఉర్సులా వాన్ డెర్ లేయన్‌ను చాలామంది ప్రశంసించారు. భారతదేశ వస్త్ర నైపుణ్యాన్నీ హైలైట్ చేశారు. ఎంతోమంది భారతీయులను సంతోషపెట్టే ఆలోచన, మన సాంస్కృతిక కవాతు పట్ల ఆమెకున్న ఆసక్తితో మరింత స్పెషల్‌గా వెలిగిపోయింది అని కితాబులు అందుకున్నారు.

ఈ యేడాది గణతంత్ర దినోత్సవ కవాతులో యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ మెరూన్, బంగారు రంగు బెనారసి సిల్క్ బ్రొకేడ్ బంధ్‌గల లాంగ్‌జాకెట్, ఆఫ్-వైట్ ప్యాంటులో కనిపించింది.

● బ్యూటిప్

రెండు టేబుల్ స్పూన్ల బియ్యప్పిండిలో టీస్పూను తేనె, టీస్పూను రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పదిహేను నిమిషాలపాటు ఆరనివ్వాలి. చక్కగా ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ ప్యాక్‌ను వారానికి ఒకసారి వేసుకోవడం వల్ల ముఖం మీద పేరుకు పోయిన ట్యాన్ తగ్గుముఖం పడుతుంది. రోజ్ వాటర్ ముఖానికి సహజసిద్ధ నిగారింపుని ఇస్తే, తేనె చర్మానికి తేమనందిస్తుంది.

● కిచెన్ టిప్స్

కొన్నిసార్లు వేడివేడి కాఫీ, టీ, సూప్‌లు తాగినప్పుడు నాలుక కాలుతుంటుంది. కాలిన నాలుక సాధారణ స్థితికి రావాలంటే కనీసం మూడురోజులైనా పడుతుంది. అప్పటివరకు ఏది తినాలన్నా, తాగాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. ఇటుంటి పరిస్థితుల్లో ఈ సింపుల్ చిట్కాలు పాటిస్తే వెంటనే నాలుకకు ఉపశమనం లభిస్తుంది. అవేంటో చూద్దాం..

- నాలుక కాలినప్పుడు, గొంతు నొప్పిగా ఉన్నప్పుడు పెరుగులో కొద్దిగా పంచదార వేసుకుని కలిపి నోట్లో వేసుకుని చప్పరిస్తూ మింగాలి. ఇందు కోసం పులవని పెరుగుని మాత్రమే తీసుకోవాలి. పులిసిన పెరుగు సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. అందువల్ల తాజాగా ఉన్న పెరుగుని తీసుకుంటే మంచిది.

- నాలుక కాలినప్పుడు చల్లని పదార్థాలు తినడం తెలిసిందే. అయితే ఐస్‌క్రీమ్‌ను కొద్దికొద్దిగా చప్పరించడం వల్ల కూడా త్వరగా ఉపశమనం లభిస్తుంది. దీనికోసం వెనిలా, మ్యాంగో, పిస్తా, గుల్‌ఖండ్ ఫ్లేవర్స్ ఉన్న ఐస్‌క్రీమ్‌లు బాగా పనిచేస్తాయి.

- పుదీనా ఆకుల్లో కొద్దిగా తేనె వేసి కచ్చపచ్చాగా దంచాలి. ఈ మిశ్రమాన్ని నెమ్మదిగా చప్పరిస్తుంటే కాలిన నాలుకకు ఉపశమనం లభిస్తుంది.

ఉన్ని మరింత మన్ని...

ఉన్ని దుస్తులు మిగతా వాటితో పోలిస్తే చాలా డెలికేట్‌గా ఉంటాయి. అందుకని వాటి పట్ల చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎక్కువ కాలం మన్నికగా, కొత్తగా ఉంటాయి.

- ఉన్ని దుస్తులను ఎప్పుడైనా విడిగానే ఉతకాలి. లేదంటే పోగులు పైకి వచ్చి త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది.
- బాగా శుభ్రపడతాయని సాధారణంగా వేడినీటిలో వేసి ఉతుకుతుంటారు. కానీ ఉన్ని పోగులు ఒకదానికొకటి అతుక్కుపోయి ముడుచుకుపోతాయి. ఎప్పుడూ చల్లని లేదా గోరువెచ్చని నీటిని మాత్రమే వాడాలి.
- వాషింగ్ మెషీన్‌లో ఉతుకుతున్నట్లయితే ఊల్ లేదా డెలికేట్ మోడ్‌ను ఎంచుకోవాలి. చేత్తో ఉతికేటప్పుడు బట్టలను గట్టిగా పిండకూడదు.
- ఉన్ని దుస్తుల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన మైల్డ్ డిటర్జెంట్లను మాత్రమే వాడాలి. సాధారణ డిటర్జెంట్లు ఉన్నిని దెబ్బతీస్తాయి.
- ఉన్ని దుస్తులను ఎప్పుడూ హ్యాంగర్‌కు తగిలించి ఆరబెట్టకూడదు. అలా చేయడం వల్ల సాగిపోతాయి. ఒక పొడి టవల్‌పై సమతలంగా పరచి ఆరబెట్టాలి.
- అలాగే ఉన్ని దుస్తులను శుభ్రం చేసిన తరువాతే భద్రపరచాలి. చెమట వాసన వుంటే త్వరగా పురుగులు చేరే అవకాశం ఉంది. హ్యాంగర్లకు తగిలించకుండా, మడతపెట్టి బీరువాలో ఉంచడం మంచిది. వేప ఆకులు, కర్పూరం లేదా లావెండర్ పొట్లాలను దుస్తుల మధ్యలో ఉంచడం ద్వారా పురుగుల నుండి రక్షణ పొందవచ్చు.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) జనవరి 29న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,85,920	1,86,000	1,78,850	1,86,000	1,85,000	1,83,270
బంగారం (22 క్యారెట్లు)	1,71,020	1,67,040	1,63,950	1,73,050	1,70,200	1,68,000
వెండి	4,10,000	3,99,000	4,25,000	3,99,000	4,00,000	4,25,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

మా నాన్న స్వీయ చరిత్ర ఓ సంచలనం

- సౌందర్య రజనీకాంత్

● రజనీకాంత్, సౌందర్య

బస్ కండక్టర్ నుంచి సినీ సూపర్ స్టార్‌గా ఎదగడం వరకూ రజనీకాంత్ జీవితంలో ఎన్నో కష్టాలు... మలుపులు. అందుకే ఆయన జీవితం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అందరికీ ఉంటుంది. ముఖ్యంగా రజనీకాంత్ అభిమానులు ఈ హీరో బయోపిక్ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే సిల్వర్ స్క్రీన్‌పైకి సూపర్ స్టార్ లైఫ్ ఎప్పుడు వస్తుందో కానీ ప్రస్తుతానికి అయితే ఆయన జీవితం పుస్తక రూపంలో రానుందని రజనీ రెండో కుమార్తె, దర్శక–నిర్మాత సౌందర్య రజనీకాంత్ పేర్కొన్నారు. ఆమె నిర్మించిన 'విత్ లవ్' అనే చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన తండ్రి ఆటోబయోగ్రఫీ గురించి మాట్లాడారు సౌందర్య. ''మా నాన్న తన జీవిత విశేషాలతో 'ఆటోబయోగ్రఫీ' రాస్తున్నారు. కర్ణాటకలో బస్ కండక్టర్‌గా ఆరంభించి, కోలీవుడ్‌లో సూపర్ స్టార్‌గా ఎదిగిన వరకూ మా నాన్న జీవితంలో ఎన్నో కష్టాలు, మలుపులున్నాయి. ఎవరికీ తెలియని విశేషాలన్నీ ఈ పుస్తకంలో ఉంటాయి. మా నాన్న స్వీయచరిత్ర సంచలనం అవుతుంది'' అని పేర్కొన్నారు సౌందర్య. కాగా... పుస్తకం మాత్రమే కాదు... రజనీ జీవితంతో సినిమా నిర్మించే ప్లాన్‌లో సౌందర్య ఉన్నారు. ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచలనం అవుతుందని ఆమె ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు తెలిసింది.

సంగీత దర్శకుడు నల్లూరి కన్నుమూత

సీనియర్ సంగీత దర్శకుడు నల్లూరి సుధీర్ కుమార్ (70) కన్నుమూశారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లో గుండెపోటుతో ఆయన తుది శ్వాస విడిచారు. మచిలీపట్నంకు చెందిన సుధీర్ కుమార్ సంగీతంపై ఉన్న మక్కువతో హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ దూరదర్శన్ తొలినాళ్లలో సుధీర్ కుమార్ ఎన్నో పాటలను స్వరపర్చారు. అదే విధంగా పలు టీవీ సీరియల్స్‌కి కూడా సంగీతం అందించారాయన. 1986–2000 మధ్య కాలంలో దూరదర్శన్ సీరియల్స్‌కు అత్యంత ప్రజాదరణ పొందిన సంగీత దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'అగ్ని ప్రవేశం'కు సుధీర్ కుమార్ సంగీతం అందించారు. 'కూతురు', 'అత్తా నీ కొడుకు జాగ్రత్త', 'అమ్మో అల్లుడా?' వంటి పలు సినిమాలకూ సంగీతం అందించారు. ఆయన సంగీతం అందించిన చివరి చిత్రం 'ఎస్ –99'(2024). రెండున్నర దశాబ్దాల పాటు టీవీ, రేడియో, సినీ రంగాల్లో సంగీత దర్శకుడిగా తనకంటూ గుర్తింపు సొంతం చేసుకున్న సుధీర్ కుమార్ నంది అవార్డులు అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు టీవీ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుధీర్ కుమార్ స్వస్థలమైన మచిలీపట్నంలో నేడు అంత్యక్రియలు జరగనున్నాయి.

దసరాకి ఫౌజీ

● ప్రభాస్

వరుస పాన్ ఇండియన్ సినిమాలతో దూసుకెళుతున్న ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'ఫౌజీ'. 'సీతారామం' మూవీ ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. జయప్రద, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, భానుచందర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టి–సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని దసరాకి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. ''పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'ఫౌజీ'. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సినిమా పూర్తయ్యే వరకు ఎలాంటి విరామం లేకుండా కంటిన్యూస్ షెడ్యూల్స్ ప్లాన్ చేశాం. ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల్ పాత్రలో చూపించబోతున్నారు హను రాఘవపూడి. ఇప్పటికే విడుదలై ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా విజువల్ వండర్‌లా ఉంటుంది. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లో దసరా పండగ సందర్భంగా 'ఫౌజీ'ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాకి సంగీతం: విశాల్ చంద్రశేఖర్, కెమెరా: సుదీప్ ఛటర్జీ.

డేట్ ఫిక్స్?

● మహేశ్‌బాబు

''షూటింగ్ ఇక్కడ (హైదరాబాద్) జరుగుతోంది... హోర్డింగ్స్ అక్కడ (వారణాసి) దర్శనమిస్తున్నాయి''... మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' చిత్రం గురించిన చర్చ ఇది. పాన్ వరల్డ్ స్థాయిలో అత్యంత భారీ బడ్జెట్‌తో కేఎల్ నారాయణ, కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ స్టూడియోలో జరుగుతోంది. మరి... వారణాసిలోని హోర్డింగ్స్ సంగతేంటి? అనే విషయానికి వస్తే... 'ఇన్ థియేటర్స్... 7 ఏప్రిల్ 2027' అనే రెండు హోర్డింగ్స్ అక్కడ ప్రత్యక్షమయ్యాయి. అయితే ఇది ఏ సినిమా గురించి? అనే హింట్ మాత్రం లేదు. కానీ హోర్డింగ్స్ బ్యాక్‌గ్రౌండ్ థీమ్ 'వారణాసి' సినిమా టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌తో మ్యాచ్ అవుతోందని, ఇది ఆ సినిమా విడుదల తేదీకి సంబంధించిన ప్రచారమే అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ చిత్రంలో రామాయణ ఘట్టం కూడా ఉన్నందున శ్రీరామ నవమికి విడుదల చేయాలని యూనిట్ ఆలోచిస్తోందనే వార్త కూడా వచ్చింది. ఇప్పుడు వారణాసిలో కనిపిస్తున్న హోర్డింగ్‌లోని తేదీ కూడా వచ్చే ఏడాది శ్రీరామ నవమికి ఓ వారం ముందు మాత్రమే. అందుకని కచ్చితంగా ఇది 'వారణాసి' విడుదల తేదీనే అనే వార్త జోరుగా షికారు చేస్తోంది. మరి... ఈ తేదీ విషయంపై యూనిట్ నుంచి క్లారిటీ రావాల్సిందే.

నీ మాయలో...

నరేశ్ అగస్త్య హీరోగా, సంగీర్తనా విపిన్, ఆర్యన్ రాజేశ్ కీలక పాత్రలు పోషిస్తున్న చిత్రం 'అసురగణ రుద్ర'. మురళీ కాట్రగడ్డను దర్శకుడిగా పరిచయం చేస్తూ మురళీ కమ్మల, వంశీ కమ్మల ఈ థ్రిల్లర్ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని 'నీ మాయలో పడేట్టుగా...' అంటూ సాగే మెలోడీ సాంగ్‌ను గురువారం విడుదల చేశారు. చిత్రసంగీత దర్శకుడు శేఖర్ చంద్ర స్వరపరచిన ఈ పాటకు చైతు సత్సంగి సాహిత్యం అందించగా, రమ్య బెహరా, సిద్ధార్థ్ మీనన్ పాడారు. ''కొత్తగా పెళ్లయిన జంట ప్రేమను సెలబ్రేట్ చేసుకునే సమయంలో వచ్చే పాట ఇది. ఈ పాటలో నరేశ్–సంగీర్తనల మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది'' అని దర్శక–నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: అమర్‌నాథ్ బొమ్మిరెడ్డి.

● నరేశ్, సంగీర్తనా విపిన్

పయనమే...

హీరో అర్జున్ సర్జా కుమార్తె ఐశ్వర్య, నిరంజన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీకి అర్జున్ దర్శకత్వం వహించడంతో పాటు అతిథి పాత్రలో నటించారు. శ్రీరామ్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 14న తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి 'పయనమే...' అంటూ సాగే మెలోడీ సాంగ్ లిరికల్ వీడియోను గురువారం రిలీజ్ చేసింది యూనిట్. ఈ పాటకి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా, అనూప్ రూబెన్స్, సత్య ప్రకాశ్ పాడారు.

● నిరంజన్, ఐశ్వర్య

ఆ సినిమా గుర్తుకు రాదు

- సృజన్ యరబోలు



''మలయాళ హిట్ మూవీ 'జయ జయ జయ జయహే'కి మా 'ఓం శాంతి శాంతి శాంతిః' రీమేక్ అయినప్పటికీ... మలయాళం కంటే తెలుగు వెర్షన్ చాలా అద్భుతంగా వచ్చింది. మలయాళ వెర్షన్ చూడనివాళ్లకి 'ఓం శాంతి శాంతి శాంతిః' ఒక బ్లాక్ బస్టర్ సినిమాలా అనిపిస్తుంది. 'జయ జయ జయ జయహే' చూసినవారికి కూడా మా మూవీ సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే 'ఓం శాంతి శాంతి శాంతిః' చూస్తున్నప్పుడు 'జయ జయ జయ జయహే' గుర్తుకు రాదు'' అని నిర్మాత సృజన్ యరబోలు తెలిపారు. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జోడీగా ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనూప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మించిన ఈ సినిమా నేడు రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా గురువారం సృజన్ యరబోలు విలేకరులతో మాట్లాడుతూ– ''జయ జయ జయ జయహే' కథలో తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశాం. అందరూ రిలేట్ అయ్యే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. తరుణ్ భాస్కర్‌గారిని దర్శకత్వం చేయడంతో పాటు నటించమని అడిగాం. రీమేక్‌కి డైరెక్షన్ చేయనని.. నటుడుగానే కొనసాగుతానని చెప్పారు. ఈ సినిమాలో గోదారి యాస కోసం తరుణ్ శిక్షణ తీసుకున్నారు. ఈషా అద్భుతంగా నటించింది. '35 చిన్న కథ కాదు'కి సజీవ్ అసిస్టెంట్ డైరెక్టర్. తన పని నచ్చి, దర్శకుడిగా అవకాశం ఇచ్చాను. సినిమా విడుదల తర్వాత జై క్రిష్ మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. ఈ మూవీలో నాతో పాటు వేరే నిర్మాతలు ఉన్నప్పటికీ మా మధ్య ఎలాంటి క్రియేటివ్ డిఫరెన్సెస్ లేవు. ప్రస్తుతం నేను నిర్మించిన 'గతం 2' విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' అనే మూవీ, ప్రియదర్శితో చేస్తున్న సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నాయి'' అని చెప్పారు.

నిజం అంటే ఏంటి?

'ఒకరికి ఒకరు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' చిత్రాల ఫేమ్ శ్రీరామ్ హీరోగా రూపొందుతోన్న చిత్రం 'ది మేజ్'. డా. రవికిరణ్ గడలే దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ప్రియాంకా శర్మ, హృతికా శ్రీనివాసన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేఎస్‌ఆర్ సమర్పణలో ఉదయ్ రెడ్డి క్రియేషన్స్ పతాకంపై ఉదయ్ కె. రెడ్డి పల్వాయి, కె. శ్రీధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా డా. రవికిరణ్ గడలే మాట్లాడుతూ–''మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి జీవితం నేపథ్యంలో 'ది మేజ్' సాగుతుంది. అతని వాస్తవిక జీవితం, మానసిక స్థితి కలిసిపోయి ఉంటాయి కాబట్టి అతను ఒక కలల ప్రపంచంలో జీవిస్తున్నట్టే అనిపిస్తుంది. నిజం అంటే ఏంటి? అనే ప్రశ్నను మా చిత్రం ప్రేక్షకుల ముందు ఉంచుతుంది. మా సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అని చెప్పారు.

● శ్రీరామ్

కూటమి మహాపాపం నిజం

దేవదేవుడి దివ్య ప్రసాదంపై విషప్రచారం పాపం చంద్రబాబుదే

- పిడుగురాళ్ల, వినుకొండ పట్టణాల్లో ఫ్లెక్సీలతో టీడీపీ నీచ రాజకీయం
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆందోళన

సాక్షి, నరసరావుపేట/దర్శి/తాడేపల్లి రూరల్: తిరుపతి లడ్డూ తయారీలో వాడే నెయ్యిపై చంద్రబాబు విషప్రచారం కుట్రలను సీబీఐ సిట్ బట్టబయలు చేయడంతో ఏం చేయాలో పాలుపోని టీడీపీ కూటమి మరో మహా పాపానికి ఒడిగట్టింది. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడమే లక్ష్యంగా పలు చోట్ల ఫ్లెక్సీలతో నీచ రాజకీయాలకు తెగబడింది. పల్నాడు జిల్లా వినుకొండ, పిడుగురాళ్లలోని పలు కూడళ్లలో వివాదాస్పద ఫ్లెక్సీలను టీడీపీ కూటమి నేతలు ఏర్పాటు చేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు, హిందూత్వవాదులు భగ్గుమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి విద్వేషపూరిత ఫ్లెక్సీలతో నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలపై వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలను తొలగించాలని పట్టుబట్టారు. వినుకొండలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంఎన్ ప్రసాద్ తదితరులు, పిడుగురాళ్లలో మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి ఫ్లెక్సీలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దర్శిలో భగ్గుమన్న వైఎస్సార్‌సీపీ నేతలు

ప్రకాశం జిల్లా దర్శి గడియారస్తంభం సెంటర్‌లో టీడీపీ కూటమి నేతలు ఏర్పాటు చేయించిన ఫ్లెక్సీలపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. అబద్ధాలతో ముద్రితమైన ఫ్లెక్సీలు కడితే సహించేది లేదని హెచ్చరించాయి. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తొలుత నగర పంచాయతీ కమిషనర్ మహేష్‌కు ఫోన్ చేసి ఫ్లెక్సీలు తొలగించాలని కోరారు. తాను ఘటనాస్థలానికి వస్తున్నానని చెప్పిన కమిషనర్ రాలేదు. ఫోన్ చేసిన వారి నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టారు. దీంతో ఆగ్రహించిన వైఎస్సార్ సీపీ నేతలు ఫ్లెక్సీలను తొలగించి కాల్చివేశారు. దీంతో ఎస్ఐ మురళి అక్కడకు చేరుకుని వైఎస్సార్‌సీపీ నేతలతో దురుసుగా మాట్లాడారు. నేతలను బలవంతంగా లాక్కొని వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో బంధించారు. ఆ తర్వాత టీడీపీ నాయకులు అదే ప్రాంతంలో మరోసారి మూడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేత గొట్టిపాటి లక్ష్మి దర్శికి వస్తుంటే ఎస్ఐ మురళి కాన్వాయ్‌గా వెళ్లి ఆమెను తీసుకుని రావడం గమనార్హం. టీడీపీ నేతలు వెళ్లిపోయాక పోలీసులు స్టేషన్‌లో బంధించిన వైఎస్సార్ సీపీ నేతలను బైండోవర్ చేసి పంపించారు.

తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

తిరుమల వెంకన్న దివ్య ప్రసాదంపై దుష్ప్రచారం చేస్తూ టీడీపీ కూటమి పైశాచికానందం పొందుతోందని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు అంకిరెడ్డి నారాయణమూర్తి ధ్వజమెత్తారు. ఈ మేరకు పలుచోట్ల టీడీపీ నేతలు ఏర్పాటేసిన విద్వేషపూరిత ఫ్లెక్సీలపై వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నారాయణమూర్తితోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో వైఎస్సార్‌సీపీ ప్రజాసంఘ నాయకులు, బొందిలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర సింగ్, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, బూత్ కమిటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హుసేన్, సోషల్ మీడియా స్టేట్ జాయింట్ సెక్రటరీ షేక్ జావీద్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ వనం సత్య కల్యాణి, గుంటూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్, అడ్వకేట్ వెంకటనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

దర్శిలో టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తగులబెట్టి నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శిలో వైఎస్సార్ సీపీ నేతలపై ఎస్ఐ మురళి దౌర్జన్యం

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

చి'గురి'ంచిన ప్రతిభ ఫలించే

గ్రూప్-2 విజేతల వాయిస్

నిరంతర సాధనతో అనుకున్నది సాధించారు.. కోరుకున్న కొలువు దక్కించుకున్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనుదిరిగి చూడలేదు. ఏదోక ఉద్యోగం ఉంది కదా.. అని రాజీ పడలేదు. అచంచల ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేశారు. విరామమెరుగక గ్రూప్-2కు సిద్ధమయ్యారు. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంపైనే దృష్టిని గురిపెట్టారు. చివరకు వారి కఠోర శ్రమ చిగురించింది. ప్రతిభ ఫలించి అనన్యసామాన్యమైన 'గ్రూప్'లో వారిని నిలబెట్టింది. ఈ సందర్భంగా పలువురు 'సాక్షి'తో తమ ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే... - సాక్షి, ఎడ్యుకేషన్ డెస్క్

సేవ చేయడమే లక్ష్యం

ముదిరెడ్డి అన్వేశ్

'సామాజికసేవ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగం వైపు దృష్టి పెట్టాను. అందుకే బీ.టెక్ పూర్తి చేసినా.. క్యాంపస్ డ్రైవ్స్‌కు వెళ్లకుండా ఏపీపీఎస్సీ గ్రూప్–2కు సన్నద్ధమయ్యాను. మొదటి నుంచి ప్రణాళికబద్ధంగా ప్రిపరేషన్ సాగిస్తే విజయం సాధించడం కష్టం కాదు' అంటున్నారు గ్రూప్–2 ఫలితాల్లో నెగ్గి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్ట్‌కు ఎంపికైన ముదిరెడ్డి అన్వేశ్. ఇప్పటికే గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ గ్రూప్–2 లక్ష్యంగా అడుగులు వేసి కల నెరవేర్చుకున్న అన్వేశ్ సక్సెస్ స్పీక్స్..

ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా 2019 బీ.టెక్ చివరి సంవత్సరంలో ఉన్నప్పుడే అడుగులు వేశాను. ఆ ఏడాది గ్రామ సచివాలయాల రిక్రూట్‌మెంట్ పరీక్షలో విజయం సాధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాను. అప్పటి నుంచి కూడా సర్వీస్ కమిషన్ ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ సాగిస్తున్నాను. అదే విధంగా యూనిఫాం సర్వీస్ సాధించాలనే స్వప్నం ఉండేది. అందుకే 2020లో ఎస్ఐ ఉద్యోగాలకు పోటీ పడినా.. మెయిన్స్‌లో నిరాశకు గురయ్యాను. కానీ ఆ ఓటమి నుంచి పాఠం నేర్చుకుని గ్రూప్–2కు సన్నద్ధమయ్యాను. ప్రస్తుత ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపికవడంతో యూనిఫాం సర్వీస్ కల నెరవేరిందని భావిస్తున్నాను.

అన్నయ్య ప్రోత్సాహంతో..

పోలిపర్తి పద్మ

'ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది అకడమిక్ స్థాయిలోనే లక్ష్యంగా చేసుకున్నాను. దీనికి అన్నయ్య ప్రోత్సాహం కూడా తోడయ్యింది. ఫలితంగా తాజా ఫలితాల్లో విజయం సాధించగలిగాను' అంటున్నారు గ్రూప్–2 విజేత పోలిపర్తి పద్మ. యూపీఎస్సీ, గ్రూప్–1 కోచింగ్‌ల అనుభవం ఈ విజయానికి ఎంతో తోడ్పిందని అంటున్న పద్మ సక్సెస్ స్పీక్స్..

డిగ్రీ పూర్తయినవెంటనే..

భీమవరంలో డిగ్రీ పూర్తయిన వెంటనే గ్రూప్స్ దిశగా అడుగులు వేశాను. 2018, 2022లలో గ్రూప్–1కు హాజరయ్యాను. కొద్దిలో అవకాశం తప్పింది. ఇదే క్రమంలో 2018లోనే గ్రూప్–2 కూడా హాజరయ్యాను. 1:2లో నిలిచినా చివరలో ఫలితం రాలేదు. గ్రూప్–1 2022లో ఫలితం రాకున్నా.. 2023 గ్రూప్–2కు పూర్తి స్థాయిలో పకడ్బందీగా ప్రిపరేషన్ సాగించాను. డిగ్రీ తర్వాత యూపీఎస్సీ సివిల్స్ కోసం తీసుకున్న కోచింగ్ ఎంతో ఉపకరించింది. ఆయా సబ్జెక్ట్‌లను పరిశీలిస్తూ నిర్దేశిత టైమ్ ప్లాన్‌తో ప్రిపరేషన్ సాగించాను. ఇది ఉపకరించింది. విజయం సాధించాను.

నిలకడగా సాగాలి

గ్రూప్–2 ఔత్సాహికులకు చెప్పే సలహా.. ప్రిపరేషన్ కోణంలో నిలకడ, స్థిరత్వం అలవర్చుకోవాలి. సబ్జెక్టులన్నిటినీ చదివేలా ప్లాన్ రూపొందించుకోవాలి. ఒక ప్రయత్నంలో నిరాశకు గురైనా నిరుత్సాహం వలదు.

నా లక్ష్యం సివిల్స్

కృష్ణవేణి

'ప్రస్తుత ఫలితంతో పౌర సరఫరాల శాఖలో ఏఎస్ఓ ఉద్యోగం లభిస్తుంది. కానీ.. భవిష్యత్తులో సివిల్స్‌లో విజయం సాధించడమే తన లక్ష్యం' అంటున్నారు ఏపీపీఎస్సీ గ్రూప్–2 మరో విజేత ముద్దంగుల కృష్ణవేణి. ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ పూర్తి చేసిన వెంటనే గ్రూప్–1, గ్రూప్–2లకు సన్నద్ధమవుతూ తాజా ఫలితాల్లో గ్రూప్–2లో విజయం సాధించిన కృష్ణవేణి సక్సెస్ స్పీక్స్..

ఇడుపులపాయలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ పూర్తి చేసుకున్నాను. 89 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. బీ.టెక్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా జాతీయ స్థాయిలో సివిల్స్ లక్ష్యంగా నిర్ణయించుకున్నాను.

ఏమంత కష్టం కాదు

గ్రూప్–2 ప్రిపరేషన్, పోటీ చూసి చాలా మంది అభ్యర్థులు ఎంతో క్లిష్టమైన పరీక్ష అని భావిస్తారు. కానీ.. శాస్త్రీయ దృక్పథంతో అడుగులు వేస్తే విజయం సాధించొచ్చు. నా విషయంలో ఇంజినీరింగ్ నేపథ్యం ఉండడంతో ఎకనామిక్స్ కొంత కష్టంగా భావించాను. ఈ విషయంలో ముందు నుంచే ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేశాను. ఫలితంగా ప్రిపరేషన్ మొదలు పెట్టిన కొద్ది రోజుల్లోనే ఆ సమస్య నుంచి గట్టెక్కాను. విజయం సాధించాను. ఎలాంటి పరీక్షలోనైనా విజయానికి ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యం. గెలుపు ఏమంత కష్టం కాదు.

సేవే చేయాలనే..

ఆమటింతల శల్వంత్

'ప్రభుత్వ ఉద్యోగాల్లో యూనిఫాం పోస్ట్ అయితే సేవ చేయడం పరిమితంగా ఉంటుంది. అదే రెవెన్యూ సర్వీస్ అయితే విస్తృతంగా సేవ చేసే అవకాశం ఉంటుంది. అందుకే గ్రూప్–2లో డిప్యూటీ తహశీల్దార్ పోస్ట్ లక్ష్యంగా కృషి చేశాను. ఫలితం సాధించాను' అంటున్నారు గ్రూప్–2 విజేత.. డిప్యూటీ తహశీల్దార్ పోస్ట్‌కు ఎంపికైన ఆమటింతల శల్వంత్. పదేళ్ల క్రితమే సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకంలో విజయం సాధించి డిప్యూటీ జైలర్‌గా నియమితులై ప్రస్తుతం ఆళ్లగడ్డ సబ్ జైల్ డిప్యూటీ జైలర్‌గా ఉన్న ఆమటింతల శల్వంత్ సక్సెస్ స్పీక్స్..

బీ.టెక్ చదువుతున్న రోజుల నుంచే ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా అడుగులు వేశాను. బీ.టెక్ పూర్తయిన వెంటనే హైదరాబాద్‌లో గ్రూప్–1 కోచింగ్ తీసుకున్నాను. 2014లో యూపీఎస్సీ సివిల్స్‌కు హాజరయ్యాను. కానీ ఫలితం రాలేదు. 2016లో సబ్ ఇన్‌స్పెక్టర్ నోటిఫికేషన్‌లో విజయం సాధించి డిప్యూటీ జైలర్‌గా ఎంపికయ్యాను. 2018 నాటికి శిక్షణ పూర్తి చేసుకుని డిప్యూటీ జైలర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. డిప్యూటీ జైలర్‌గా ఎంపికైనప్పటికీ.. గ్రూప్–1 లక్ష్యం, రెవెన్యూ సర్వీస్ ఆశయం కొనసాగింది. దీంతో 2018లో గ్రూప్–1కు హాజరయ్యాను. ఫలితం రాలేదు. 2022, 2023లో కూడా వైఫల్యమే. మరింత పట్టుదలతో సాధన చేసి గ్రూప్–2లో విజయం సాధించాను.

పట్టుదలతో విజయం

దర్శి మౌనిక

'ప్రభుత్వ ఉద్యోగంతో సేవ చేసే అవకాశం లభిస్తుందని భావించాను. అందుకే బీ.టెక్ పూర్తి చేసినప్పటికీ.. సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్నాను. ఇష్టంతో చదివాను. ఫలితంగా డిప్యూటీ తహశీల్దార్ పోస్ట్‌కు ఎంపికయ్యాను.' అంటున్నారు ఏపీపీఎస్సీ తాజాగా విడుదల చేసిన గ్రూప్–2 ఫలితాల్లో డిప్యూటీ తహశీల్దార్‌గా ఎంపికైన దర్శి మౌనిక. పోటీ పరీక్షల్లో విజయానికి ఏకాగ్రత, చదివే అంశాలపై స్పష్టత ఉంటే లక్ష్యం చేరుకోవచ్చని అంటున్న దర్శి మౌనిక సక్సెస్ స్పీక్స్ ఆమె మాటల్లోనే..

స్వస్థలంలోనే విద్యాభ్యాసం

మా స్వస్థలం గూడూరులోనే పాఠశాల విద్య పూర్తి చేసుకున్నా. పదో తరగతిలో 8.2 జీపీఏ, ఇంటర్మీడియెట్‌లో 795 మార్కులు, బీ.టెక్‌లో 7.2 జీపీఏ సొంతం చేసుకున్నా.

గ్రూప్–4తో స్టార్ట్

ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా తొలిసారి 2021లో గ్రూప్–4కు స్వీయ ప్రిపరేషన్‌తో సన్నద్ధమయ్యాను. స్క్రీనింగ్‌లో విజయం సాధించినప్పటికీ.. మెయిన్స్‌లో నిరాశ ఎదురైంది. దీంతో మరింత పట్టుదలతో గ్రూప్–2కు ఉపక్రమించాను. తిరుపతిలోని ప్రభుత్వ స్టడీ సర్కిల్‌లో 2023 వరకు శిక్షణ తీసుకున్నాను. రోజుకు 8 గంటల నుంచి 12 గంటల వరకు చదివాను. గ్రూప్–2లో డిప్యూటీ తహశీల్దార్‌గా ఎంపికయ్యా.

సాక్షి బిజినెస్

శుక్రవారం
30-1-2026

స్టాక్‌ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
222	76
82,566	25,419

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	23,525	▽	336
డోజోన్స్	48,978	▽	38
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,168	▲	14
డాక్స్	24,354	▽	469
షాంఘై	4,158	▲	7
నికాయ్	53,376	▲	17

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్‌ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్‌ డాలర్	ఎస్‌బీఐ	89.89	92.91
£	బ్రిటన్‌ పౌండ్	ఎస్‌బీఐ	123.20	127.67
€	యూరో	ఎస్‌బీఐ	106.81	110.85
¥	జపాన్‌ యెన్‌ (100)	ఎస్‌బీఐ	48.00	61.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.13	65.08
S$	సింగపూర్‌ డాలర్	థామస్‌కుక్	70.04	73.81
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.56	25.07
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.08	25.35
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.31	14.13

వెండి @ రూ. 4 లక్షలు

రూ. 1.83 లక్షలకు పసిడి రేటు

న్యూఢిల్లీ: భౌగోళిక–రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల మధ్య అంతర్జాతీయ మార్కెట్లలో ర్యాలీకి అనుగుణంగా దేశీయంగా కూడా వెండి, పసిడి రేట్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం వెండి ధర కిలోకి ఏకంగా రూ. 4 లక్షల మార్కును దాటేసింది. ఆలిండియా సరాఫా అసోసియేషన్‌ ప్రకారం న్యూఢిల్లీ బులియన్‌ మార్కెట్లో రూ. 19,500 పెరిగి రూ. 4,04,500కి చేరింది. అలాగే 99.9 శాతం స్వచ్ఛత గల పసిడి పది గ్రాముల రేటు సైతం రూ. 12,000 పెరిగి రూ. 1,83,000 వద్ద ముగిసింది. వెండి రేటు గతేడాది ఆఖరున రూ. 2,39,000గా ఉండగా ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు స్వల్ప వ్యవధిలోనే రూ. 1,65,500 ఎగిసింది. సురక్షిత పెట్టుబడి సాధనాలకు డిమాండ్‌ నెలకొనడం, ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడులు వస్తుండటం, డాలరు బలహీనంగా ఉండటం వంటి అంశాలు గోల్డ్, సిల్వర్‌ పరుగుకు కారణంగా నిలుస్తున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌ సీనియర్‌ అనలిస్ట్‌ సౌమిల్‌ గాంధీ తెలిపారు.

అటు అంతర్జాతీయంగా స్పాట్‌ మార్కెట్లో పసిడి రేటు ఔన్సుకి (31.1 గ్రాములు) 177.14 డాలర్లు పెరిగి 5,595.02 డాలర్ల కొత్త గరిష్టానికి చేరింది. వెండి కూడా 3.59 డాలర్లు పెరిగి మరో సరికొత్త జీవితకాల గరిష్టం 120.45 డాలర్లకు ఎగిసింది.

సవాళ్లున్నా ముందుకే

- 2026–27 వృద్ధి అంచనా 6.8–7.2 శాతం
- 4.4 శాతానికి తగ్గనున్న ద్రవ్యలోటు
- బంగారం, వెండి ధరల మంటలు కొనసాగొచ్చు
- టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు పలు చర్యలు
- దేశీ వస్తు వినియోగం పెరగాలి
- వాణిజ్య అవరోధాలకు ఇదొక పరిష్కారం
- 2025–26 ఆర్థిక సర్వేలో వెల్లడి

ఆర్థిక సర్వే వివరాలను వెల్లడిస్తున్న అనంత నాగేశ్వరన్

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రపంచంలో వేగవంతమైన వృద్ధితో ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్‌ ప్రస్థానం కొనసాగుతుందని ఆర్థిక సర్వే విశ్వాసం వ్యక్తం చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026–27) జీడీపీ 6.8–7.2 శాతం మధ్య వృద్ధి నమోదు చేస్తుందని అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనా 7.4 శాతం కంటే తగ్గించడం గమనార్హం. జీడీపీలో ద్రవ్యలోటు 2025–26లో 4.8 శాతం అంచనా కాగా, 2026–27లో 4.4 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. ''ఇటీవలి సంవత్సరాల్లో తీసుకొచ్చిన విధానపరమైన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థ మధ్య కాల వృద్ధిని 7 శాతానికి చేర్చుతాయి. కనుక ప్రపంచ అనిశ్చితుల మధ్య స్థిరమైన వృద్ధికి అవకాశం ఉంది. కావాల్సింది అప్రమత్తతే కానీ, నిరాశావాదం కాదు''అని ఆర్థిక సర్వే పేర్కొంది. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య రక్షణాత్మక పెట్టుబడుల ధోరణితో బంగారం, వెండి ధరల మంటలు ఇప్పుడప్పుడే చల్లారకపోవచ్చని అభిప్రాయపడింది. 739 పేజీలతో కూడిన 2025–26 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ గురువారం పార్లమెంటుకు సమర్పించారు. సందర్భానుసారం వేదాలు, ఇతిహాసాల్లోని సూక్తులను సైతం ప్రస్తావించడం విశేషం. ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్‌ బృందం దీన్ని రూపొందించింది. ఏటా బడ్జెట్‌కు ముందు ఆవిష్కరించే ఆర్థిక సర్వే నివేదిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు రానున్న రానున్న సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ పనితీరు ఎలా ఉంటుందన్నది తెలియజేస్తుంది.

'స్వదేశీ' మంత్రం..

అంతర్జాతీయంగా వాణిజ్యం, ఇతర సమస్యల నుంచి గట్టెక్కేందుకు 'స్వదేశీ' మంత్రాన్ని ఆర్థిక సర్వే సూచించింది. ''అన్నిరకాల దిగుమతులకు ప్రత్యామ్నాయం అన్నది ఆచరణ సాధ్యం కాబోదు. అలాగే, ఆమోదనీయం కూడా కాదు. అభివృద్ధి చెందిన దేశాలు ఎగుమతులపై నియంత్రణలు విధిస్తూ, టెక్నాలజీ బదిలీకి నిరాకరిస్తున్న తరుణంలో స్వదేశీ అన్నది తప్పనిసరే కాదు అవసరం కూడా''అని ఆర్థిక సర్వే పేర్కొంది. ఐరోపాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ తయారీ రంగ పోటీతత్వాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడం, ఎగుమతుల పరంగా ఉన్న అవరోధాలను తొలగించడంపై దృష్టి సారించాలి.

సర్వేలోని అంశాలు..

- 2026–27లో జీడీపీ వృద్ధి రేటు 6.8–7.2 శాతంగా ఉంటుంది. మధ్య కాలానికి జీడీపీ వృద్ధి 7 శాతంగా కొనసాగొచ్చు.
- 2026–27లో ద్రవ్యలోటు 4.4 శాతానికి దిగొస్తుంది. ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువే ఉండొచ్చు. అయినప్పటికీ ఆర్‌బీఐ లక్షిత స్థాయి 4 శాతం పరిధిలోనే ఉంటుంది.
- అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలు ఈ ఏడాదిలో ముగుస్తాయి. దీంతో విదేశీ వాణిజ్యం పరంగా అనిశ్చితులు తగ్గుతాయి.
- కృత్రిమ మేధ (ఏఐ)పై ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్నాలజీ కంపెనీలు ట్రిలియన్‌ డాలర్లు కుమ్మరిస్తున్న నేపథ్యంలో.. ఈ పెట్టుబడులు ఆశించిన ప్రతిఫలం ఇవ్వకపోతే అది ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితుల్లో అధిక విలువలు కలిగిన అసెట్స్‌లో దిద్దుబాటు చోటుచేసుకోవచ్చు.
- రూపాయి విలువ పటిష్టమైన దేశ ఆర్థిక మూలాలను ప్రతిఫలించడం లేదు. అమెరికా టారిఫ్‌లతో రూపాయి విలువ 5 శాతం పతనమైంది. అయినప్పటికీ కరెన్సీ విలువ క్షీణించడం వల్ల మన ఉత్పత్తులపై అమెరికా విధించిన టారిఫ్‌ల ప్రభావాన్ని కొంత వరకు తగ్గిస్తోంది.
- దేశ వృద్ధిలో సేవల ఎగుమతులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వస్తు ఎగుమతులపై టారిఫ్‌ల అనిశ్చితుల ప్రభావాన్ని ఇవి భర్తీ చేస్తున్నాయి.
- ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయిలో ఉంది. కంపెనీలు, గృహాల పద్దులు ఆరోగ్యంగా ఉన్నాయి. వినియోగం కూడా బలంగా ఉంది.
- తదుపరి జీఎస్‌టీ సంస్కరణల్లో భాగంగా ఇ–వే బిల్లు వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించాలి.
- ఎంఎస్‌ఎంఈలకు సంబంధించి రూ.8.1 లక్షల కోట్ల చెల్లింపుల్లో జాప్యం ఈ రంగం వృద్ధికి అవరోధంగా మారింది. నగదు ప్రవాహాల ఆధారితంగా రుణ సాయం అందించడం వంటి వినూత్నమైన చర్యలు అవసరం.
- ఎరువుల తయారీలోకి వినియోగించే ముడి పదార్థాలు, ఫార్మా ముడిసరుకులు (ఇంగ్రేడియెంట్స్), మ్యాగ్నెట్, బ్యాటరీ సెల్స్, నూనెలు, టెలికం ఎక్విప్‌మెంట్, వైద్య పరికరాల పరంగా స్వావలంబనను పెంచేందుకు బహుళ అంచల విధానం అవసరం.
- ప్రస్తుతం ఏదైనా కంపెనీలో ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉంటే దాన్ని ప్రభుత్వ సంస్థగా పేర్కొంటుండగా, దీన్ని 26 శాతానికి తగ్గించాలి. ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను ఆఫర్‌ ఫర్‌ సేల్‌ రూపంలో 51 శాతం కంటే తక్కువకు తగ్గించుకోవచ్చు. పూర్తిగా వైదొలగొచ్చు.
- పీఎల్‌ఐ పథకం కింద రూ.13,759 కోట్ల ప్రోత్సాహకాలతో దేశంలో మొబైల్‌ ఫోన్ల తయారీ 2025 సెప్టెంబర్‌ నాటికి రూ.9.34 లక్షల కోట్లకు చేరింది. ఎగుమతులు రూ.5.12 లక్షల కోట్లుగా ఉన్నాయి.
- డిజిటల్‌ వ్యసనానికి చెక్‌ పెట్టేందుకు సోషల్‌ మీడియా యాప్‌ల వినియోగంలో వయసుల వారీ పరిమితులు తీసుకురావాలి. కరోనా సమయంలో మొదలైన ఆన్‌లైన్‌ బోధన టూల్స్‌పై ఆధారపడడాన్ని తగ్గించే చర్యలు అవసరం. పిల్లలకు బేసిక్‌ ఫోన్లు లేదా కంటెంట్‌ పరంగా ఫిల్టర్లతో విద్యా సంబంధిత సమాచారంతో కూడిన ట్యాబ్‌లను అనుమతించొచ్చు.
- ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల మధ్య మీడియాలో అల్ట్రా ప్రాసెస్డ్‌ ఫుడ్స్‌పై ప్రచారాన్ని నిషేధించాలి. చంటి పిల్లలకు సంబంధించి పాలు, పానీయాల మార్కెటింగ్‌పై పరిమితులు విధించాలి.
- దేశంలో స్థూలకాయం పెరిగిపోతుండడం ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారింది. కనుక సరైన పోషకాహారం తీసుకోవడంపై దృష్టి సారించాలి. 2019–21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం మహిళల్లో 24 శాతం, పురుషుల్లో 23 శాతం అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు.
- ఐటీ ఉద్యోగాలపై ఏఐ ప్రభావం ఉండొచ్చు. కొన్ని రకాల ఉద్యోగాలను ఏఐ భర్తీ చేస్తుంది. దీనిపై దృష్టి సారించేందుకు ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేయాలి.

వికసిత్‌ భారత్‌కు మార్గసూచీ

భారతదేశ సంస్కరణల ప్రస్థానాన్ని ఆర్థిక సర్వే విశదీకరించింది.అంతర్జాతీయంగా సవాళ్లతో కూడిన వాతావరణం మధ్య స్థిరమైన పురోగతిని ప్రతిబింబించింది. బలమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, స్థిరమైన వృద్ధితోపాటు దేశ నిర్మాణంలో ఆవిష్కరణలు, పారిశ్రామిక పాత్రను హైలైట్‌ చేస్తోంది. తయారీని బలోపేతం చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి, వికసిత్‌ భారత్‌ లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి ఈ సర్వే కార్యాచరణను కూడా వివరించింది''

– ప్రధాని నరేంద్ర మోదీ

పటిష్ట స్థితిలో భారత్‌

దేశ స్థూల ఆర్థిక పరిస్థితులు ఇంతకుముందెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి. అంతర్జాతీయ సవాళ్లను విజయవంతంగా అధిగమించడం ద్వారా భారత్‌ను అధిక వృద్ధి పథంలో నిలిపాం. జీడీపీ వృద్ధి సామర్థ్యాన్ని 7 శాతానికి చేర్చాం. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభం మధ్య భారత్‌ అంతర్జాతీయ ఆశాకిరణంగా నిలిచింది''

– కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌

ఎగుమతులు, వ్యవసాయంలో లోపాలు..

పార్లమెంటు ముందుంచిన ఆర్థిక సర్వే 2025–26 దేశ ఎగుమతి విధానాలు.. ముఖ్యంగా వ్యవసాయ రంగం విషయంలో లోపాలను ఎత్తి చూపించింది. విలువ పరంగా ప్రపంచంలో రెండో అతిపెద్ద వ్యవసాయ దేశంగా ఉన్న భారత్‌ నుంచి.. వ్యవసాయం, సముద్ర ఉత్పత్తులు, ఆహారం, పానీయాల ఉత్పత్తుల ఎగుమతులు వచ్చే నాలుగేళ్ల కాలంలో 100 బిలియన్‌ డాలర్లకు (రూ.9.2 లక్షల కోట్లు) చేరుకుంటాయని అంచనా వేసింది. 2024–25లో ఇవి 51.1 బిలియన్‌ డాలర్లుగా ఉన్నాయి. అయితే విధానాల్లో తరచూ చేసే మార్పులతో సరఫరా వ్యవస్థలు దెబ్బతినొచ్చని, అనిశ్చితికి కారణమై.. విదేశీ కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలను ఆశ్రయించేందుకు దారితీయొచ్చంటూ హెచ్చరించింది. ఒక్కసారి ఎగుమతుల మార్కెట్లను కోల్పోతే తిరిగి పొందడం కష్టమవుతుందని పేర్కొంది.

స్టాక్‌ మార్కెట్‌ను ఆదుకున్న సర్వే

నష్టాల్లోంచి లాభాల్లోకి...



ముంబై: ఆరంభ నష్టాలు భర్తీ చేసుకున్న దేశీయ స్టాక్‌ మార్కెట్‌ మూడో రోజూ లాభాలతో ముగిసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం(2026–27)లో భారత జీడీపీ 6.8–7.2% వృద్ధి సాధిస్తుందని కేంద్ర ఆర్థిక సర్వే అంచనాలు ఇన్వెస్టర్లకు ఉత్సాహాన్నిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల తాజా కొనుగోళ్లు కలిసొచ్చాయి. అధిక వెయిటేజీ ఎల్‌అండ్‌టీ(3.66%), యాక్సిస్‌ బ్యాంక్‌ (3.32%), ఐసీఐసీఐ బ్యాంక్‌ (1.22%) షేర్లు రాణించాయి. ఫలితంగా గురువారం సెన్సెక్స్‌ 222 పాయింట్లు పెరిగి 82,566 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 76 పాయింట్లు లాభపడి 25,419 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌ ప్రారంభంలోనే సెన్సెక్స్‌ 637 పాయింట్లు క్షీణించి 81,708 వద్ద, నిఫ్టీ 183 పాయింట్లు పతనమై 25,160 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకాయి. ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తర్వాత మార్కెట్లో ఒక్కసారిగా కొనుగోళ్ల వెల్లువెత్తాయి. ఆఖరి వరకు ఇన్వెస్టర్లు కొనుగోళ్లకే మొగ్గుచూపడంతో సూచీలు ఆరంభ నష్టాలు భర్తీ చేసుకొని ట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి.

'సాక్షి ప్లస్‌' ఈ-పేపర్‌లో ..

కమర్షియల్‌ విమానాలు మూడు రెట్లు వృద్ధి	కెనరా బ్యాంక్‌ లాభం జూమ్

సాక్షి స్పోర్ట్స్‌

ప్రిక్వార్టర్‌ ఫైనల్లో తెలంగాణ ఓటమి

జాతీయ సీనియర్‌ మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో ఇండియన్‌ రైల్వేస్, హరియాణా జట్లు క్వార్టర్‌ ఫైనల్లోకి దూసుకెళ్లగా.. ఆతిథ్య తెలంగాణ జట్టు పోరాటం ప్రిక్వార్టర్‌ ఫైనల్లో ముగిసింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్‌ స్టేడియంలో ఈ టోర్నీ జరుగుతోంది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్‌ ఫైనల్లో తెలంగాణ జట్టు 25–42తో పంజాబ్‌ జట్టు చేతిలో ఓడిపోయింది. ఇతర ప్రిక్వార్టర్‌ ఫైనల్స్‌లో రైల్వేస్‌ 46–27 పాయింట్ల తేడాతో కర్ణాటక జట్టుపై, హరియాణా 50–19 విదర్భ జట్టుపై, మహారాష్ట్ర 42–36తో గోవా జట్టుపై, మధ్యప్రదేశ్‌ 41–36తో ఢిల్లీ జట్టుపై, చండీగఢ్‌ 45–39తో ఉత్తరప్రదేశ్‌ జట్టుపై, తమిళనాడు 34–30తో రాజస్తాన్‌ జట్టుపై, హిమాచల్‌ ప్రదేశ్‌ 67–22తో గుజరాత్‌ జట్టుపై విజయం సాధించాయి. క్వార్టర్‌ ఫైనల్స్‌లో మహారాష్ట్రతో ఇండియన్‌ రైల్వేస్, హరియాణాతో మధ్యప్రదేశ్, తమిళనాడుతో చండీగఢ్, హిమాచల్‌ప్రదేశ్‌తో పంజాబ్‌ తలపడతాయి.

ఫైనల్లో బెంగళూరు

- చివరి లీగ్‌ మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌పై విజయం
- 12 పాయింట్లతో 'టాప్‌'గా నిలిచి నేరుగా ఫైనల్‌కు
- గ్రేస్‌ హారిస్, స్మృతి మెరుపులు

మహిళల ప్రీమియర్‌ లీగ్‌ (డబ్ల్యూపీఎల్‌) నాలుగో సీజన్‌లో మాజీ చాంపియన్‌ రాయల్‌ చాలెంజర్స్‌ బెంగళూరు (ఆర్‌సీబీ) టైటిల్‌ పోరుకు చేరింది. వరుసగా ఐదు విజయాలతో అందరికంటే ముందుగా 'ప్లే ఆఫ్స్‌' చేరిన ఆర్‌సీబీ జట్టు ఆపై రెండు ఓటములు ఎదుర్కొంది. అయితే చివరి పోరులో మళ్లీ సత్తా చాటి యూపీ వారియర్స్‌ని చిత్తు చేసింది. 12 పాయింట్లతో 'టాప్‌'గా నిలిచిన స్మృతి మంధాన బృందం తుది పోరుకు అర్హత సాధించింది. ఇరు జట్ల మధ్య జరిగిన గత మ్యాచ్‌కు 'జిరాక్స్‌' తరహాలోనే దాదాపు ఈ మ్యాచ్‌ సాగింది... యూపీ గత మ్యాచ్‌లాగే సరిగ్గా 143 పరుగులే చేయగా, ఛేదనలో గ్రేస్‌ హారిస్‌ దాదాపు ఒకే తరహాలో 200కు పైగా స్ట్రయిక్‌రేట్‌తో ఒంటి చేత్తో గెలిపించింది. నాడు 47 బంతులు మిగిలి ఉండగా నెగ్గిన ఆర్‌సీబీ ఈసారి 41 బంతుల ముందు లక్ష్యాన్ని ఛేదించింది. స్కోర్లు సమమైన చోట వికెట్‌ పడకుండా ఉంటే గెలుపు అంతరం కూడా ఒకేలా ఉండేది! ఈ పరాజయంతో యూపీ వారియర్స్‌ మరో మ్యాచ్‌ మిగిలి ఉండగానే ప్లే ఆఫ్స్‌ అవకాశాలు కోల్పోయింది.

వడోదర: మాజీ చాంపియన్‌ రాయల్‌ చాలెంజర్స్‌ బెంగళూరు రెండోసారి డబ్ల్యూపీఎల్‌ టోర్నీలో ఫైనల్లోకి అడుగు పెట్టింది. గురువారం జరిగిన తమ చివరి మ్యాచ్‌లో 2024 విజేత ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై నెగ్గింది. ముందుగా యూపీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (43 బంతుల్లో 55; 6 ఫోర్లు, 1 సిక్స్‌) అర్ధ సెంచరీ నమోదు చేయగా, కెప్టెన్‌ మెగ్‌ లానింగ్‌ (30 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్‌) రాణించింది. నదైన్‌ డిక్లెర్క్‌ (4/22) నాలుగు వికెట్లతో యూపీని దెబ్బ తీసింది. అనంతరం బెంగళూరు 13.1 ఓవర్లలో 2 వికెట్లకు 147 పరుగులు చేసింది. 'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌' గ్రేస్‌ హారిస్‌ (37 బంతుల్లో 75; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగింది. హారిస్, స్మృతి మంధాన (27 బంతుల్లో 54 నాటౌట్‌; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి తొలి వికెట్‌కు 55 బంతుల్లోనే 108 పరుగులు జత చేశారు.

రాణించిన ఓపెనర్లు

అనూహ్యంగా తొలిసారి ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు దిగిన దీప్తి, కెప్టెన్‌ లానింగ్‌ కలిసి జట్టుకు శుభారంభం అందించారు. పవర్‌ప్లే ముగిసేసరికి యూపీ వికెట్‌ నష్టపోకుండా 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50 పరుగులు సాధించింది. అయితే 9వ ఓవర్‌ నుంచి ఆట మారిపోయింది. తన తొలి బంతికే లానింగ్‌ను అవుట్‌ చేసిన డిక్లెర్క్, ఐదో బంతికి ఎమీ జోన్స్‌ (1)ను పెవిలియన్‌ పంపించింది. ఆ తర్వాత తక్కువ వ్యవధిలో హర్లీన్‌ (14), ట్రయాన్‌ (6), శ్వేత సెహ్రావత్‌ (7) వెనుదిరగ్గా... మరో ఎండ్‌లో జాగ్రత్తగా బ్యాటింగ్‌ చేసిన దీప్తి 18వ ఓవర్‌ చివరి బంతికి 40 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. తొలి 10 ఓవర్లలో 82 పరుగులు చేసిన వారియర్స్‌ తర్వాతి 10 ఓవర్లలో 61 పరుగులు మాత్రమే సాధించింది.

హారిస్‌ దూకుడు

యూపీతో ఆడిన గత మ్యాచ్‌లో 40 బంతుల్లోనే 85 పరుగులు చేసిన హారిస్‌... ఈసారి కూడా సరిగ్గా అంతే లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అదే తరహాలో బ్యాటింగ్‌ చేసింది. గత మ్యాచ్‌లో బౌండరీల ద్వారా 70 పరుగులు రాబట్టిన ఆమె ఈసారి బౌండరీలతో 64 పరుగులు సాధించింది! పవర్‌ప్లేలో జట్టు 63 పరుగులు చేయగా, హారిస్‌ వాటానే 49 పరుగులు కావడం విశేషం. ఆ తర్వాత శోభన ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్‌ కొట్టిన ఆమె 28 బంతుల్లోనే హాఫ్‌ సెంచరీని అందుకుంది. ఎట్టకేలకు ఆర్‌సీబీ విజయానికి 36 పరుగులు చేయాల్సిన దశలో హారిస్‌ను అవుట్‌ చేయగలిగినా ...స్మృతి 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించి మ్యాచ్‌ను ముగించింది.

గ్రేస్‌ హారిస్‌

స్కోరు వివరాలు

యూపీ వారియర్స్‌ ఇన్నింగ్స్‌: లానింగ్‌ (సి) రాధ (బి) డిక్లెర్క్‌ 41; దీప్తి (సి) డిక్లెర్క్‌ (బి) శ్రేయాంక 55; జోన్స్‌ (ఎల్బీ) (బి) డిక్లెర్క్‌ 1; హర్లీన్‌ (బి) హారిస్‌ 14; ట్రయాన్‌ (స్టంప్డ్‌) రిచా (బి) హారిస్‌ 6; శ్వేత (సి) స్మృతి (బి) బెల్‌ 7; సిమ్రన్‌ (సి) అరుంధతి (బి) డిక్లెర్క్‌ 10; ఎకెల్‌స్టోన్‌ (ఎల్బీ) (బి) డిక్లెర్క్‌ 0; శోభన (నాటౌట్‌) 0; శిఖా (నాటౌట్‌) 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 143. వికెట్ల పతనం:** 1–74, 2–78, 3–95, 4–103, 5–122, 6–137, 7–138, 8–143. **బౌలింగ్‌:** బెల్‌ 4–0–21–1, సయాలీ 2–0–21–0, శ్రేయాంక 4–0–27–1, అరుంధతి 1–0–14–0, డిక్లెర్క్‌ 4–0–22–4, హారిస్‌ 3–0–22–2, రాధ 2–0–11–0. **రాయల్‌ చాలెంజర్స్‌ బెంగళూరు ఇన్నింగ్స్‌:** హారిస్‌ (బి) శిఖా 75; స్మృతి (నాటౌట్‌) 54; వోల్‌ (సి) సిమ్రన్‌ (బి) శోభన 16; రిచా (నాటౌట్‌) 0; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (13.1 ఓవర్లలో 2 వికెట్లకు) 147. వికెట్ల పతనం:** 1–108, 2–143. **బౌలింగ్‌:** క్రాంతి 2–0–29–0, శిఖా 4–0–36–1, దీప్తి 2.1–28–0, ఎకెల్‌స్టోన్‌ 2–0–14–0, శోభన 2–0–24–1, ట్రయాన్‌ 1–0–15–0.

డబ్ల్యూపీఎల్‌లో నేడు

ముంబై ఇండియన్స్‌ x గుజరాత్‌ జెయింట్స్‌
రాత్రి గం. 7:30 నుంచి స్టార్‌ స్పోర్ట్స్,
జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్‌ స్పోర్ట్స్‌ ఈ-పేపర్‌లో

సిరాజ్‌కు 4 వికెట్లు

ఛత్తీస్‌గఢ్‌ 283 ఆలౌట్‌

సాక్షి, హైదరాబాద్‌: టీమిండియా పేసర్‌ మొహమ్మద్‌ సిరాజ్‌ (4/56) రంజీ ట్రోఫీలో సత్తా చాటాడు. గ్రూప్‌ 'డి'లో భాగంగా గురువారం సికింద్రాబాద్‌ జింఖానా మైదానంలో ప్రారంభమైన పోరులో సిరాజ్‌ హడలెత్తించడంతో ఛత్తీస్‌గఢ్‌ తొలి ఇన్నింగ్స్‌లో 72.3 ఓవర్లలో 283 పరుగులకు ఆలౌటైంది. ప్రతీక్‌ యాదవ్‌ (106; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగాడు. వికల్ప్‌ తివారీ (94; 13 ఫోర్లు) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు. సిరాజ్‌ ధాటికి ఒకదశలో ఛత్తీసగఢ్‌ 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో ప్రతీక్, వికల్ప్‌ ఆరో వికెట్‌కు 183 పరుగులు జోడించి జట్టును ఆదుకున్నారు. హైదరాబాద్‌ బౌలర్లలో రక్షణ్‌ రెడ్డి 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ ప్రారంభించిన హైదరాబాద్‌ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 15 ఓవర్లలో వికెట్‌ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఓపెనర్లు అమన్‌ రావు (32 బ్యాటింగ్‌; 4 ఫోర్లు, 1 సిక్స్‌), అభిరథ్‌ రెడ్డి (23 బ్యాటింగ్‌; 4 ఫోర్లు) క్రీజులో ఉన్నారు.

నాగాలాండ్‌ 322/6

సోవిమా (నాగాలాండ్‌): రంజీ ట్రోఫీలో భాగంగా గ్రూప్‌ 'ఎ' నుంచి నాకౌట్‌ దశకు చేరాలనుకుంటున్న ఆంధ్ర జట్టు తమ చివరి లీగ్‌ మ్యాచ్‌ను ఆశించిన స్థాయిలో ఆరంభించలేదు. గురువారం ప్రారంభమైన పోరులో నాగాలాండ్‌ జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. వికెట్‌ కీపర్‌ చేతన్‌ బిస్త్‌ (160 బ్యాటింగ్‌; 23 ఫోర్లు, 1 సిక్స్‌) భారీ సెంచరీతో కదంతొక్కగా... నిశ్చల్‌ (74; 9 ఫోర్లు) హాఫ్‌సెంచరీతో రాణించాడు. ఆంధ్ర బౌలర్ల ధాటికి ఒక దశలో 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన నాగాలాండ్‌ ఆ తర్వాత కోలుకుంది. ఐదో వికెట్‌కు నిశ్చల్‌తో కలిసి చేతన్‌ 167 పరుగులు జతచేయడంతో నాగాలాండ్‌ జట్టు కోలుకోగలిగింది. ఆంధ్ర బౌలర్లలో సాయితేజ, సత్యనారాయణ రాజు చెరో 2 వికెట్లు తీశారు.

సబలెంకా

రిబాకినా

సబలెంకా x రిబాకినా

ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ మహిళల సింగిల్స్‌ టైటిల్‌ కోసం అమీతుమీ

మెల్‌బోర్న్‌: టెన్నిస్‌ సీజన్‌ తొలి గ్రాండ్‌స్లామ్‌ టోర్నమెంట్‌ ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ మహిళల సింగిల్స్‌ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్‌ సబలెంకా (బెలారస్‌) వరుసగా నాలుగో ఏడాది ఫైనల్లోకి దూసుకెళ్లింది. 2023, 2024లలో టైటిల్‌ సాధించిన ఆమె గత ఏడాది మాడిసన్‌ కీస్‌ (అమెరికా) చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది. గురువారం జరిగిన తొలి సెమీఫైనల్లో సబలెంకా 6–2, 6–3తో 12వ సీడ్‌ స్వితోలినా (ఉక్రెయిన్‌)పై గెలిచింది. 76 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా 29 విన్నర్స్‌ కొట్టి, తన ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్‌ చేసింది. శనివారం జరిగే ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంకర్‌ రిబాకినా (కజకిస్తాన్‌)తో సబలెంకా తలపడుతుంది. రెండో సెమీఫైనల్లో రిబాకినా 6–3, 7–6 (9/7)తో ప్రపంచ ఆరో ర్యాంకర్‌ జెస్సికా పెగూలా (అమెరికా)పై విజయం సాధించింది. 1 గంట 40 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిబాకినా ఆరు ఏస్‌లు సంధించింది. 31 విన్నర్స్‌ కొట్టిన ఆమె తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్‌ చేసింది. ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ ఫైనల్లో సబలెంకా, రిబాకినా తలపడనుండటం ఇది రెండోసారి. 2023 ఫైనల్లో రిబాకినాపైనే గెలిచి సబలెంకా తొలిసారి ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ చాంపియన్‌గా అవతరించింది.

3 ఆస్ట్రేలియన్‌ ఓపెన్‌ చరిత్రలో వరుసగా నాలుగేళ్లు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఫైనల్‌ చేరిన మూడో క్రీడాకారిణి సబలెంకా. గతంలో ఇవోన్‌ గూలాగాంగ్‌ (ఆస్ట్రేలియా; 1971 నుంచి 1976 వరకు), మార్టినా హింగిస్‌ (స్విట్జర్లాండ్‌; 1997 నుంచి 2002 వరకు) వరుసగా ఆరుసార్లు ఫైనల్‌ చేరారు.

నేడు పురుషుల సింగిల్స్‌ సెమీఫైనల్స్‌

అల్‌కరాజ్‌ x జ్వెరెవ్‌ (ఉదయం 9 నుంచి)
జొకోవిచ్‌ x సినెర్‌ (మధ్యాహ్నం 2 నుంచి)
సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

క్వార్టర్‌ ఫైనల్లో తరుణ్‌



బ్యాంకాక్‌: థాయ్‌లాండ్‌ మాస్టర్స్‌ వరల్డ్‌ టూర్‌ సూపర్‌–300 బ్యాడ్మింటన్‌ టోర్నీలో హైదరాబాద్‌ ప్లేయర్‌ తరుణ్‌ మన్నేపల్లి క్వార్టర్‌ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్‌ ప్రిక్వార్టర్‌ ఫైనల్లో తరుణ్‌ 21–17, 14–21, 24–22తో టింగ్‌ యెన్‌ చెన్‌ (చైనీస్‌ తైపీ)పై గెలిచాడు. 78 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లోని మూడో గేమ్‌లో తరుణ్‌ ఏకంగా నాలుగు మ్యాచ్‌ పాయింట్లను కాపాడుకోవడం విశేషం. మహిళల సింగిల్స్‌ ప్రిక్వార్టర్‌ ఫైనల్స్‌లో హైదరాబాద్‌ ప్లేయర్‌ శ్రియాన్షి వలిశెట్టి 21–14, 13–21, 19–21తో కరుపతెవన్‌ లెట్షానా (మలేసియా) చేతిలో ఓడింది. భారత్‌కే చెందిన దేవిక, ఇషారాణా క్వార్టర్‌ ఫైనల్లోకి ప్రవేశించారు.

క్లుప్తంగా...

2 నుంచి ఏపీపీఎస్సీ హాల్‌టికెట్లు

సాక్షి, అమరావతి: అటవీ, దేవదాయ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ విడుదల చేసిన నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించి ఫిబ్రవరి 9 నుంచి 12వ తేదీ వరకు రాత పరీక్షలు జరుగుతాయని సర్వీస్ కమిషన్ కార్యదర్శి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల హాల్‌టికెట్లు కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచామని, వచ్చే నెల 2వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఉమ్మడి పోరుకు జేఏసీ ఏర్పాటు

సాక్షి, అమరావతి: ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై ఉమ్మడిగా పోరాటం చేసేందుకు కాలేజీ యాజమాన్యాలు సంఘటితం అయ్యాయి. గురువారం మంగళగిరిలో జూనియర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఫార్మసీ, బీఎడ్, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, నర్సింగ్, పీజీ కోర్సులు అందించే ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్ని యాజమాన్యాలతో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా జె.రమణాజీ, మెంబర్లుగా 13 మందిని ఎన్నుకున్నట్టు తెలిపారు. వచ్చేనెల 10వ తేదీలోపు మొత్తం ఫీజు బకాయిలు విడుదల చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ తీరుతో విద్యాసంస్థలు తీవ్ర ఒత్తిడిలో కాలేజీలు నడుపుతున్నామని తెలిపారు. 9 విడతల ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, మూడు విద్యా సంవత్సరాల నిర్వహణ చార్జీలు (ఎంటీఎఫ్) ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. దీంతో కాలేజీల్లో సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంఎస్‌ఎంఈలపై ఆర్థిక భారం తగ్గించాలి

కేంద్ర కార్మిక శాఖను కోరిన ఏపీ చాంబర్స్

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక విధానాలను స్వాగతిస్తున్నట్లు ఏపీ చాంబర్స్ ప్రకటించింది. కానీ ఈ నిబంధనలను అమలు చేసేందుకు తగినంత సమయం ఇవ్వాలని, అలాగే, ఎంఎస్‌ఎంఈలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరింది. నూతన కార్మిక విధానాలపై ఫిక్కి, ఏపీ చాంబర్స్, ఆల్ ఇండియా ఆర్గనైజేషన్స్ ఆఫ్ ఎంప్లాయీస్ సంయుక్తంగా అవగాహన సదస్సును నిర్వహించాయి. కొత్త నిబంధనలను అమలు చేసేందుకు కల్పించాల్సిన వెసులుబాట్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరావు కేంద్ర కార్మిక శాఖ సంయుక్త కార్యదర్శి డి.మహేంద్ర కుమార్‌కు అందజేశారు.

● కేంద్ర ఆర్థిక సర్వే సాక్షిగా బద్ధలైన బాబు క్రెడిట్ చౌర్యం

'రీ సర్వే' సూపర్

వైఎస్ జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన విధానాలు విప్లవాత్మకం

భూముల రీ సర్వే నుంచి ఆర్బీకేలు, 'ఈ ఫార్మా మార్కెటింగ్' లాంటి వినూత్న చర్యలు

సాక్షి, న్యూఢిల్లీ, సాక్షి, అమరావతి : కేంద్ర ఆర్థిక సర్వే సాక్షిగా.. పార్లమెంట్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు క్రెడిట్ చోరీ మరోసారి రుజువైంది. వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన భూ సంస్కరణలపై బురద చల్లుతూ చంద్రబాబు ఆడిన కపట నాటకం బట్టబయలైంది. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతూ.. ఆంగ్లేయుల తరువాత వందేళ్ల అనంతరం దేశంలో తొలిసారిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో చేపట్టిన భూముల సమగ్ర రీ సర్వే యజ్ఞం ఫలితాలను తాజాగా కేంద్ర ఆర్థిక సర్వే ప్రత్యేకంగా ప్రశంసించింది. మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన కీలక మార్పులు, ప్రతి అడుగులో రైతన్నలకు తోడుగా నిలిచిన ఆర్బీకేలు, విప్లవాత్మక రీతిలో అమలు చేసిన భూ సంస్కరణలను అభినందించింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం అమలు చేసిన సమగ్ర భూ సర్వే ఫలాలను సీఎం చంద్రబాబు నిస్సిగ్గుగా తన ఖాతాల్లో ఎలా వేసుకున్నారో దేశానికి చాటి చెప్పింది. మాజీ సీఎం వైఎస్ జగన్ తెచ్చిన భూ సంస్కరణలు, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న కొనుగోలుదారులను రైతులకు పరిచయం చేసి పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించేలా తెచ్చిన 'ఈ ఫార్మార్కెటింగ్' విధానాలకు కేంద్రం కితాబిచ్చింది. ఇక వ్యాపార వాతావరణ అనుకూల విధానాల్లో భాగంగా వైఎస్ జగన్ ప్రభుత్వం పారిశ్రామిక అనుమతులకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని, 2023–24లో మహిళల నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఎక్కువగా నమోదయ్యాయని తెలిపింది. ఈమేరకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ఆర్థిక సర్వే నివేదిక 2025–26 ప్రవేశపెట్టారు.

ట్యాంపర్ ప్రూఫ్ డిజిటల్ ల్యాండ్ టైటిళ్లు

భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021లో భూముల రీ సర్వే ప్రాజెక్టును ప్రారంభించిందని కేంద్ర ఆర్థిక సర్వే తెలిపింది. రీ సర్వేకు డ్రోన్ టెక్నాలజీని వినియోగించడంతో పాటు కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్లు (సీవోఆర్ఎస్), జీఐఎస్ సాయంతో ట్యాంపర్ ప్రూఫ్ డిజిటల్ ల్యాండ్ టైటిళ్లను జారీ చేసినట్లు ఆర్థిక సర్వే ప్రధానంగా ప్రస్తావించింది. సమగ్ర భూ సర్వేలో భాగంగా 6,901 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారని, 81 లక్షల భూ కమతాలను రీ సర్వే చేశారని వెల్లడించింది. తద్వారా సుమారు 86,000 సరిహద్దు వివాదాలను పరిష్కారమయ్యాయని స్పష్టం చేసింది. దాదాపు 15 వేల మంది సర్వేయర్లను నియమించి రైతులకు పైసా ఖర్చు లేకుండా భూముల సమగ్ర సర్వేను మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టడం తెలిసిందే. సచివాలయాల సిబ్బంది పెద్ద ఎత్తున ఇందులో పాల్గొన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో రీ సర్వే ద్వారా తొలిసారిగా డ్రోన్లు, రోవర్లు, విమానాలను వినియోగించి సర్వే చేశారు. భూములకు జియో హద్దులు నిర్ణయించి పట్టాదార్ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్‌లు ముద్రించారు. ట్యాంపరింగ్‌కు వీలులేని విధానాల ద్వారా భూ రికార్డుల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశారు. సర్వే రాళ్లు విలక్షణంగా ఉంటేనే అందరికీ తెలుస్తుందనే ఉద్దేశంతో 1.25 కోట్ల సర్వే రాళ్లను పాతించారు. అంతేకాదు.. సర్వే, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లాంటి అన్ని సేవలను సచివాలయాల్లోనే పొందే సౌలభ్యం కల్పించారు. నిర్విరామంగా ఒక మహాయజ్ఞంలా జరిగిన రీ సర్వే కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా కూడా పాలుపంచుకుంది. కేరళ, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు రీ సర్వే మోడల్‌పై అధ్యయనం చేసి టెక్నాలజీ సాయం కోరాయి.

ఆర్బీకేలతో పంటలకు మెరుగైన ధరలు

రైతులు పండించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మెరుగైన ధరలు కల్పించే లక్ష్యంతో వైఎస్ జగన్ ప్రభుత్వం తెచ్చిన రైతు భరోసా కేంద్రాలు, 'ఈ–ఫార్మార్కెటింగ్ 'ను కేంద్ర ఆర్థిక సర్వే ప్రశంసించింది. రైతులు పండించిన పంట ఉత్పత్తులను కళ్లాల నుంచే నేరుగా తమకు నచ్చిన ధరకు అమ్ముకునే అవకాశాన్ని కల్పిస్తూ వైఎస్సార్ సీపీ హయాంలో 'ఈ–ఫార్మా మార్కెటింగ్ ' విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న కొనుగోలుదారులను రైతులకు పరిచయం చేస్తూ, మన పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించేలా దీన్ని తెచ్చింది. మండీలకు ప్రత్యామ్నాయంగా రైతులు, కొనుగోలుదారులు, వ్యాపారులు, ప్రాసెసర్లను అనుసంధానిస్తూ దేశంలో తొలిసారిగా వైఎస్ జగన్ ప్రభుత్వం తెచ్చిన ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ పోర్టల్ ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు వ్యాపారులు పోటీపడి ముందుకొచ్చారు. వీరిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, ఢిల్లీ తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు కూడా ఉండటం గమనార్హం.

ఈ ఫార్మా మార్కెటింగ్‌తో ప్రయోజనాలెన్నో..

- దళారీల ప్రమేయం ఉండదు. ఎలాంటి ఫీజులు, రుసుములు లేకుండా కళ్లాల నుంచే అమ్ముకోవచ్చు.
- ఉత్పత్తి లభ్యత, పంట వివరాలు, నాణ్యత వివరాలను ఎలక్ట్రానిక్ పోర్టల్‌లో నమోదు చేస్తే ఇదే పోర్టల్‌లో వ్యాపారులు నేరుగా రైతులతో సంప్రదించి కొనుగోలు చేస్తారు. నగదు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తారు.

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు

బిజినెస్ రీఫార్మ్ యాక్షన్ ప్లాన్ (బీఆర్ఏపీ) 2024 ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో అనుమతులు, ఆన్‌లైన్‌లో భూమి రిజిస్ట్రేషన్, పర్యావరణ అనుమతులు జారీ చేసి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించినట్లు కేంద్ర ఆర్థిక సర్వే తెలిపింది.

తయారీ రంగంలో మహిళా యాజమాన్య సంస్థల సత్తా

దేశంలో మహిళా యాజమాన్యంలోని సంస్థల వాటా పెరుగుతోందని కేంద్ర ఆర్థిక సర్వే వెల్లడించింది. 2021 – 2022లో 24.2 శాతం ఉండగా 2023 – 24లో 26.2 శాతానికి పెరిగినట్లు తెలిపింది. 2023–24లో మహిళా యాజమాన్యంలోని సంస్థలకు సంబంధించి తయారీ రంగంలో వాటా అత్యధికంగా 58.4 శాతం ఉండగా ఇందులో ఆంధ్రప్రదేశ్ అత్యధిక వాటా కలిగిన రాష్ట్రాల్లో నిలిచింది.

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ స్థాయి బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు కృషి చేసినట్లు కేంద్ర ఆర్థిక సర్వే ప్రస్తావించింది.
- కోవిడ్ మహమ్మారి తరువాత విదేశీ విద్యార్థులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, 2023 గణాంకాలు దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయని కేంద్ర ఆర్థిక సర్వే పేర్కొంది.

దామోదర నాయుడు పునర్నియామకం చెల్లదు

ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసిన హైకోర్టు

తక్షణమే ఆ పదవి నుంచి తప్పుకోవాలని ఆదేశాలు

సాక్షి, అమరావతి: పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌గా రిటైర్ అయిన టి.దామోదరనాయుడును తిరిగి నియమించడం చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులా మారింది. నిబంధనలకు పాతరేస్తూ పదవీ విరమణ పొందిన దామోదర నాయుడిని అదే పదవిలో ఏడాది పాటు పునర్నియమిస్తూ చంద్రబాబు ప్రభుత్వం గతేడాది ఆగస్టు 6న ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ క్యాడర్‌కు చెందిన ఏ ఉన్నతాధికారైనా రిటైర్ అయిన తర్వాత అదే పోస్టులో అదే హోదాలో కొనసాగే అవకాశం ఉండదు. కానీ చంద్రబాబు ప్రభుత్వం నిబంధనలకు పాతరేస్తూ పునర్నియామకం పేరిట రిటైర్ అయిన అధికారులను కీలకమైన పోస్టుల్లో నియమిస్తోంది. పదేళ్ల క్రితం రిటైరయిన రామ్ శంకర్ నాయక్‌ను తిరిగి మత్స్య శాఖ కమిషనర్‌గా నియమించగా, గతేడాది రిటైర్ అయిన స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్‌ను ఎక్స్ అఫీషియో స్పెషల్ సీఎస్‌గా నియమించింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే అప్పటివరకు డైరెక్టర్‌గా ఉన్న అమరేంద్ర కుమార్‌ను తప్పించి దామోదర నాయుడ్ని నియమించింది. దామోదరనాయుడు జూలై 31న పదవీ విరమణ పొందారు. ఆ వెంటనే ఆయనను పునర్నియమించింది. వాస్తవానికి డైరెక్టర్ హోదా కలిగిన వారు ఎవరూ లేకపోతే అదనపు డైరెక్టర్లకు అవకాశం ఇవ్వొచ్చు. కానీ ఏపీ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏపీఎల్‌డీఏ) సీఈవో డాక్టర్ మర్రిపూడి శ్రీనివాసరావు (ఎస్సీ), ఏపీ గోట్ అండ్ షీప్ ఫెడరేషన్ ఎండీ డాక్టర్ రెడ్నం అమరేంద్రకుమార్ (కాపు), విశాఖపట్నంలోని స్మైల్ అడిషనల్ డైరెక్టర్ హోదాలో ఉన్న సింహాచలం (బీసీ) అర్హత కలిగి ఉన్నారు. వీరంతా డైరెక్టర్ హోదాలో ఉన్న వారే. కానీ వీరిని కాదని ప్రభుత్వం దామోదరనాయుడిని పునర్నియమించడంతో వెటర్నరీ డాక్టర్స్ నుంచి డైరెక్టర్ వరకు ఒక పద్ధతి ప్రకారం నడిచే ప్రమోషనల్ ఛానల్ దెబ్బతింటుందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ ఏపీ పశు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్, పశు సంవర్ధకశాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి సత్యానారాయణ, అదనపు డైరెక్టర్ డాక్టర్ పాముల సత్యకుమారి హైకోర్టులో పిటిషన్లు వేశారు. గురువారం తుది తీర్పు వెల్లడించిన హైకోర్టు దామోదర నాయుడు పునర్నియామకం చెల్లదని తేల్చి చెప్పింది. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేసింది. తక్షణమే ఆ పదవి నుంచి ఆయన తప్పు కోవాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది.

ఏపీ ఇన్ పార్లమెంట్

రాజ్యసభ

నిజాం ఆభరణాలను హైదరాబాద్‌కు తరలించం

రాజ్యసభలో మంత్రి గజేంద్ర షెకావత్

సాక్షి, న్యూఢిల్లీ : నిజాం ఆభరణాల సేకరణలోని 173 భాగాలను హైదరాబాద్ తరలించే లేదా ప్రదర్శించే ఆలోచన ఏమీలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. 1995 నుంచి అవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖజానాల్లో సురక్షితంగా ఉన్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ తెలిపారు. రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్. నిరంజన్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఇవి హైసెక్యూరిటీ కస్టడీలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఆర్బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం ఈ ఆభరణాలను అత్యంత భద్రతతో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వీటిని ప్రదర్శించే నిర్ణయాన్ని కేంద్రం తీసుకోవడంలేదని ఆయన స్పష్టంచేశారు.

రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఆధారపడట్లేదు..

రేర్ ఎర్త్ మినరల్స్ కోసం చైనాపై భారత్ ఆధారపడట్లేదని కేంద్ర వ్యక్తిగత, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు (ప్రధానమంత్రి కార్యాలయం) శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ తెలిపారు. ఎంపీ మేడ రఘునాథరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. భారత్‌లో రేర్ ఎర్త్స్ ప్రధానంగా బీఎస్ఎం (బీచ్ శాండ్ మినరల్స్) ఓర్ నుంచే లభిస్తాయని.. దీనికోసం చైనాపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు లేదన్నారు. వ్యూహాత్మక రంగాల కోసం విశాఖపట్నంలో రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్ ప్లాంట్ ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు.

కేసుల త్వరితగత తీర్పు లక్ష్యం..

అన్ని పోస్ట్ నోటీసు, రెగ్యులర్ హియరింగ్ కేసుల్లో వాదనలకు టైమ్‌లైన్లు నిర్దేశించే కొత్త వ్యవస్థను సుప్రీంకోర్టు అమలుచేస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్‌మేఘవాల్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ సభ్యుడు గొల్ల బాబురావు ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఈ కొత్త విధానం కేసుల త్వరిత తీర్పుకు సహాయపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. కోర్టు పనిగంటలను సమానంగా పంచుకోవడం, న్యాయ పరిపాలనను వేగవంతం చేయడం, వాదనల వల్ల వచ్చే ఆలస్యాలను నివారించడం దీని లక్ష్యాలన్నారు.

లోక్‌సభ

ఆ నాలుగు ఎయిర్‌పోర్టులకు అనుమతివ్వలేదు

ఈ ప్రాంతాల్లో భూసేకరణ వివరాలు ప్రభుత్వం సమర్పించలేదు

వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ : సీఎం చంద్రబాబు నియోజకవర్గం కుప్పం, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు నియోజకవర్గం శ్రీకాకుళం, ఒంగోలు, తాడేపల్లిగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం చేసింది. వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ ఈ మేరకు బదులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలు సైట్లకు ప్రీ–ఫిజిబిలిటీ అధ్యయనాలు నిర్వహించిందన్నారు. కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సమర్పించిందని, తమ పరిశీలనలో ఉన్నాయని.. అయితే ఇప్పటివరకు ఏ సైట్‌కూ తాము అనుమతివ్వలేదన్నారు. నాలుగు సైట్లలో భూసేకరణ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందించలేదన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌లో సవాళ్లను గుర్తించాం..

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ రంగంలో చిన్న, మధ్య తరహా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ గుర్తించినట్లు ఆ శాఖ సహాయ మంత్రి రవనీత్‌సింగ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి ఈ మేరకు సమాధానమిచ్చారు. ఆహార వస్తువులకు శాస్త్రీయ ఆధారాలతో ప్రమాణాలను నిర్ణయించడం.. తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయం, దిగుమతిని నియంత్రించడం ద్వారా దేశవ్యాప్తంగా సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహార లభ్యతను నిర్ధారిస్తున్నట్లు చెప్పారు.

గ్యాస్ లీక్‌తో అగ్నిప్రమాదం..

మోరి–5 చమురు క్షేత్రంలో వర్క్ ఓవర్ ఆపరేషన్ సమయంలో గ్యాస్ లీక్‌తో పాటు అగ్నిప్రమాదం జరిగినట్లు కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ తెలిపారు. ఈ ఘటనపై ఎంపీ గురుమూర్తి ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. ఘటన జరిగిన వెంటనే ఓఎన్‌జీసీ నిపుణులు ఐదురోజుల్లోనే మంటలను అదుపులోకి తెచ్చి బావిని సురక్షితంగా మూసివేశారన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఎవరికీ గాయాలు కాలేదని మంత్రి తెలిపారు.

ఎయిడెడ్ టీచర్లకు 'ప్రాన్' కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నంబర్ (ప్రాన్) నంబర్ కేటాయించాలని, ఎయిడెడ్ విద్యార్థులకు అన్నిరకాల మెటీరియల్ సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు, ఎల్‌కే చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి గురువారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు డీఏ అరియర్, గ్రాట్యుటీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు, సంస్కృతం, హిందీ పండిట్లు, పీఈటీలకు పదోన్నతి కల్పించాలన్నారు.

2030 నాటికి 20 శాతం క్యాన్సర్ కేసుల పెరుగుదల

ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు, ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

సాక్షి, అమరావతి : ఐసీఎంఆర్, ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2030 నాటికి 20 శాతం కేసులు పెరుగుదల ఉంటుందని ప్రముఖ క్యాన్సర్ వైద్యులు, ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అన్నారు. సచివాలయంలో గురువారం ఆయన సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ అందించేందుకు వివిధ సంస్థలు, ఎన్ఆర్ఐల నుంచి కూడా సహకారం తీసుకోవాలని నోరికి సీఎం సూచించారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై 14న రాష్ట్ర వ్యాప్త ఆందోళన

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ(పీపీపీ)కు స్వస్తి పలికి ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని కోరుతూ ఫిబ్రవరి 14న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సమితి తీర్మానించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీపీపీ పేరుతో వైద్య కళాశాలలను, అనుబంధ ఆసుపత్రులను ప్రైవేట్ శక్తులకు అప్పగించడంతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణ, పేద విద్యార్థుల వైద్య విద్య ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియా అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు సైతం మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పీపీపీ విధానం రద్దు చేయాలని, మెడికల్ మాఫియాను అరికట్టాలని, ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు తక్షణం ఓడీలు ఇవ్వాలి

- ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్

సాక్షి, అమరావతి: ఏపీ ట్రిపుల్ ఐటీలో గత నాలుగు బ్యాచ్‌ల విద్యార్థులకు ఒరిజినల్ డిగ్రీ పట్టాల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఏపీ పేరెంట్స్ అసోసియేషన్ మండిపడింది. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌లోని నాలుగు క్యాంపస్‌లలో (ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం)లో చదివిన విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల సంఘం గురువారం ఓ ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు 16,000 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల విద్యార్థులకు ఇంకా ఒరిజినల్ డిగ్రీ పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీసింది. వర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్సలర్ లేకపోవడంతో స్నాతకోత్సవాలు నిర్వహించడం లేదని అసోసియేషన్ ప్రతినిధులు మండిపడ్డారు. ఓడీలు లేక విద్యార్థులు విదేశీ ఉన్నత విద్య అభ్యసించలేకపోతున్నారని, ఉద్యోగాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్సిటీకి తక్షణమే రెగ్యులర్ వీసీని నియమించి, స్నాతకోత్సవాలు నిర్వహించాలని, విద్యార్థులకు ఒరిజినల్ డిగ్రీ పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

నేడు ఉపాధి హామీ కోసం ప్రతిజ్ఞ : సీపీఎం

సాక్షి, అమరావతి : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టం పునరుద్ధరణకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిజ్ఞ చేయాలని పార్టీ శ్రేణులు, లబ్ధిదారులైన వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం జిరాంజీ పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదల ఉపాధిపై దాడి చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. పాత చట్టంలో కల్పించాల్సిన 100 రోజుల పనే అమలు కాలేదని, కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పడం వంచించడమేనన్నారు. పాత చట్టాన్నే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిజ్ఞ చేయాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

హస్తకళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి

- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రముఖ కళాకారుల క్లస్టర్లకు చేయూతనివ్వాలని, హస్తకళలు, శిల్పాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ తదితర రంగాల్లో విలువ ఆధారిత మెరుగులు దిద్దాలని టాటా స్ట్రైవ్ ప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు, కళాకారుల అభివృద్ధికి టాటా స్ట్రైవ్ (టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్) ప్రతినిధులతో మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. సంప్రదాయ కళాకారుల క్లస్టర్ల బలోపేతం, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఐటీఐల ఆధునికీకరణ, స్వయం సహాయక సంఘాల మహిళలకు నైపుణ్య శిక్షణ, బ్రాండింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారిశ్రామిక క్లస్టర్లలో ఎంఎస్ఎంఈల సామర్థ్యాన్ని పెంచేందుకు క్లస్టర్ డెవలప్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ ఐటీఐలను డ్యూయల్ వెట్ మోడల్ కింద అప్‌గ్రేడ్ చేసి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మన కళాకారుల నైపుణ్యం ప్రపంచ స్థాయికి చేర్చాలని టాటా స్ట్రైవ్ బృందానికి మంత్రి సూచించారు.

నీరాజనం

నీరా సేకరణపై గిరిజనులకు శిక్షణ

- గిరిజనుల ఆదాయ వనరుగా నీరా తాటి, జీలుగు స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు
- ఐటీడీఏ చర్యలు
- సేకరణపై శిక్షణ పూర్తి

రంపచోడవరం: ఏజెన్సీలో నివసించే గిరిజనులు పోడు వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడి జీవిస్తారు. వాటిపై వచ్చే కొద్దిపాటి ఆదాయంతోనే సరిపెట్టుకుంటారు. పట్టణాలు, మైదాన ప్రాంతాల వారితో పోల్చితే వారికి ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో అడవిలో దొరికే వాటితోనే వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని రంపచోడవరం ఐటీడీఏ చర్యలు చేపట్టింది.

పోలవరం జిల్లాలో తాటి, జీలుగు నీరా స్టాళ్ల ఏర్పాటు ద్వారా గిరిజనులు అభ్యున్నతి చెందేలా సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా రంపచోడవరం, మారేడుమిల్లి ప్రాంతాలలో నీరా స్టాళ్లు ఏర్పాటు చేయాలని అటవీశాఖ, ఉద్యానశాఖ అధికారులకు సూచనలు చేసింది. ఈ మేరకు రెండు శాఖలతో కలిసి స్టాళ్ల ఏర్పాటుపై పీవో చర్చించారు. జిల్లాలోని మారేడుమిల్లికి పర్యాటకుల తాకిడి పెరగడంతో స్థానికంగా లభించే నీరాను మార్కెట్ చేయాలనే లక్ష్యంతో అధికారుల ముందడుగు వేస్తున్నారు. పందిరి మామిడి ఉద్యాన పరిశోధన స్థానం ఇప్పటికే తాటితో వివిధ రకాలైన ఆహార ఉత్పత్తుల తయారీలో సత్ఫలితాలు సాధించింది.

స్టాళ్ల ఏర్పాటుకు..

మారేడుమిల్లిలో నీరా స్టాల్ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే అటవీశాఖ అందుకు తగిన ఏర్పాటు చేస్తోంది. మారేడుమిల్లి, వై.రామవరం అప్పర్ పార్ట్‌లో జీలుగు చెట్లు అధికంగా ఉండడంతో జీలుగు నీరాను ఎక్కువగా సేకరించే అవకాశం ఉంది. దీంతో వనవిహారీలో స్టాల్ ఏర్పాటుకు పరిశీలన చేయాలని ఉద్యానశాఖ అధికారులకు సూచించారు. అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో సుమారు 10 లక్షల జీలుగు చెట్లు ఉన్నట్లు అంచనా. ఒక జీలుగు చెట్టు ఆరు నుంచి ఎనిమిదేళ్ల వయసు తర్వాత నీరాను ఉత్పత్తి చేస్తుంది. దాదాపు 25 ఏళ్ల పాటు సేకరించవచ్చు. ఏడాదిలో వర్షాకాలం మినహా మిగిలిన అన్ని నెలల్లో గిరిజనులు నీరాను సేకరించవచ్చు.

లాభాలివే..

నీరాలో శరీరానికి కావాల్సిన సూక్ష్మపోషకాలు, ఖనిజ లవణాలు ఉంటాయి. ఇది ఒక ఎనర్జీ డ్రింక్ మాదిరిగా పనిచేస్తుంది. సహజ సిద్ధంగా లభించడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవు. హెచ్‌ఆర్ఎస్ కూలింగ్ టెక్నాలజీని గిరిజనులకు అందుబాటులోకి తీసుకురావడంతో నీరా సేకరణ సులభతరమైంది. చెట్ల నుంచి కూలింగ్ బాక్స్‌లోకి సేకరించడం వల్ల నీరా వస్తుంది. అదే నేరుగా సేకరిస్తే అది కల్లుగా మారుతుంది.

నీరా అంటే..

నీరా చూసేందుకు కొబ్బరి నీరులా ఉంటుంది. సూర్యోదయానికి ముందే చెట్టు నుంచి సేకరిస్తారు. అప్పుడే దానిలో పోషకాలు, ఔషధ గుణాలు బాగుంటాయి. సూర్యోదయానికి ముందే తాటి, జీలుగు చెట్ల గెలలను ట్యాపింగ్ చేసి, కవర్లను, కూలింగ్ క్యాన్లను ఏర్పాటు చేసి నీరాను సేకరిస్తారు.

ఈ ద్రవం ఎండలో ఉండే కల్లుగా మారిపోతుంది. కాబట్టి ఆ దశకు ముందుగానే కూలింగ్‌లో నీరాను సేకరిస్తారు. దీనితో వివిధ రకాల పదార్థాలను తయారు చేస్తారు.

లీటర్ రూ.150 మాత్రమే..

పందిరి మామిడి ఉద్యాన పరిశోధన స్థానం వారు 200 ఎంఎల్ నీరాను రూ.30 విక్రయించేలా నిర్ణయించారు. అంటే లీటరు రూ.150 వరకు ధర వస్తుంది. ఒక చెట్టు నుంచి రోజుకు 30 నుంచి 60 లీటర్ల జీలుగు నీరా వస్తుంది. ఇప్పటికే తాటితో 30 రకాల ఆహార ఉత్పత్తులను డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం అభివృద్ధి చేసింది. తాటి నీరా, తాటి బెల్లం, జెల్లీ, తాండ్ర, తేగల పిండి వంటి వాటిని తయారు చేసింది. అలాగే జీలుగు నీరాతో మూడు రకాల ఆహార ఉత్పత్తులను తయారు చేసింది.

దరఖాస్తు చేసుకోండి

రంపచోడవరం సమీపంలోని పందిరిమామిడిలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానంలో గల తాటి చెట్ల నుంచి నీరా సేకరణకు ఆసక్తి గల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు హెచ్‌ఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ పీసీ వెంగయ్య తెలిపారు. నీరా సేకరణ, బెల్లం తయారీ నేర్చుకొని ఉపాధి పొందేందుకు హెచ్‌ఆర్ఎస్‌లో సంప్రదించాలన్నారు. ఆసక్తి కలవారు 73826 33663, 08863 243577 నంబర్లను సంప్రదించాలన్నారు.

జీలుగు నీరా సేకరణ

నూరుపూడిలో గిరిజనులు సేకరించిన నీరా



నీరాతో తయారు చేసే ఆహార ఉత్పత్తులు

కుప్పం రెస్కో కమిటీ పదవీకాలం పొడిగింపు

సాక్షి, అమరావతి : చిత్తూరు జిల్లాలోని కుప్పం రూరల్ ఎలక్ట్రిక్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్(ఆర్ఈఎస్‌సీఓ–రెస్కో) చైర్మన్, వైస్ చైర్మన్, 13 మంది సభ్యులతో కలిపి నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ సభ్యులుగా ఉన్న 15 మంది పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

ఒకేషనల్ ట్రైనర్ల జీతాలు వెంటనే చెల్లించండి

సాక్షి, అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఒకేషనల్ ట్రైనర్లకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, సంక్రాంతి పూట కూడా వారు అప్పుల కోసం ఎదురు చూశారని అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి ఏజీఎస్ గణపతిరావు ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్.. మంత్రి సవిత

సాక్షి, అమరావతి : నేతన్నలకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నెలకు మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు.

మళ్లీ బతకాలన్న ఆశతో..

క్రయోజెనిక్స్ చాంబర్‌లో మృతదేహాలు భద్రం

- మైనస్ 196 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో మానవదేహాలు
- రక్తం స్థానంలో ‘క్రయోప్రొటెక్టెంట్’
- శరీరాన్నంతటినీ భద్రపర్చేందుకు రూ.2.5 కోట్ల వరకు ఖర్చు
- మెదడును మాత్రమే భద్రపర్చేందుకు రూ.కోటిన్నర
- అమెరికా, రష్యాల్లో ఈ ఖర్చుల కోసం లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీలు

సాక్షి, అమరావతి: మరణం అనేది జీవనానికి చివరి అంకమే. అయితే ఆధునిక సాంకేతికతపై అపారమైన నమ్మకం ఉన్న కొంతమంది ఈ భావనకే సవాల్ విసురుతున్నారు. ‘ఈరోజు కాకపోయినా వందల వేల ఏళ్ల తర్వాతైనా సైన్స్ మళ్లీ బ్రతికించగలదన్న ఆశతో’ తమ శరీరాలను భద్రపర్చుకుంటున్నారు. ఈ విధానమే క్రయోజెనిక్స్. సాధారణంగా ఎవరైనా చనిపోయాక అంత్యక్రియలు నిర్వహిస్తారు. మరికొంతమంది వైద్య పరిశోధనల కోసం తమ దేహాలను దానం చేస్తారు. కానీ, ప్రపంచంలోని కొంతమంది అత్యంత ధనవంతులు మాత్రం మరణించిన తర్వాత తమ శరీరాలను లేదా మెదడును అత్యాధునిక క్రయోజెనిక్స్ చాంబర్లలో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో గడ్డకట్టించి భద్రపర్చుకుంటూ భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటున్నారు.

ఖర్చు ఘనం..

క్రయోజెనిక్స్ అనేది శాస్త్రీయ ప్రక్రియ. మరణించిన వెంటనే, శరీరాన్ని అత్యంత వేగంగా మైనస్ 196 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో (లిక్విడ్ నైట్రోజన్) గడ్డకట్టిస్తారు. ఈ స్థాయిలో ఉష్ణోగ్రత ఉంటే, కణజాలంలో ఎలాంటి రసాయన మార్పులూ జరగవు. ఈ ప్రక్రియలో రక్తాన్ని పూర్తిగా బయటకు తీసి దాని స్థానంలో క్రయోప్రొటెక్టెంట్ అనే ద్రవాన్ని ప్రవేశపెడతారు. కణాలు దెబ్బతినకుండా, శరీరం లేదా మెదడును ‘కాలం నిలిపిన’ స్థితిలో భద్రపరుస్తారు. లిక్విడ్ నైట్రోజన్‌లో ఉన్న శరీరానికి కాలంతో సంబంధం ఉండదు. కణజాలం పాడయ్యే ప్రక్రియ పూర్తిగా ఆగిపోతుంది. ఇలా వందల, వేల ఏళ్లు భద్రపరచవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పూర్తి శరీరం భద్రపర్చాలంటే భారతీయ కరెన్సీలో రూ.1.60 కోట్ల నుంచి రూ.2.50 కోట్ల వరకు, మెదడు మాత్రమే భద్రపర్చాలంటే రూ.కోటిన్నరకు పైగా ఖర్చవుతుందని అంచనా. అమెరికా, రష్యా దేశాల్లో ఇందుకోసం ఇన్స్యూరెన్స్ కంపెనీలు కవరేజ్ కూడా కల్పిస్తుండటం విశేషం. ఇప్పటికే 500 మందికి పైగా మరణానంతరం తమ శరీరాలు, మెదడును ఈ క్రయోజెనిక్స్ చాంబర్స్‌లో భద్రపర్చుకున్నారు.

అధ్యయనాల్లో భిన్నాభిప్రాయాలు..

క్రయోజెనిక్స్ అంశంపై ఇటీవల కాలంలో ప్రపంచంలోని ప్రముఖ వర్సిటీలు, వైద్య పరిశోధన సంస్థలు అనేక అధ్యయనాలు చేస్తున్నాయి. అమెరికాలో ఆల్కార్ లైఫ్ ఎక్స్‌టెన్షన్ ఫౌండేషన్ (ఆరిజోనా), క్రయోజెనిక్స్ ఇన్‌స్టిట్యూట్ (మిచిగావ్)ల్లో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ (యూకే) జర్నల్ ఆఫ్ మెడికల్ ఎథిక్స్–2023తో పాటు హార్వర్డ్ మెడికల్ స్కూల్ (యూఎస్ఏ) తమ బ్రిటిష్ మెడికల్ జర్నల్–2023లో ప్రచురితమైన పరిశోధనా పత్రంలో ఈ క్రయోజెనిక్స్‌పై ప్రత్యేకంగా ప్రస్తావించాయి. అయితే కాలిఫోర్నియా వర్సిటీ న్యూరో సైన్స్‌పై జరిపిన అధ్యయనంలో మెదడును గడ్డకట్టిన తర్వాత జ్ఞాపకాలు, నాడి సంబంధాలు పూర్తి స్థాయిలో తిరిగి పనిచేయడం అత్యంత క్లిష్టమని పేర్కొంది. మాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ (జర్మనీ) తమ క్రయో బయోలజీ జర్నల్–2024లో కణజాలాన్ని గడ్డకట్టే ప్రక్రియలోనే సూక్ష్మస్థాయిలో నష్టం జరుగుతుందని పేర్కొంది. చిన్న అవయవాల పునరుద్ధరణ వరకే విజయం సాధ్యమైందని, పూర్తి మానవశరీర పునరుద్ధరణ ఇంకా సాధ్యం కాలేదని తెలిపింది.

క్రయోజెనిక్ ఛాంబర్‌లో భద్రపర్చిన మానవదేహాలు

ఏ దేశాల్లో ముందున్నాయి..

క్రయోజెనిక్స్ రంగంలో అమెరికా, రష్యా దేశాలు ముందున్నాయి. చైనా ఇటీవలే ఈ అంశంపై పరిశోధనలు సాగిస్తోంది. కెనడా, యూరప్, జర్మనీ, స్విట్జర్లాండ్, యూకేల్లో పరిమిత స్థాయిలో పరిశోధనలు జరుగుతుండగా, ఆస్ట్రేలియాలో ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ప్రపంచంలో అత్యధికంగా క్రయోజెనిక్ పేషెంట్లు (మరణానంతరం) ఉన్న దేశంగా అమెరికా రికార్డుల్లోకెక్కింది. ఆ తర్వాత రష్యా కూడా ఈ తరహా సదుపాయాలను కల్పించింది. రష్యాలోని క్రియోరస్ అనే సంస్థ పూర్తి శరీరం, మెదడు భద్రపరిచే సదుపాయం కలిగి ఉంది. సైన్స్‌పై అతి నమ్మకం, డబ్బు ఇచ్చే ధైర్యం..కోల్పోయేదేముందన్న భావన ఈ తరహా ప్రయోగాలకు పురిగొల్పుతుందంటున్నారు.

‘హలో’.. ఏడాది ఆగమ్మా!

రాష్ట్రంలో 9 జిల్లాల్లో 120 సెల్ టవర్ల ఏర్పాటుకు కార్యాచరణ

- డిజిటల్ భారత్ నిధి కింద రూ.120కోట్లు కేటాయించిన కేంద్రం
- అసలు నెట్‌వర్క్‌లేని 120 గ్రామాలు లక్ష్యంగా రెండో విడత ప్రణాళిక
- ఒక్క నెట్‌వర్క్ మాత్రమే ఉన్నవి కలిపి 414 గ్రామాలకు సేవల విస్తరణ
- 2025 డిసెంబర్ నాటికి ముగిసిన సెల్ టవర్ల ఏర్పాటు డెడ్‌లైన్
- ఏజెన్సీలో స్థల సేకరణ, అనుమతుల జాప్యంతో పూర్తికాని ప్రాజెక్ట్
- 2026 డిసెంబర్ వరకు తాజాగా గడువు పొడిగించిన కేంద్రం

సాక్షి, అమరావతి: ఏపీలోని అసలు మొబైల్ నెట్‌వర్క్ లేని గ్రామాల ప్రజలు మొబైల్‌లో మాట్లాడాలంటే మరో ఏడాది ఆగాల్సిందే. కేంద్రం విధించిన గడువులోగా సెల్ టవర్ల ఏర్పాటు పూర్తికాకపోవడమే ఇందుకు కారణం. దీంతో తాజాగా మరో ఏడాది గడువు కేంద్రం పొడిగించింది. దేశ వ్యాప్తంగా మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు, మొబైల్ నెట్‌వర్క్ వంటి కనీస సౌకర్యాలు లేని గ్రామాలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం 2023లో అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం(ఏబీపీ)కు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగానే ఏపీలోని ఏజెన్సీతోపాటు పలు జిల్లాల్లో మొబైల్ నెట్‌వర్క్ లేని సుమారు 1,700 గ్రామాలు ఉన్నట్టు అంచనా వేశారు. వాటిలో ఒక్క అల్లూరి జిల్లాలోనే వెయ్యికిపైగా గ్రామాలు ఉన్నట్టు గుర్తించారు. తొలి విడతలో 2024లో 313కి పైగా సెల్ టవర్లు(4జీ) ఏర్పాటు చేయడంతో దాదాపు 1,218 గ్రామాలు కవర్ అయ్యాయి. ఇందుకోసం సుమారు రూ.400కోట్లు ఖర్చు చేసి, జియో, ఎయిర్‌టెల్ కంపెనీలకు చెందిన సెల్ టవర్లను ఏర్పాటు చేశారు.

120 గ్రామాల్లో రూ.120 కోట్లతో..

రెండో విడతలో అసలు మొబైల్ నెట్‌వర్క్ లేని గ్రామాలను లక్ష్యంగా పెట్టుకుని కార్యాచరణ చేపట్టారు. దీనిలో భాగంగానే 120 గ్రామాలతోపాటు ఒక్క నెట్‌వర్క్ మాత్రమే ఉన్నవి కలిపి మొత్తం 414 గ్రామాలను గుర్తించారు. ఆ గ్రామాలు అనంతపురం, చిత్తూరు, ఏలూరు, కాకినాడ, కర్నూలు, పల్నాడు, నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్నాయి. 120 గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేయడం ద్వారా 414 గ్రామాలకు కూడా మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ సేవలు అందించేందుకు డిజిటల్ భారత్ నిధి(డీబీఎన్) ద్వారా కేంద్రం రూ.120 కోట్లు కేటాయించింది.

మరో ఏడాది గడువు పొడిగింపు..

సెల్ టవర్ల ఏర్పాటుకు ఉన్న అవరోధాలపై తాజాగా సమీక్షించిన కేంద్రం మరో ఏడాది గడువు పొడిగించింది. వాస్తవానికి 2025 డిసెంబర్ నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. భూ సేకరణ, అటవీ, తదితర అనుమతుల అవరోధాలతో టవర్ల ఏర్పాటు పూర్తవలేదు. ఇప్పటి వరకు 414 గ్రామాలను కవర్ చేస్తూ 120 గ్రామాల్లో సెల్ టవర్ల ఏర్పాటుకు సంబంధించి 42 ప్రదేశాల్లో సర్వే పూర్తయ్యింది. మరో 13 స్థలాలను టవర్ల ఏర్పాటు కోసం సంబంధిత టెలికం సంస్థలకు అప్పగించారు. దీంతో తాజా పరిస్థితిని సమీక్షించి 2026 డిసెంబర్ వరకు గడువు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది చివరి నాటికైనా అడవి బిడ్డలకు హలో అనే అవకాశం వస్తుందేమో చూడాలి.

మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మంత్రులు కొల్లు, సవిత, అచ్చెన్నాయుడు

సాక్షి, అమరావతి: మత్స్యకారులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత చెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్‌కాఫ్) చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో ఆక్వా రంగంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచేలా పనిచేయాలని సూచించారు. ఉద్యాన, ఆయిల్‌పామ్ రంగాల్లో సంస్కరణలను తెస్తున్నామని తెలిపారు. అలాగే, గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని ప్రైమ్‌హిల్ క్రెస్ట్ ప్రాంగణంలో ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గురువారం ప్రారంభించారు.

మాతృభాష వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో గిరిజన ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మాతృభాష విద్యా బోధన వలంటీర్లకు నెలకు రూ.26 వేలకు వేతనం పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.అశోక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ కార్యదర్శి ఎంఎం నాయక్‌ను గురువారం కలిసిన అశోక్, మాతృభాష వలంటీర్ నాయకులు నవీన్, కుసుమ కుమారి, శుభశ్రీ, లలిత, శాంతి, నాగమణి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏల పరిధిలో పనిచేస్తున్న 1,121 మంది వలంటీర్లను ఆదుకోవాలని కోరారు.



పద్మశ్రీ (2026) పురస్కారానికి ఎంపికైన ప్రొఫెసర్ డా. ఎన్. పుణ్యమూర్తి

90% పశు వ్యాధుల చికిత్సలో యాంటీబయాటిక్స్ అవసరం లేదు!

***

సంప్రదాయ ఆయుర్వేద చికిత్సలతోనే ఎన్నో రకాల పశు వ్యాధులకు 90% ఖచ్చితత్వంతో చికిత్స

***

ఎత్నో వెటర్నరీ మెడిసిన్ ప్రాక్టీసెస్ (ఈవీపీ) నిపుణులు ప్రొఫెసర్ డా. ఎన్. పుణ్యమూర్తితో ఇంటర్వ్యూ 2024 నవంబర్ 12న 'సాక్షి సాగుబడి'లో ప్రచురితం

***

2026లో ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో ఇంటర్వ్యూ పునర్ముద్రణ

తమిళనాడుకు చెందిన విశ్రాంత పశు వైద్య ఆచార్యుడు డా. ఎన్. పుణ్యమూర్తి గత 20 ఏళ్లుగా పశువైద్యంలో సంప్రదాయ విజ్ఞానంపై ఆయన పరిశోధనలు చేస్తూ ప్రఖ్యాతి పొందారు. పశువైద్యంలో సంప్రదాయ ఆయుర్వేద చికిత్సా పద్ధతుల (ఎత్నోవెటరినరీ ప్రాక్టీసెస్ -ఈవీపీల) ద్వారా యాంటీబయాటిక్స్ వాడకాన్ని 90% తగ్గించవచ్చంటున్నారు. పొదుగువాపు సహా 42 పశువ్యాధులను 3-5 రోజుల్లో 90% ఖచ్చితత్వంతో తగ్గిస్తున్నాయని రుజువైంది. జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్.డి.డి.బి) దేశవ్యాప్తంగా వీటిని పశువైద్యంలో భాగం చేసింది. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ (ఎ.ఎం.ఆర్.) సమస్యను అధిగమించాలన్నా, యాంటిబయాటిక్స్‌ను రక్షించుకోవాలన్నా సంప్రదాయ పశువైద్యమే మేలైన మార్గమని ప్రొ. పుణ్యమూర్తి స్పష్టం చేస్తున్నారు. 'గోసంజీవని' ఆంగ్ల పుస్తకావిష్కరణ సభలో పాల్గొనేందుకు 2024 నవంబర్‌లో హైదరాబాద్ వచ్చిన ప్రొ. పుణ్యమూర్తితో 'సాక్షి సాగుబడి' ముచ్చటించింది. తాజాగా పద్మశ్రీ పురస్కారానికి ఆయన ఎంపికైన సందర్భంగా అప్పటి ఇంటర్వ్యూతో పాటు.. కొన్ని పశువ్యాధులకు ప్రొ. పుణ్యమూర్తి సూచిస్తున్న సంప్రదాయ చికిత్సలను కూడా ఇక్కడ పొందుపరుస్తున్నాం..

– నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

● అల్లోపతి పశువైద్య శాస్త్రంలో ప్రొఫెసర్ అయిన మీ దృష్టి సంప్రదాయ ఆయుర్వేద పశు వైద్య (ఈవీపీ) పద్ధతుల వైపు ఎలా మళ్లింది?

పశువైద్యానికి సంబంధించి ఇప్పుడున్న వ్యవస్థ అరకొరగా ఉందని నా అభిప్రాయం. ప్రతి పశువుకు ఆరోగ్య సేవలు అందాలి. వనరులు రైతులకు తక్కువ ఖర్చుతో పరిసరాల్లోనే అందుబాటులో ఉండాలి. చికిత్సకు పొందబోయే ఫలితంపై ఖచ్చితమైన అంచనా ఉండాలి. అల్లోపతి పశువైద్య వ్యవస్థలో ఇవి లోపించాయి. ఎంత ఖచ్చితంగా ఫలితం వస్తుందో చెప్పలేం. అందువల్లే ఆయుర్వేదం, సంప్రదాయ సిద్ధ వైద్య రీతులను 2001 నుంచి అధ్యయనం చేశా. 20 ఏళ్ల నుంచి ఈవీపీ పద్ధతులపై పనిచేస్తున్నాం. 42 పశువ్యాధులకు చికిత్సా పద్ధతులను అభివృద్ధి చేశాం. మేం సూచించిన ఇంట్లోని దినుసులతో రైతులే స్వయంగా ఈ మందులను తయారు చేసుకొని పశువైద్యం చేసుకుంటున్నారు. స్వల్ప ఖర్చుతోనే 3–5 రోజుల్లోనే 80–90% పశువ్యాధులు ఖచ్చితంగా తగ్గిపోతున్నాయి. ఇది శాస్త్రీయంగా నిర్ధారణ అయిన సంప్రదాయ చికిత్స పద్ధతి. అందువల్లే ఈ సంప్రదాయ చికిత్సను జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్.డి.డి.బి.) అంగీకరించింది. 2016లో నన్ను సంప్రదించింది. అప్పటి నుంచి 12 రాష్ట్రాల్లో మిల్క్ యూనియన్లతో కలసి పనిచేస్తున్నాం. పశువైద్యులకు, పాడి రైతులకు శిక్షణ ఇచ్చాం. అయితే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 9 రాష్ట్రాల్లో ఈవీపి పద్ధతుల్లో పశువైద్యం జరుగుతోంది.

● పొదుగు వాపు నమ్మకంగా తగ్గిపోతుందా?

తప్పకుండా తగ్గిపోతుంది. ఎన్.డి.డి.బి. పరిధిలోనే వేలాది రైతుల అనుభవాలే ఇందుకు నిదర్శనం. పొదుగు వాపు నుంచి గాంగ్రీన్ వరకు 10 రకాల పొదుగు సంబంధిత జబ్బులు వస్తుంటాయి. గాంగ్రీన్ మినహా మిగతా 9 రకాల పశువ్యాధులను 3–5 రోజుల్లోనే ఈవీపీ వైద్యం ద్వారా సమర్థవంతంగా 85–90% కేసుల్లో శాశ్వతంగా తగ్గించవచ్చని నిరూపితమైంది. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో సిక్కింలో డాక్టర్లకు శిక్షణ ఇచ్చాం. బీహార్‌లో పశు సఖిలకు శిక్షణ ఇచ్చాం. భారత ప్రభుత్వం కూడా ఎత్నో వెటరినరీ జ్ఞానాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావటం ప్రారంభించింది. పశువైద్యంలో డిగ్రీ కోర్సు (బీవీఎస్సీ) సిలబస్‌లోకి ప్రభుత్వం చేర్చింది.

● అంతర్జాతీయంగా యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) సమస్యను పరిష్కరించేందుకు ఈవీపీ చికిత్సలు ఉపయోపడతాయా?

ప్రపంచవ్యాప్తంగా అందరూ యాంటీబయాటిక్ ఔషధాలను పశువైద్యంలో తగ్గించాలంటున్నారు. అయితే, వీటికి ప్రత్యామ్నాయ మందుల్ని సూచించలేకపోతున్నారు. ఇండియాకున్న బలమైన సంప్రదాయ విజ్ఞానం పెద్ద ఆస్థి. ఈవీపీ పద్ధతులను ఉగాండా, ఇథియోపియాలో రైతులకు శిక్షణ ఇచ్చాం. అమలు చేయటం సులభం కాబట్టి ఆయా దేశాల్లో రైతులు సత్ఫలితాలు సాధించారు. నెదర్లాండ్స్ దేశంతో, వాగనింగన్ విశ్వవిద్యాలయంతో కలసి పనిచేస్తున్నాం. పశువైద్యులకు శిక్షణ ఇచ్చాం.

● ఆహార వ్యవసాయ సంస్థ (యు.ఎన్. ఎఫ్.ఎ.ఓ.) గుర్తించిందా?

ఐక్యరాజ్యసమితికి చెందిన ఎఫ్.ఎ.ఓ. కేంద్ర పశుసంవర్థక శాఖతో కలసి ఇటీవలే 'స్టాండర్డ్ వెటరినరీ ట్రీట్‌మెంట్ గైడ్‌లైన్స్'ను విడుదల చేసింది. ఇందులో కూడా ఈవీపీ సంప్రదాయ చికిత్సా పద్ధతులను చేర్చింది. కాబట్టి, అల్లోపతి పశువైద్య చికిత్సా పద్ధతి ఆధిపత్యం గురించో, మరో పద్ధతి ఆధిపత్యం నిరూపణ గురించో మనం మాట్లాడటం లేదు. ఒక జబ్బుకు చికిత్స అందించే సమయంలో పశువైద్యులకు, రైతులకు అనేక రకాల చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉండేలా చూడాలంటున్నాం. ఇప్పటికే అమల్లో ఉన్న అల్లోపతి పశువైద్య చికిత్సా పద్ధతిని తీసివేసి సంప్రదాయ మూలికా వైద్య పద్ధతులను ఆచరణలోకి తేవాలని మేం అనుకోవటం లేదు. ఎవరూ తప్పుగా అర్థం చేసుకోకండి. నేనూ అల్లోపతి పశువైద్య శాస్త్రం చదువుకున్నవాడినే. రోగ నిర్ధారణకు అల్లోపతి జ్ఞానాన్ని, చికిత్సకు సంప్రదాయ పద్ధతిని వాడుతూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాం.

● యాంటీబయాటిక్స్ వాడకం తగ్గుతుందా?

పొదుగు వాపు వ్యాధి చికిత్సలో కూడా 90% కేసులలో యాంటీబయాటిక్ మందులను వాడాల్సిన అవసరం లేదు. వైద్యులు దూరంలో ఉన్న పశువులకు కూడా టెలిమెడిసిన్ వ్యవస్థ ద్వారా సత్వర చికిత్సను అందించడానికి ఈవిఎం చికిత్సా పద్ధతులు ఎంతో అనువైనవి. ఇతర వైద్య పద్ధతుల్లో ఇది వీలు కాదు. రైతులు నేర్చుకొని, అవసరం వచ్చినప్పుడు తమంతట తాము ఆచరించదగిన గొప్ప పద్ధతి ఎత్నోవెటరినరీ మెడిసిన్. పశువులకు గాలికుంటు వ్యాధి(ఎఫ్.ఎం.డి.) వంటి అంటువ్యాధులు ప్రబలినప్పుడు ఫోన్ ద్వారా రైతులకు సూచనలు ఇచ్చి చికిత్స చేయవచ్చు. గత 35–40 ఏళ్లలో ఏ ఒక్క కొత్త యాంటీ బయాటిక్‌ను తయారు చేసుకోలేకపోయాం. అదే సమయంలో మనుషుల చికిత్సకు వాడాల్సిన అనేక యాంటీ బయాటిక్స్‌ను పశు వైద్యంలో విస్తృతంగా వాడటంతో ఆ యాంటీబయాటిక్స్‌కు రోగకారక క్రిముల నిరోధకత (మల్టిపుల్ డ్రగ్ రెసిస్టెన్స్)ను పెంపొందించుకున్నాయి. దీంతో ఆ యాంటీబయాటిక్స్ పనిచేయక మనుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. యాంటీబయాటిక్ ఔషధాలను మనం రక్షించుకోవాలి. యాంటీబయాటిక్ ఔషధాల జోలికి పోకుండానే పశువుల్లో జ్వరం, విరేచనాలు వంటి సాధారణ జబ్బులకు వైద్యం చేయటానికి ప్రత్యామ్నాయ చికిత్సా పద్ధతులను ఆచరించాలి.

● దేశీ ఆవులు, సంకరజాతి ఆవులు, బర్రెలు అన్నిటికీ ఈ వైద్యం పనిచేస్తుందా?

ఏ జాతి పశువులకైనా తప్పకుండా పనిచేస్తుంది. సంకర జాతి ఆవుల్లో మాదిరిగా అధిక పాలు ఇచ్చే సాహివాల్ ఆవుల్లోనూ పొదుగు సంబంధిత సమస్యలు ఎక్కువే. వీటన్నిటికీ ఈవీపీలో నమ్మదగిన పరిష్కారం ఉంది. కృష్ణా మిల్క్ యూనియన్‌లో పాడి రైతులు ఈవీపీల పొదుగువాపు తదితర జబ్బులతో పాటు వంధ్యత్వం వంటి సమస్యలను సైతం అధిగమించారు.

● కోళ్ల వ్యాధులకు కూడా..?

కోళ్ల ఫారాల్లో కూడా ఈవీపీ చికిత్సలు అద్భుతంగా పని చేస్తున్నాయి. నేల ఉసిరి (భూమి ఆమ్ల), జిలకర్ర కలిపి నూరి, ఉండలు చేసి.. గంట గంటకు కొక్కెర సోకిన కోళ్లకు తినిపిస్తే 1–2 రోజుల్లోనే తగ్గిపోతుంది. ఇలా ఏ జాతి పశువులైనా, కోళ్లయినా, బాతులైనా.. వాటికి ఇతర ఔషధాల మాదిరిగానే ఈవిఎం మందులను కూడా తయారు చేసుకోవచ్చు.

● సేంద్రియ పాల ఉత్పత్తికి ఈవీపీలు దోహదం చేస్తాయా?

నిస్సందేహంగా. అంతర్జాతీయంగా ఇటీవల 'మెడిసినల్ అగ్రోఎకాలజీ' భావన బలం పుంజుకుంటున్నది. పంటలనే కాదు పశువులను కూడా రసాయనాల్లేకుండా పెంచటమే ఇందులో ముఖ్యాంశం.

పొదుగు వాపు కలబంద, పసుపు పేస్టుతో చికిత్స

పశువ్యాధుల్లో అత్యధికంగా (29%) పొదుగుకు సంబంధించినవే. 9 రాష్ట్రాల్లో 24 పాల సహకార సంఘాల ద్వారా 92,917 పశువులకు పొదుగు వాపు వ్యాధికి కలబంద, పసుపు పేస్టు వాడారు. 78 శాతం పశువుల్లో అంటే 72,129 పశువుల్లో పొదుగువాపు పూర్తిగా తగ్గిపోయిందని ప్రభుత్వం ప్రకటించింది.

పొదుగు వాపునకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స పద్ధతులు రెండు విధాలుగా ఉన్నాయి. ఒకటి నీటితో దినుసులు కలిపి పొదుగుకు పూసే పద్ధతి. రెండోది నూనెతో కలిపి పూసేది. ఈ రెండిటి గురించి తెలుసుకుందాం.

నీటితో కలిపి వాడే మందు తయారీకి ఒక రోజుకు కావలసిన పదార్థాలు :

కలబంద ఆకులు 250 గ్రాములు; పసుపు పొడి 50 గ్రాములు

సున్నం 15 గ్రాములు; నిమ్మకాయలు 6

పొదుగుకు పేస్టు రాసే పద్ధతి :

కలబంద ఆకుల ముళ్లు తీసివేసి, తొక్కతోపాటుగానే చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వీటిని పసుపు పొడి, సున్నంతో కలిపి మిక్సీలో వేసి లేదా రోటిలో రుబ్బి.. ఎర్ర రంగు పేస్టును తయారు చేయాలి. ఈ పేస్టుకు 200 ఎం.ఎల్. నీటిని కలిపి పలుచన చేయాలి. పొదుగువాపు వ్యాధికి గురైన పశువు పొదుగును నీటితో శుభ్రంగా కడిగి ఆరబెట్టిలి. ఆ తర్వాత నీటిలో కలిపిన ఈ పేస్టును పొదుగుపై అరచేతితో గట్టిగా నొక్కుతూ గుండ్రంగా తిప్పుతూ పొదుగు అంతా రాయాలి. ఇలా రోజుకు పది సార్లు (నూనె కలిపిన పేస్టు అయితే రోజుకు 3 సార్లు సరిపోతుంది).. ఐదు రోజుల పాటు రాయాలి. దీనితోపాటు 2 నిమ్మకాయలను ముక్కలు చేసి రోజుకు 3 సార్లు పశువుకు తినిపించాలి. ఇలా మూడు రోజుల దాకా తినిపించాలి.

నూనెతో కలిపిన పేస్టు వాడే విధానం:

కలబంద, పసుపు, సున్నంతో తయారు చేసిన పేస్టులో నీటిని కలిపి గానీ లేదా నూనెను కలిపి గానీ రాయవచ్చు. నూనెతో కలిపి రాసేటప్పుడు రోజుకు 3 సార్లు రాస్తే చాలు(నీటితో కలిపి రాస్తే.. రోజుకు 10 సార్లు రాయాలి).

గుప్పెడు పేస్టులో 200 ఎం.ఎల్. ఆవ నూనె లేదా నువ్వుల నూనెను కలిపి పలచన చెయ్యాలి. నూనెలో కలిపిన పేస్టును రోజుకు 3 సార్లు అరచేతితో గట్టిగా వత్తుతూ గుండ్రంగా తిప్పుతూ రాయాలి. ఇలా 5 రోజుల పాటు రాయాలి. పొదుగుకు, వాపు వచ్చిన లేదా వాపు లేని రొమ్ములకు కూడా రాయాలి. పేస్టును పొదుగు అంతటా రాయాలి.

ఈ సాంప్రదాయ చికిత్సపై తెలుగు వీడియోలు National Dairy Development Board యూట్యూబ్ ఛానల్‌లో ఉన్నాయి. ఇలా వెతకండి..

Ethno-veterinary formulation (water-based) for Mastitis (Telugu)

Ethno-veterinary formulation (oil-based) for Mastitis (Telugu)

కడుపు ఉబ్బరం / అజీర్ణం

పశువుల్లో 'కడుపు ఉబ్బరం/అజీర్ణం' సమస్యకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

కావలసిన పదార్థాలు : ఉల్లి-100 గ్రాములు, వెల్లుల్లి-10 గ్రాములు, ఎండు మిరపకాయలు-2, జీలకర్ర-10 గ్రాములు, పసుపు-10 గ్రాములు, బెల్లం-100 గ్రాములు, మిరియాలు-10 గ్రాములు, తమలపాకులు-10, అల్లం-100 గ్రాములు.. ఇవన్నీ ఒక్క పశువుకు, ఒక్క రోజు సంప్రదాయ చికిత్సకు సరిపోయే దినుసులు.

తయారు చేసే విధానం: ● ముందుగా మిరియాలు, జీలకర్రను ఒక గంట సేపు నీటిలో నానబెట్టాలి. మిరియాలు, జీలకర్ర, పసుపు, మిరపకాయలను మిక్సీలో వేసి ఆడించాలి. ● తరువాత మిగిలిన పదార్థాలను కలిపి మిక్సీలో ఆడించి పేస్టును తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమానికి 100 గ్రాముల బెల్లం తురుము కలిపి ఉండలుగా చేయాలి.

వాడే విధానం : ఆ ఉండలను రోజుకు 3 నుంచి 4 సార్లు చొప్పున వరుసగా 3 రోజులు కడుపు ఉబ్బరం/ అజీర్ణం సమస్యతో బాధపడుతున్న పశువుకు తినిపించండి.

జ్వరం

పశువుల్లో 'జ్వరం' సమస్యకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

కావలసిన పదార్థాలు : వెల్లుల్లి : 2 రెబ్బలు, ధనియాలు-10 గ్రాములు, జీలకర్ర-10 గ్రాములు, తులసి ఆకులు ఒక గుప్పెడు, బిర్యానీ ఆకులు -10 గ్రాములు, మిరియాలు-10 గ్రాములు, తమలపాకులు-5, ఉల్లిపాయలు-2, పసుపు-10 గ్రాములు, నేలవేము ఆకుల పొడి -20 గ్రాములు, సబ్జా ఆకులు చారెడు, వేప ఆకులు చారెడు, బెల్లం-100 గ్రాములు.

తయారు చేసే విధానం: ● జీలకర్ర, మిరియాలు, దనియాలను 15 నిమిషాలు నీటిలో నానబెట్టాలి. ● అన్ని పరదార్థాలను మిక్సీలో వేసి ఆడించాలి. ఆ మిశ్రమం పేస్టుగా తయారవుతుంది.

వాడే విధానం : ఇలా తయారు చేసిన పేస్టును చిన్న మోతాదులో పొద్దున, సాయంత్రం తినిపించాలి.

పారుడు/ అతిసార వ్యాధి

'పారుడు వ్యాధి (విరేచనాలు/అతిసారం)'కి సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

కావలసిన పదార్థాలు : మెంతులు -10 గ్రాములు, ఉల్లి-1, వెల్లుల్లి-1 రెబ్బ, జీలకర్ర -10 గ్రా, పసుపు-10 గ్రా, కరివేపాకు- చారెడు, గసగసాలు-5 గ్రా, మిరియాలు-10 గ్రా, బెల్లం-100 గ్రా, ఇంగువ-5 గ్రా. **తయారు చేసే విధానం:** ● జీలకర్ర, మెంతులు, గసగసాలు, ఇంగువ, మిరియాలు, పసుపును తీసుకొని ముందుగా వేయించాలి. ● తరువాత వాటిని నూరాలి. ● ఆ పేస్టును ఉల్లి, వెల్లుల్లి, కరివేపాకు, బెల్లంను కలిపి మరలా మెత్తగా నూరాలి. **వాడే విధానం :** ● ఈ పేస్టును ఉండలుగా చేయాలి. ● ఈ మిశ్రమాన్ని పశువు దవడలో ఉంచాలి. ఈ మందును రోజుకు ఒకసారి చొప్పున 1-3 రోజులు పెట్టాలి.

గాలికుంటు వ్యాధి

'పశువుల్లో గాలికుంటు వ్యాధి/కాలి పుండ్ల' సమస్యకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

కావలసిన పదార్థాలు : మూర్కొండ ఆకులు చారెడు, వెల్లుల్లి 10 రెబ్బలు, వేప ఆకులు చారెడు, కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనె 200 మి.లీ., పసుపు 20 గ్రా., గోరింటాకు చారెడు, తులసి ఆకులు చారెడు.

తయారు చేసే విధానం: ● దినుసులు అన్నింటినీ కలిపి బాగా రుబ్బాలి. ● ఈ మిశ్రమానికి 250 మి.లీ.ల కొబ్బరి లేదా నువ్వుల నూనె కలిపి మరిగించి చల్లార్చాలి. **చికిత్స చేసే పద్ధతి :** ● పుండ్లను శుభ్రంగా కడగాలి. పుండ్లపై మందును రాయాలి. శుభ్రమైన గాజుగుడ్డతో కట్టు కట్టవచ్చు. ● ఒకవేళ పుండ్లలో పురుగులు ఉంటే, మొదటి రోజు కొబ్బరి నూనెలో కర్పూరం కలిపి రాస్తే లేదా సీతాఫలం గుజ్జును రాస్తే పురుగులు పోతాయి. తరువాత పై మిశ్రమాన్ని యథావిధిగా పుండ్లపై రాయాలి.

తిరిగి పొర్లే సమస్య

'పాడి పశువుల్లో తిరిగి పొర్లే సమస్య'(రిపీట్ బ్రీడింగ్)కు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

పాడి పశువు తిరిగి పొర్లుతూ ఉండటం, సకాలంలో చూడి కట్టకపోవటం పాడి రైతులను ఆర్థికంగా నష్టపరిచే ఒకానొక ముఖ్య సమస్య. పాడి రైతులు ఆర్థికంగా లాభపడాలంటే ఏడాదికో దూడను పొందాలి. కలబంద, నల్లేరు, ముల్లంగి, మునగాకు, పసుపు, కరివేపాకు తదితర దినుసులను 5 రోజులు తినిపించడం ద్వారా ఈ సమస్యకు చికిత్స చేసి చక్కని ఫలితం పొందవచ్చు.

ఈ మొత్తం సామగ్రి ఒక రోజు కోసం.. కలబంద ఒక ఆకు, ముల్లంగి ఒకటి, మునగాకు నాలుగు గుప్పిళ్లు, నల్లేరు కాండం నాలుగు గుప్పిళ్లు, కరివేపాకు నాలుగు గుప్పిళ్లు, ఇంకా పసుపు పొడి 5 గ్రాములు అవసరం ఉంది. వీటిని అన్నీ కలిపి తినిపించకూడదు. ఒకదాని తర్వాత మరొకటి వరుస క్రమంలో తినిపించాలి.

ఇప్పుడు ఎలా వాడాలో చూద్దాం.. ఎద అయిన మొదటి లేదా రెండో రోజు చికిత్స ఆరంభించండి. రోజుకు ఒకసారి.. తాజాగా ఉండే ఒక ముల్లంగి దుంపను ముక్కలు చేసి బెల్లం లేదా ఉప్పుతో పాటు ప్రతి రోజూ 5 రోజుల వరకు తినిపించండి. ఆ తర్వాత కొద్దిసేపటికి కలబంద ఒక ఆకును (ఆకు చివర్లలో ముళ్లు కత్తిరించి తీసేసి, ముక్కలుగా కోసి).. ప్రతి రోజూ నాలుగు రోజుల దాకా తినిపించండి. దీని తర్వాత మునగ ఆకులు.. నాలుగు గుప్పిళ్లు ప్రతి రోజూ నాలుగు రోజుల దాకా తినిపించండి. నాలుగు గుప్పిళ్లు నల్లేరు కాండం ముక్కలను ప్రతి రోజూ నాలుగు రోజుల దాకా తినిపించండి. దీని తర్వాత నాలుగు గుప్పిళ్లు కరివేపాకును 5 గుప్పిళ్ల పసుపు పొడిని కలిపి నాలుగు రోజుల దాకా తినిపించండి. మొదట ఇలా చేసిన తర్వాత కూడా పశువు చూడి కట్టకపోతే.. ఇదే చికిత్సను మరో ఐదు రోజులు తిరిగి చెయ్యండి.

పొంగు, మొటిమలు చర్మం పగలటం

'పాడి పశువుల పొదుగులో పొంగు, మొటిమలు, చర్మం పగలటం' సమస్యలకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

వెల్లుల్లి + పసుపు + జీలకర్ర + తులసి + వేప + వెన్న..

పాడి పశువుల పొదుగులో పొంగు, మొటిమలు, చర్మం పగలటం వంటి సమస్యల చికిత్సకు.. వెల్లుల్లి 5 పాయలు, పసుపు పొడి 10 గ్రాములు, జీలకర్ర 15 గ్రాములు, తులసి ఆకులు గుప్పెడు, వేప ఆకులు గుప్పెడు, వెన్న లేదా నెయ్యి 50 గ్రాములు అవసరమవుతాయి.

చికిత్సకు మందును తయారు చేసే విధానం:

జీలకర్రను 15 నిమిషాల పాటు నీటిలో నానబెట్టండి. సిద్ధం చేసుకున్న పై దినుసులు అన్నిటినీ రోట్లో దంచి లేదా మిక్సీలో వేసి గుజ్జులాగా చెయ్యండి. ఇప్పుడు ఇందులో వెన్న లేదా నెయ్యి వేసి బాగా కలపండి.

చికిత్స చేసే పద్ధతి :

వెల్లుల్లి, పసుపు, జీలకర్ర, తులసి ఆకులు, వేప ఆకులు, నెయ్యి లేదా వెన్నలతో సిద్ధం చేసుకున్న మిశ్రమాన్ని పొంగు, మొటిమలు, చర్మం పగలటం వంటి సమస్యలు ఉన్న పశువు పొదుగుపై చేతితో రాయండి. ఈ మిశ్రమాన్ని రాయడానికి ముందు పశువు పొదుగును నీటితో శుభ్రంగా కడిగి, ఆరబెట్టండి. ఈ మిశ్రమాన్ని పొంగు, మొటిమలు ఉన్న చోట, చర్మం పగిలిన చోట నిండుగా రాయండి. ఈ సమస్యలు పూర్తిగా పోయే వరకు రోజుకో సారి రాస్తూ ఉండండి.

క్రిముల సమస్య (డీ వార్మింగ్)

'క్రిముల సమస్య నివారణ (డీ వార్మింగ్)'కు సంప్రదాయ ఆయుర్వేద చికిత్స.

ఉల్లి + వెల్లుల్లి + ఆవాలు + వేపాకులు..

పశువులకు కడుపులో క్రిముల సమస్య ఉంటే గనక ఉల్లి పాయ 1, వెల్లుల్లి 5 పాయలు, ఆవాలు 10 గ్రాములు, వేపాకులు గుప్పెడు, జీలకర్ర 10 గ్రాములు, కాకర కాయ 50 గ్రాములు, పసుపు పొడి 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, అరటి కాండం 100 గ్రాములు, ద్రోణ్ పుష్పీ గుప్పెడుతోపాటు బెల్లం 100 గ్రాములు తీసుకోండి. ఈ అన్ని సామగ్రి ఒక్క రోజు చికిత్స కోసం.

చికిత్సకు మందును తయారు చేసే విధానం:

మందు తయారు చేయడానికి మిరియాలు, జీలకర్ర, ఆవాలను 30 నిమిషాల పాటు నీటిలో నానబెట్టండి. అన్ని సామగ్రులను కలిపి దంచండి లేదా మిక్సీలో వేయండి. అలా ఒక పేస్ట్ తయారు చేయండి. ఇంకా ఇందులో బెల్లం, పసుపు పొడి కలిపి చిన్న చిన్న లడ్డూలుగా చేయండి.

చికిత్స చేసే పద్ధతి :

అలా తయారైన లడ్డూలను కొద్దిగా ఉప్పుతో పాటు రోజుకు ఒకసారి పశువుకు తినిపించండి. క్రిముల సమస్య ఉన్న ప్రతి పశువుకు 3 రోజుల వరకు తినిపించాలి.

బిజినెస్ రీల్

30 బోయింగ్ విమానాలకు ఎయిరిండియా ఆర్డరు..

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంధనం ఆదా చేసే 737 మ్యాక్స్ రకానికి చెందిన మరో 30 బోయింగ్ విమానాల కోసం ఎయిరిండియా ఆర్డరిచ్చింది. దీనితో బోయింగ్‌కి మొత్తం కలిపి దాదాపు 200 విమానాలకు ఆర్డరిచ్చినట్లవుతుంది. మరోవైపు, ఏ321 రకానికి చెందిన 200 విమానాల కోసం ఎయిర్‌బస్‌కి ఇచ్చిన ఆర్డర్‌లో ఎయిరిండియా స్వల్ప మార్పులు చేసింది. ఇందులో 15 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అధునాతన ఎ321ఎక్స్‌ఎల్‌ఆర్ (ఎక్స్‌ట్రా లాంగ్ రేంజ్) వేరియంట్‌కి మార్చుకుంటున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇవి 2029–2030 మధ్యలో డెలివర్ అయ్యే అవకాశం ఉందని వివరించింది. ఇంధనం ఆదా చేసే ఏ321 ఎక్స్‌ఎల్‌ఆర్ విమానాలకు దాదాపు 8,700 కి.మీ. రేంజి ఉంటుంది.

స్కైషిప్పర్ కార్గో డ్రోన్ ఆవిష్కరించిన ఏకేఎస్‌ఐ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఏకేఎస్‌ఐ ఏరోస్పేస్ గ్రూప్ తాజాగా స్కైషిప్పర్ కార్గో డ్రోన్, స్కైవింగ్ 90 క్వాడ్‌కాప్టర్ ఉత్పత్తులను ఆవిష్కరించింది. వాణిజ్య, వైద్య, లాజిస్టిక్స్ పరిశ్రమలకు అనువుగా ఉండేలా స్కైషిప్పర్‌ని తీర్చిదిద్దినట్లు గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్పిత్ చందోక్ తెలిపారు. నిఘా సర్వీసులు మొదలైన వాటి కోసం స్కైవింగ్ 90 ఉపయోగపడుతుందని వివరించారు. ప్రస్తుతం తమ చేతిలో రూ. 171 కోట్ల విలువ చేసే ఆర్డర్లు ఉన్నాయని సంస్థ సీబీవో విశాల్ సిన్హా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 20 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. బీ2బీ (బిజినెస్ టు బిజినెస్) ప్రాతిపదికన డ్రోన్లను అందిస్తున్నట్లు తెలిపారు.

ఆమ్నిపోల్ గ్రూప్‌తో శక్తి ఏవియేషన్ ఎంవోయూ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: చెక్ రిపబ్లిక్‌కి చెందిన ఆమ్నిపోల్ గ్రూప్ సంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ ఇండస్ట్రీస్‌తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు శక్తి ఏవియేషన్ అండ్ డిఫెన్స్ సిస్టమ్స్ వెల్లడించింది. అధునాతన ఎల్410 రకం కొత్త తరం 19 సీటర్ టర్బోప్రాప్ విమానాలను భారత్‌లో ప్రవేశపెట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించింది. ప్రస్తుతం దేశీయంగా వీటి మార్కెట్‌ను మదింపు చేస్తున్నామని శక్తి ఏవియేషన్ చైర్మన్ ఎం మాణిక్యం, ఆమ్నిపోల్ గ్రూప్ చైర్మన్ ఆర్టెం మోవ్‌సెస్యాన్ తెలిపారు. తక్కువ దూరం ఉండే రన్‌వేలపైనా పని చేసే ఈ విమానాలను అవసరాన్ని బట్టి అంబులెన్సు, కార్గో సేవలకూ అనుగుణంగా మార్చుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీకి అనువుగా ఉంటాయన్నారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

30-1-2026

విశాఖ	515–00
చిత్తూరు	573–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515–00
విజయవాడ	550–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	515–00
వరంగల్	517–00
రిటైల్ ధర	5.75

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
NTPC	349	2.9
ADANIPORTS	1,456.00	2.69
ONGC	257.09	2.61
POWERGRID	295.25	2.43
JSWSTEEL	1,212.60	2.4

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
DRREDDY	1,258.40	-2.4
COALINDIA	382.95	-2.16
BEL	407.6	-1.44
ETERNAL	330.65	-1.18
M&M	3,539.50	-1.11

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	11,670
ఎన్ఎస్ఈ	1,54,577
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,90,381
ఎఫ్ఐఐ	- 394
డీఐఐ	+ 2,639

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	$ క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	66.50	$ 63.21
బ్రెంట్	69.68	$ 67.37

కమర్షియల్ విమానాలు మూడు రెట్లు వృద్ధి

- 2035 నాటికి 2,250కి చేరిక
- 9.5 బిలియన్ డాలర్లకు ఎంఆర్‌వో మార్కెట్
- భారత్‌పై ఎయిర్‌బస్ అంచనా
- ప్రస్తుతం 1,250 విమానాల ఆర్డర్ల బ్యాక్‌లాగ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మూడో అతి పెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా భారత్ వృద్ధి చెందే క్రమంలో దేశీయంగా 100 సీట్ల పైగా సామర్థ్యం ఉండే కమర్షియల్ విమానాల సంఖ్య వచ్చే దశాబ్ద కాలంలో మూడు రెట్లు పెరుగుతుందని విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ అంచనా వేస్తోంది. దీని ప్రకారం ప్రస్తుతం 850గా ఉన్న సంఖ్య 2035 నాటికి 2,250కి పెరగనుంది. దేశీయంగా ఏవియేషన్ మార్కెట్ వృద్ధి చెందుతుండటం, అంతర్జాతీయ రూట్లలో కూడా కార్యకలాపాలను విస్తరించడంపై దేశీ విమానయాన సంస్థలు గణనీయంగా దృష్టి పెడుతుండటం తదితర అంశాలు ఇందుకు దోహదపడనున్నాయి. వింగ్స్ ఇండియా 2026 సందర్భంగా గురువారమిక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎయిర్‌బస్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ జర్జెన్ వెస్టర్‌మెయర్ ఈ విషయాలు తెలిపారు. ప్రస్తుతం భారత ఎయిర్‌లైన్స్ నుంచి 1,250 విమానాలకు ఆర్డర్ల బ్యాక్‌లాగ్ ఉందని వివరించారు. ఏటా సగటున 120–150 వరకు విమానాలను అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే పదేళ్లలో భారత్‌లో ప్యాసింజర్ ట్రాఫిక్ వృద్ధి వార్షికంగా 8.9 శాతంగా ఉండొచ్చని, విమానాశ్రయాల సంఖ్య మరో 50 మేర పెరగవచ్చని భావిస్తున్నట్లు వెస్టర్‌మెయర్ తెలిపారు. కమర్షియల్ విమానాల సంఖ్య పెరగడంతో పాటు వార్షికంగా సరుకు రవాణా సామర్థ్యం పెరిగేందుకు కూడా అవకాశం ఉందని ఆయన చెప్పారు. భారతీయ విమానయాన సంస్థలు సుమారు 1,700 విమానాలకు ఆర్డర్లివ్వగా, ఎయిర్‌బస్ దగ్గర 72% బ్యాక్‌లాగ్ ఉందని వెస్టర్‌మెయర్ తెలిపారు.

35 వేల మంది పైలట్లు కావాలి..

విమానాల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో 2035 నాటికి 35,000 మంది పైగా పైలట్లు అవసరమవుతారని, అలాగే సాంకేతిక సిబ్బంది సంఖ్య కూడా మూడు రెట్లు పెరిగి 34,000 స్థాయిలో కావాల్సి ఉంటుందని వెస్టర్‌మెయర్ చెప్పారు. ప్రస్తుతం పైలట్ల సంఖ్య 12,000గా, సాంకేతిక సిబ్బంది సంఖ్య సుమారు 11,000గా ఉన్నట్లు ఆయన తెలిపారు. విమానాల సంఖ్య మూడు రెట్లు పెరిగే క్రమంలో భారత్ వేగంగా మెయింటెనెన్స్, రిపేర్, ఓవరాలింగ్ కార్యకలాపాలకి హబ్‌గా ఎదుగుతుందని వెస్టర్‌మెయర్ చెప్పారు. ఎయిర్‌ఫ్రేమ్‌లు, ఇంజిన్లు, విడిభాగాల మార్కెట్ 2035 నాటికి మూడు రెట్లు పెరిగి 9.5 బిలియన్ డాలర్లకు చేరగలదని పేర్కొన్నారు. ఇక ఫ్లయిట్, గ్రౌండ్, సాంకేతిక కార్యకలాపాల డిజిటలైజేషన్‌తో పాటు సైబర్ సెక్యూరిటీ మొదలైన వాటిపై భారతీయ ఎయిర్‌లైన్స్ 1 బిలియన్ డాలర్ల వరకు వెచ్చించే అవకాశం ఉందన్నారు. భారత్‌లో తొలిసారిగా రూపొందించి, అసెంబుల్ చేసిన ఎయిర్‌బస్ సీ–295 ట్విన్ ఇంజిన్ మీడియం మిలటరీ రవాణా విమానాన్ని 2026 మూడో త్రైమాసికంలో డెలివర్ చేయనున్నట్లు వెస్టర్‌మెయర్ వివరించారు. ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ల కోసం ఫైనల్ అసెంబ్లీ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి డెలివరీలు ప్రారంభం కాగలవని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ నుంచి 1.5 బిలియన్ డాలర్ల మేర కొనుగోళ్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇండో-పసిఫిక్ ఏవియేషన్‌కి అవార్డు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జెట్‌సెట్‌గో అనుబంధ సంస్థ ఇండోపసిఫిక్ ఏవియేషన్‌కి 'బెస్ట్ ఎన్ఎస్‌వోపీ–ఫిక్స్‌డ్ వింగ్స్' పురస్కారం దక్కింది. నాన్–షెడ్యూల్డ్ ఏవియేషన్ కార్యకలాపాల్లో అత్యుత్తమ పనితీరుకు గాను సంస్థ ఈ అవార్డును దక్కించుకుంది. వింగ్స్ ఇండియా 2026 కార్యక్రమం సందర్భంగా జెట్‌సెట్‌గో ఫౌండర్ కనికా టేక్రీవాల్‌కి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పురస్కారాన్ని అందజేశారు. రెండోసారి ఈ అవార్డును దక్కించుకోవడమనేది కచ్చితత్వానికి, భద్రతకు తామిచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తుందని కనిక తెలిపారు.

యూఏసీతో ఫ్లెమింగో ఏరోస్పేస్ జట్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రష్యాకి చెందిన యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ (యూఏసీ)తో కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు దేశీ ఏరోస్పేస్ సంస్థ ఫ్లెమింగో ఏరోస్పేస్ ఫౌండర్ శుభకర్ పప్పుల తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం తొలి దశలో ఆరు ఐఎల్–114–300 రకం విమానాలను కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. వీటి విలువ 180–200 మిలియన్ డాలర్లుగా ఉంటుందని చెప్పారు. వీటిని పూర్తిగా దేశీయంగానే తయారు చేసేలా, సాంకేతికంగా కూడా తోడ్పడేలా ఈ భాగస్వామ్యం ఉంటుందని ఆయన చెప్పారు. ఇక్కడే విమానాల అసెంబ్లీ, కస్టమైజేషన్, మెయింటెనెన్స్ మొదలైనవి చేపట్టవచ్చని పేర్కొన్నారు. 2032 నాటికి వీటిని పూర్తి స్థాయిలో దేశీయంగా రూపొందించగలమన్నారు. ప్రాంతీయంగా స్వల్ప, మధ్య స్థాయి దూరాలకు ఈ 68 సీటర్ల విమానాలు అనువుగా ఉంటాయని శుభకర్ వివరించారు.

ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో అంతర్జాతీయ కంపెనీల ఆధిపత్యం

- 58 శాతం వాటా వాటిదే
- జీసీసీలు కీలక పాత్ర
- జేఎల్ఎల్ ఇండియా నివేదిక

న్యూఢిల్లీ: భారత కార్యాలయ వసతుల లీజింగ్‌లో (ఆఫీస్ స్పేస్) అంతర్జాతీయ కంపెనీల ఆధిపత్యం అంతకంతకూ పెరుగుతోంది. 2025లో దేశ వ్యాప్తంగా టాప్–7 నగరాల్లో 58 శాతం మేర ఆఫీస్ వసతులను అంతర్జాతీయ కంపెనీలే లీజింగ్‌కు తీసుకున్నట్టు జేఎల్ఎల్ ఇండియా తెలిపింది. ఈ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గతేడాది దేశవ్యాప్తంగా టాప్–7 నగరాల్లో స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ అంతకుముందు ఏడాదితో పోల్చితే 8 శాతం పెరిగి 83.3 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్ఎఫ్‌టీ) చేరింది. ఇందులో 48.6 మిలియన్ ఎస్ఎఫ్‌టీని అంతర్జాతీయ కంపెనీలు తీసుకున్నాయి. 2024లో స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 77.2 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చెన్నై, ముంబై, ఢిల్లీ ఎన్‌సీఆర్, పుణె, కోల్‌కతా నగరాల్లోని లీజింగ్‌ను విశ్లేషించిన అనంతరం జేఎల్ఎల్ ఇండియా ఈ వివరాలు విడుదల చేసింది. అంతర్జాతీయ అనిశ్చితుల్లోనూ వ్యూహాత్మక వ్యాపార కేంద్రంగా భారత్ స్థానం మరోసారి రుజువైనట్టు ఈ నివేదిక పేర్కొంది. ఇంగ్లిష్ నైపుణ్యాలున్న మానవ వనరుల లభ్యతకు తోడు ప్రముఖ నగరాల్లో అందుబాటు ధరలకే ప్రీమియం ఆఫీస్ స్పేస్ లభ్యత అంతర్జాతీయ కంపెనీలు భారత్‌లో పెట్టుబడుల దిశగా ఆకర్షిస్తున్నట్టు తెలిపింది.

60 శాతం జీసీసీల్లోనే..

అంతర్జాతీయ సంస్థలు భారత్‌లో గేతడాది 48.6 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ వసతులను అద్దెకు తీసుకుంటే.. అందులో 31.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీ అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాల్లోనే (జీసీసీలు) ఉండడం గమనార్హం. 7 నగరాల్లో గతేడాది మొత్తం ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో దేశీ సంస్థలు 34.7 మిలియన్ ఎస్ఎఫ్‌టీని లీజుకు తీసుకున్నాయి. అంతర్జాతీయ సంస్థల వ్యాపార విస్తరణకు బెంగళూరు అత్యంత ప్రాధాన్య నగరంగా ఉంది. భారత ఆఫీస్ స్పేస్ లీజింగ్ మార్కెట్‌లో జీసీసీలు ప్రముఖ శక్తిగా ఉన్నట్టు జేఎల్ఎల్ భారత ఎండీ రాహుల్ అరోరా పేర్కొన్నారు. గతేడాది ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో కోవర్కింగ్ ఆపరేటర్లు కూడా కీలక పాత్ర పోషించినట్టు జేఎల్ఎల్ నివేదిక తెలిపింది. భవిష్యత్‌కు వీలైన పని ప్రదేశాలుగా, నిపుణుల లభ్యత, నిర్వహణ సౌలభ్యంతో జీసీసీలు కీలకంగా మారినట్టు బైవ్ వర్క్‌స్పేస్ సీఈవో శేష్ రావు పేర్కొన్నారు.

బ్లూస్టార్ లాభం క్షీణత

రూ. 81 కోట్లు

న్యూఢిల్లీ: ఏసీలు, రిఫ్రిజిరేటర్ల తయారీ దిగ్గజం బ్లూస్టార్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 39 శాతం క్షీణించి రూ. 81 కోట్లకు పరిమితమైంది. రూమ్ ఏసీల బిజినెస్ మందగించడం ప్రభావం చూపింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 132 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 4 శాతం వృద్ధితో రూ. 2,925 కోట్లను అధిగమించింది. గత క్యూ3లో రూ. 2,807 కోట్ల టర్నోవర్ సాధించింది. అయితే మొత్తం వ్యయాలు 5 శాతం పెరిగి రూ. 2,773 కోట్లను తాకాయి. ఎండీగా బి.త్యాగరాజన్‌ను 2026 ఏప్రిల్ 1నుంచి 2027 మే 24వరకూ బోర్డు తిరిగి నియమించినట్లు బ్లూస్టార్ వెల్లడించింది. ఎలక్ట్రోమెకానికల్ ప్రాజెక్టులు, కమర్షియల్ ఏసీల విభాగం 9 శాతం పుంజుకుని రూ. 1,696 కోట్ల ఆదాయం సాధించగా.. రూమ్ ఏసీల బిజినెస్ 1 శాతం నీరసించి రూ. 1,154 కోట్లకు పరిమితమైంది.

ఫలితాల నేపథ్యంలో బ్లూస్టార్ షేరు బీఎస్ఈలో 1.3 శాతం లాభంతో రూ. 1,723 వద్ద ముగిసింది.

బొండాడ ఇంజినీరింగ్ లాభం రూ. 54 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో బొండాడ ఇంజినీరింగ్ లాభం రూ. 54 కోట్లుగా నమోదైంది. గత క్యూ3తో పోలిస్తే ఇది 119 శాతం అధికం. కాగా తాజాగా ఆదాయం 89 శాతం వృద్ధి చెంది రూ. 712 కోట్లకు చేరింది. నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం, వ్యయాలను నియంత్రించుకోవడం తదితర అంశాలు ఇందుకు దోహదపడినట్లు సంస్థ చైర్మన్ బొండాడ రాఘవేంద్ర రావు తెలిపారు. మౌలిక రంగం, పునరుత్పాదక విద్యుత్ తదితర రంగాల్లోకి విస్తరిస్తుండటం, మెరుగైన ఆర్డర్ల పరిమాణం లాంటివి దీర్ఘకాలిక వృద్ధికి తోడ్పడగలవని ఆయన వివరించారు.

డిక్సన్ టెక్నాలజీస్ లాభం జూమ్

రూ. 321 కోట్లు

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ తయారీ సర్వీసుల(ఈఎంఎస్) రంగ దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 48 శాతం జంప్‌చేసి రూ. 321 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 216 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం నామమాత్ర వృద్ధితో రూ. 10,672 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 10,454 కోట్ల టర్నోవర్ సాధించింది. అయితే మొత్తం వ్యయాలు 2 శాతం పెరిగి రూ. 10,399 కోట్లను దాటాయి. మొబైల్, ఈఎంఎస్ విభాగం ఆదాయం 5 శాతం ఎగసి రూ. 9,750 కోట్లను తాకగా.. కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ నుంచి 10 శాతం తక్కువగా రూ. 567 కోట్లు అందుకుంది. హోమ్ అప్లెయెన్సెస్ బిజినెస్ 13 శాతం పుంజుకుని రూ. 355 కోట్లకు చేరింది.

ఫలితాల నేపథ్యంలో డిక్సన్ షేరు బీఎస్ఈలో 0.6 శాతం బలపడి రూ. 1,039 వద్ద ముగిసింది.

స్టార్ హెల్త్ లాభం రూ. 449 కోట్లు

చెన్నై: స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ. 449 కోట్ల నికర లాభం ప్రకటించింది. వార్షిక ప్రాతిపదికన 414 శాతం వృద్ధి నమోదు చేసింది. ప్రీమియం వసూళ్లు పెరగడం, నిర్వహణ సామర్థ్యాలు మెరుగుపడటం వంటి అంశాలు ఇందుకు దోహదపడినట్లు సంస్థ వివరించింది. డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను రూ. 8,900 కోట్లు విలువ చేసే 13.6 లక్షల క్లెయిమ్‌లను సెటిల్ చేసినట్లు పేర్కొంది. డిజిటలీకరణకు గణనీయంగా ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. క్యూ3లో 85 శాతం కొత్త పాలసీలను తమ డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ యాప్ ఆటమ్ ద్వారానే జారీ చేసినట్లు వివరించింది.

క్యూ3 ఫలితాలు

కెనరా బ్యాంక్ లాభం జూమ్

రూ. 5,254 కోట్లు



ముంబై: ప్రభుత్వ రంగ దిగ్గజం కెనరా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 25 శాతం జంప్‌చేసి రూ. 5,254 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 4,214 కోట్లు మాత్రమే ఆర్జించింది. స్టాండెలోన్ నికర లాభం సైతం రూ. 4,104 కోట్ల నుంచి రూ. 5,155 కోట్లకు ఎగసింది. కాగా.. 2026 జనవరి 1నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న హర్‌దీప్ సింగ్ అహ్లువాలియా బ్యాంక్ ఎండీ, సీఈవోగా బాధ్యతలు చేపట్టినట్లు కెనరా బ్యాంక్ ఒక ప్రకటనలో పేర్కొంది. తాజా సమీక్షా కాలంలో కెనరా బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం నామమాత్ర వృద్ధితో రూ. 9,252 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం 36 శాతం ఎగసి రూ. 7,900 కోట్లను తాకింది. పెట్టుబడుల విక్రయం ద్వారా ఆర్జించిన ట్రెజరీ ఆదాయం ఇందుకు దోహదపడింది. తాజా స్లిప్పేజీలు వార్షికంగా రూ. 2,363 కోట్ల నుంచి రూ. 1,857 కోట్లకు తగ్గాయి. స్థూల మొండిబకాయిలు 2.35 శాతం నుంచి 2.08 శాతానికి దిగివచ్చాయి. అయితే ప్రొవిజన్లు 6 శాతం పెరిగి రూ. 3,964 కోట్లకు చేరాయి. కనీస మూలధన నిష్పత్తి(సీఏఆర్) 16.5 శాతంగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో కెనరా బ్యాంక్ షేరు బీఎస్ఈలో 5 శాతం పతనమై రూ. 150 వద్ద ముగిసింది.

టాటా మోటార్స్ లాభం డీలా

రూ. 705 కోట్లు

న్యూఢిల్లీ: ఆటో రంగ టాటా గ్రూప్ దిగ్గజం టాటా మోటార్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 48 శాతం క్షీణించి రూ. 705 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలు, బిజినెస్ విడదీత ప్రభావం చూపినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 1,355 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 18,819 కోట్ల నుంచి రూ. 21,847 కోట్లకు ఎగసింది. ఈ కాలంలో కొత్త కార్మిక చట్ట అమలుకు రూ. 603 కోట్ల కేటాయింపు, విడదీతకు రూ. 962 కోట్లు, కొనుగోలు వ్యయాలు రూ. 82 కోట్లు చొప్పున అనుకోని వ్యయాలు నమోదు చేసినట్లు కంపెనీ వివరించింది. వెరసి రూ. 1,600 కోట్లమేర కన్సాలిడేటెడ్ ఫలితాలపై ప్రభావం పడినట్లు తెలియజేసింది.

ఫలితాల నేపథ్యంలో టాటా మోటార్స్ షేరు బీఎస్ఈలో 0.5% లాభంతో రూ. 470 వద్ద ముగిసింది.

స్విగ్గీ నష్టాలు పెరిగాయ్

రూ. 1,065 కోట్లు

న్యూఢిల్లీ: ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ దిగ్గజం స్విగ్గీ ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర నష్టం భారీగా పెరిగి రూ. 1,065 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 799 కోట్ల నష్టం ప్రకటించింది. క్విక్‌కామర్స్(ఇన్‌స్టామార్ట్) విభాగం నమోదు చేసిన రూ. 908 కోట్ల నష్టాలతోపాటు.. ప్రకటనలు, విక్రయ వ్యయాలు పెరగడం ఫలితాలను ప్రభావితం చేసినట్లు కంపెనీ పేర్కొంది. కాగా.. స్విగ్గీ మొత్తం ఆదాయం రూ. 3,993 కోట్ల నుంచి రూ. 6,148 కోట్లకు జంప్‌చేసింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 4,898 కోట్ల నుంచి రూ. 7,298 కోట్లకు భారీగా పెరిగాయి.

ఫలితాల నేపథ్యంలో స్విగ్గీ షేరు బీఎస్ఈలో 1.2 శాతం బలపడి రూ. 327 వద్ద ముగిసింది.

వేదాంతా లాభం హైజంప్

రూ. 7,807 కోట్లు

న్యూఢిల్లీ: మైనింగ్ రంగ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 60 శాతం జంప్‌చేసి రూ. 7,807 కోట్లను తాకింది. ప్రాథమిక లోహాల ధరలు బలపడటం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 4,876 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 19 శాతం పుంజుకుని రూ. 45,899 కోట్లకు చేరింది. అల్యూమినా ఉత్పత్తి 57 శాతం ఎగసి 7.94 లక్షల టన్నులను తాకింది. క్యాస్ట్ మెటల్ ఉత్పత్తి నామమాత్ర వృద్ధితో 6.2 లక్షల టన్నులకు చేరింది. ఈ బాటలో జింక్, మైన్‌డ్ మెటల్ ఉత్పత్తి 4 శాతం మెరుగుపడి 2.76 లక్షల టన్నులకు చేరింది. ఈ కాలంలో కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 15,171 కోట్ల నిర్వహణ లాభం(ఇబిటా) ఆర్జించింది. 2025 డిసెంబర్31కల్లా కంపెనీ స్థూల రుణ భారం రూ. 80,709 కోట్లుగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో వేదాంతా షేరు బీఎస్ఈలో 4 శాతం జంప్‌చేసి రూ. 766 వద్ద ముగిసింది.

హడ్కో లాభం డౌన్

రూ. 713 కోట్లు

న్యూఢిల్లీ: పీఎస్‌యూ రంగ దిగ్గజం హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(హడ్కో) ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్పంగా 3 శాతం క్షీణించి రూ. 713 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు ప్రభావం చూపాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 735 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 2,770 కోట్ల నుంచి రూ. 3,506 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 1,838 కోట్ల నుంచి రూ. 2,717 కోట్లకు పెరిగాయి. కాగా.. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 1.15 చొప్పున మూడో మధ్యంతర డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు నిర్ణయించినట్లు కంపెనీ తెలియజేసింది. అంతేకాకుండా ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుత రూ. 65,000 కోట్ల వార్షిక రుణ సమీకరణ ప్రణాళికను రూ. 80,000 కోట్లకు పెంచేందుకు సైతం అనుమతించినట్లు వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో హడ్కో షేరు బీఎస్ఈలో యథాతథంగా రూ. 204 వద్ద ముగిసింది.

ఐటీసీ లాభం ఫ్లాట్

షేరుకి రూ. 6.5 డివిడెండ్

క్యూ3లో రూ. 5,018 కోట్లు

న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్, ఎఫ్ఎంసీజీ దిగ్గజం ఐటీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం ఫ్లాట్‌గా రూ. 5,018 కోట్లకు చేరింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 5,013 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 20,350 కోట్ల నుంచి రూ. 21,707 కోట్లకు బలపడింది. వాటాదారులకు షేరుకి రూ. 6.5 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు అనుమతించినట్లు కంపెనీ వెల్లడించింది. ఫిబ్రవరి 26–28 మధ్య కాలంలో డివిడెండ్ చెల్లించనుంది.

ఫలితాల నేపథ్యంలో ఐటీసీ షేరు బీఎస్ఈలో 0.8 శాతం నీరసించి రూ. 319 వద్ద ముగిసింది.

డాబర్ లాభం అప్

రూ. 554 కోట్లు

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ దిగ్గజం డాబర్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతం ఎగసి రూ. 554 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 516 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 6 శాతం వృద్ధితో రూ. 3,559 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 3,355 కోట్ల టర్నోవర్ సాధించింది. అయితే మొత్తం వ్యయాలు 5 శాతం పెరిగి రూ. 2,973 కోట్లను తాకాయి. కొత్త కార్మిక చట్టాల అమలులో భాగంగా రూ. 15 కోట్ల వన్‌టైమ్ కేటాయింపులు చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో డాబర్ షేరు బీఎస్ఈలో 1.4 శాతం నష్టంతో రూ. 509 వద్ద ముగిసింది.

మన్‌ప్రీత్ సింగ్‌పై వేటు

మన్‌ప్రీత్ సింగ్ కెరీర్
అంతర్జాతీయ అరంగేట్రం: 2011
మొత్తం మ్యాచ్‌లు: 411
చేసిన గోల్స్: 45
ఒలింపిక్స్‌లో రెండు కాంస్యాలు (2020 టోక్యో, 2024 పారిస్), కామన్వెల్త్ గేమ్స్‌లో 2 రజతాలు, ఆసియా క్రీడల్లో 2 స్వర్ణాలు, 1 కాంస్యం, చాంపియన్స్ ట్రోఫీలో 2 రజతాలు, ఆసియా కప్‌లో 2 స్వర్ణాలు, 1 రజతం, ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో 4 స్వర్ణాలు, 1 కాంస్యం, వరల్డ్ లీగ్‌లో 2 కాంస్యాలు గెలుచుకున్న జట్లలో సభ్యుడు. భారత్ తరఫున అతను నాలుగు ప్రపంచ కప్‌లు కూడా ఆడాడు.

భారత హాకీ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆటగాడు... నాలుగుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న అనుభవం... ఒకసారి కెప్టెన్‌గా జట్టుకు పతకం అందించిన రికార్డు సహా రెండు ఒలింపిక్ కాంస్యాలు గెలుచుకున్న జట్లలో సభ్యుడు... అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) వార్షిక అవార్డుల్లో అత్యుత్తమ ఆటగాడిగా నిలవడంతో పాటు అర్జున, ఖేల్‌రత్న పురస్కారాల విజేత... ఈ ఘనతలన్నీ సాధించిన మన్‌ప్రీత్ సింగ్‌పై వేటు పడింది. వచ్చే నెలలో జరిగే ఎఫ్‌ఐహెచ్ ప్రో లీగ్ సీజన్ కోసం 33 మంది ప్రాబబుల్స్‌తో ప్రకటించిన భారత హాకీ జట్టులో మన్‌ప్రీత్‌కు చోటు దక్కలేదు. 'విశ్రాంతి' అని కోచ్ చెబుతున్నా... సుమారు 34 ఏళ్ల వయసు ఉన్న మన్‌ప్రీత్‌ను పక్కన పెట్టడం అంటే అతని అంతర్జాతీయ కెరీర్ ముగింపునకు చేరువైనట్లే.

- భారత జట్టులో స్థానం కోల్పోయిన హాకీ దిగ్గజం
- ప్రో లీగ్ కోసం 33 మంది ప్రాబబుల్స్ ప్రకటన

న్యూఢిల్లీ: మిడ్‌ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ తన 14 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో భారత్ తరఫున 411 మ్యాచ్‌లు ఆడాడు. మరో మ్యాచ్ ఆడి ఉంటే మన దేశం తరఫున ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన దిలీప్ తిర్కీ (412) రికార్డును అతను సమం చేసేవాడు. అయితే అనూహ్యంగా మన్‌ప్రీత్ జట్టులో స్థానం కోల్పోయాడు. ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు రూర్కెలాలో జరిగే ఎఫ్‌ఐహెచ్ ప్రో లీగ్ హాకీ సీజన్ కోసం ఎంపిక చేసిన 33 ప్రాబబుల్స్‌లో అతనికి చోటు దక్కలేదు. గత ఐదేళ్లలో అతను టీమ్‌కు దూరం కావడం ఇదే మొదటిసారి. మన్‌ప్రీత్‌తో పాటు సీనియర్ గోల్ కీపర్ కృషన్ బహదూర్ పాఠక్‌పై కూడా వేటు పడింది. ఇటీవల జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ప్రదర్శనను బట్టి అనేక మంది కొత్త, యువ ఆటగాళ్లను జట్టులోకి ఎంపిక చేశారు. పూవన్న చందూరా బాబీ, యశ్‌దీప్ సివాచ్, అమన్‌దీప్ లక్డాలకు అవకాశం దక్కగా, జూనియర్ ఆసియా కప్‌లో ఆకట్టుకున్న ప్రిన్స్‌దీప్ సింగ్, రోషన్ కుజూర్ కూడా తొలిసారి సీనియర్ టీమ్‌లోకి వచ్చాడు. భారత్‌లో తొలి అంచె ప్రో లీగ్ పోటీలతో జట్టు కొత్త సీజన్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మన బృందం హోబర్ట్‌కు వెళ్లి స్పెయిన్, ఆస్ట్రేలియాలతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతుంది. అనంతరం ప్రో లీగ్ రెండో అంచె టోర్నీ జూన్‌లో యూరప్‌లో జరుగుతుంది.

సరైన సమయం: కోచ్ ఫుల్టన్

2026లో హాకీ వరల్డ్ కప్‌తో పాటు ఆసియా క్రీడల వంటి ప్రధాన ఈవెంట్లు ఉన్న నేపథ్యంలో జట్టులో 'రొటేషన్' విధానాన్ని అనుసరించనున్నామని, కొత్త నిర్ణయాలు తీసుకునేందుకు ఇదే సరైన సమయంగా భావించినట్లు భారత జట్టు హెడ్ కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ అన్నారు. 'పని భారం తగ్గించేందుకు మేం కొంత మంది సీనియర్లకు విశ్రాంతినిచ్చాం. మరికొందరు యువ ఆటగాళ్ల చక్కటి ప్రదర్శనకు గుర్తింపు కూడా దక్కింది. ప్రో లీగ్‌తో పాటు ఆస్ట్రేలియాలో ప్రదర్శనను బట్టి ప్రపంచ కప్, ఆసియా కప్‌లలో పాల్గొనే జట్లను ఎంపిక చేస్తాం' అని ఆయన వెల్లడించారు. హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టుకు ప్రో లీగ్‌కు ముందు ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 11న జరిగే తొలి మ్యాచ్‌లో బెల్జియంతో భారత్ తలపడుతుంది.

భారత హాకీ ప్రాబబుల్స్: పవన్, సూరజ్ కర్కెరా, మోహిత్, ప్రిన్స్‌దీప్ సింగ్ (గోల్‌కీపర్లు), అమిత్ రోహిదాస్, జర్మన్‌ప్రీత్ సింగ్, సంజయ్, హర్మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), జుగ్‌రాజ్ సింగ్, సుమీత్, పూవన్న చందూరా బాబీ, యశ్‌దీప్ సివాచ్, నీలమ్ సంజీప్, అమన్‌దీప్ లక్డా (డిఫెండర్లు), రాజీందర్ సింగ్, మన్‌మీత్ సింగ్, హార్దిక్ సింగ్, రవిచంద్ర సింగ్, వివేక్ సాగర్, విష్ణుకాంత్ సింగ్, రాజ్ కుమార్ పాల్, నీలకాంత శర్మ, రోషన్ కుజూర్ (మిడ్ ఫీల్డర్లు), అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, శిలానంద్ లక్డా, మన్‌దీప్ సింగ్, అరిజీత్ సింగ్ హుండల్, అంగద్ వీర్ సింగ్, ఉత్తమ్ సింగ్, సెల్వమ్ కార్తీ, ఆదిత్య అర్జున్, మణీందర్ సింగ్ (ఫార్వర్డ్స్).

సెంథిల్ ముందంజ

న్యూఢిల్లీ: అమెరికాలో జరుగుతున్న ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పీఎస్ఏ) బ్రాంజ్ లెవెల్ ఈవెంట్ 'ఫైర్ ఓపెన్' టోర్నమెంట్‌లో భారత ఆటగాళ్లు వెలవన్ సెంథిల్ కుమార్, వీర్ చొత్రాని శుభారంభం చేశారు. వాషింగ్టన్‌లో గురువారం జరిగిన పురుషుల తొలి రౌండ్లో జాతీయ చాంపియన్ సెంథిల్ 12–14, 11–8, 11–8, 11–6తో ఇంగ్లండ్ ప్లేయర్ టామ్ వాల్ష్‌పై గెలుపొందాడు. ప్రపంచ 46వ ర్యాంకర్ భారత ఆటగాడు తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకొని ఆడి వరుసగా మూడు గేమ్‌లు గెలిచాడు. ప్రపంచ 49వ ర్యాంకర్ వీర్ 6–11, 9–11, 11–5, 11–9, 11–3తో హంగేరి ప్లేయర్ బలజ్స్ ఫార్కస్‌పై చెమటోడ్చి నెగ్గాడు. రెండో రౌండ్లో అతను నాలుగో సీడ్ బాప్టిస్ట్ మసొట్టి (ఫ్రాన్స్)తో పోటీపడతాడు. మహిళల ఈవెంట్‌లో జాతీయ చాంపియన్, అనాహత్ సింగ్‌కు తొలి రౌండ్లో 'బై' లభించింది.

బ్రిజ్‌భూషణ్‌కు ఎదురుదెబ్బ

లైంగిక వేధింపుల కేసులో స్టేకు నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ట్రయల్ కోర్టు విచారణపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో కింది కోర్టు ప్రొసిడింగ్స్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరమే లేదని పిటిషనర్ తరఫు లాయర్‌కు స్పష్టం చేసింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మాజీ ఎంపీ కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని పలువురు రెజ్లర్లు రోడ్డెక్కారు. రోజుల తరబడి నిరసన దీక్ష చేపట్టారు. సర్వోన్నత న్యాయస్థానం 'సుప్రీం' కల్పించుకోవడంతో ఎట్టకేలకు ఢిల్లీ పోలీసులు 2023, మే నెలలో అప్పటి అధికారపార్టీ ఎంపీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏడాది తర్వాత 2024, మే 21న ట్రయల్ కోర్టు ఆయనపై లైంగిక వేధింపులు, బెదిరింపులు, మహిళల అణచివేత అభియోగాలు మోపి విచారణ చేపట్టింది. దీనిపై అదే ఏడాది బ్రిజ్‌భూషణ్ హైకోర్టును ఆశ్రయించారు. పలుమార్లు వాయిదా పడిన ఈ కేసులో తనకు అనుకూలంగా స్టే ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది వినతిని హైకోర్టు తిరస్కరించింది. కింది కోర్టులో ఎప్పుడో విచారణ మొదలైందని, ఈ కేసు ప్రొసిడింగ్స్‌లో తక్షణ జోక్యం చేసుకోవాల్సిన అవసరంగానీ, స్టే ఇవ్వాల్సిన అవసరంగానీ లేవని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ స్పష్టం చేస్తూ తీర్పునిచ్చారు. దీంతో ట్రయల్ కోర్టులో ఏప్రిల్ 21న తదుపరి విచారణ జరగనుంది.

ఆస్ట్రేలియా మహిళల జట్టు కొత్త కెప్టెన్ సోఫీ మోలినెక్స్

- అలీసా హీలీ వారసురాలిగా టి20 జట్టుకు సారథ్యం
- భారత్‌తో సిరీస్ తర్వాత హీలీ రిటైర్మెంట్



సిడ్నీ: ఆస్ట్రేలియా మహిళల జట్టు సారథిగా స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మోలినెక్స్‌ను నియమించింది. దిగ్గజ కెప్టెన్ అలీసా హీలీ అంతర్జాతీయ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) సెలక్టర్లు ఆమె వారసురాలిగా మోలినెక్స్‌కు టి20 జట్టు బాధ్యతలు అప్పగించారు. వచ్చేనెలలో సొంతగడ్డపై భారత్‌తో జరిగే ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్ తర్వాత ఆటకు టాటా చెబుతానని ఇదివరకే హీలీ ప్రకటించింది. దీంతో సీఏ సెలక్టర్లు 35 ఏళ్ల హీలీని ఎప్పటిలాగే వన్డే, టెస్టు జట్లకు కెప్టెన్‌గా కొనసాగించారు. అయితే భారత్‌తో జరిగే టి20 సిరీస్‌కు మాత్రం మోలినెక్స్‌ను కెప్టెన్‌గా నియమించారు. 28 ఏళ్ల సోఫీ బిగ్‌బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ రెనిగెడ్స్, దేశవాళీలో విక్టోరియా జట్లకు సారథ్యం వహించింది. భారత మహిళల జట్టు వచ్చే నెల ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. ముందుగా మూడు టి20ల సిరీస్‌ను ఫిబ్రవరి 15 (సిడ్నీ), 19 (కాన్‌బెరా), 21 (అడిలైడ్) తేదీల్లో ఆడుతుంది. తర్వాత మూడు వన్డేల సిరీస్‌లో 24న బ్రిస్బేన్‌లో తొలి మ్యాచ్‌ను, 27, మార్చి 1 తేదీల్లో హోబర్ట్ వేదికపై రెండో, మూడో వన్డేలు ఆడుతుంది. ఏకైక టెస్టు మార్చి 6 నుంచి పెర్త్‌లో జరుగుతుంది. హీలీ సారథ్యంలోని వన్డే, టెస్టు జట్లలో అలానా కింగ్‌కు చోటివ్వగా, టి20 జట్టు నుంచి తప్పించారు. మేగన్ షుట్, గ్రేస్ హారిస్‌లిద్దరు టి20, టెస్టులో ఎంపికవగా, వన్డే జట్టుకు దూరమయ్యారు.

ఆస్ట్రేలియా టి20 జట్టు: సోఫీ మోలినెక్స్ (కెప్టెన్), ఆష్లే గార్డ్‌నర్, తాలియా మెక్‌గ్రాత్, డార్సీ బ్రౌన్, నికోలా కేరీ, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, లిచ్‌ఫీల్డ్, బెత్ మూనీ, ఎలీస్ పెరీ, మేగన్ షుట్, అనాబెల్ సదర్లాండ్, జార్జియా వోల్, జార్జియా వేర్‌హమ్.

భారత హాకీ మాజీ కోచ్ నాబ్స్ మృతి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా మాజీ హాకీ ప్లేయర్ మైకేల్ నాబ్స్ మృతి చెందారు. ఆయన భారత పురుషుల హాకీ జట్టుకు కోచ్‌గా పనిచేశారు. ఆయన కోచింగ్‌లోనే భారత జట్టు లండన్‌లో జరిగిన 2012 ఒలింపిక్స్‌కు అర్హత సంపాదించింది. 72 ఏళ్ల నాబ్స్ కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన భార్య లీ కేప్స్ కూడా మాజీ హాకీ ప్లేయర్. ఆస్ట్రేలియా మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. కుమార్తె కైట్లిన్ కూడా హాకీరూస్ స్టార్‌గా ఎదిగింది. ఆటగాడిగా నాబ్స్ భారత్ ఆతిథ్యమిచ్చిన 1981 హాకీ ప్రపంచకప్, 1984లో జరిగిన లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పోటీపడ్డారు. తదనంతరం కోచ్‌గా మారారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌కు భారత్ అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో 2011లో భారత కోచ్‌గా నాబ్స్ నియమితులయ్యారు. లండన్ మెగా ఈవెంట్‌కు అర్హత సాధించినప్పటికీ ఆ విశ్వక్రీడల్లో భారత్ అట్టడుగున నిలవడంతో ఆయనపై వేడు పడింది. నాబ్స్ భారత్‌తో పాటు జపాన్ జట్టుకు కోచ్‌గా పనిచేశారు.

నార్వే చెస్ టోర్నీకి దివ్య

స్టావెంజర్ (నార్వే): ప్రపంచకప్ చాంపియన్, భారత గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ నార్వే చెస్ టోర్నీలో అరంగేట్రం చేయనుంది. మహిళల ఈవెంట్‌లో 19 ఏళ్ల భారత ప్లేయర్ తలపడనుంది. రెండేళ్ల క్రితం 2024లో మొదలైన ఈ టోర్నీలో పోటీపడనున్న యువ క్రీడాకారిణిగా ఆమె నిలువనుంది. మే 25 నుంచి జూన్ 5 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. ప్రపంచకప్‌తో పాటు గ్రాండ్‌మాస్టర్ టైటిల్, మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హతతో గతేడాదిని చిరస్మరణీయం చేసుకున్న ఆమె అదే ఉత్సాహాన్ని ఈ ఏడాది కొనసాగించాలని ఆశిస్తోంది. దివ్యతో పాటు ప్రపంచ మేటి చెస్ ప్లేయర్లంతా నార్వే చెస్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ప్రపంచ బ్లిట్జ్ చాంపియన్ బిబిసారా అసబయేవా (కజకిస్తాన్), డిఫెండింగ్ నార్వే చెస్ మహిళల చాంపియన్ అన ముజిచుక్ (ఉక్రెయిన్) తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. 'నార్వే ఈవెంట్‌లో పాల్గొనేందుకు చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అక్కడికి వెళ్లనుండటం కూడా ఇదే మొదటిసారి. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో పోటీపడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని దివ్య పేర్కొంది. గతేడాది జరిగిన ఈవెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి పాల్గొన్నారు. ఈ ఏడాది ఓపెన్ కేటగిరీలో ప్రజ్ఞానంద పోటీపడనున్నాడు.

ధ్రువ్ జురెల్ సెంచరీ మిస్

- ఉత్తర ప్రదేశ్ 237 ఆలౌట్
- హర్ష్ దూబేకు 6 వికెట్లు
- విదర్భ తొలి ఇన్నింగ్స్ 33/0
- రంజీ ట్రోఫీ రౌండప్

నాగ్‌పూర్: టీమిండియా ప్లేయర్ ధ్రువ్ జురెల్ (122 బంతుల్లో 96; 11 ఫోర్లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. దేశవాళీ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ గ్రూప్ 'ఎ'లో భాగంగా విదర్భతో జరుగుతున్న మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ధ్రువ్ జురెల్ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 68.5 ఓవర్లలో 237 పరుగులకు ఆలౌటైంది. ధ్రువ్ జురెల్‌తో పాటు శివమ్ మావి (47; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కెప్టెన్ ఆర్యన్ జుయల్ (12), అభిషేక్ గోస్వామి (14), మాధవ్ కౌశిక్ (4), ఆదిత్య శర్మ (18), సిద్ధార్థ్ యాదవ్ (19), శివమ్ శర్మ (1) విఫలమయ్యారు. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబే 63 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. హర్ష్ దూబే ధాటికి ఉత్తర ప్రదేశ్ బ్యాటర్లు ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు క్యూ కట్టగా... సహచరుల నుంచి సరైన సహకారం లభించకపోయినా... జురెల్ మొండిగా పోరాడి జట్టుకు ఆ మాత్రం స్కోరు అందించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 12 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 33 పరుగులు చేసింది. అమన్ మోఖడే (19 బ్యాటింగ్), సత్యమ్ భోయర్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో 10 వికెట్లు ఉన్న డిఫెండింగ్ చాంపియన్ విదర్భ జట్టు ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 204 పరుగులు వెనుకబడి ఉంది. ఇదే గ్రూప్‌లో భాగంగా తమిళనాడుతో మ్యాచ్‌లో బరోడా జట్టు 90 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. జార్ఖండ్‌తో పోరులో ఒడిశా 92 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది.

సనత్ సెంచరీ... ఢిల్లీ 221 ఆలౌట్

గ్రూప్ 'డి'లో భాగంగా ముంబై జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైంది. వాయు కాలుష్యం ఎక్కువగా ఉండటంతో ఈ మ్యాచ్ సందర్భంగా ముంబై ఆటగాళ్లు 'ఫేస్ మాస్క్'లు ధరించగా... టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 76.4 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ సనత్ సాంగ్వాన్ (118; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో విజృంభించగా... వైభవ్ (32), ప్రణవ్ రాజ్ వంశీ (39) ఫర్వాలేదనిపించారు. కెప్టెన్ ఆయుశ్ (0), ధ్రువ్ కౌశిక్ (7), ఆర్యన్ రాణా (10), సుమిత్ మాథుర్ (2) విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థి 5 వికెట్లు పడగొట్టగా... తుషార్ దేశ్‌పాండే, షమ్స్ ములానీ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై ఆట ముగిసే సమయానికి 3 ఓవర్లలో వికెట్ నష్టానికి 13 పరుగులు చేసింది. అఖిల్ (4 బ్యాటింగ్), తుషార్ దేశ్‌పాండే (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో 9 వికెట్లు ఉన్న ముంబై ప్రత్యర్థి స్కోరుకు 208 పరుగులు వెనుకబడి ఉంది. గత మ్యాచ్‌లో హైదరాబాద్‌పై విజయంతోనే క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించిన ముంబై జట్టుకు ఈ మ్యాచ్ ఫలితంతో వచ్చే అదనపు ప్రయోజనమేమీ లేదు.

ఇతర మ్యాచ్‌ల వివరాలు...

గ్రూప్ 'డి'లో భాగంగా పుదుచ్చేరితో మ్యాచ్‌లో రాజస్తాన్ 168 పరుగులకు ఆలౌటైంది. పుదుచ్చేరి 28 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. జమ్మూకశ్మీర్‌తో మ్యాచ్‌లో హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకు పరిమితమైంది. అనంతరం జమ్మూకశ్మీర్ 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 20 పరుగులు చేసింది. గ్రూప్ 'బి'లో భాగంగా మహారాష్ట్రతో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ 187 పరుగులకే ఆలౌట్ కాగా... మహారాష్ట్ర 13.2 ఓవర్లలో 2 వికెట్లకు 52 పరుగులు చేసింది. కేరళతో మ్యాచ్‌లో గోవా జట్టు 8 వికెట్లకు 279 పరుగులు చేసింది. కర్ణాటకతో మ్యాచ్‌లో పంజాబ్ 9 వికెట్లకు 303 పరుగులు సాధించింది. సౌరాష్ట్రతో పోరులో చండీగఢ్ 136 పరుగులకు ఆలౌట్ కాగా... సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 38 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 167 పరుగులు చేసింది. గ్రూప్ 'సి'లో భాగంగా త్రిపురతో మ్యాచ్‌లో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 7 వికెట్లకు 267 పరుగులు చేసింది. హరియాణాతో మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 58 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. అస్సాంతో మ్యాచ్‌లో ఉత్తరాఖండ్ 76 ఓవర్లలో 3 వికెట్లకు 279 పరుగులు చేసింది. రైల్వేస్‌తో మ్యాచ్‌లో సర్వీసెస్ తొలి ఇన్నింగ్స్‌లో 55 ఓవర్లలో 3 వికెట్లకు 174 పరుగులు చేసింది.

శ్రీలంక సెమీస్ ఆశలు సజీవం

బులవాయో: అండర్–19 పురుషుల వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీలంక సెమీఫైనల్ చేరే అవకాశాలను సజీవంగా నిలబెట్టుకుంది. దక్షిణాఫ్రికా జట్టుతో గురువారం జరిగిన 'సూపర్ సిక్స్' గ్రూప్–1 మ్యాచ్‌లో శ్రీలంక 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 261 పరుగులు సాధించింది. ఓపెనర్ జోరిచ్ వాన్ షాల్విక్ (116; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీ చేశాడు. శ్రీలంక బౌలర్లలో విఘ్నేశ్వరన్ ఆకాశ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. అనంతరం శ్రీలంక 46 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ విరాన్ చముదిత (110; 13 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించి శ్రీలంక విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఐర్లాండ్‌తో నేడు జరిగే 'సూపర్ సిక్స్' మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ ఓడిపోతేనే శ్రీలంక సెమీఫైనల్ చేరుకుంటుంది. అఫ్గానిస్తాన్ గెలిస్తే మాత్రం సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంటుంది. గ్రూప్–1 నుంచి ఇప్పటికే ఆస్ట్రేలియా సెమీఫైనల్ చేరుకుంది.

సయీమ్ అయూబ్ ఆల్‌రౌండ్ షో

తొలి టి20లో ఆస్ట్రేలియాపై పాకిస్తాన్ విజయం

లాహోర్: టి20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్‌లో పాకిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. గురువారం జరిగిన తొలి పోరులో ఆతిథ్య పాకిస్తాన్ 22 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. మొదట పాకిస్తాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సయీమ్ అయూబ్ (22 బంతుల్లో 40; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... కెప్టెన్ సల్మాన్ ఆఘా (39; 1 ఫోర్, 4 సిక్స్‌లు), బాబర్ ఆజమ్ (24; 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా తడబడింది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులకే పరిమితమైంది. కామెరాన్ గ్రీన్ (36; 3 ఫోర్లు, 1 సిక్స్), జేవియర్ బార్ట్‌లెట్ (34 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడినా ఫలితం లేకపోయింది. కెప్టెన్ హెడ్ (13 బంతుల్లో 23; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించగా... మిగిలినవాళ్లు విఫలమయ్యారు. పాకిస్తాన్ బౌలర్లలో సయీమ్ అయూబ్, అబ్రార్ అహ్మద్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇరు జట్ల మధ్య శనివారం ఇక్కడే రెండో టి20 జరగనుంది.

రష్యా రాజధాని మాస్కోలో రికార్డు స్థాయిలో 60.62 సెంటీమీటర్ల మేర మంచు కురిసింది. తాత్కాలిక స్టోరేజీ వీధిలో గుట్టలుగా పేరుకుపోయిన మంచును దాటి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులు



అమెరికాలో మంచుతుపాన్ ప్రభావంతో న్యూజెర్సీ రాష్ట్రం ప్యాటెర్సన్‌లో ఉన్న గ్రేట్ ఫాల్స్ జలపాతం బుధవారం పాక్షికంగా గడ్డకట్టుకుపోయింది

‘పనిమనుషుల సంక్షేమం’పై ఆదేశాల జారీకి సుప్రీం నో

- ఈ అంశం ప్రభుత్వాల పరిధిలోనిదంటూ స్పష్టీకరణ
- నగరాల్లో సర్వీస్ ఏజెన్సీలే అసలైన దోపిడీదార్లంటూ వ్యాఖ్య

న్యూఢిల్లీ: పని మనుషులకు కనీస వేతనాల అమలు, వారికి చట్టపరమైన భద్రత కల్పించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశాలించాలంటూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ అంశంపై ప్రస్తుతమున్న చట్టాలను సవరించాలని తాము ఆదేశించలేమని స్పష్టం చేసింది. న్యాయ పరిధిని అతిక్రమించలేమని తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం గురువారం పనివారల సంఘం ‘పెన్ థొరుఇలలర్గల్ సంగమ్’వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. దేశంలో పారిశ్రామికాభివృద్ధి నిలిచిపోవడానికి కార్మిక సంఘాలే ప్రధాన కారణమంటూ ధర్మాసనం నిందించింది. ‘ట్రేడ్ యూనియన్ల వల్ల దేశంలో ఎన్ని పారిశ్రామిక యూనిట్లు మూతబడ్డాయో తెలుసా?ఇది వాస్తవం. చక్కెర పరిశ్రమలు సహా దేశంలోని సంప్రదాయ పరిశ్రమలన్నీ రాజకీయ ప్రేరేపిత, నామమాత్రపు యూనియన్ల వల్లే మూతపడ్డాయి. వారికి పని చేయడం ఇష్టం లేదు. పారిశ్రామికాభివృద్ధి నిలిచిపోవడానికి కార్మిక సంఘాల నేతలే ప్రధాన కారణం’అని సీజేఐ వ్యాఖ్యానించారు. ‘ఇళ్లలో పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే కోట్లాది మందికి అన్యాయం జరుగుతోంది. వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారనేది వాస్తవం. దీనిని సరిచేసేందుకు కూడా తగు మార్గాలున్నాయి. వీరు తమ హక్కుల గురించి అవగాహనం పెంచుకోవాలి. మరిన్ని నైపుణ్యాలను వీరు అందిపుచ్చుకునేలా చూడాలి. మరెన్నో సంస్కరణలను కూడా చేపట్టాల్సిన అవసరముంది’అని ధర్మాసనం పేర్కొంది.

ఒక్కో ఇల్లు రణరంగమవుతుంది

నగరాల్లో ఉండే సర్వీస్ ఏజెన్సీలే అసలైన దోపిడీ కేంద్రాలుగా మారాయంటూ ఈ సందర్భంగా అభివర్ణించింది. ‘సుప్రీంకోర్టులోని ఓ విభాగంలో ప్రత్యేక నిపుణులకు వాస్తవానికి రూ.40 వేల చొప్పున ఓ ఏజెన్సీకి చెల్లిస్తున్నాం పాపం, ఆ నిపుణుల చేతికి ఇచ్చేది కేవలం రూ.19 వేలు మాత్రమే. ఇది స్వయంగా నా దృష్టికి వచ్చింది’అని సీజేఐ తెలిపారు. ‘ప్రస్తుతం మీరు కేవలం ఈ సంస్థల సేవలను మాత్రమే వాడుకుంటున్నారు. వీరిని పిలవడానికి ఒక పదం ఉంది. కానీ నేను ఈ కోర్టులో ఆ పదాన్ని వాడలేను. అన్ని ప్రధాన నగరాల్లోనూ ఇటువంటి పెద్ద సంస్థలు ఉన్నాయి. ఇవి పేద ప్రజలను దోచుకుంటున్నాయి. వీరే అసలైన దోపిడీదారులు’అని తెలిపారు. ‘అయితే, ఈ అంశాలకు సంబంధించి న్యాయ వ్యవస్థ పరిధిని అతిక్రమించి చట్టాలను చేయలేం. ఈ బాధ్యత న్యాయ వ్యవస్థది కాదు. ప్రభుత్వానిది. మేం ఆదేశాలు జారీ చేసిన పక్షంలో ఒక్కో ఇల్లు ఒక రణరంగంలా మారుతుంది’అని వ్యాఖ్యానించింది. ఈ విషయంలో ప్రభుత్వం కోరితే తప్ప, ఎలాంటి ఉత్తర్వులను జారీ చేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పని మనుషుల సంక్షేమం కోసం తగు నిబంధనలను రూపొందించే పనిలో చాలా రాష్ట్రాలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని కూడా తెలిపింది. అదే సమయంలో వారి కష్టాలు, ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించి, తగు చర్యల వేగవంతానికి ప్రయత్నాలు చేయాలని పిటిషనర్‌ను కోరుతూ ధర్మాసనం పిటిషన్‌ను కొట్టి వేసింది.

ప్రభుత్వాన్ని కూలదోయాలని ఆయన అనలేదు

సుప్రీంకోర్టులో వాంగ్‌చుక్ తరఫున కపిల్ సిబాల్ వాదనలు

న్యూఢిల్లీ: ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపునిచ్చినట్లు తనపై వస్తున్న ఆరోపణలను పర్యావరణ ఉద్యమకారుడు, జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉన్న సోనమ్ వాంగ్‌చుక్(59) తెలిపారు. అదే సమయంలో, విమర్శించే, నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు తనకుందని స్పష్టం చేశారు. వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలంటూ ఆయన భార్య గీతాంజలి అంగ్మో వేసిన పిటిషన్‌పై గురువారం జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ పీబీ వరాలేల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీనియర్ లాయర్ కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. పోలీసులు ఏదో ఒక వీడియో ఆధారంగా వాంగ్‌చుక్‌ను నిర్బంధంలోకి తీసుకున్నారన్నారు. ‘లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకుంటే, ఉద్యమం లేవదీసి ప్రభుత్వాన్ని కూలదోస్తామని గానీ, లద్దాఖ్ ప్రజలు భారత ఆర్మీలో చేరబోరని గానీ ఆయన అనలేదు. ప్రజాభిప్రాయ సేకరణ గురించీ ఆయన మాట్లాడనే లేదు. దేశానికి వ్యతిరేకంగా ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు’అని స్పష్టం చేశారు. వాంగ్‌చుక్ ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీని పొగుడుతూ, శాంతియుతంగా నిరసనలు తెలపాలని కోరుతున్న వీడియోలను చూపుతామని సిబాల్ చెప్పారు. హిందూ దేవుళ్లపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలను వాంగ్‌చుక్ చేయలేదన్నారు. రావణుడి చెర నుంచి సీతను విడిపించుకున్న రాముడు..అనంతరం ఆమెను వదిలివేసిన చందంగా, లద్దాఖ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందంటూ మాత్రమే ఆయన పోలిక చెప్పారన్నారు. ఇది కూడా నేరమే అయితే, మాట్లాడమే మానుకోవాల్సి వస్తుందని సిబాల్ వ్యాఖ్యానించారు. వాంగ్‌చుక్ భార్య గీతాంజలి సంప్రదాయ హిందువని ఆయన తెలిపారు. లద్దాఖ్‌లో గతేడాది సెప్టెంబర్‌లో రెండు రోజులపాటు జరిగిన నిరసనల్లో నలుగురు చనిపోగా, 90 మంది వరకు గాయపడ్డారు. వాంగ్‌చుక్ ప్రసంగాలే ఈ హింసను కారణమంటూ ప్రభుత్వం ఆయన్ను అరెస్ట్ చేసింది.

వాంగ్‌చుక్‌కు నిపుణుడితో వైద్య పరీక్షలు చేయించండి

జోధ్‌పూర్ జైలులో ఉన్న వాంగ్‌చుక్ కలుషిత నీటి కారణంగా ఉదర సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్నారంటూ భార్య గీతాంజలి వేసిన పిటిషన్‌ను ధర్మాసనం పరిశీలించింది. ప్రత్యేక నిపుణుడితో వెంటనే ఆయనకు వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించింది. వైద్య నివేదికను సోమవారానికి కల్లా తమకు సీల్డు కవర్‌లో అందజేయాలని కోరింది. వారానికోసారి ఆయనకు వైద్య పరీక్షలు చేయాలని, పరిశుభ్రమైన నీటిని ఆయనకు అందించాలని అధికారులకు స్పష్టం చేసింది. గత నాలుగు నెలల కాలంలో వాంగ్‌చుక్‌ను జైలు డాక్టర్ 21సార్లు పరీక్షించారని రాజస్తాన్ ప్రభుత్వం తరఫున లాయర్ ధర్మాసనానికి నివేదించారు. ఎటువంటి అనారోగ్యం లేదని, అన్నీ సాధారణంగా ఉన్నట్లు వెల్లడైందన్నారు.

సునేత్రకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి

ఎన్సీపీ నేతల డిమాండ్

- మహాయుతి కూటమి పార్టీలతో సుదీర్ఘ మంతనాలు
- పార్టీ పగ్గాలూ ఆమెకే ఇవ్వాలని డిమాండ్
- బారామతి నుంచి పోటీ చేయించాలని యోచన

ముంబై: భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) చీఫ్, దివంగత అజిత్ పవార్ భార్య సునేత్రకు తక్షణం మహారాష్ట్ర కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టాలని ఎన్సీపీ నేతలు డిమాండ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ సారథ్యంలో అధికారంలో ఉన్న మహాయుతి కూటమి పార్టీలతో ఈ మేరకు ఎన్సీపీ ముఖ్యనేతలు సుదీర్ఘ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పార్టీ పగ్గాలు సైతం సునేత్రకు అప్పగించాలని ఆ పార్టీ ముఖ్యులు భావిస్తున్నారు. అజిత్ పవార్ మరణంతో ఖాళీ అయిన బారామతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సునేత్రను పోటీకి నిలబెట్టాలని పార్టీ నేతలు యోచిస్తున్నారు.

విలీనంపై మొదలైన గుసగుసలు

బాబాయితో విబేధించి ఎన్సీపీని చీల్చి వేరు కుంపటి పెట్టుకున్న అజిత్ పవార్ లేకపోవడంతో ఇకపై పవార్ సారథ్యంలోని పార్టీని శరద్‌పవార్ నేతృత్వంలోని పాత పార్టీతో విలీనంచేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. అజిత్ వర్గం నేతలు ఇందుకు మొగ్గుచూపుతున్నారు. ‘‘ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా ఉన్న సునేత్ర సారథ్యంలోనే ఇకపై పార్టీ ముందుక నడవాలని నేతలంతా భావిస్తున్నారు. ఆమెకు కేబినెట్ మంత్రి పదవి ఇవ్వాలి. వాస్తవానికి శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ)తో మా పార్టీ ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో కలిసి పని చేస్తోంది. ఇకమీదటా శాశ్వతంగా కలిసే ఉంటాయి’’అని మహారాష్ట్ర ఆహార, ఔషధ నియంత్రణ శాఖ మంత్రి, ఎన్సీపీ సీనియర్ నేత నరహరి జిర్వాల్ అన్నారు. ‘‘పవార్‌ల కుటుంబాలు ఒక్కటవ్వాలి. ఎన్సీపీ(ఎస్పీ), ఎన్సీపీలు కలిసిపోవడమే ఉత్తమం’’అని ఎన్సీపీ సీనియర్ నేతలు నవాబ్ మాలిక్, ప్రమోద్ హిందూరావ్ అభిప్రాయపడ్డారు. అయితే సునేత్రకు పార్టీ పట్టంకట్టే అంశం ఇంత త్వరగా చర్చించాల్సిన అవసరం లేదని ఎన్సీపీ నేత, ఆహార, పౌరసరఫరాల మంత్రి ఛగన్ భుజ్‌బల్ వ్యాఖ్యానించారు. శరద్ పవార్ సమ్మతితోనే పార్టీల విలీనం సాధ్యమని ఎన్సీపీ(ఎస్పీ) నేత ఏక్‌నాథ్ ఖడ్సే అన్నారు.

వేడుకగా బీటింగ్ రిట్రీట్

- సంప్రదాయ బగ్గీలో విచ్చేసిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మోదీ తదితరులు

న్యూఢిల్లీ: గణతంత్ర వేడుకలకు ముగింపుగా ఏటా నిర్వహించే బీటింగ్ రిట్రీట్ గురువారం వేడుకగా జరిగింది. ఢిల్లీలో చారిత్రక విజయ్ చౌక్ వద్ద కన్నులపండువగా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు, పలువురు విశిష్ట అతిథులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపతి సంప్రదాయ గుర్రపు బగ్గీలో విచ్చేశారు. ఈ సందర్భంగా సైనిక దళాలు ప్రదర్శించిన విన్యాసాలు ఆహూతులను అలరించాయి. త్రివిధ దళాల బ్యాండ్లు వాయించిన ‘కదం కదం బఢాయె జా’, ‘విజయ్ భారత్’, ‘వందేమాతరం’బాణీలు ఆకట్టుకున్నాయి. ఆవరణ అంతటా ఏర్పాటు చేసిన భారీ తెరలపై కార్యక్రమాలను ఆహూతులు తిలకించారు. 150 ఏళ్లు నిండిన వందేమాతర గేయంతో పాటు దేశ చరిత్రలో పలు కీలక ఘట్టాలను స్ఫురణకు తెచ్చేలా సైనిక దళాలు పలు ఆకృతుల్లో విన్యాసాలు చేశాయి. గగన్‌యాన్, ఆపరేషన్ సిందూర్ వంటివి ఇందులో చోటుచేసుకున్నాయి. అనంతరం సైనిక పటాలాలు ప్రాచీన భారత యుద్ధ రీతులకు అద్దం పట్టే అర్ధచంద్ర, గరుడ తదితర వ్యూహాల్లో బారులు తీరి అలరించాయి. ముందుగా ప్రకటించినట్టుగానే ఈసారి విజయ్ చౌక్ వద్ద ఆహూతుల ఎన్‌క్లోజర్లకు తొలిసారిగా వేణువు, డమరుకం, ఏక్‌తారా, మృదంగం, నగాడా, పఖావజ్, సంతూర్, సారంగి, సరోద్, షెహనాయ్, సితార్, తబలా, వీణ వంటి సంగీత వాయిద్యాల పేర్లు పెట్టడం విశేషం. ఈసారి గణతంత్ర వేడుకల సందర్భంగా కూడా ఎన్‌క్లోజర్లకు వినూత్నంగా నదుల పేర్లు పెట్టడం తెలిసిందే. చివరగా సారే జహా సె అచ్ఛా ఆలాపనతో కార్యక్రమం ముగిసింది.

అత్యంత నిరాశాజనకం

భారత్, ఈయూ వాణిజ్య ఒప్పందంపై అమెరికా అసహనం

న్యూయార్క్: పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా భారత్, యూరోపియన్ కూటమి కుదుర్చుకున్న కీలక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అమెరికా తన అక్కసును వెళ్లగక్కుతోంది. ఇప్పటికే అమెరికా వాణిజ్య విభాగం తన భారత వ్యతిరేక వైఖరిని వెల్లడించగా అదే బాటలో అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బీసెంట్ నడిచారు. గురువారం సీఎన్‌బీసీ వార్తాసంస్థ ‘స్వాంక్ ఆన్ దస్ స్ట్రీట్’కార్యక్రమంలో బీసెంట్ మాట్లాడారు. ‘‘తమ అత్యుత్తమ స్వప్రయోజనాల కోసం ఐరోపా దేశాలు పని చేయాలి. కానీ ఆయా దేశాలు ఆ దిశగా పయనించట్లేవు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకున్నందుకు అతి త్వరలోనే అవి బాధపడటం ఖాయం. ఉక్రెయిన్–రష్యా యుద్ధ ప్రభావాలకు గురవుతున్నా కూడా అవేం పట్టన్నట్లు యూరప్ దేశాలు భారత్‌తో ఒప్పందం చేసుకోవడం దారుణం. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురును భారత్ శుద్ధి చేసి రిఫైన్డ్ చమురు ఉత్పత్తులను విక్రయిస్తోంది. వాటిని యూరప్ దేశాలు ఎగబడి కొనుగోలుచేస్తున్నాయి. ఇలా పరోక్షంగా రష్యాకు ఈయూ దేశాలు నిధులను సమకూర్చుతున్నాయి. ఈ నిధులు, లాభాల భరోసాతోనే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగిస్తోంది’’ అని బీసెంట్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

గ్లోబల్ ఏఐ రంగానికి గమ్యస్థానంగా భారత్

ఏఐ సంస్థల సారథులు, నిపుణులతో మోదీ

న్యూఢిల్లీ: భారత్‌లో డిజిటల్ రంగ వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) రంగానికి భారత్ గమ్యస్థానంగా మారుతోందంటూ హర్షం వెలిబుచ్చారు. ‘‘అందరి కోసం ఏఐ అన్నదే భారత్ నినాదం . ఇక్కడి అపార వైవిధ్యాన్ని, అవకాశాల స్థాయిని నేడు ప్రపంచమంతా గుర్తిస్తోంది’’ అన్నారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఇండియాఏఐ ఇంపాక్ట్ శిఖరాగ్ర భేటీ జరగనుంది. ఈ నేపథ్యంలో పలు ఏఐ కంపెనీల సీఈఓలు, ఆ రంగ నిపుణులతో ప్రధాని గురువారం తన నివాసంలో భేటీ అయ్యారు. నూతన టెక్నాలజీని అన్ని రంగాలూ రెండు చేతులా అందిపుచ్చుకోవాల్సిన అవసరం చాలా ఉందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. అయితే, భారత్ పాటించే విలువలకు దేశ ఏఐ వ్యవస్థ అద్దం పట్టడం చాలా ముఖ్యమన్నారు.

11 మంది నేరగాళ్లకు చైనాలో ఉరిశిక్ష

బ్యాంకాక్: మయన్మార్‌కు చెందిన నేరగాళ్ల ముఠాలోని ఒకే కుటుంబంలోని 11 మందికి చైనాలో గురువారం ఉరిశిక్షలను అమలు చేశారు. ఈ ముఠాకు 14 మంది చైనీయులను చంపడంతోపాటు సైబర్ స్కాం, గ్యాబ్లింగ్ కార్యకలాపాలతో సంబంధముందని వెన్‌ఝౌ నగర ఇంటర్మీడియట్ పీపుల్స్ కోర్టు పేర్కొంది. మయన్మార్ సరిహద్దుల్లోని వీరి స్థావరంపై అక్కడి అధికారుల సాయంతో 2023 నవంబర్‌లో దాడి చేసి పట్టుకున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో వీరికి కోర్టు శిక్షను ఖరారు చేసింది. నవంబర్‌లో వీరు పెట్టుకున్న వినతిని తిరస్కరించింది. మయన్మార్, లావోస్, కాంబోడియాల్లోని నేరగాళ్ల ముఠాలు ఉద్యోగాలు ఆశచూపి లేదా బలవంతంగా తీసుకువచ్చిన యువతను సైబర్ స్కాంలకు వాడుకుంటుండటం తెల్సిందే.

హక్కుల ఉల్లంఘనలను బయటపెట్టిన చైనా వాసికి అమెరికాలో రాజకీయ ఆశ్రయం

వాషింగ్టన్: చైనాలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను బయటపెట్టిన ఆ దేశపౌరుడికి, అమెరికాలో నివసించడానికి రాజకీయ ఆశ్రయం లభించింది. స్వదేశానికి పంపించిన పక్షంలో అతడిని శిక్షించేందుకు అవకాశాలున్నట్లు భయాందోళనలు వ్యక్తమవుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు న్యూయార్క్‌లోని ఇమిగ్రేషన్ కోర్టు పేర్కొంది. 2021లో అమెరికాలోకి దొంగచాటుగా ప్రవేశించిన గ్వాన్ హెంగ్(38) ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ట్రంప్ ప్రభుత్వం మొదలుపెట్టిన వలసదారుల నిర్బంధ కార్యక్రమంలో అతడు అధికారులకు దొరికిపోయాడు. అతడిని ఉగాండాకు పంపించేయాలని అధికారులు భావించారు. జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌లో 10 లక్షల మంది ఉయ్‌గుర్ ముస్లిం మైనారిటీలపై చైనా ప్రభుత్వం సాగిస్తున్న అణచివేత చర్యలను దొంగచాటుగా చిత్రీకరించిన గ్వాన్ అమెరికాలోకి ప్రవేశించేందుకు ముందుగా ఆన్‌లైన్‌లో ఉంచాడు. ఈ విషయాలు వెలుగులోకి రావడంతో అతడిని ఉగాండాకు పంపాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకుంది. బుధవారం గ్వాన్ హెంగ్ కేసుపై విచారణ చేపట్టిన జడ్జి చార్లెస్ ఔస్‌ల్యాండర్.. గువాన్‌ను ఒక విశ్వసనీయమైన సాక్షిగా కోర్టు గుర్తించిందని, ఆశ్రయం పొందడానికి అతనికి ఉన్న చట్టపరమైన అర్హత రుజువైందని తెలిపారు. గువాన్‌ను తిరిగి చైనాకు పంపితే అక్కడి ప్రభుత్వం నుంచి ప్రతీకార చర్యలు ఎదురవుతాయన్న అతని భయం సరైనదేనని జడ్జి పేర్కొన్నారు. కాగా, అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి బాధ్యతలు చేపట్టాక అత్యంత విజయవంతమైన రాజకీయ ఆశ్రయం కేసుల్లో ఒకటిగా దీనిని పేర్కొంటున్నారు. 2010–2024 మధ్య రాజకీయ ఆశ్రయ అభ్యర్థనల్లో 28 శాతం వరకు ఆమోదం పొందగా ట్రంప్ హయాంలో ఇది 10 శాతానికి పడిపోయింది.

ఎల్జీ సక్సేనాకు ఢిల్లీ కోర్టులో ఊరట

న్యూఢిల్లీ: ఉద్యమకారిణి మేధా పాట్కర్ వేసిన 25 ఏళ్లనాటి పరువు నష్టం కేసు నుంచి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వీకే సక్సేనాకు విముక్తి లభించింది. సక్సేనాకు వ్యతిరేకంగ చేసిన ఆరోపణలను పాట్కర్ నిరూపించలేకపోయారని కోర్టు తెలిపింది. ఈ కేసు 2000వ సంవత్సరం నుంచి నడుస్తోంది. నర్మదా బచావో ఆందోళన్‌కు మేధా పాట్కర్ సారథ్యం వహించగా, అదే సమయంలో కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీవోను వీకే సక్సేనాను అహ్మదాబాద్ కేంద్రంగా నిర్వహించేవారు. మేధా పాట్కర్, నర్మదా బచావో ఆందోళన(ఎన్‌బీఏ)కు వ్యతిరేకంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక కథనం ప్రచురితమైంది. దీనిపై పాట్కర్ కేసు వేశారు. తాజాగా విచారణ జరిపిన ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ రాఘవ్ శర్మ..అవి అప్పటి ఎన్‌బీఏ కార్యకలాపాలపై చేసినవే తప్ప, ప్రత్యేకంగా పాట్కర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కాదని స్పష్టం చేశారు.

బిహార్‌లో ‘సర్’పై సుప్రీం తీర్పు రిజర్వు

న్యూఢిల్లీ: బిహార్‌లో చేపట్టిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫామ్స్ అనే ఎన్జీవో సహా పలువురు వేసిన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు గురువారం రిజర్వులో ఉంచింది. ఈ అంశంపై సీనియర్ లాయర్లు కపిల్ సిబాల్, అభిషేక్ సింఘ్వి, ప్రశాంత్ భూషణ్, గోపాల్ శంకరనారాయణన్ తదితరుల వాదనలు ముగియడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఈసీ తరఫున రాకేశ్ ద్వివేది, మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ అంశంపై గతేడాది ఆగస్ట్ 12వ తేదీన ధర్మాసనం తుది వాదనలను ప్రారంభించింది. ఆ సమయంలో, ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చడం, తొలగించడం ఎన్నికల సంఘం (ఈసీ) రాజ్యాంగ పరిధిలోకి వస్తుందని అభిప్రాయపడింది. కాగా, సర్ ప్రక్రియను సమర్థించుకున్న ఈసీ.. ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీలను పౌరసత్వానికి ప్రామాణిక ఆధారాలుగా పరిగణించలేమని స్పష్టం చేసింది.

‘సుప్రీం’ డిజిటల్ బాట: సీజేఐ సూర్యకాంత్

న్యూఢిల్లీ: రోజువారీ వ్యవహారాల నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు సుప్రీంకోర్టు డిజిటల్ బాట పట్టింది. పెండింగ్ కేసు భారాన్ని తగ్గించుకోవడంలో కూడా కృత్రిమ మేధ (ఏఐ)ను మరింతగా వినియోగించాలని నిర్ణయించింది. ఈ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గురువారం వెల్లడించారు. కేసుల విచారణ చేపట్టడానికి ముందు ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ‘‘పలు హైకోర్టులతో డిజిటల్ భాగస్వామ్య వేదిక ఏర్పాటు చేశాం. ఆయా కోర్టులు, ట్రయల్ కోర్టుల ఆదేశాలు, తీర్పులకు అనుగుణంగా సంబంధిత కేసుల స్థితిగతులు అక్కడ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయి. తద్వారా పెండింగ్ కేసుస్పరిస్థితిపై ఎప్పటికప్పుడు స్పష్టత వస్తుంటుంది. అలాగే కోర్టు ఫీజులు తదితరాల చెల్లింపు కోసం సమీకృత ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థను కూడా తీసుకొచ్చాం. సుప్రీంకోర్టు భద్రతా వ్యవస్థను కూడా మరింతగా డిజిటైజ్ చేసి ఆధునీకరిస్తున్నాం’’అని సీజేఐ వివరించారు.

ఏఐ కేవలం పనిముట్టు మాత్రమే: సీబీఐ చీఫ్

న్యూఢిల్లీ: కృత్రిక మేధను కేవలం దర్యాప్తులను వేగవంతం చేయడానికి తోడ్పడే ఓ పరికరంగా మాత్రమే వాడుకోవాలని సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అన్నారు. మానవ మేధకు, నిర్ణయ సామర్థ్యానికి, విచక్షణ జ్ఞానానికి దాన్ని ప్రత్యామ్నాయంగా భావించరాదన్నారు. గురువారం జరిగిన 134 మంది సీబీఐ నూతన ఎస్సైల పాసింగ్‌ఔట్ పరేడ్ ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ‘‘నేర్చుకునే ప్రక్రియ మీకు నేటితో ముగియలేదు. అది జీవితకాలం పాటు కొనసాగాల్సిందే. ఎప్పటికప్పుడు కొత్త అంశాలను నేర్చుకుంటూ ఉండాల్సిందే. నిజమైన అభ్యసన మొదలయ్యేది మీరు క్షేత్రస్థాయిలో అడుగుపెట్టిన తర్వాతేనని గుర్తుంచుకోండి’’అని వారికి సూచించారు. సీబీఐ చరిత్రలో అతి పెద్ద బ్యాచ్ ఇదేనని సూద్ చెప్పారు. వారిలో 18 మంది మహిళలు ఉండటం పట్ల హర్షం వెలిబుచ్చారు.

మినీ బస్సు, ట్రక్కు ఢీ.. 11 మంది మృతి

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా రాజధాని జొహన్నెస్‌బర్గ్‌లో సంభవించిన ఘోర రోడ్డు ప్రమాదంలో 11 మంది మృత్యువాతపడ్డారు. క్వాజులు–నటాల్ ప్రావిన్స్‌లోని డర్బన్ నగర సమీపంలో గురువారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. యూటర్న్ తీసుకునే క్రమంలో ట్రక్కు డ్రైవర్ ఎదురుగా వస్తున్న మినీ బస్సును వేగంగా ఢీకొట్టాడు. ఆ తీవ్రతకు అక్కడికక్కడే బస్సులోని 11 మంది చనిపోయారు. పలువురికి తీవ్రంగా గాయాలయ్యాయి. లోపల ఇరుక్కుపోయిన మినీ బస్సు డ్రైవర్‌ను అతికష్టమ్మీద బయటకు తీశారు.

42 కిలోల హెరాయిన్.. 4 హ్యాండ్ గ్రనేడ్లు సీజ్

చండీగఢ్: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో గురువారం పోలీసులు 42.9 కిలోల హెరాయిన్‌తోపాటు ఒక పిస్టల్, 4 హ్యాండ్ గ్రనేడ్లను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దుల ఆవలి నుంచి దొంగచాటుగా వీటిని సరఫరా చేసినట్లు అనుమానిస్తున్నారు. గ్రామ రక్షణ కమిటీ(వీడీసీ)లిచ్చిన నిఘా సమాచారంతో ఊత్తియన్ గ్రామానికి సమీపంలో ఓ బైక్‌ను అడ్డగించారు. పోలీసులను చూసి దుండగులు బైక్‌ను వదిలేసి, పొలాల్లోకి పరారయ్యారు. అనంతరం అమృత్‌సర్‌కు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని, విచారణ చేపట్టారు. అంతర్జాతీయ సరిహద్దులకు ఆవలి నుంచి సీమాంతర నార్కో–టెర్రర్ నెట్‌వర్క్ ముఠా వీటిని డ్రోన్ల ద్వారా తీసుకువచ్చినట్లు డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు.

ప్రతి 10 లక్షల జనాభాకు 22 మంది జడ్జీలు

న్యూఢిల్లీ: దేశంలో ప్రతి 10 లక్షల జనాభాకు సుమారు 22 మంది న్యాయమూర్తులు ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. ప్రతి 10 లక్షల జనాభాకు కనీసం 50 జడ్జీలుండాలని 1987లో లా కమిషన్ తన 120వ నివేదికలో సిఫారసు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. గురువారం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ఒక నిర్దిష్ట సంవత్సరంలో ప్రతి 10 లక్షల జనాభాకు ఎంతమంది న్యాయమూర్తులు ఉన్నారనే నిష్పత్తిని లెక్కించడానికి తమ శాఖ 2011 జనాభా లెక్కల డేటా (సుమారు 121 కోట్లు)ను ప్రాతిపదికగా తీసుకుంటుందన్నారు. దీనిని 2026 సంవత్సరంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు, జిల్లా, దిగువ కోర్టులలో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్యతో పోల్చి లెక్కిస్తామన్నారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో ప్రకారం 2023లో దేశంలోని జైళ్లలో 3,89,910 మంది విచారణ ఖైదీలున్నట్లు ఆయన వివరించారు.

సభలో ఎంపీల ముచ్చట్లపై స్పీకర్ బిర్లా అసహనం

న్యూఢిల్లీ: లోక్‌సభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఆగకుండా అదే పనిగా ముచ్చట్లలో మునిగిపోయిన ఎంపీలపై స్పీకర్ బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. కబుర్లు ఇంకా కొనసాగించాలనుకుంటే వెంటనే సభ నుంచి వెళ్లిపోవాలంటూ వారిని సుతిమెత్తగా మందలించారు. వారి కబుర్ల కాలక్షేపం ఇతర సభ్యులకు అంతరాయం కలిగిస్తోందని చెప్పారు. వారి ప్రవర్తన సభ హుందాతనాన్ని దెబ్బతీస్తోందన్నారు. సంక్షిప్తంగా మాట్లాడుకోవాలే తప్ప, అదేపనిలో చర్చలు సాగించడం తగదని హితవు పలికారు. కబుర్లతో సభా కార్యక్రమాలకు అవరోధం కలిగించే వారిని ఇకపై పేరుతో ప్రస్తావిస్తానన్న ఆయన..తోటి సభ్యులతో మాటలు కట్టిపెట్టాలంటూ కాంగ్రెస్ సభ్యుడు కేసీ వేణుగోపాల్‌కు చురకలంటించారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో 2న మమత భేటీ

న్యూఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ సారథ్యంలోని పార్టీ ప్రతినిధి బృందం ఫిబ్రవరి రెండో తేదీన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో భేటీకానుంది. టీఎంసీ బృందానికి సీఈసీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారని ఈసీ ఉన్నతాధికారులు గురువారం వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌లో లోపభూయిష్టంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేపై పోరాటాన్ని ఢిల్లీ వేదికగా కొనసాగిస్తానని బుధవారం మమత ప్రకటించిన మరుసటి రోజే ఈసీతో ఆమె అపాయింట్‌మెంట్ ఖరారుకావడం గమనార్హం. ‘‘ఎస్ఐఆర్ పేరిట ఈసీ, మోదీ సర్కార్ ఓటర్లను దారుణంగా వేధిస్తున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ మాటున దొడ్డిదారిలో ఎన్డీఏ ప్రభుత్వం ‘ది నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్సీ)’ని అమలుచేయాలని కుట్ర పన్నింది. బెంగాల్‌లో నిర్బంధాలను అంగీకరించబోను. జాతీయ పౌర పట్టీని అమలుకానివ్వను’’అని మమత బుధవారం వ్యాఖ్యానించారు.

కూలిన చిన్న విమానం.. 15 మంది మృతి

బొగొటా: కొలంబియాలోని ఈశాన్య నోర్టె డి సాంటాడెర్ ప్రావిన్స్‌లో చిన్న విమానం కూలిన ఘటనలో అందులోని మొత్తం 15 మంది మృత్యువాతపడ్డారు. కురాసికా ప్రాంతంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. కుకుటా విమానాశ్రయం నుంచి ఉదయం 11.42 గంటలకు టేకాఫ్ తీసుకున్న ఈ విమానం పర్వతప్రాంతంలోని ఒకానాకు వెళ్లాల్సి ఉంది. అయితే, 40 నిమిషాల ప్రయాణం అనంతరం కుప్పకూలింది. అందులో 13 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు.

అశ్వమేధ నాణేలు జారీ చేసిన గుప్తరాజు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

గుప్త సామ్రాజ్యం

గుప్తుల సమాచారం అనేక సాహిత్య, పురావస్తు ఆధారాల ద్వారా లభిస్తోంది. వీరి కాలంలోని అనేక మంది కవులు గుప్తులకు సంబంధించిన సమాచారాన్ని తమ గ్రంథాల ద్వారా అందించారు. సాహిత్యాధారాలతోపాటు గుప్తులు 42 శాసనాలను జారీ చేశారు. వీటిలో కొన్ని రాజ ప్రశస్తులు కాగా మిగిలినవి దాన శాసనాలు. మొదట కుషాణులకు సామంతులుగా ఉన్న గుప్తులు వారి రాజ్య పతనం తర్వాత అధికార పగ్గాలు చేపట్టారు.

> మౌర్య సామ్రాజ్యం అంతమైన తర్వాత మళ్లీ ఉత్తర భారత దేశాన్ని ఏకం చేసి పాలించిన రాజులు గుప్తులు. కుషాణ రాజ్య శిథిలాలపై క్రీ.శ. 4వ శతాబ్దంలో ఆవిర్భవించిన ఈ రాజ్యం 6వ శతాబ్దం వరకూ కొనసాగింది.

గుప్తుల రాజకీయ చరిత్ర

శ్రీగుప్తుడు

ఇతడు కుషాణుల సామంతుడిగానే పరిపాలన సాగించినట్లు తెలుస్తోంది. అందుకే నాటి సామంత రాజులు, భూస్వాములు ధరించే 'మహారాజ' అనే సాధారణ బిరుదును శ్రీగుప్తుడు ధరించాడు. ఇత్సింగ్ ప్రకారం.. మృగశిఖవనం వద్ద చైనాకు చెందిన బౌద్ధ సన్యాసుల ప్రయోజనార్థం శ్రీగుప్తుడు ఒక దేవాలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. అంతేగాక దాని నిర్వహణకు 20 గ్రామాలను కూడా అతడు దానం చేశాడు.

ఘటోత్కచ గుప్తుడు

ఇతడు క్రీ.శ.300 ప్రాంతంలో రాజ్యానికి వచ్చాడు. ఘటోత్కచుడు కూడా తన తండ్రి శ్రీగుప్తుడిలాగే ఒక సామంతరాజుగానే పరిపాలించాడు. ఇతడు తన కుమారుడైన మొదటి చంద్రగుప్తుడికి లిచ్ఛవీల రాకుమార్తె కుమారదేవితో వివాహం జరిపించాడు. తద్వారా గుప్త రాజ్య పటిష్ఠతకు కృషి చేశాడు.

మొదటి చంద్రగుప్తుడు

ఇతడు తన తాత, తండ్రిలా 'మహారాజ' అనే బిరుదుతో కాకుండా 'మహారాజాధి రాజు'గా ప్రసిద్ధుడయ్యాడు. గుప్తవంశంలో తొలి స్వతంత్ర రాజుగా ఇతడిని భావించాలి. మొదటి చంద్రగుప్తుడు క్రీ.శ.320లో గుప్త శకాన్ని ప్రారంభించాడు. తన భార్య తరపు నుంచి మగధ రాజ్యాన్ని పొందాడు. అందుకే తన నాణేలన్నింటిపై తన భార్య కుమారదేవి చిత్రంతో పాటు లిచ్ఛవీ వంశస్తుల పేర్లనూ ముద్రించాడు. గుప్త సామ్రాజ్య విస్తరణను చంద్రగుప్తుడే ప్రారంభించాడు.

సముద్ర గుప్తుడు

సముద్ర గుప్తుడు రాజ్యానికి రాకముందు..'కచ' అనే మరో గుప్త రాకుమారుడు ఈ రాజ్యాన్ని పాలించినట్లు కొన్ని నాణేల ద్వారా తెలుస్తోంది. సముద్రగుప్తుడు ఈ వంశంలో అందరి కంటే గొప్పరాజు. గుప్తుల జైత్రయాత్రను ఆసేతు హిమాచలం కొనసాగించాడు. సముద్రగుప్తుడి విజయాలపై ఇతడి ఆస్థాన కవి హరిసేనుడు ప్రయాగ ప్రశస్తి (అలహాబాద్ ప్రశస్తి)ని జారీ చేశాడు. దక్షిణాపథాన్ని పాలించే 12మంది రాజులను సముద్రగుప్తుడు జయించాడు. తర్వాత వారినే తన సామంతులుగా నియమించుకున్నాడు. ఆర్యావర్తాన్ని పాలించే 8 మంది రాజులను ఓడించి వారి రాజ్యాలను స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత నేపాల్, బెంగాల్, అస్సాం మొదలైన సరిహద్దు రాజ్యాలను జయించాడు. అనేక ఆటవిక రాజ్యాలూ సముద్ర గుప్తుడికి దాసోహమన్నాయి. ఆ తర్వాత దైవపుత్ర షహానుషాహీలు, శక మురుందులు,సింహళీయులూ ఇతడి సార్వభౌమత్వాన్ని స్వచ్ఛందంగా అంగీకరించారు. సముద్రగుప్తుడిలో సైనిక సామర్థ్యంతో పాటు,కవితా గుణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇతడికి 'కవిరాజు' అనే బిరుదు ఉంది. తన విజయాలకు గుర్తుగా సముద్ర గుప్తుడు అశ్వమేధ యాగాన్ని నిర్వహించాడు. పులిని వేటాడుతున్నట్లు, వీణను సాధన చేస్తున్నట్లు ఉండే చిహ్నాలతో పలు నాణేలు జారీ చేశాడు. అప్రతిరథ, సర్వరాజాచ్ఛేత, అశ్వమేధ పరాక్రమ, వ్యాఘ్ర పరాక్రమ.. తదితర బిరుదులు ఇతడికి ఉన్నాయి.

రెండో చంద్రగుప్తుడు

ఇతడికి విక్రమాదిత్య, నరేంద్రచంద్ర, సింహచంద్ర, సింహ విక్రమ.. తదితర బిరుదులున్నాయి. విశాఖదత్తుని 'దేవీచంద్రగుప్తం' అనే గ్రంథం ప్రకారం.. రెండో చంద్రగుప్తుడు తన అన్న రామగుప్తుడిని వధించి సింహాసనాన్ని ఆక్రమించినట్లు తెలుస్తోంది. ఇతడు సౌరాష్ట్ర, గుజరాత్ ప్రాంతాలను తన సామ్రాజ్యంలో విలీనం చేశాడు. దీంతో పశ్చిమాసియాతో పెద్ద ఎత్తున వ్యాపార–వాణిజ్యాలు నిర్వహించే అవకాశం కలిగింది. రెండో చంద్రగుప్తుడు.. తన కుమార్తె ప్రభావతీ గుప్తను వాకాటక రెండో రుద్రసేనుడికిచ్చి వివాహం చేశాడు. ఇతడు తన సైనిక విజయాలను చంద్ర అనే పేరుతో మెహ్రౌలీ ఇనుప స్తంభ శాసనాన్ని జారీచేశాడు. తన తండ్రి సముద్రగుప్తుడిలాగే రెండో చంద్రగుప్తుడు కూడా అనేక బంగారు నాణేలు జారీ చేశాడు. సింహాన్ని వధిస్తున్నట్లుగా, చేతిలో పుష్పాన్ని ధరించినట్లుండే చిహ్నాలతో ఇతడు బంగారు నాణేలు జారీ చేశాడు. ఇతడు ఉజ్జయినీని తన రెండో రాజధానిగా చేసుకున్నాడు. రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులున్నట్లు ప్రతీతి.

కుమార గుప్తుడు

తన సోదరుడు గోవింద గుప్తుడితో వారసత్వ తగాదాల అనంతరం ఇతడు రాజ్యానికి వచ్చాడు. క్రీ.శ.415 నుంచి క్రీ.శ.455 వరకు దాదాపు 40 ఏళ్లపాటు ఇతడు గుప్త సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. కుమారగుప్తుడు జారీచేసిన 1,400 నాణేలు మహారాష్ట్రలోని సామంద్ అనే ప్రాంతంలో బయటపడ్డాయి. తాను నిర్వహించిన అశ్వమేధ యాగానికి గుర్తుగా.. సముద్రగుప్తుడిలాగే ఇతడు కూడా అశ్వమేధ నాణేలు జారీ చేశాడు. కుమారు గుప్తుడు.. మహేంద్రాదిత్య, అశ్వమేధ మహేంద్ర అనే బిరుదులతో నాణేలు జారీ చేశాడు. మయూర వాహనంపై కార్తికేయుడి చిత్రంతో బంగారు నాణేలు ముద్రించాడు.

స్కంద గుప్తుడు

ఇతడు విక్రమాదిత్యుడు అనే బిరుదును ధరించాడు. వారసత్వ యుద్ధాల్లో పురు గుప్తుడిని ఓడించి రాజ్యానికి వచ్చాడు. జునాగఢ్, భిటారి ప్రశస్తుల్లో.. స్కందగుప్తుడు తన శత్రువుల గురించి పేర్కొన్నాడు. హూణులపై ఇతడు సాధించిన విజయాల వల్ల 50 ఏళ్లపాటు గుప్త సామ్రాజ్యానికి హూణుల నుంచి ప్రమాదం తొలగిపోయింది.

బుధ గుప్తుడు

బుధ గుప్తుడి కాలంలో గుప్తసామ్రాజ్య పతనం ప్రారంభమైంది. ఇతడి తర్వాత భానుగుప్తుడు, నరసింహ గుప్త, బాలాదిత్యుడు, 3వ కుమారగుప్తుడు, విష్ణుగుప్తుడు పాలించారు. గుప్తవంశ పాలన క్రీ.శ. 550లో అంతమైంది.

మాదిరి ప్రశ్నలు

1. 'ఆర్య మంజుశ్రీ మూలకల్ప' గ్రంథం ప్రకారం బౌద్ధులను హింసించిన గుప్తరాజు?
   ఎ) సముద్ర గుప్తుడు బి) కచ గుప్తుడు
   సి) నరసింహ బాలాదిత్యుడు
   డి) విష్ణు గుప్తుడు
2. భూమిపై ఉన్న సమస్త రాజులను ఓడించినట్లు ఎరాన్ ప్రశస్తిలో పేర్కొన్న రాజు?
   ఎ) మొదటి చంద్రగుప్తుడు
   బి) రెండో చంద్రగుప్తుడు
   సి) సముద్రగుప్తుడు డి) స్కంద గుప్తుడు
3. గుప్తుల అధికారిక చిహ్నం?
   ఎ) పులి బి) గరుడ
   సి) వీణ డి) సింహం
4. కామరూపలో సముద్రగుప్తుడి ప్రతినిధిగా నియమితుడైన రాజు?
   ఎ) భాస్కర వర్మన్ బి) సూర్య వర్మన్
   సి) పుష్య వర్మన్ డి) గృహ వర్మన్
5. సముద్రగుప్తుడికి కానుకలు పంపిన గాంధార రాజు?
   ఎ) కిదార బి) చిరాతదత్త
   సి) సిద్ధార్థ డి) నరసింహన్
6. రోమ్‌కు రాయబార బృందాన్ని పంపిన గుప్తరాజు?
   ఎ) పురు గుప్తుడు బి) సముద్ర గుప్తుడు
   సి) కుమార గుప్తుడు డి) బుధ గుప్తుడు
7. బోధ్‌గయలో సింహళ విహారాన్ని నిర్మించిన శ్రీలంక రాజు?
   ఎ) శ్రీ మార విజయోత్తుంగ వర్మ
   బి) శ్రీ మేఘవర్మ సి) విజయబాహు
   డి) కుమార బాహు
8. తాను వీణ వాయిస్తున్నట్లుగా బంగారు నాణేలను జారీ చేసిన రాజు..?
   ఎ) కుమార గుప్తుడు
   బి) చంద్రగుప్త విక్రమాదిత్యుడు
   సి) సముద్ర గుప్తుడు డి) శ్రీ గుప్తుడు
9. కృష్ణ చరితం అనే గ్రంథాన్ని రచించిన గుప్తరాజు?
   ఎ) సముద్ర గుప్తుడు
   బి) నరసింహ గుప్తుడు
   సి) మొదటి చంద్రగుప్తుడు
   డి) రెండో చంద్రగుప్తుడు
10. అశ్వమేధ నాణేలు జారీ చేసిన గుప్తరాజు?
   ఎ) విష్ణు గుప్తుడు బి) సముద్ర గుప్తుడు
   సి) కుమార గుప్తుడు డి) బి, సి
11. సముద్ర గుప్తుడిని 'ఇండియన్ నెపోలియన్' అని పిలిచినవారు ?
   ఎ) సర్ విలియం జోన్స్
   బి) వి.ఎ.స్మిత్ సి) హెచ్.సి. రామచౌదరి
   డి) కె.పి. జయస్వాల్
12. రెండో చంద్రగుప్తుడి చేతిలో హతుడైన శకరాజు?
   ఎ) రెండో రుద్రసేనుడు
   బి) మూడో రుద్రసేనుడు
   సి) రెండో రుద్రసింహుడు
   డి) మూడో రుద్రసింహుడు
13. సాహసాంక, శకారి అనే బిరుదులున్న గుప్త రాజు?
   ఎ) మొదటి చంద్రగుప్తుడు
   బి) రెండో చంద్రగుప్తుడు
   సి) సముద్ర గుప్తుడు డి) కుమార గుప్తుడు
14. నవ రత్నాలు ఏ రాజు ఆస్థాన కవులు?
   ఎ) సముద్రగుప్తుడు బి) కచ గుప్తుడు
   సి) రెండో చంద్రగుప్తుడు డి) బుధ గుప్తుడు
15. రెండో చంద్రగుప్తుడి కాలంలో భారతదేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు?
   ఎ) ఇత్సింగ్ బి) పాన్‌చావో
   సి) హుయాన్‌చాంగ్ డి) ఫాహియాన్
16. ఖడ్గమృగాన్ని సంహరిస్తున్నట్లుగా నాణేలు జారీ చేసింది?
   ఎ) కుమార గుప్తుడు బి) 2వ చంద్రగుప్తుడు
   సి) సముద్రగుప్తుడు
   డి) మొదటి చంద్రగుప్తుడు
17. సుదర్శన తటాకానికి మరమ్మతులు నిర్వహించినట్లు శాసనం జారీ చేసింది?
   ఎ) స్కంద గుప్తుడు బి) కుమార గుప్తుడు
   సి) పురు గుప్తుడు డి) బుధ గుప్తుడు
18. హూణుల దాడిని విజయవంతంగా ఎదుర్కొన్న గుప్తరాజు?
   ఎ) సముద్ర గుప్తుడు బి) నరసింహ గుప్తుడు
   సి) స్కంద గుప్తుడు డి) బి, సి
19. వంద రాజులకు అధిపతిగా ప్రశస్తుడైన గుప్త రాజు?
   ఎ) స్కంద గుప్తుడు బి) సముద్ర గుప్తుడు
   సి) మొదటి చంద్రగుప్తుడు
   డి) రెండో చంద్రగుప్తుడు
20. సముద్రగుప్తుడి పాలనలో హరిసేనుడు అధిష్ఠించిన పదవి?
   ఎ) మహాదండ నాయకుడు
   బి) కుమారామాత్యుడు
   సి) సంధి విగ్రాహకుడు
   డి) పైవన్నీ
21. గుప్తుల కాలంలో రాష్ట్ర పాలకులను ఎలా పిలిచేవారు?
   ఎ) విషయపతి బి) ఉపారిక
   సి) కుమారామాత్య
   డి) అమాత్యా
22. గుప్తుల కాలంలో భూమి శిస్తు ఎంత?
   ఎ) 1/6వ వంతు
   బి) 1/4వ వంతు
   సి) 1/4 నుంచి 1/6వ వంతు
   డి) 1/8వ వంతు
23. గుప్తుల కాలంనాటి అధికారులను సరిగా జతపరచండి?

A) టిలుపతి	1) గజదళ అధ్యక్షుడు
B) పుష్టపాల	2) భూ విక్రయాల రికార్డులు
C) దివిర	3) లేఖకుడు
D) శౌల్కిక	4) సుంకాల వసూలు అధికారి

	A)	B)	C)	D)
ఎ)	1	2	3	4
బి)	2	1	4	3
సి)	4	3	2	1
డి)	3	4	1	2

24. గుప్తుల కాలంలో ఉపారికార, హిరణ్య అనేవి?
   ఎ) పన్నులు బి) అధికారులు
   సి) భూమి కొలబద్ధలు డి) నాణేలు
25. గుప్తుల కాలంలో గుజరాత్ నుంచి మాందసోర్‌కు వలస వెళ్లిన వ్యాపార సంఘం ఏ వృత్తికి సంబంధించింది?
   ఎ) కుండల తయారీ
   బి) సిల్క్ తయారీ
   సి) దంతపు వస్తువుల తయారీ
   డి) ఇనుప వస్తువుల తయారీ

సమాధానాలు

1) బి; 2) సి; 3) బి; 4) సి; 5) ఎ; 6) బి; 7) బి; 8) సి; 9) ఎ; 10) డి; 11) బి; 12) డి; 13) బి; 14) సి; 15) డి; 16) ఎ; 17) బి; 18) డి; 19) ఎ; 20) డి; 21) బి; 22) బి; 23) ఎ; 24) ఎ; 25) బి.

ఏ గ్రహాలకు ఉపగ్రహాలు లేవు?

సౌర కుటుంబం - భూమి

సౌర కుటుంబంలో సూర్యుడు, ఎనిమిది గ్రహాలు, ఉపగ్రహాలు, లఘు గ్రహాలు ఉంటాయి. సూర్యుడు మనకు అతి దగ్గరలో ఉన్న నక్షత్రం. ఎనిమిది గ్రహాల్లో భూమి ఒకటి. సూర్యగోళం భూమి కంటే 1.3 మిలియన్ రెట్లు పెద్దది. సూర్యుడి ఉపరితలంపై 6000°c, కేంద్రంలో 1,000,000°c ఉష్ణోగ్రత ఉంటుంది.

నక్షత్రాలు స్వయం ప్రకాశకాలు. కొన్ని కోట్ల నక్షత్రాల సముదాయాన్ని 'పాలపుంత' అంటారు. దీన్నే పాలవెల్లి, ఆకాశగంగ అని కూడా అంటారు.

మొత్తం గ్రహాల సంఖ్య – 8. గ్రహాల్లో బుధుడు సూర్యుడికి అతి చేరువలో ఉంటాడు. తర్వాత వరుసగా శుక్రుడు, భూమి, కుజుడు, గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలున్నాయి. **గ్రహాలను రెండు భాగాలుగా విభజించారు. అవి..**

1) అంతర్ గ్రహాలు 2) బాహ్య గ్రహాలు

అంతర గ్రహాలు: బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు.

బాహ్య గ్రహాలు: గురుడు,శని, యురేనస్, నెప్ట్యూన్.

గమనిక: 2006లో ప్రేగ్‌లో జరిగిన అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల సదస్సులో ప్లూటోను గ్రహాల జాబితా నుంచి తొలగించి డ్వార్ఫ్ (మరుగుజ్జు) గ్రహంగా ప్రకటించారు.

భూమి.. సూర్యుడి నుంచి 149.5 మిలియన్ కి.మీ. దూరంలో ఉంది. సూర్యకాంతి భూమిని చేరడానికి 8 నిమిషాల సమయం పడుతుంది. భూమి ఉపగ్రహం చంద్రుడు. భూమికి, చంద్రుడికి మధ్య దూరం సుమారు 3,84,365 కి.మీ.లు. సౌర కుటుంబం పుట్టుక గురించి అనేక ప్రతిపాదనలు ఉన్నాయి. అవి:

సిద్ధాంతకర్త	సిద్ధాంతం
చాంబర్లీన్,	గ్రహాల పరికల్పన
మౌల్టన్‌లు	సిద్ధాంతం
కాంట్	గ్యాసియస్ మాస్ థియరీ
లాప్లేస్	నెబ్యులార్ థియరీ
జీన్స్, జెఫ్రీ	టైడల్ సిద్ధాంతం
రస్సెల్, లిటిల్‌టన్	బైనరీ స్టార్ హైపోథీసిస్

భూచలనాలు – వాటి ఫలితాలు

భూమికి రెండు చలనాలున్నాయి. ఒకటి భూభ్రమణం, రెండోది భూపరిభ్రమణం. భూమి తన అక్షంపై తన చుట్టూ తాను పశ్చిమం వైపు నుంచి తూర్పునకు గంటకు 1610 కి.మీ. వేగంతో తిరుగుతుంది. భూమి తన చుట్టూ తాను తిరగడాన్ని భూభ్రమణం అంటారు.

భూమి తన చుట్టూ తాను తిరిగేటప్పుడు ఉత్తరాన ఒక బిందువు, దక్షిణాన ఒక బిందువు స్థిరంగా ఉంటాయి. ఉత్తరాన ఉన్న స్థిర బిందువును ఉత్తర ధ్రువమని, దక్షిణాన ఉన్న స్థిర బిందువును దక్షిణ ధ్రువమని అంటారు. భూభ్రమణం వల్ల రాత్రి, పగలు ఏర్పడతాయి.

ఉత్తర,దక్షిణ ధ్రువాలను కలుపుతూ భూ నాభి ద్వారా గీసిన ఊహారేఖను'అక్షం'అంటారు. భూమి తన అక్షంపై తాను తిరిగేటప్పుడు సూర్యుడికి ఎదురుగా ఉన్న అర్ధగోళంపై సూర్యకాంతి పడి పగలు, మిగిలిన అర్ధ గోళంలో రాత్రి ఏర్పడుతుంది.

భూమి ఒకసారి తన చుట్టూ తాను తిరిగి రావడానికి 23 గంటల 56 నిమిషాల 4.09 సెకన్లు అంటే 24 గంటలు లేదా ఒక రోజు పడుతుంది. భూభ్రమణం వల్ల రేయింబవళ్లు ఏర్పడడమే కాకుండా పవనాలు, సముద్ర ప్రవాహాల మార్గాల్లో మార్పులు సంభవిస్తాయి. సముద్రంలో రోజుకి రెండుసార్లు పోటుపాట్లు కలగడానికి భూభ్రమణమే కారణం.

భూమి తన అక్షంపై తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరిగి రావడాన్ని 'భూ పరిభ్రమణం' అంటారు. భూమి సూర్యుడి చుట్టూ తిరిగే నిర్ణీత మార్గాన్ని 'కక్ష్య' అంటారు. ఈ కక్ష్య దీర్ఘ వృత్తాకారంలో ఉంది. దీని పొడవు 965 కి.మీ. భూ పరిభ్రమణానికి ఒక సంవత్సర కాలం అంటే 365 1/4 రోజుల సమయం పడుతుంది.

సాధారణంగా సంవత్సరంలో 365 రోజులుంటాయి. అయితే మిగిలిన 1/4 రోజును (6 గం॥లను) నాలుగు సంవత్సరాలకు ఒకసారి కలిపి 366 రోజులుగా లెక్కిస్తారు. ఈ సంవత్సరాన్ని 'లీపు సంవత్సరం' అంటారు. అందువల్ల లీపు సంవత్సరంలో 366 రోజులుంటాయి. భూ పరిభ్రమణం వల్ల పగలు, రాత్రి వేళలో తేడాలు ఉంటాయి. రుతువులు ఏర్పడతాయి.

సూర్యుడి నుంచి అతి తక్కువ దూరంలో ఉండే భూమి స్థానాన్ని పరిహేళి అంటారు. సూర్యుడి నుంచి భూమికి కనిష్ఠ దూరం 147 మిలియన్ కి.మీ. ఈ పరిహేళి జనవరి 3న సంభవిస్తుంది.

సూర్యుడి నుంచి ఎక్కువ దూరంలో ఉండే భూమి స్థానాన్ని 'అపహేళి' అంటారు.ఈ అపహేళి జూలై 4న సంభవిస్తుంది. సూర్యుడి నుంచి భూమికి గరిష్ఠ దూరం 152 మిలియన్ కి.మీ. భూమి అక్షం వంగి ఉండడం, భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపు వెళ్లే కొద్దీ అక్షాంశాల నిడివి తగ్గడం వంటి కారణాలతో రాత్రింబవళ్లలో వ్యత్యాసం ఏర్పడుతుంది. భూమి అక్షం భూకక్ష్య మీది క్షితిజ లంబం నుంచి 23 $1/2$°లు వంగి ధ్రువ నక్షత్రానికి ఎదురుగా ఉంటుంది.

భూమి తన చుట్టూ తాను పడమర నుంచి తూర్పునకు తిరగడం వల్ల సూర్యుడు తూర్పున ఉదయించి పడమర అస్తమిస్తాడు. అదేవిధంగా ధ్రువాల వద్ద భూభ్రమణ వేగం – 0. భూమి అక్షం 23 $1/2$° వంగి ఉండడంతోపాటు భూమి.. సూర్యుడి చుట్టూ పరిభ్రమించడం వల్ల రుతువులు ఏర్పడతాయి. భూమి అక్షం వంగి ఉండక నిటారుగా ఉన్నట్లయితే సూర్యుడు ఎప్పుడూ భూమధ్య రేఖకు లంబంగానే ఉండేవాడు. దీనివల్ల భూమిపై ప్రాంతాలన్నీ సంవత్సరం పొడవునా ఒకే రకమైన శీతోష్ణస్థితిని కలిగి ఉండేవి. ఇప్పటిలాగా రుతువులు ఏర్పడేవి కాదు.

సూర్యుడు మకరరేఖ నుంచి ఉత్తరానికి పయనించడం ప్రారంభిస్తే ఉత్తరాయనమని, సూర్యుడు కర్కటరేఖ నుంచి దక్షిణాభిముఖంగా పయనించడం ప్రారంభించినప్పటి నుంచి దక్షిణాయనమని అంటారు.

చంద్రుడు తన చుట్టూ తాను తిరగడానికి, భూమి చుట్టూ తిరగడానికి ఒకే సమయం తీసుకుంటున్నందువల్ల మనం చంద్రుడిని ఒకే వైపు చూడగలుగుతున్నాం. చంద్రుడు తన చుట్టూ తాను తిరగడానికి, భూమి చుట్టూ తిరగడానికి 27 1/3 రోజులు సమయం పడుతుంది.

టెట్/డీఎస్సీ - ప్రత్యేకం

సోషల్ మెథడ్స్

గ్రహణాలు

సూర్యుడి చుట్టూ భూమి, భూమి చుట్టూ చంద్రుడు తిరిగేటప్పుడు.. సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖ మీదకు వచ్చినప్పుడు గ్రహణాలు ఏర్పడతాయి. ఈ గ్రహణ కాలంలో సూర్యుడిపైన, చంద్రుడిపైన నీడ పడినట్లు కనిపిస్తుంది. సూర్యుడి కిరణాలు చంద్రుడి మీద పడకుండా భూమి అడ్డు వచ్చినప్పుడు 'చంద్రగ్రహణం' ఏర్పడుతుంది.

భూమి ఎప్పుడూ సూర్యుడి ఎదురుగా ఉండి మిగతా సగం సూర్యకిరణాలు పడక చీకటిగా ఉంటుంది. అంటే భూమి మిగతా సగం తన నీడ భాగం. ఈ నీడ భాగాన్ని 'ప్రచ్ఛాయ'అని, నీడ చుట్టూ ఉన్న భాగాన్ని 'పాక్షిక ఛాయ' అని అంటారు.

చంద్రుడు ప్రచ్ఛాయలోకి వచ్చినప్పుడు 'చంద్ర గ్రహణం' ఏర్పడుతుంది. ఇది పౌర్ణమి రోజు వస్తుంది. చంద్రుడి కక్ష్యతలం భూ కక్ష్య తలానికి 5°9 నిమిషాల కోణంలో ఉన్నందువల్ల భూ కక్ష్య తలానికి బాగా పైన లేదా కింద ఉన్నప్పుడు అన్ని పౌర్ణమి దినాల్లో చంద్రగ్రహణం ఏర్పడుతుంది.

సూర్యుడు కనిపించకుండా భూమికి చంద్రుడు అడ్డు వస్తే అప్పుడు 'సూర్యగ్రహణం' ఏర్పడుతుంది. సూర్యగ్రహణం అమావాస్య రోజుల్లో వస్తుంది. సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళ రేఖ మీద ఉన్నప్పుడు చంద్రబింబం సూర్యకాంతి ఆవరణాన్ని కప్పినట్లు కనిపిస్తుంది. అప్పుడు నేరుగా చంద్రుడి నీడలో ఉన్న భూ భాగంలో 'సంపూర్ణ సూర్య గ్రహణం' ఏర్పడుతుంది.

అక్షాంశాలు – రేఖాంశాలు

ఉత్తర, దక్షిణ ధ్రువాలకు సమాన దూరంలో, భూమి మధ్య, భూమి చుట్టూ గీసిన ఊహారేఖను 'భూమధ్యరేఖ' అంటారు. ఇది భూమిని రెండు గోళాలుగా విభజిస్తుంది. భూమధ్యరేఖకు ఉత్తరాన ఉండే గోళాన్ని 'ఉత్తరార్ధ గోళమని', దక్షిణాన ఉండే గోళాన్ని 'దక్షిణార్ధ గోళమని' అంటారు.

భూమి చుట్టూ ఉత్తర, దక్షిణ ధ్రువాల వరకు గీసిన ఊహారేఖలను 'అక్షాంశాలు' అని అంటారు. ఇవి వృత్త రేఖలు. భూమిని మొత్తం 1° అంతరంతో మొత్తం 180 అక్షాంశాలుగా విభజించారు. భూమధ్యరేఖను కలుపుకుంటే మొత్తం 181. భూమధ్య రేఖ 0°ల అక్షాంశం కాగా, ఉత్తర ధ్రువం 90° ఉత్తర అక్షాంశం, దక్షిణ ధ్రువం 90° దక్షిణ అక్షాంశం. భూమధ్యరేఖనే 'గ్రేట్ సర్కిల్' అంటారు.

అక్షాంశాలని 'సమాంతర రేఖలు' అని కూడా అంటారు. వీటిలో పెద్ద అక్షాంశం భూమధ్యరేఖ. అక్షాంశాల వల్ల ఒక ప్రదేశం శీతోష్ణస్థితిని తెలుసుకోవచ్చు. అక్షాంశాలు ధ్రువాల వద్ద బిందువులుగా ఉంటాయి. అక్షాంశాలన్నీ ఊహారేఖలే. అక్షాంశాలన్నీ తూర్పు, పడమరలుగా వ్యాపించి ఉన్నాయి. అంటే అడ్డంగా సమాంతరంగా ఉన్నాయి. ఒక అక్షాంశం 111 కి.మీ.లకు సమానం. అదేవిధంగా రెండు వరుస అక్షాంశాల మధ్య దూరం 111 కి.మీ.

$23^1/_2$°ల ఉత్తర అక్షాంశరేఖను కర్కటరేఖ అని, $23^1/_2$°ల దక్షిణ అక్షాంశ రేఖను మకర రేఖ అని అంటారు. $66^1/_2$° ఉత్తర అక్షాంశాన్ని 'ఉత్తర ధ్రువ వలయం' అని, $66^1/_2$° దక్షిణ అక్షాంశాన్ని 'దక్షిణ ధ్రువ వలయం' అని అంటారు.

సూర్య కిరణాలు భూమిపై $23^1/_2$° ఉత్తర అక్షాంశం, $23^1/_2$° దక్షిణ అక్షాంశ రేఖల మధ్య ఉండే ప్రదేశాల మీద లంబంగా పడతాయి. ఈ రెండు రేఖలకు బయటి ప్రదేశాల్లో ఎప్పుడూ లంబంగా పడవు. ఈ రెండు అక్షాంశ రేఖలనే ఇతర రేఖాంశాలను గుర్తించేందుకు సూచికగా పరిగణిస్తారు. దీన్నే '0°' లేదా 'గ్రీనిచ్ మెరిడియన్' అంటారు.

భూమధ్యరేఖను ఖండిస్తూ ధ్రువాలను కలుపుతూ భూమి చుట్టూ లంబంగా గీసిన వృత్తాలను 'రేఖాంశాలు' అంటారు. వీటిని 'అర్ధ వృత్తాలు, మధ్యాహ్న రేఖలు' అని పిలుస్తారు. రేఖాంశాల వల్ల వివిధ ప్రదేశాల్లోని కాలంలో తేడాలను గుర్తించవచ్చు. రేఖాంశాలు ధ్రువాల వద్ద కేంద్రీకృతం అవుతాయి. రేఖాంశాలన్నీ కూడా ఊహారేఖలే.

రేఖాంశాలన్నీ ఉత్తర, దక్షిణాలుగా వ్యాపించి ఉన్నాయి. అంటే నిలువుగా లంబంగా ఉన్నాయి. రేఖాంశాలు మొత్తం 360. గ్రీనిచ్ రేఖకు తూర్పుగా 180° వరకు 180 తూర్పు రేఖాంశాలు, పశ్చిమంగా 180°వరకు 180 పశ్చిమ రేఖాంశాలు ఉన్నాయి.

రేఖాంశంపై ఉన్న అన్ని ప్రదేశాల్లోనూ ఒకేసారి 'మధ్యాహ్నం' అవుతుంది. కాబట్టి రేఖాంశాలను 'మధ్యాహ్న రేఖలు' అంటారు. భూమధ్య రేఖ నుంచి ధ్రువాల వైపునకు పోయే కొద్దీ రేఖాంశాల మధ్య దూరం తగ్గుతుంది. ధ్రువాల వద్ద రేఖాంశాలన్నీ కలుస్తాయి. అక్కడ వాటి మధ్య దూరం '0' అవుతుంది.

లండన్ సమీపంలోని గ్రీనిచ్ ఖగోళ పరిశోధన కేంద్రం మీదుగా వెళ్లే రేఖాంశాన్ని 'ప్రామాణిక రేఖాంశం'గా తీసుకున్నారు.

గ్రీనిచ్ రేఖకు, 180° తూర్పు రేఖాంశానికి మధ్య ఉన్న భూభాగాన్ని 'పూర్వార్ధ గోళం' అని, గ్రీనిచ్ రేఖకు, 180°ల పశ్చిమ రేఖాంశానికి మధ్య ఉన్న భూభాగాన్ని 'పశ్చిమార్ధ గోళం' అని అంటారు. భూమి 1° రేఖాంశం తిరగడానికి 4 నిమిషాల సమయం పడుతుంది. భూమిపై ఒక ప్రాంత ఉనికిని తెలుసుకోవడానికి అక్షాంశాలు, రేఖాంశాలు ఉపయోగపడతాయి. 180°ల తూర్పు రేఖాంశం, 180° పశ్చిమ రేఖాంశం ఒకటే రేఖాంశం అవుతుంది.ఈ రేఖాంశాన్నే'అంతర్జాతీయ దినరేఖ' అంటారు. ఇది పసిఫిక్ సముద్రం ద్వారా పోతుంది.

రేఖాంశంపై పగలు సూర్యుడు నడినెత్తిన ప్రకాశించినప్పుడు 12 గంటలుగా తీసుకొని నిర్ణయించిన కాలాన్ని 'స్థానిక కాలం' అంటారు. ఒక ప్రాంతానికి, ఒక దేశానికి ప్రామాణిక రేఖాంశాన్ని నిర్ణయించి దీనిపై ఉన్న స్థానిక కాలాన్ని ఆ ప్రాంత 'ప్రామాణిక కాలం' అంటారు. గ్రీనిచ్ స్థానిక కాలాన్నే 'ప్రపంచ ప్రామాణిక కాలం'గా పరిగణిస్తున్నారు. సముద్రయానం చేసేవారి నౌక ఏ రేఖాంశంపై ఉందో తెలుసుకోవడానికి 'క్రోనోమీటర్' అనే పరికరాన్ని ఉపయోగిస్తారు.

సూర్యుడు ఉత్తరార్ధ గోళంలో ఉండే ఆరు నెలల కాలంలో ఉత్తర ధ్రువ వలయం అంటే $66^1/_2$°ల ఉత్తర అక్షాంశంపైన ఉన్న భూభాగంలో 24 గంటలు పగలు ఉంటుంది. అదే సమయంలో దక్షిణ ధ్రువ వలయం అంటే $66^1/_2$°ల దక్షిణ అక్షాంశంపైన ఉన్న భూభాగంలో 24 గంటలు రాత్రి ఉంటుంది. సూర్యుడు దక్షిణార్ధ గోళంలో ఆరు నెలల కాలంలో ఉత్తర ధ్రువ వలయం 24 గంటలు చీకటిలో ఉంటే, దక్షిణ ధ్రువ వలయం 24 గంటలు వెలుతురులో ఉంటుంది.

$82^1/_2$°ల తూర్పు రేఖాంశాన్ని ప్రమాణంగా తీసుకొని భారత్ ప్రామాణిక కాలాన్ని నిర్ణయిస్తారు. ఈ రేఖాంశం అలహాబాద్ ద్వారా వెళ్తుంది. మన రాష్ట్రంలో కాకినాడ ద్వారా పోతుంది. గ్రీనిచ్ ప్రామాణిక కాలం కంటే మనదేశ ప్రామాణిక కాలం 5 $1/2$ గంటల ముందు ఉంటుంది.

అత్యధిక కాల మండలాలు కలిగిన దేశం రష్యా. సూర్యుడు ఉత్తరార్ధ గోళంలో ఉన్నప్పుడు, ఉత్తర ధ్రువ ప్రాంతంలో జూన్‌లో కొన్ని రోజులు సూర్యుడు రోజుకీ 20 గంటలకు పైగా కనిపించడాన్ని 'అర్ధరాత్రి సూర్యుడు' అంటారు. నార్వేను 'ల్యాండ్ ఆఫ్ మిడ్‌నైట్ సన్'గా పేర్కొంటారు. సూర్యుడు అన్ని దేశాల కంటే ముందుగా జపాన్‌లో ఉదయిస్తాడు. అందుకే జపాన్‌ని 'ల్యాండ్ ఆఫ్ రైజింగ్ సన్' అంటారు.

మాదిరి ప్రశ్నలు

1. సూర్యుడి ఆకర్షణ శక్తి.. భూమి ఆకర్షణ శక్తికి ఎన్నిరెట్లు అధికంగా ఉంటుంది?
   1) 32 2) 28 3) 22 4) 36
2. సూర్యుడి వయసు సుమారుగా?
   1) 3 మిలియన్ సంవత్సరాలు
   2) 8 మిలియన్ సంవత్సరాలు
   3) 5 బిలియన్ సంవత్సరాలు
   4) 10 బిలియన్ సంవత్సరాలు
3. అత్యల్ప సాంద్రత గల గ్రహం?
   1) గురుడు 2) శుక్రుడు
   3) బుధుడు 4) శని
4. అత్యధిక పరిభ్రమణ కాలం గల గ్రహం?
   1) శుక్రుడు 2) శని
   3) నెప్ట్యూన్ 4) యురేనస్
5. ఏ గ్రహాలకు ఉపగ్రహాలు లేవు?
   1) బుధుడు, శుక్రుడు
   2) శుక్రుడు, కుజుడు
   3) కుజుడు, గురుడు
   4) నెప్ట్యూన్, బుధుడు
6. పవనాల మార్గాలు, సముద్ర ప్రవాహ మార్గాల్లో మార్పులు వేటివల్ల సంభవిస్తాయి?
   1) రుతువులు 2) భూ పరిభ్రమణం
   2) భూ భ్రమణం 4) గ్రహణాలు
7. భూభ్రమణం గంటకు ఎంత వేగం?
   1) 1610 కి.మీ. 2) 1016 కి.మీ.
   3) 1601 కి.మీ 4) 1616 కి.మీ.
8. భూకక్ష్య పొడవు?
   1) 695 కి.మీ. 2) 956 కి.మీ
   3) 965 కి.మీ. 4) 659 కి.మీ.
9. పరిహేళి ఎప్పుడు సంభవిస్తుంది?
   1) జూలై 4 2) జనవరి 4
   3) జనవరి 3 4) జూలై 3
10. చంద్రుడి కక్ష్యతలం.. భూమి కక్ష్యతలానికి ఎన్ని డిగ్రీల కోణంలో ఉంది?
   1) 9°ల 5 నిమిషాలు 2) 8°ల 9 నిమిషాలు
   3) 5°ల 9 నిమిషాలు
   4) 9°ల 4 నిమిషాలు
11. పరిహేళి దశలో భూమి, సూర్యుడికి —— మి.కి.మీ. దూరంలో ఉంటుంది?
   1) 152 2) 150 3) 147 4) 137
12. సూర్యుడికి.. భూమి అతి దగ్గరగా ఏ రోజు వస్తుంది?
   1) జనవరి – 3 2) జూలై 4
   3) మార్చి – 21 4) సెప్టెంబర్ – 23
13. అక్షాంశ – రేఖాంశాలను ఆధారం చేసుకొని మానవ చరిత్ర రచనకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త?
   1) అరిస్టాటిల్ 2) హోమర్
   3) స్ట్రాబ్ 4) టాలమీ
14. అంతర్జాతీయ దినరేఖ ఏ జలసంధి ద్వారా వెళ్తుంది?
   1) బేరింగ్ 2) పాక్
   3) పనామా 4) సూయజ్ కాలువ
15. కర్కటరేఖ మనదేశంలోని ఎన్ని రాష్ట్రాల ద్వారా వెళ్తుంది?
   1) 3 2) 5 3) 8 4) 9
16. భూమిని మూడు పొరలుగా విభజించిన శాస్త్రవేత్త?
   1) సుయెస్ 2) వెజ్‌నర్
   3) వాండర్‌గ్రాచ్ 4) ఎవాన్స్

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4) 3; 5) 1; 6) 3; 7) 1; 8) 3; 9) 3; 10) 3; 11)3 ; 12) 1; 13) 4; 14) 1; 15) 3; 16) 1.

జిలాబంది విధానాన్ని ఎప్పుడు ప్రవేశ పెట్టారు?

నాలుగో అసఫ్ జా 'నసీరుద్దౌలా' 1853 మే 31న 'తురాబ్ అలీఖాన్'ను హైదరాబాద్ రాజ్య ప్రధాన మంత్రిగా నియమించాడు. ఇతడికి 'సాలార్‌జంగ్' అనే బిరుదు ప్రదానం చేశాడు. సాలార్‌జంగ్.. రాజ్యంలో అనేక సామాజిక, ఆర్థిక, న్యాయపాలనా సంస్కరణలు ప్రవేశపెట్టి రాజ్యాన్ని అభివృద్ధి పథంలో నడిపాడు. 1883లో మరణించే వరకూ ప్రధాని పదవిలో కొనసాగాడు. నసీరుద్దౌలా (1829-57), అఫ్జల్ ఉద్దౌలా (1857-69), మీర్ మహబూబ్ అలీఖాన్ (1869-1911)ల కొలువులో పనిచేశాడు. హైదరాబాద్ ప్రధానుల్లోకెల్లా అత్యంత సమర్థుడిగా పేరు గడించాడు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

సాలార్‌జంగ్ సంస్కరణలు

సాలార్‌జంగ్ ఆర్థిక సంస్కరణలపై దృష్టి కేంద్రీకరించి రాజ్యం ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాడు. సాలార్‌జంగ్ ప్రధాని కావడానికి ముందు పన్ను వసూళ్లను వేలం పద్ధతిలో గుత్తేదారులకు అప్పగించేవారు. వీరు ప్రజల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేసేవారు. వారిని నిర్దాక్షిణ్యంగా దోచుకునేవారు. గుత్తేదారులు ప్రభుత్వ అధికారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని ప్రభుత్వ ఖజానాకు పన్నులు కట్టేవారు కాదు. సాలార్‌జంగ్ ఈ పద్ధతులను రద్దు చేశాడు. మొదటగా పన్ను వసూళ్లపై అదుపు కలిగిన దఫ్తాదార్‌ల అధికారాలు తగ్గించాడు. పన్ను వసూలు చేసే గుత్తేదారుల స్థానంలో నెల జీతంపై పనిచేసే తాలుకాదారులను నియమించాడు. ఈ రెండు విధానాల వల్ల రాజ్యానికి ఆదాయం పెరిగింది. దీంతో తనఖా పెట్టిన రాష్ట్ర ప్రభుత్వ ఆభరణాలను సాలార్‌జంగ్ విడిపించాడు.

సాలార్‌జంగ్ తక్కువ వడ్డీతో కొత్త రుణాలు సేకరించి రాజ్య రుణభారాన్ని తగ్గించాడు. నాణేల సంస్కరణల్లో భాగంగా హైదరాబాద్‌లో కేంద్ర ద్రవ్య ముద్రణాలయాన్ని స్థాపించాడు. గద్వాల, నారాయణపేటలోని జిల్లా ద్రవ్య ముద్రణాలయాలను దీని పరిధిలోకి తీసుకువచ్చాడు. 1854లో 'హాలిసిక్కా' అనే నూతన నాణేన్ని ప్రవేశపెట్టాడు. ఈ నాణెం విలువ బ్రిటిష్ రూపాయి కంటే 15 రెట్లు ఎక్కువ.

పాలనా సంస్కరణలు

సాలార్‌జంగ్ కంటే ముందు పాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని సుబాలుగా విభజించారు. సుబాలను సర్కారులుగా, వాటిని తాలుకాలుగా వర్గీకరించారు. సుబాలో సుబేదార్, తాలుకాలో తాలుకాదార్ అనే అధికారులు పాలనా వ్యవహారాలను నిర్వహించేవారు. తాలుకాదార్ బ్రిటిష్ ఇండియాలోని కలెక్టర్‌తో సమానం. తాలుకాలో పన్ను వసూలు చేసే అధికారాన్ని ప్రభుత్వం తాలుకాదారులకు ఇచ్చింది. వీరికి ఎలాంటి జీతభత్యాలు ఉండేవి కాదు. రైతుల నుంచి పన్ను వసూలు చేసి అందులో కమీషన్ తీసుకునేవారు. పై అధికారులకు నజరానా(లంచం) చెల్లించి కొంతమంది తాలుకాదార్ పదవి పొందేవారు. ఈ విధంగా పదవి పొందినవారు పన్ను వసూలు కోసం 'నాయిబ్' (డిప్యూటీ తాలుకాదార్) అనే అధికారులను నియమించుకునేవారు. తాలుకాదారులు మాత్రం హైదరాబాద్ నగరంలో ఉండేవారు. ఈ విధానంలో లోపాలు ఉండటంతో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రాజ ప్రతినిధి చార్లెస్ మెట్‌కాఫ్ తాలుకాదారులను పర్యవేక్షించడానికి బ్రిటిష్ అధికారులను నియమించాడు. అతడు హైదరాబాద్ నుంచి వెళ్లిన తర్వాత బ్రిటిష్ అధికారుల స్థానంలో 'అమిన్' అనే స్థానికాధికారులను నియమించారు.

- సాలార్‌జంగ్ పన్ను వసూలు కోసం 1855లో తాలుకాదారులను నియమించాడు.
- 1865లో జిలాబంది విధానాన్ని ప్రవేశపెట్టి రాజ్యాన్ని 17 జిల్లాలుగా విభజించాడు. ప్రతి జిల్లాలో పాలనా బాధ్యతలను నిర్వహించడానికి సాలార్‌జంగ్ 'అవల్ తాలుకాదార్'ను నియమించాడు. ఇతడికి బ్రిటిష్ ఇండియాలోని జిల్లా కలెక్టర్‌తో సమాన విధులు ఉండేవి. అవల్ తాలుకాదార్‌కు సహాయంగా 'దోయం తాలుకాదార్' (సబ్ కలెక్టర్)లను నియమించాడు. వీరికి తోడ్పడటానికి సోయం తాలుకాదార్ అనే మూడో తరగతి ఉద్యోగులు కూడా ఉండేవారు. వీరికి బ్రిటిష్ ఇండియాలోని తహశీల్దార్లతో సమాన అధికారాలు ఉండేవి.
- హైదరాబాద్ రాజ్యంలోని జిల్లాలను కలిపి అయిదు ప్రాంతీయ విభాగాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి ప్రాంతీయ విభాగాన్ని పాలించడానికి ఒక సదర్ తాలుకాదార్‌ను నియమించారు. ఇతడికి బ్రిటిష్ ఇండియాలోని రెవెన్యూ కమిషనర్‌తో సమాన అధికారాలు ఉండేవి.

భూమిశిస్తు: రాజ్యంలో ప్రధాన ఆదాయ వనరు భూమిశిస్తు. తర్వాతి స్థానాల్లో ఆబ్కారీ పన్నులు, వాణిజ్య పన్నులు ఉండేవి. వీటితోపాటు స్థానిక జమీందారులు, రాజులు చెల్లించే పేష్కష్ ఇతర ఆదాయ వనరుగా ఉండేది. పేష్కష్ అంటే స్థానిక రాజులు లేదా సామంతరాజులు చెల్లించే కప్పం.

రాజ్యమంతటా రైత్వారీ విధానం అమల్లో ఉండేది. మునగాల, అమరచింత, గద్వాల లాంటి జమీందారీ సంస్థానాలు కూడా చాలా ఉండేవి. ప్రతి గ్రామంలో పటేల్ అనే అధికారి ఉండేవాడు. వీరు వంశపారంపర్యంగా అధికారం చెలాయించేవారు. గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడటానికి 'పౌజుదారీ పటేల్' అనే ఉద్యోగి ఉండేవాడు. గ్రామంలో లెక్కలు చేసే వ్యక్తిని పట్వారీ లేదా పాండే అని పిలిచేవారు. దేశ్‌ముఖ్, దేశ్‌పాండేల నాయకత్వంలో గ్రామాలను కొన్ని సర్కిళ్లుగా విభజించారు.

- సాలార్‌జంగ్ ప్రజలకు సమర్థమైన న్యాయ పాలన అందించడానికి న్యాయస్థానాలను సంస్కరించాడు. జిల్లాల్లో ఉన్న న్యాయస్థానాల్లో మున్సిఫ్, మీర్ ఆదిల్ అనే న్యాయాధికారుల్ని నియమించాడు. వీరిపై హైదరాబాద్‌లోని హైకోర్టు (మహ్‌కాయ-ఇ- సదర్)కు అధికారం ఉండేది.
- హైకోర్టుకు పైన అప్పీలు చేయడానికి 'మజ్లిస్-ఇ-మురఫా' పేరుతో సుప్రీంకోర్టును ఏర్పాటు చేశాడు.
- హైదరాబాద్‌లో బుజుంగ్ దివానీ అదాలత్, కుర్ద్ దివానీ అదాలత్ అనే రెండు సివిల్ కోర్టులు స్థాపించాడు. పౌజుదారీ అదాలత్ అనే క్రిమినల్ కోర్టును కూడా ఏర్పాటు చేశాడు.
- ముస్లిం చట్టం 'షరియత్' ఆధారంగా ప్రధాన న్యాయమూర్తి 'నాజిమ్' తీర్పు చెప్పేవాడు.
- వివిధ కోర్టుల కార్యక్రమాలను సమన్వయ పరచడానికి ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

పోలీసు వ్యవస్థ

1865కు ముందు హైదరాబాద్ రాష్ట్రంలో సరైన పోలీసు వ్యవస్థ లేదు. కొత్వాల్ అనే నగర పోలీసు కమిషనర్ ఉండేవాడు. కాలక్రమంలో రెవెన్యూ అధికారులే పోలీసు విధులను నిర్వహించారు. గ్రామాల్లో వంశ పారంపర్యంగా వచ్చే గ్రామ కాపాలాదార్ల పద్ధతి ఉండేది.

- సాలార్‌జంగ్ పోలీసు సంస్కరణల్లో భాగంగా 'మహ్‌కామ-ఇ-కొత్వాలి' అనే పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేశాడు. నిజామత్ అనే పేరుతో పోలీసు దళాన్ని కూడా ఏర్పాటు చేశాడు.
- పోలీసు సూపరింటెండెంట్‌ను మహ్‌తామీన్‌గా, ఇన్‌స్పెక్టర్‌ను 'అమీన్'గా వ్యవహరించేవారు. పోలీసు స్టేషన్లను 'చౌకీ'లు అని పిలిచేవారు.
- 1867లో సాలార్‌జంగ్ పోలీసు, రెవెన్యూ శాఖలను వేరు చేశాడు.

ఇతర సంస్కరణలు

- హైదరాబాద్ రాజ్యంలో సతీ సహగమనాన్ని నిషేధించాడు.
- 1856లో హైదరాబాద్‌లో మొదటిసారిగా పారిశ్రామిక వస్తు ప్రదర్శన(నుమాయిష్) ఏర్పాటు చేశాడు.
- 1862లో పోస్టల్ శాఖను స్థాపించి హైదరాబాద్ నుంచి బొంబాయికి టెలిగ్రాఫ్ లైన్‌ను వేయించాడు.
- సాలార్‌జంగ్ అనేక మంది స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పించాడు. ఉత్తర భారతదేశానికి చెందిన చాలామంది ముస్లింలు, కాయస్థులు హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరారు. వీరిలో సయ్యద్ హుస్సేన్ బిల్ గ్రామి, సయ్యద్ అలీ బిల్ గ్రామి, మోహిబ్ హుస్సేన్, సయ్యద్ మహ్మద్ అలీ, మొహిన్ ముల్క్ తదితరులు పరిపాలనలో సాలార్‌జంగ్‌కు సహకరించారు.
- చాలా మంది స్థానికేతరులను ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం వల్ల తర్వాతి కాలంలో స్థానికులు, స్థానికేతరుల మధ్య వివాదాలు తలెత్తాయి. ఇది ముల్కీ ఉద్యమానికి దారితీసింది.

1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటిష్ ప్రతినిధి కల్నల్ డేవిడ్‌సన్‌కు సాలార్‌జంగ్ సహాయం చేశాడు. తుర్రేబాజ్‌ఖాన్‌ను, మౌల్వీ అల్లా ఉద్దీన్‌లను అరెస్ట్ చేసి హైదరాబాద్ రాజ్యంలో 1857 సిపాయిల తిరుగుబాటును అణచివేశాడు. సాలార్‌జంగ్ నిర్విరామ కృషి వల్ల 1860లో ధారాశివ్, రాయచూర్ జిల్లాలు తిరిగి నిజాంకు దక్కాయి. బీరారు ప్రాంతాన్ని కూడా తిరిగి దక్కించుకునేందుకు కృషి చేశాడు. బీరారును తిరిగి పొందడం కోసం బ్రిటిష్ రాణితో చర్చలు జరపడానికి ఇంగ్లండ్ వెళ్లాడు. దీంతో బ్రిటిష్ ఇండియాలోని గవర్నర్‌లు ఇతడి పట్ల శత్రుత్వం వహించారు. వికార్-ఉల్-ఉమార్‌ను మహబూబ్ అలీఖాన్‌కు సహ రాజ ప్రతినిధిగా నియమించారు. బీరారును తిరిగి పొందడానికి సాలార్‌జంగ్ చేసిన ప్రయత్నాలు లార్డ్ లిట్టన్‌ను ఇబ్బంది పెట్టాయి. సిపాయిల తిరుగుబాటులో సహాయం చేసినందుకు హైదరాబాద్ నిజాం అఫ్జల్ ఉద్దౌలాకు బ్రిటిషర్లు 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదును ఇచ్చారు. హైదరాబాద్ రాజ్యం ఈస్ట్ ఇండియా కంపెనీకి బాకీపడ్డ రూ. 50 లక్షల అప్పును రద్దు చేశారు.

1883 ఫిబ్రవరి 8న సాలార్‌జంగ్ మరణించాడు. అతడి మరణానంతరం రాజ్య పాలన అస్తవ్యస్తమైంది. ముల్కీ, నాన్ ముల్కీ వివాదాలు తలెత్తాయి. దీనివల్ల పరిపాలనలో పూర్తిగా స్తబ్దత ఏర్పడింది. బ్రిటిష్ ప్రభుత్వం సాలార్‌జంగ్ కుమారుడైన మీర్ లాయక్ అలీఖాన్‌ను, రాజా నరేంద్ర బహదూర్‌ను రాష్ట్రానికి సంయుక్త పాలకులుగా నియమించింది.

సాలార్‌జంగ్ కుమారుడైన మీర్ లాయక్ అలీ ఖాన్.. ఆరో నిజాం మహబూబ్ అలీఖాన్‌తో కలిసి చదువుకున్నాడు. ఇతడే 1884లో రెండో సాలార్‌జంగ్ బిరుదుతో హైదరాబాద్ రాజ్యానికి ప్రధానమంత్రి అయ్యాడు.

రవాణా సంస్కరణలు

- 1863లో హైదరాబాద్ నుంచి షోలాపూర్ వరకు గ్రాండ్ ట్రంక్ రోడ్డు నిర్మించాడు.
- బ్రిటిషర్లు మద్రాసు-బొంబాయి మధ్య రైల్వే లైన్‌ను హైదరాబాద్ రాజ్య భాగాలైన గుల్బర్గా,వాడి ద్వారా పోయేవిధంగా నిర్మించారు.
- 1874లో హైదరాబాద్, వాడి మధ్య రైల్వే నిర్మాణం ప్రారంభించి 1878లో పూర్తి చేశాడు. దీంతో రాజ్యంలో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడ్డాయి.
- పరిపాలనా భారం విపరీతంగా పెరగడంతో సాలార్‌జంగ్ 'సదర్-ఉల్-మహమ్' అనే నలుగురు మంత్రులను నియమించాడు. వీరిలో ముగ్గురు మంత్రులకు కొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు, రెవెన్యూ, న్యాయ శాఖలను అప్పగించాడు. విద్య, ఆరోగ్య శాఖలకు ఉమ్మడిగా నాలుగో మంత్రిని నియమించాడు. వీరందరూ ప్రధానమంత్రి (దివాను) నేతృత్వంలో పనిచేసేవారు.

విద్యా సంస్కరణలు

- పరిపాలనలో సహాయం చేయడం కోసం సుశిక్షితులైన ఉద్యోగులను నియమించేందుకు అనుగుణంగా విద్యా విధానంలో అనేక మార్పులు ప్రవేశపెట్టాడు.
- 1855లో దార్-ఉల్-ఉలూమ్ అనే ఉన్నత పాఠశాలను రాజ్యంలో ఏర్పాటు చేశాడు. ఈ పాఠశాల స్థాపన పాశ్చాత్య విద్యాబోధనలో తొలిమెట్టుగా చెప్పొచ్చు. ఈ పాఠశాలలో పర్షియన్, ఉర్దూ భాషల్లోనే కాకుండా ఆంగ్ల భాషలోనూ బోధించేవారు.
- 1869లో సాలార్‌జంగ్, మీర్ మహబూబ్ అలీ ఖాన్‌కు సహ రాజప్రతినిధిగా నియమితులయ్యాడు. ఆంగ్ల భాషా బోధన, పాశ్చాత్య విద్యా వ్యాప్తికి అనేక పాఠశాలలు నెలకొల్పాడు.
- 1870లో హైదరాబాద్‌లో నగర ఉన్నత పాఠశాల, 1872లో చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలను స్థాపించాడు. ప్రజా పనుల శాఖలో పనిచేయడానికి కావాల్సిన సాంకేతిక సిబ్బంది శిక్షణ కోసం 1870లో ఇంజనీరింగ్ పాఠశాల నెలకొల్పాడు.
- పాలకుల పిల్లల కోసం 1873లో'మదరసా-ఇ-అలియా' స్థాపించాడు.
- రాజ కుటుంబంలోని పిల్లలు చదుకోవడం కోసం కోసం 1878లో మదరసా-ఇ-ఐజాను ప్రారంభించాడు.
- అలీఘర్‌లో విద్యాసంస్థల్ని స్థాపించడానికి సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్‌కు ఆర్థిక సహాయం అందజేశాడు. హైదరాబాద్‌కు చెందిన వికార్-ఉల్-ముల్క్, మొహసిక్-ఉల్-ముల్క్ అనే ఇద్దరు అధికారులు అలీఘర్ కాలేజీ ఏర్పాటులో చురుగ్గా పాల్గొన్నారు.
- 1881లో గ్లోరియా గర్ల్స్ హైస్కూల్‌ను ఏర్పాటు చేశాడు.
- సాలార్‌జంగ్ మరణించాక 1887లో చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలను 'మదరసా-ఇ-అలియా'లో విలీనం చేసి నిజాం కాలేజీని ఏర్పాటు చేశారు.

The telephone is an example of..

1. What is the responsibility of the logical unit in the CPU of a computer?
   a) Producing result
   b) Comparing numbers
   c) Controlling flow of information
   d) Performing mathematical operations
   e) Controlling flow of data
2. Abacus was the first ___
   a) Electronic computer
   b) Mechanical computer
   c) Electronic calculator
   d) Mechanical calculator
   e) Electronic chip
3. If in a computer, 16 bits are used to specify address in a RAM, the number of addresses will be ___
   a) 216 b) 65,536
   c) 64K d) 128K
   e) 135K
4. Instructions and memory address are represented by ___
   a) Character code
   b) Binary code c) Binary word
   d) Parity bit e) Bite code
5. The terminal device that functions as a cash register, computer terminal and OCR reader is:
   a) Data collection terminal
   b) OCR register terminal
   c) Video Display terminal
   d) POS terminal
   e) None of the above
6. A set of flip flops integrated together is called ____
   a) Counter b) Adder
   c) Register d) Flip flop
   e) All of the above
7. People often call ______ as the brain of computer system.
   a) Control Unit
   b) Arithmetic Logic Unit
   c) Central Processing Unit
   d) Storage Unit e) Store data
8. Which of the following is used for manufacturing chips?
   a) Bus b) Control unit
   c) Semiconductors
   d) a and b only
   e) None of the above
9. The value of each bead in heaven is ____
   a) 1 b) 3 c) 5 d) 7 e) 8
10. The first computer introduced in Nepal was ___
    a) IBM 1400 b) IBM 1401
    c) IBM 1402 d) IBM 1406
    e) IBM 1405
11. Bluetooth is a type of radio wave information transmission system that is good for about:
    a) 30 feet b) 30 yards
    c) 30 miles d) 300 miles
    e) 3000 miles
12. The telephone is an example of a(n)____ signal.
    a) analog b) digital
    c) modulated d) demodulated
    e) compiler
13. A credit card-sized expansion board that is inserted into portable computers that connects the modem to the telephone wall jack is:
    a) Internal modem
    b) External modem
    c) PC Card modem
    d) Wireless modem
    e) Wired modem
14. A modem that is contained within the system unit is called:
    a) External b) Internal
    c) Wireless d) Wi-Fi e) Bluetooth
15. A modem that doesn't need to be connected to a telephone line is the ___ modem.
    a) external b) internal
    c) wireless d) DSL e) NSL
16. A special high-speed line used by large corporations to support digital communications is known as:
    a) satellite/air connection service lines
    b) cable modems
    c) digital subscriber lines
    d) T1, T2, T3 and T4 lines
    e) None of the above
17. An affordable technology that uses existing telephone lines to provide high-speed connections is called ________.
    a) ISDN b) microwave
    c) cable modem
    d) DSL e) ALU
18. The capacity of a communication channel is measured in ___
    a) Bandwidth b) Bit capacity
    c) Baud rate d) Data flow
    e) Store data
19. A relatively new technology that allows wireless connectivity:
    a) Bluetooth b) Black tooth
    c) Blue band d) Broadband
    e) Wi- fi
20. In MS-DOS 5.0, which is the number that acts as a code to uniquely identify the software product?
    a) MS b) DOS
    c) MS DOS d) 5.0 e) 4.2.0
21. A page fault:
    a) Is an error in a specific page
    b) Occurs when a program accesses a page of memory
    c) Is an access to a page not currently in memory
    d) None of the above
    e) All of the above
22. The process of transferring data intended for a peripheral device into a disk or intermediate store so that it can be transferred to peripheral at a more convenient time or in bulk, is known as ___.
    a) Multiprogramming
    b) Spooling c) Caching
    d) Virtual programming
    e) Code programming
23. An instruction in a programming language that is replaced by a sequence of instructions prior to assembly or compiling:
    a) Procedure b) Macro
    c) Label d) Literal e) External
24. Banker's algorithm for resource allocation deals with:
    a) Deadlock prevention
    b) Deadlock avoidance
    c) Deadlock recovery
    d) Mutual exclusion
    e) Data recovery
25. The state of a process after it encounters an I/O instruction is _____.
    a) Ready b) Blocked/ Waiting
    c) Idle d) Running e) Compiling
26. The number of processes completed per unit time is known as__.
    a) Output b) Throughput
    c) Efficiency d) Capacity
    e) Input
27. Which of the following file name extension suggests that the file is Backup copy of another file?
    a) TXT b) COM
    c) BAS d) BAK e) BAT
28. Which technique was introduced because a single job could not keep both the CPU and the I/O devices busy?
    a) Time-sharing b) Spooling
    c) Preemptive scheduling
    d) Multiprogramming
    e) Multiplexing
29. The speed of your net access is defined in terms of ___
    a) MHz b) Megabytes
    c) RAM d) Kbps e) GHz
30. AOL stands for:
    a) America Over LAN
    b) America Online
    c) Arranged Outer Line
    d) Audio Over LAN
    e) Audio Outer Line

KEY

1) b;	2) d;	3) b;	4) b;	5) d;
6) c;	7) c;	8) c;	9) c;	10) b
11) a;	12) a;	13) c;	14) b;	15) c;
16) d;	17) d;	18) a;	19) a;	20) d;
21) c;	22) b;	23) b;	24) b;	25) b;
26) b;	27) d;	28) d;	29) d;	30) b.

TYPES OF COMPUTER

On the basis of working principle there are three types of computers.

a) Analog Computer

An analog computer (spelt analogue in British English) is a form of computer that uses continuous physical phenomena such as electrical, mechanical or hydraulic quantities to model the problem being solved.

1. Thermometer 2. Speedometer
3. Petrol Pump Indicator
4. Multi meter

b) Digital Computer

A computer that performs calculations and logical operations with quantities represented as digits, usually in the binary number system.

c) Hybrid Computer (Analog + Digital)

A combination of computers those are capable of inputting and outputting in both digital and analog signals. A hybrid computer system setup offers a cost effective method of performing complex simulations.

On the basis of Size..

a) Super Computer

It is the fastest computer. Supercomputers are very expensive and are employed for specialized applications that require immense amounts of mathematical calculations. For example, weather forecasting requires a supercomputer. Other uses of supercomputers include animated graphics, fluid dynamic calculations and nuclear energy research and petroleum exploration.

The major difference between a supercomputer and a mainframe is that a supercomputer channels all its power into executing a few programs as fast as possible, whereas a mainframe uses its power to execute many programs concurrently.

b) Mainframe Computer

A very large and expensive computer capable of supporting hundreds and even thousands of users simultaneously. In the hierarchy that starts with a simple microprocessor (**Eg:** in watches) at the bottom and moves to supercomputers at the top, mainframes are just below supercomputers. In some ways, mainframes are more powerful than supercomputers because they support more simultaneous programs. But supercomputers can execute a single program faster than a mainframe.

c) Mini Computer

In size and power, minicomputers lie between workstations and mainframes. In the past decade, the distinction between large minicomputers and small mainframes has blurred, however, as has the distinction between small minicomputers and workstations. But in general, a minicomputer is a multiprocessing system capable of supporting from 4 to about 200 users simultaneously.

d) Micro Computer

i. Desktop Computer: A personal or micro-mini computer sufficient to fit on a desk.

ii. Laptop Computer: A portable computer complete with an integrated screen and keyboard. It is generally smaller in size than a desktop computer and larger than a notebook computer.

iii. Palmtop Computer/ Digital Diary/ Notebook / PDAs: A hand-sized computer. Palmtops have no keyboard but the screen serves both as an input and output device.

e) Workstations

It is a terminal or desktop computer in a network. In this context, workstation is just a generic term for a user's machine (client machine) in contrast to a "server" or "mainframe."

Major brands of the computer:

a) IBM/ IBM Compatible Computers
b) Apple/ Macintosh.